30-07Pg1exHMNWQE:Layout 1 1/1/02 6:07 AM Page 1

వాచి ఆదివారం వార్తల్లో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
30-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 180, పేజీలు : 10+6 వెల : 8.00

మణిపూర్ సందర్శించిన ఇండియా కూటమి ఎంపీలు 5లో

త్వరలో రాహుల్ భారత్ జోడో యాత్ర-2

## నేటి ఉదయం పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం

### 20 నిమిషాల్లోనే కక్ష్యలోకి ఏడు సింగపూర్ ఉపగ్రహాలు



షార్‌లో ప్రయోగానికి సిద్ధంగా ఉన్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్

**శ్రీహరికోట (తడ), జులై 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. 25 గంటల 30 నిమిషాల ముందు శనివారం ఉదయం 5 గంటల 1 నిమిషానికి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపుతున్నారు. ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ఈ సిరీస్‌లో 58వది. 422.5 కిలోల బరువు ఉన్న ఏడు సింగపూర్ ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. కేవలం 24 నిమిషాల 7సెకన్లలోనే అన్ని ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. మొదటి ఉపగ్రహం డిఎస్-సార్ 21 నిమిషాల 19 సెకన్లలో కక్ష్యకు చేరనుండగా, అనంతరం ఆరు చిన్న ఉపగ్రహాలు కక్ష్యకు చేరి భూ కేంద్రాలకు సమాచారం అందించనున్నాయి. సింగపూర్ ఉపగ్రహాలను మన పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది తొలిసారి కాదు. ఇంతకుముందు కూడా ఆ దేశ శాస్త్రవేత్తలు రూపొందించిన సింగపూర్ ప్రైవేట్ ఏజన్సీలకు సంబంధించిన ఉపగ్రహాలను మన రాకెట్లు అంతరిక్షంలో ప్రవేశపెట్టి ఉన్నాయి. ఇస్రోకు వాణిజ్య లాభాలను ఆర్జించిపెట్టడంలో ఎల్‌విఎం3 రాకెట్ల కన్నా ముందుగానే పిఎస్ఎల్‌వి రాకెట్లు ఉపయోగపడ్డాయి. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో స్వదేశీ ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాలను పదేపదే ప్రయోగిస్తూ ఇస్రో ≫2




కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన

### గ్రామాలను చుట్టుముడుతున్న వరదనీరు, జనజీవనం అతలాకుతలం

### కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన

### వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్

**చింతూరు జులై29 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నది పరివాహక ప్రాంతాల్లో డేంజర్ బెల్స్ మ్రోగుతున్నాయి.ఇప్పటికే వందలాది ఇళ్లు నీటమునగా వందల గ్రామాలను వరదనీరు చుట్టుముడుతుంది.ఇప్పటికు వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.గత రెండు వారాలుగా అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.గ్రామాలన్ని జలదిగ్బంధంలో చిక్కుకొని జనజీవనం అతలాకూతలం అవుతుంది.సిడబ్ల్యుసి అంచనాలకు మించి భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవహిస్తుంది. శబరి నది ఎగపోటు కారణంగా గోదావరి వేగం తగ్గటమేగాక, వాగుల్లోకి, ఉపనదుల్లోకి వరదనీరు ఎగబాకి వందలాది ఇళ్ళు నీటమునగా వందల సంఖ్యలో గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది.దాంతో ప్రజలు సామాన్లను సర్దుకోని అవకాశం ఉన్న మేరకు ఎగువ ప్రాంతాలకు తరలిపోతుండగా కొన్ని చోట్ల పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. రహదారులన్ని నీటమునిగి ఎటువంటి రవాణా సౌకర్యానికి అవకాశం లేకపోవటంతో ముంపు మండలాల ప్రజలకు మత్యకారుల మరపడవలే శరణ్యం అయ్యాయి.మూడు రోజులుగా వర్షం లేకున్నా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 42 అడుగులు దాటింది.ఇక్కడ ఇదే చివరి రీడింగు.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 56 అడుగులు దాటింది.దాదాపు 16లక్షల క్యూసెక్కుల వరదనీరు క్రిందకు వెళ్ళుతుంది.గోదావరి పొంగి ప్రవహింటంతో ఇప్పటి వరకు వి.ఆర్.పురం మండలంలోని గోదావరిఒడ్డుకు ఆనుకొనిఉన్న కొల్లూరు, గొందూరు, ≫2



చింతూరు లోతట్టు ప్రాంతాల్లో నీటమునిగిన ఇళ్లు

# ఇక రహదారుల విస్తరణ



● రూ. 15,592 కోట్లతో నిర్మాణానికి చర్యలు: సీఎం జగన్ ● రాజమండ్రి-రంపచోడవరం- కొయ్యూర్, అరకు-బౌదారా, విజయనగరం రహదారుల అనుసంధానం ● నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం ● విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై బ్రిడ్జి

**విజయవాడ.జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి.ఇప్పటికే పలురహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది.నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు పనులకు చర్యలు చేపట్టింది.ఆయా పోర్టులు,రైల్వే స్టేషన్లుకుఅనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారాలను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ,కేంద్రం నుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.

రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటితో ఎపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది. రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు- బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు- తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల,అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ రహదారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ,ఎన్‌హెచ్-42కు అనుసంధానం,పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్ర ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు. ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు. ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి, ఉదయగిరి, సీతారామపురం మధ్య ఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.

2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుందన్నారు.

విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ఫ్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగాపెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలి దశలో నిర్మించాల్సి వుందన్నారు.వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- ≫2



స్వర్ణాల చెరువువద్ద గుమికూడిన భక్తజనం

## ఘనంగా రొట్టెల పండుగ

### నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద భక్తజన సంద్రం

**నెల్లూరుటౌన్, జులై 29, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రొట్టెలపండగ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని బారాషహీద్ దర్గా ఆవరణలోని స్వర్ణాల చెరువు వద్ద శనివారం లాంఛనంగా ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు వచ్చి రొట్టెలు మార్చుకున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ రొట్టెల పండుగకు కులమతాలకతీతంగా అన్ని వర్గాలవారు ఈ పండుగలో పాల్గొని కోర్కెలు కోరుకుంటూ మరుసటి ఏడాది కోరికలు తీరిన తరువాత వారు పొందినరొట్టెను స్వర్ణాల చెరువులో వదలడం, కోరికలు కోరేవారు తమకు ≫2

## మరో 3 రోజులు వానలు

**విజయవాడ, జులై29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఅక్కడక్కడ మరో మూడురోజులు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడినప్పటికి, కొంతమేరకు ప్రభావం చూపిస్తోందని వారు వెల్లడించారు.వారం రోజుల దాదాపు కురిసిన వానలు తగ్గుముఖం పట్టాయి. గత రెండురోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుంది,అల్పపీడనం బలహీన పడిన క్రమంలో రాష్ట్రంలోని సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 30నుంచి 40కిలోమీటర్లు వేగంగా ఈదురు గాలులు వీసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో వాతావరణం ముసురు కమ్మి,వానచినుకులు పడే పరిస్థితులున్నాయి. కొన్ని చోట్ల మాత్రం ఒక మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.విడువని వానలకు ఏపీలో జనజీవనం స్తంభించింది.ఉభయగోదావరి జిల్లా,ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపించాయి.ఎన్టీఆర్,కృష్ణాజిల్లాలో వాగులు,వంకలు పొంగి ప్రవహించాయి.కృష్ణానదికి ప్రకాశం బ్యారేజీ వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరింది.మున్నేరు ఉధృతిగా ప్రవహించి నందిగామ వద్ద 65వ జాతీయ రహదారిపైకి రావడంతో విజయవాడ,హైదారాబాద్ రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి.




## 1నుండి చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన

### సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని మీడియా సాక్షిగా ప్రజలకు చెప్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జులై 29, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి, అధికారమత్తులో ఎపి అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌రెడ్డి ప్రధాన రంగాలైన సాగునీరు, వ్యవసాయ రంగాలను పూర్తిగా భ్రష్టుపట్టించారని,దేశానికి అన్నంపెట్టే రైతుల కాడి వదిలేసి, పంటల విరామమే నయమని ఎందుకు వ్యవసాయం చేయాలనే స్థితికి వచ్చేలా చేశారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం టిడిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వ్యవసాయం బాగుకి సాగునీటి రంగమే కీలమనే ఇంగితం జగన్‌కు లేకపోవటం బాధాకరం అన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రారంభించి, 60 నుంచి 80శాతం వరకు పనులు పూర్తైన అనే ప్రాజెక్టులను ఆటకెక్కించా రన్నారు.. 69నదులు రాష్ట్రంలో ఉండటం నిజంగా ప్రజలకు, రైతాంగానికి ఎంతోప్రయోజనం అన్నారు. గోదావరి, కృష్ణా,పెన్నా, వంశధార, నాగావళి లాంటి ప్రధాన నదులుండి రాష్ట్రంలో ఎందుకు సాగు పెరగటం లేదనే ఆలోచన జగన్ చేయకపోవటం నిజంగా రైతుల దౌర్భాగ్యమనే చెప్పాలన్నారు. ఇతర పార్టీలు, ప్రజలు ప్రశ్నిస్తే ఎదురుదాడి చేయటంతప్ప సమాధానం చెప్పలేని స్థితిలో జగన్ ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు బీజం వేస్తే, చంద్రబాబు కొత్తవి నిర్మించి సాగు ≫2

# పోలవరం పూర్తి చేస్తాం

### ఆ ప్రాజెక్టును పట్టించుకోని చంద్రబాబు

### కేంద్రం చేయాల్సిన ప్రాజెక్టును బాబు హయాంలో ఎందుకు తీసుకున్నారు?: మంత్రి అంబటి



**విజయవాడ, జులై29, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు తమప్రభుత్వం కచ్చితంగా పూర్తి చేస్తోందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఆయన కుమారుడు సిఎం జగన్ ప్రారంభిసారన్నారు. చంద్రబాబు ఈప్రాజెక్టును 72శాతం పూర్తి చేసానంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన పోలవరాన్ని దోచుకోవడానికి ఉపయోగించుకున్నారన్నారు.

పోలవరం ప్రాజెక్ట్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయంటే అందుకు బాధ్యుడు చంద్రబాబేనన్నారు. శనివారం అంబటి రాంబాబు విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబుపై విరుచుకుని పడ్డారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో చంద్రబాబు చేసిన ఆరోపణలపై తీవ్రస్థాయిలో స్పందించారు. పోలవరానికి, రాష్ట్రానికి చంద్రబాబే శని అంటూ అంబటి వ్యాఖ్యలు చేసారు.చంద్రబాబుకు చిత్తశుద్ధి పోలవరం మీద లేదన్నారు. వచ్చే డబ్బుమీద ఉందన్నారు. తమ వారికి కాంట్రాక్టుఇస్తే డబ్బులు వస్తాయని పోలవరం చుట్టూ తిరిగారన్నారు. ఆర్‌అండ్‌ఆర్ రాష్ట్ర ప్రభుత్వం చేయాలంటే చంద్రబాబు వెళ్లి ప్రెజెంటేషన్ చేస్తే అంగీకరించారా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాను వదులుకుని పోలవరం రాష్ట్ర ప్రభుత్వం కడుతుందన్నారు.పోలవరం ప్రాజెక్ట్‌కు 2013-14 సంవత్సరం రేట్ల ప్రకారం 2016లో చంద్రబాబు పోలవరంను ఎటిఎంగా వినియోగించుకున్నారని కేంద్రం చెప్పిందన్నారు. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 2017-18 రేట్లు ప్రకారం రూ.54,656 కోట్లు అయిందని అంబటి తెలిపారు. ఏటికేడ ప్రాజెక్టు రేటు పెరిగిపోతుందని చెప్పారు. కేంద్రం తీసుకోవాల్సిన ప్రాజెక్టును రాష్ట్రం ఎందుకు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేసారు. 2018లో పోలవరం చంద్రబాబు పూర్తి చేస్తామన్నారు. ఎక్కడ జరిగిందన్నారు.గత ప్రభుత్వంలోని వారంతా కలిసి పోలవరాన్ని ముంచేసారని విమర్శించారు.కాఫర్ డ్యాం కట్టకుండా దయాఫ్రం వాల్ ఎలా వేసారని నిలదీసారు.టిడిపి హయంలో పోలవరం ప్రాజెక్టు 48.39శాతం మాత్రమేనని తలిపారు.

చంద్రబాబు ఒక అబ్బాయిని, అటు ఇంకో అబ్బాయిని ఇటు పంపి పచ్చి అబద్దాలు ఆడుతున్నారన్నారు. పోతిరెడ్డిపాడు వరకు రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసారన్నారు. పోలవరం, పులిచింతలకు రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసారని గుర్తు చేసారు. 41.15 మొదటి స్టేజీ ఎత్తు అన్నారు. త్వరలో కేంద్రం మరో రూ.10వేల కోట్లు ఇస్తామన్నారన్నారు. దయాఫ్రంవాల్ పరిసర ప్రాంతాల్లో రిపేరుకు రూ.2002 కోట్లు ఇస్తామన్నారని తెలిపారు. 41.15కు మాత్రమే ప్రాజెక్టు ≫2

### బాణాసంచా గోడౌన్‌లో

## భారీ పేలుడు

### 8 మంది మృతి, 10 మందికి తీవ్ర గాయాలు

### తమిళనాడు కృష్ణగిరిలో దుర్ఘటన

**కుప్పం, జులై 29 ప్రభాతవార్త :** జనావాసాల మధ్య బాణసంచా సామగ్రి కలిగిన గోడౌన్‌లో సంభవించిన భారీ పేలుడుతో ఎనిమిది దుర్మరణం చెందిన సంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడు రాష్ట్రం జిల్లా కేంద్రమైన కృష్ణగిరి నగరంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం పలైపేట (పాతపేట) ≫2



పేలుడు ధాటికి ధ్వంసమైన ఇళ్లు



న్యూఢిల్లీలోని భారత్ మండపంవద్ద శనివారం అఖిలభారతీయ శిక్షా సమాగమం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదిస్తున్న ప్రధాని మోడీ

# ఉగ్ర గోదారి

తమ్మిలేరు, కొండేపూడి, జీడిగుప్ప, శ్రీరామగిరి, ఒడ్డుగూడెం గ్రామాలతో పాటు శబరి నది ఒడ్డును ఆనుకొని ఉన్న పత్తిపాక, చింతరేవుపల్లి, చోప్పల్లి, రామవరం, సోముల గూడెం తృష్టివారిగూడెం, గుండూవారిగూడెం గ్రామాల్లో దాదాపు ఇండ్లన్ని నీటమునిగాయి. వి.ఆర్.పురం మండల కేంద్రంలో కొంతమేర వరద చుటుముట్టగా ఒడ్డుగూడెం పూర్తిగా మునిగిపోయింది. దాంతో ప్రజలు కొండలపై, గుట్టలపై తలదాచుకుంటున్నారు. వర్షం లేకపోవటం కొంత ఉపశమనం కలిగించే అంశం. ఇక కూనవరం మండలంలోని శబరిరాయిగూడెం, కూనవరం, కొనరాజుపేట, బోజ్జరాయిగూడెం గ్రామాలు నీటమునిగాయి. ఎటపాక మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ఇళ్లు నీటమునగా గోదావరి మరింత పెరిగితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం. చింతూరు మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు నీటమునగాయి. మండలంలోని ఎజి కొడేరు, కుమ్మూరు, మల్లేతోట తదితర గ్రామాల్లో చాలా ఇళ్లు నీటమునగా అనేక గ్రామాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. ఒక వైపు పోలవరం కారణంగా బ్యాక్‌వాటర్, మరో వైపు గోదావరి, శబరి నదులు ఉగ్రరూపంతో వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా వందలాది ఇళ్లు నీటమునిగాయి. దాదాపు 11 రోజులుగా వరద ఉధృతి రెండు నదుల్లో కొనసాగుతుండగా భద్రాచలంవద్ద గోదావరి 56 అడుగులు, చింతూరు వద్ద శబరినది 42 అడుగులు దాటటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. అనేక గ్రామాల్లో ప్రజలు నిత్యవర సరుకులు, కూరగాయాలు దొరికే పరిస్దితి లేక అల్లాడుతున్నారు. కొన్ని గ్రామాలకు చింతూరు నుండి లాంచిల్లో, మత్యకారుల పడవల్లో కూరగాయాలు, నిత్యవర సరకులను తరలిస్తున్నారు. ఇప్పటికే విఆర్.పురం-కూనవరం మండలాల మద్య శబరి నదిపై నిర్మించిన వంతెన నీట మునిగింది.

కూనవరం వద్ద గోదావరి 54అడుగులు దాటి ప్రవహిస్తుంది. ఇప్పటి వరకు ప్రాథమిక అంచనాల ప్రకారం నాలుగు మండలాల్లో మొత్తం 16వేల కుటుంబాలు ముంపునకు గురైనట్టు అధికారుల అంచనావేస్తున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అనేక గ్రామాల్లో వరదనీరు వచ్చి చేరుతుండటంతో వరద భాధితులను ఎగవ ప్రాంతాలకు తరలించటానికి దాదపు 20 వరకు మరబోట్లను ఉపయోగిస్తున్నారు. ఇదే పరిస్దితి మరో రెండురోజుల వరకు కొనసాగవచ్చని సమాచారం. దాంతో వరద చుట్టు ముడుతున్న గ్రామాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/07/23

| DAY - SINGAM SERIES Dr No:197 | DAY - KUIL SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 465927 | 1st Prize Rs.100000/- 381595 |
| 2nd Prize Rs.7000/- 32752 | 2nd Prize Rs.7000/- 64452 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04401 32702 37823 45830 49199 | 04366 05649 07332 13666 19342 |
| 61386 63245 68237 87076 93776 | 50350 73888 81054 86060 99947 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0706 1224 2379 3422 4032 5749 6667 | 0632 2143 3340 5238 5687 7238 8095 |
| 7449 7594 8687 | 8131 8426 8697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0259 0700 2445 4133 6767 8278 8349 | 0020 0025 0472 2429 3627 3695 4148 |
| 8606 8824 9135 | 4379 5213 9329 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1095 2786 3510 5455 7424 8649 | 0000 1133 2534 4042 5235 7065 9121 |
| 0031 1248 2801 3748 5644 7476 8689 | 0053 1152 2645 4077 5259 7205 9368 |
| 0103 1311 2915 3893 5779 7522 8789 | 0152 1167 2808 4104 5360 7391 9410 |
| 0211 1382 2944 4035 5794 7734 9221 | 0201 1211 2853 4119 5622 7481 9412 |
| 0213 1556 2994 4168 6021 7749 9229 | 0266 1287 3112 4257 5685 7656 9495 |
| 0247 1599 3038 4177 6046 7899 9293 | 0462 1633 3117 4303 5905 7657 9749 |
| 0323 1617 3086 4298 6112 7958 9345 | 0480 1679 3375 4340 6153 7774 9832 |
| 0545 1764 3109 4666 6209 8005 9600 | 0535 1797 3391 4351 6161 8023 9930 |
| 0554 1790 3200 4676 6369 8047 9840 | 0648 2004 3596 4548 6313 8106 9931 |
| 0615 1880 3285 4821 6531 8227 9921 | 0719 2050 3682 4846 6363 8135 9995 |
| 0616 1952 3300 4895 6566 8251 | 0845 2126 3699 4960 6438 8149 |
| 0743 2221 3347 5141 7021 8296 | 0876 2281 3726 4970 6511 8476 |
| 0893 2388 3445 5168 7211 8305 | 0885 2357 3732 5034 6950 8865 |
| 0926 2579 3456 5401 7357 8358 | 0903 2447 3736 5121 7016 8935 |
| 0942 2714 3506 5410 7385 8514 | 1043 2473 3992 5226 7061 9014 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/07/23

| DAY - ROSA SERIES Dr No:197 | DAY - DEAR SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 814562 | 1st Prize Rs.100000/- 754414 |
| 2nd Prize Rs.7000/- 26250 | 2nd Prize Rs.7000/- 01935 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09744 13192 20329 25832 57012 | 00509 38259 39574 57046 58518 |
| 61508 61946 67641 80979 97494 | 65044 71514 76220 89526 98836 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2919 3165 4402 4702 6440 8003 8482 | 1089 1394 1768 2127 3198 3549 4049 |
| 9064 9383 9700 | 4609 5179 6227 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0893 1667 2978 3382 4320 6692 7316 | 0041 2053 2556 4697 5496 6153 6590 |
| 7429 8708 9403 | 6961 7538 9901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1528 2796 4201 5672 7031 8653 | 0170 1158 2444 4201 5785 7145 8782 |
| 0265 1565 2923 4307 5678 7067 9159 | 0186 1304 2534 4384 6049 7208 8943 |
| 0278 1699 3030 4328 5745 7451 9245 | 0202 1307 2605 4390 6079 7254 9061 |
| 0296 1717 3074 4452 6034 7555 9292 | 0251 1415 2617 4708 6100 7493 9119 |
| 0368 1777 3148 4651 6192 7645 9501 | 0265 1435 2669 4927 6236 7518 9150 |
| 0402 1943 3247 4727 6199 7836 9664 | 0320 1793 2828 4942 6370 7619 9229 |
| 0598 1981 3338 4866 6444 7844 9773 | 0369 1854 2946 5017 6441 7704 9338 |
| 0717 2113 3340 4881 6465 7900 9910 | 0415 1870 3291 5028 6464 7760 9740 |
| 0758 2122 3427 5027 6480 7922 9917 | 0470 1879 3475 5127 6491 7803 9859 |
| 1023 2183 3446 5271 6486 7949 9999 | 0680 1998 3651 5315 6599 8087 9882 |
| 1055 2264 3560 5372 6722 8020 | 0954 2085 3915 5485 6648 8152 |
| 1100 2312 3587 5430 6784 8189 | 0959 2135 3967 5520 6787 8272 |
| 1244 2500 3951 5512 6853 8193 | 0962 2288 3974 5710 6969 8276 |
| 1333 2549 4053 5607 6928 8356 | 0979 2322 4156 5747 7055 8559 |
| 1383 2636 4140 5666 6959 8608 | 0980 2348 4163 5778 7141 8699 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/07/23

| DAY - THANGAM SERIES Dr No:197 | DAY - VAIRAM SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.100000/- 196943 | 1st Prize Rs.50000/- 523876 |
| 2nd Prize Rs.7000/- 28105 | 2nd Prize Rs.7000/- 63531 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23615 36238 36861 41508 46251 | 01514 10263 56982 64844 65141 |
| 53616 61395 66143 71808 90366 | 67372 67665 79810 90809 91822 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0220 2328 3912 5656 7417 7640 9011 | 1528 1568 2691 3054 3616 4838 5148 |
| 9233 9627 9990 | 7478 8519 9521 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1168 1731 1748 2758 3462 4078 5598 | 0145 0406 2928 4779 6821 6919 7767 |
| 6971 8002 8312 | 7967 8516 9886 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 2600 4348 5431 6632 8140 9314 | 0138 1961 3226 5099 6212 7525 8831 |
| 0239 2769 4393 5458 6761 8145 9354 | 0189 2136 3271 5171 6350 7536 8983 |
| 0240 3003 4505 5638 6859 8258 9374 | 0289 2191 3277 5339 6391 7543 9163 |
| 0407 3024 4538 5646 7055 8381 9431 | 0753 2192 3287 5341 6434 7577 9255 |
| 0463 3081 4629 5714 7101 8383 9517 | 1051 2318 3305 5365 6466 7621 9409 |
| 0590 3126 4705 5755 7123 8456 9597 | 1058 2514 3324 5391 6552 7631 9706 |
| 0644 3240 4876 5769 7237 8659 9836 | 1163 2554 3395 5423 6583 7835 9724 |
| 0763 3443 4910 5790 7355 8705 9937 | 1205 2612 3413 5572 6700 7848 9835 |
| 0899 3457 4912 5920 7510 8714 9961 | 1310 2780 3610 5577 6750 7876 9838 |
| 1757 3502 5006 5960 7514 8990 9988 | 1333 2901 3630 5764 6826 7975 9887 |
| 2014 3521 5139 6158 7517 9020 | 1424 2995 3631 5813 7054 8049 |
| 2022 3848 5157 6339 7525 9042 | 1444 3088 3686 5992 7087 8070 |
| 2211 3982 5261 6519 7743 9136 | 1564 3113 3824 6029 7270 8484 |
| 2229 4021 5389 6586 8028 9266 | 1628 3127 4204 6102 7321 8489 |
| 2256 4073 5403 6603 8107 9281 | 1648 3143 4563 6206 7463 8698 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:197 | DAY - MANI SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 365606 | 1st Prize Rs.50000/- 947549 |
| 2nd Prize Rs.7000/- 11699 | 2nd Prize Rs.7000/- 22118 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00699 23975 26080 47760 57618 | 16026 37109 37866 46563 52080 |
| 58298 63184 71238 83928 84656 | 52186 62811 63190 81032 88673 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0600 0608 1485 1598 4124 4856 6267 | 0345 1748 1936 4042 6413 7450 7522 |
| 7351 7946 9856 | 7724 7820 9758 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0509 2297 4393 4590 5508 6341 7896 | 1602 2090 2951 4798 5201 5319 6539 |
| 9653 9659 9714 | 7104 8783 8841 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1388 2856 3999 5822 7646 9500 | 0110 1864 3086 4205 5952 7107 8367 |
| 0231 1487 2967 4021 6335 7692 9536 | 0469 1872 3255 4228 5979 7225 8381 |
| 0330 1730 3044 4305 6439 7749 9541 | 0606 1883 3300 4298 5984 7243 8412 |
| 0333 1895 3101 4875 6529 7872 9570 | 0880 1958 3457 4530 6000 7295 8847 |
| 0336 1964 3113 4906 6616 8131 9627 | 0923 1985 3459 4685 6255 7317 8978 |
| 0555 2003 3282 5039 6666 8226 9845 | 1081 2132 3508 4721 6316 7343 9459 |
| 0558 2043 3292 5204 6706 8299 9850 | 1159 2281 3590 4731 6408 7455 9632 |
| 0631 2111 3350 5317 6762 8632 9925 | 1176 2355 3651 4892 6421 7511 9766 |
| 0734 2206 3483 5333 6781 8866 9944 | 1185 2461 3789 4940 6450 7543 9791 |
| 0746 2250 3595 5460 6877 8920 9955 | 1198 2485 3810 5080 6548 7648 9884 |
| 0885 2539 3624 5602 6899 9044 | 1204 2515 3953 5149 6558 7827 |
| 0910 2546 3664 5620 6985 9117 | 1567 2560 3968 5162 6793 8009 |
| 0914 2635 3795 5625 7000 9159 | 1794 2584 4079 5281 6816 8113 |
| 1011 2640 3823 5711 7096 9163 | 1856 2779 4109 5507 7074 8270 |
| 1340 2817 3922 5759 7400 9405 | 1861 2963 4173 5731 7103 8306 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/07/23

| DAY - KUMARAN SERIES Dr No:197 | DAY - VISHNU SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.50000/- 229460 | 1st Prize Rs.50000/- 536588 |
| 2nd Prize Rs.7000/- 75702 | 2nd Prize Rs.7000/- 82951 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18110 29776 39502 44834 58704 | 07443 37718 40210 46136 50878 |
| 64501 69409 74076 76184 80910 | 62157 67096 67450 78150 92639 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0083 0769 1423 1482 2753 4690 8707 | 0268 1354 1728 2243 2329 3844 4540 |
| 9168 9696 9706 | 5138 6712 8854 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2956 4293 4426 4621 7356 7748 8660 | 1752 2153 2947 4277 6435 6639 7738 |
| 8897 9347 9767 | 8433 9626 9728 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1662 3705 4930 5927 7445 8923 | 0205 1556 3326 4511 6293 7913 9553 |
| 0106 1668 3959 5023 6024 7515 9181 | 0219 1870 3367 4534 6449 7989 9560 |
| 0174 1676 4081 5026 6063 7664 9251 | 0347 2021 3416 4551 6523 8328 9667 |
| 0408 1723 4124 5155 6164 7825 9472 | 0412 2287 3472 4580 6711 8772 9672 |
| 0626 2012 4268 5277 6166 7889 9549 | 0554 2435 3615 4737 6788 8813 9701 |
| 0675 2066 4339 5396 6252 8119 9550 | 0606 2584 3619 4750 6885 8852 9775 |
| 0682 2136 4416 5485 6253 8191 9882 | 0785 2614 3775 4755 6891 8900 9801 |
| 0740 2434 4466 5495 6258 8329 9900 | 0903 2629 3778 4888 6905 9154 9832 |
| 0806 2727 4480 5518 6353 8330 9929 | 0931 2636 3809 5014 7055 9207 9867 |
| 0919 2785 4513 5535 6361 8387 9965 | 0966 2649 3981 5067 7111 9273 9878 |
| 1057 3008 4566 5646 6473 8537 | 0984 2790 4003 5144 7197 9293 |
| 1179 3086 4576 5699 6644 8676 | 1010 2921 4028 5240 7316 9405 |
| 1216 3309 4722 5724 6922 8688 | 1068 3154 4316 5367 7613 9424 |
| 1345 3376 4755 5801 7012 8725 | 1264 3259 4401 5558 7669 9452 |
| 1551 3488 4915 5842 7070 8883 | 1424 3302 4436 5846 7898 9499 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/07/23

| SWARNALAXMI SERIES Dr No:197 | DAY - LION SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564205 | 1st Prize Rs.50000/- 728709 |
| 2nd Prize Rs.7000/- 75533 | 2nd Prize Rs.7000/- 39944 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18641 29304 31206 42471 53142 | 17731 28826 39466 41917 52736 |
| 53503 64834 75707 86445 97575 | 63615 63796 74282 85541 96627 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0122 0673 0730 1922 3704 3833 4053 | 0319 0537 1355 1546 1990 2121 4202 |
| 6239 8331 9621 | 5326 5401 5875 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0370 0527 0920 1547 1854 2006 2783 | 0605 1860 1999 2022 3022 4849 5465 |
| 6813 6978 9641 | 8218 8667 9630 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1729 3669 4603 5868 7244 8658 | 0122 1691 3087 3958 5707 7178 9077 |
| 0152 1776 3890 4649 5891 7250 8801 | 0213 1746 3121 3973 5784 7220 9279 |
| 0205 1805 3979 4664 5922 7382 8805 | 0332 1882 3218 4056 5935 7367 9500 |
| 0265 1830 4088 4675 5969 7423 8912 | 0520 1903 3228 4111 6023 7372 9534 |
| 0298 1840 4101 4676 5986 7542 9022 | 0638 1971 3269 4237 6154 7761 9689 |
| 0600 2002 4115 4825 5989 7650 9390 | 0724 2216 3370 4273 6446 7966 9697 |
| 0749 2305 4139 4900 6200 7686 9397 | 0779 2225 3537 4292 6700 8024 9764 |
| 0871 2451 4179 5007 6274 7715 9931 | 0788 2273 3651 4326 6763 8347 9843 |
| 1104 2561 4181 5168 6294 8053 9949 | 0810 2319 3686 4967 6806 8395 9875 |
| 1163 2648 4289 5295 6353 8144 9995 | 1014 2511 3702 5019 6833 8438 9931 |
| 1273 2686 4303 5332 6370 8302 | 1044 2554 3724 5040 6869 8492 |
| 1455 2922 4347 5543 6546 8359 | 1261 2690 3731 5075 6977 8548 |
| 1522 3301 4414 5624 6886 8382 | 1521 2976 3772 5188 7005 8926 |
| 1544 3411 4443 5654 6962 8488 | 1533 3050 3809 5315 7025 8973 |
| 1576 3528 4466 5675 7204 8602 | 1684 3072 3818 5527 7071 9067 |

# ఇక రహదారుల విస్తరణ

విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్దానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహాయంలో మందకొడిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు.. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్దపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు, రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు, -అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. తూర్పు గోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు, రవాణా వ్యవస్థ పటిష్ట తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టీపీటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలోమీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్దికరంగం శరవేగంగా అభివృద్ది చేందుతుందన్నారు. అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు. విశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ది చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహాక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ది చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్దను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ది జరుగలేదన్నారు. రవాణా వ్యవస్దపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హాయాంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు.

## పోలవరం పూర్తి చేస్తాం

పూర్తవుతుందనడం సరికాదన్నారు. ఆర్ అండ్ ఆర్‌కు ఆలస్యం కారణంగా పెరిగిన మొత్తాన్ని కేంద్రమే భరిస్తుందన్నారు. చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి తనను ఆంబోతు అన్నారని ఆవేశం వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ అల్లుడు అవ్వడం వలన చంద్రబాబు ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. కింది స్థాయి నుంచి వచ్చిన తనను ఇష్టానుసారంగా అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. చంద్రబాబు నన్ను ఆంబోతు అన్నప్పుడు ఆయన ఆంబోతులకు ఆవులను సరఫరా చేసినట్లు కలిపి చదువుకోవాలన్నారు. చంద్రబాబు ఇంటిపేరు నారా కాదు శని అన్నారు. శని చంద్రబాబు నువ్వు వచ్చే ఎన్నికల్లో ప్రజలు దృష్టిలో శనివి నిన్ను వదిలించుకుంటారన్నారు. పవన్ కల్యాణ్ బ్రోచిత్రంలోతనపై వ్యంగ్య పాత్రను సృష్టించాడన్నారు. బాలాజీ టీవీ వంటి బాధ్యతలను అప్పగిస్తే మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక దాడులకు పాల్పడిన వ్యక్తులను పక్కన చేర్చుకున్న దిగజారుడు రాజకీయం పవన్‌దన్నారు.



శనివారం మేఘాలయ అసెంబ్లీలో నిర్వహించిన కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ 20వ వార్షిక సదస్సుకు హాజరైన స్పీకర్ ఓంబిర్లా, తదితరులు

# నా మాటలు మార్చేశారు

● సిబిఐపై అజయ్ కల్లం ఆరోపణలు ● హైకోర్టులో పిటిషన్ ● వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివేకా హత్య కేసును విచారిస్తున్న సిబిఐపై ఎపి మాజీ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం తెలంగాణ హైకోర్టులో శనివారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో తన వాంగ్మూలం తీసుకున్న సమయంలో తాను చెప్పిన విషయాలను కాదని సిబిఐ అధికారులు ఏవేవో అంశాలను తమ ఛార్జి షీట్‌లో పేర్కొన్నారని అజయ్ కల్లం తన పిటిషన్‌లో వెల్లడించారు. 2023 ఏప్రిల్ 23వ తేదీన సిబిఐ అధికారులు తన వాంగ్మూలం నమోదు చేసిందని, వివేకా హత్య జరిగిన రోజున ఏం జరిగిందనే దానిపై తనకు తెలిసిన విషయాలను వివరించానని ఆయన తెలిపారు. 2019 మార్చి 15వ తేదీన ఉదయం జగన్ నివాసంలో మ్యానిఫెస్టో సమావేశం ప్రారంభమ య్యిందని, ఈ సమావేశం మొదలైన గంట్నర తరువాత అటెండర్ వచ్చి డోర్ కొ ట్టారని అజయ్ కల్లం తెలిపారు. దీంతో జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి బయటకు వెళ్లి, తిరిగివచ్చి జగన్‌కు ఏదో చెప్పార ని అజయ్ కల్లం తెలిపారు. ఆ తరువాత జగన్ షాక్‌కు గురైనట్లుగా లేచి చిన్నాన చనిపోయారని చెప్పారని అజయ్ కల్లం హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వివరించారు. ఇదే విషయాన్ని తాను సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించానని, అంతకుమించి మరేమి చెప్పలేదని ఆయన వెల్లడించారు. జగన్ భార్య భారతి ప్రస్తావన కానీ, ఇతర అంశాలను కానీ తాను సిబిఐకి వె ల్లడించలేదని, కనీసం వాటి ప్రస్తావన కూడా తేలేదని ఆయన తెలిపారు. అయితే వివేకా హత్య కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తాను చెప్పని అంశాలు అనేకం వున్నాయని, వీటిని చూస్తే సిబిఐ అబద్దాలు ఆడుతున్నట్లుగా వుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా వుందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలం అంశానికి సంబంధించి తాను చెప్పని వివరాలను కొట్టి వేయాలని ఆయ న హైకోర్టును కోరారు.

# ఘనంగా రొట్టెల పండుగ

కావలసిన రొట్టెను పట్టుకోవడం ఈ పండుగ ప్రధానాంశం. ఈ పండుగ ఆగస్టు 2వ తేది వరకు అధికారికంగా జరగనుంది. తొలి రోజు శనివారం భక్తులతో బారాషహీద్ దర్గా ప్రాంగణం పోటెత్తింది. సర్వాంగ సుందరంగా స్వర్ణాల చెరువు ఘాట్లు తయారై స్వచ్ఛమైన జలాలతో ఏర్పాట్లు చేశారు. స్వర్ణాల చెరువులో పుణ్య స్థానం ఆధ్వర్యంలో కోరికల రొట్టెలు ఒకరికొకరు మార్చుకున్నారు. ఈ రొట్టెల పండుగ విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఎం.హరినారాయణ, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో అధికారులకు ఎప్పటికప్పుడు, సూచనలు, సలహాలు అందజేయడమే కాకుండా బారాషహీద్ దర్గా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది రొట్టెల పండుగలో పాల్గొని భక్తులకు కావలసిన ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# ప్రాజెక్టుల సందర్శన

విస్తీర్ణం పెంచారన్నారు.. సాగునీటి రంగంలో ఏప్రభుత్వం , ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప పనులను ఎన్టీఆర్, చంద్రబాబు చేసి చూపించారని అన్నారు. 2014-19లో టిడిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ.62 వేల కోట్లు ఖర్చుపెడితే, జగన్‌రెడ్డి నాలుగేళ్లలో రూ.22 వేల కోట్లు కూడ పెట్టలేదన్నారు. జగన్‌కు అత్యంత ఆప్తుడైన ఇరిగేషన్ అధికారే చంద్రబాబు ఐదేళ్లలో రూ.1680 కోట్లు ఖర్చుపెట్టి, ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులను, ఎంతశాతం పూర్తిచేశారో చెప్పారన్నారు. జగన్ ఈ నాలుగేళ్లలో కేవలం రూ.320 కోట్లే ఖర్చుపెట్టారని, అదీ పనులు చేయటానికి కాకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని చెప్పారు.. పోలవరం సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల స్థితిగతులను తమ పార్టీ అధినేత చంద్రబాబు మీడియా సాక్షిగా ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారన్నారు.. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళ్లకు కట్టినట్టు వాస్తవాలను రైతులకు తెలియజేశారని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో రైతులకుఎలాంటి సాయం అందింది, వారికి అండగా నిలిచి, ఎలా ఆదుకున్నామో, ఈ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు తప్ప మరో గత్యంతరం లేని పరిస్థితి ఎందుకొచ్చిందో వివరించారని చెప్పారు..

**1 నుంచి 10వరకు అధినేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన.. ప్రాజెక్టుల వద్దే బస**

రాష్ట్రంలోని ప్రాజెక్టుల దుస్థితిని తెలియజేసి, ప్రజలనుచైతన్య పరచటానికి ఆగస్టు 1 నుంచి 10 తేదీ వరకు తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రాజెక్టుల వద్దకు వెళ్లనున్నారని అచ్చెన్నాయుడు వివరించారు.. టిడిపి ప్రభుత్వంలో కళకళలాడిన సాగునీటి ప్రాజెక్టులు, రైతన్నల ముఖాలు నేడు వెలవెలబోతున్న తీరుని ఆయన ప్రజలకు వివరిస్తారని తెలిపారు.. పెన్నా నది నుంచి వంశధార వరకు రాష్ట్రంలోని అన్ని నదులపై ఉన్నప్రాజెక్టులను పరిశీలించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలముందు ఉంచనున్నారని వెల్లడించారు.. అన్ని జిల్లాలకు వెళ్లి తెదేపా హయాంలో ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చుపెట్టి , ఎంత పూర్తిచేశాం, ఎన్ని ఎకరాలకు నీరిచ్చామనే వాస్తవాలు తెలియజేస్తారని తెలిపారు. అధికారికంగా జీవోలు ఇచ్చి మరీ జగన్ ఏ ప్రాజెక్టును ఎలా నాశనం చేశారో, రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఎలా నిర్వీర్యం చేశారో వివరిస్తారని తెలిపారు.

# గోడౌన్‌లో భారీ పేలుడు

ప్రాంతంలో రవి అనే వ్యక్తి బాణసంచా గోడౌన్ నిర్వహిస్తున్నాడని తెలిపారు. శనివారం ఉదయం ఒక్కసారిగా గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించినట్లు చెప్పారు. ఈ పేలుడు ధాటికి పాతపేట ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. బాణసంచా గోడౌన్‌లో పేలుడు సంభవించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున అగ్నిజ్వాలలు చెలరేగాయి. పేలుడు ధాటికి గోడౌన్‌తో పాటు పక్కన ఉన్న హోటల్, ఓ ఇల్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ దుర్ఘటనలో దుకాణ యజమాని రవి, అతని భార్య జయశ్రీ, కుమార్తె రితిక, కుమారుడు రితీష్, హోటల్ నిర్వాహకురాలు రాజేశ్వరితో పాటు గోడౌన్ సమీపంలోనే నివాసం ఉంటున్న ఇబ్రహీం, ఇమ్రాన్‌లతో పాటు మరొకరు మృతి చెందినట్లు తెలిసింది. మరో పదిమందికి తీవ్రగాయాలయ్యాయి. కాగా సంఘటన జరిగిన సమయంలో శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారు. వారిని ఫైర్ సిబ్బంది, పోలీసులు రక్షించేందుకు రంగంలో దిగారు. క్షతగాత్రులను హుటాహుటిన కృష్ణగిరి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి ఇళ్లు శిథిలంకావడంతో పాటు ఏడుమంది మృతి చెందిన నేపథ్యంలో సంఘటనా స్థలంలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. పలు మృతదేహాలు ఛిద్రమయ్యాయని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా కలెక్టర్ సరయు, జిల్లా ఎస్పీ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. బాణసంచా గోడౌన్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు సమీపంలోని ఇళ్లు, హోటల్‌కు వ్యాపించాయని కలెక్టర్ తెలిపారు. పేలుడు ధాటికి మూడు ఇళ్లు, హోటల్ శిథిలమయ్యాయని పేర్కొన్నారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడ్తామని కలెక్టర్ ప్రకటించారు. మృతదేహాలను కృష్ణగిరి ఆస్పత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. కృష్ణగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎస్‌ఎల్‌వి సి-56 ప్రయోగం

కమర్షియల్‌గా సక్సెస్ అవుతోంది. ఇప్పటికి 34 దేశాలకు చెందిన 424 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి మన ఘనతను నిరూపించుకున్నారు. ఇదిలావుంటే షార్ నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే ప్రయోగాల్లో ఆదివారం చేపట్టనున్నది. 90వ ప్రయోగం. 2023లో ఇది 6వ ప్రయోగం కావడం విశేషం. ఉదయం పూట ప్రయోగం ఉన్నప్పటికీ షార్ అధికారులు వీక్షకులను ఆహ్వానించారు. రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించే అవకాశాన్ని మరోసారి కల్పించారు. ఈ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటతో పాటు సమీపంలోని అడవుల్లోనూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటు సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలోను తనిఖీలు నిర్వహిస్తున్నారు. షార్‌లో గత కొంతకాలంగా సింగపూర్ శాస్త్రవేత్తలు మకాంపెట్టి తమ ఉపగ్రహాల ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు. ఇస్రో కేంద్రాలకు చెందిన వివిధ డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు కూడా షార్‌లోనే ఉన్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆనవాయితీని మరచిపోకుండా సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగంగా ఛైర్మన్ పేర్కొన్నారు. పిఎస్‌ఎల్‌వి రాకెట్లు ఎప్పుడూ తమకు విజయాలను అందిస్తుంటాయని, ఆదివారం జరిగే ప్రయోగం కూడా సక్సెస్ అవుతుందని ఆయన నమ్మకంగా చెప్పారు. ఆగస్టు నెలలోనే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, సెప్టెంబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన టెస్ట్ వెహికల్ మిషన్‌ను ప్రయోగిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

**30-7-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
ద్వాదశి ఉ.06-48; త్రయోదశి తె.04-58
మూల రా.07-35
వర్జ్యం సా.06-02 ల 07-35
తిరిగి వర్జ్యం 04-41 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలు సానుకూలం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. అనుకున్న పనులు పూర్తవుతాయి.

**మీనం:** ఆకస్మిక ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలనం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

30-07Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:05 AM Page 1



# నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



ఊడిమూడిలంకలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**ఉమ్మడి తూర్పుజిల్లా బ్యూరో, జులై 29, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరదనీరు పోటెత్తడంతో గోదావరి నది పొంగిపొర్లుతోంది. దీంతో వైనతేయ, వశిష్ట నదీపాయలకు భారీగా వరదనీరు చేరడంతో పి.గన్నవరం నియోజకవర్గంలో పలు లంక గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పి.గన్నగరం నియోజక వర్గంలోని పలుగ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా శనివారం పర్యటించి, బాధితులను పరామర్శించారు. పి.గన్నవరం మండలం ఊడిమూడిలంకలో గ్రామంలో వరద ముంపుబారిన పడిన గిరిజన చెంచుతెగకు చెందిన ఏడు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, సురక్షిత త్రాగునీరు ప్యాకెట్లును పంపిణీ చేసారు. ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను వరద ముంపు బాధితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముంపు బాధిత కుటుంబాల యోగక్షేమాల గురించి ఆరా తీసిన ఆయన అధికార యంత్రాంగం హెచ్చరికలకు అనుగుణంగా రక్షణ పొందాలని సూచించారు.

అలాగే లంకల గన్నవరంలో వరద బాధితుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. క్రమంగా వరదనీరు పెరుగుతున్న కారణంగా స్థానిక నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సహాయ, సహకారాలు అందించాలన్నారు. అదేవిధంగానాగుల్లంక గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మామిడికుదురు మండలం అప్పన పల్లిలో వరదనీటిలో మునిగిన కాజ్వేను పరిశీలించారు. నీటి ప్రవాహంలోకి ఎవ్వరినీ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కాజ్వేను దాటేందుకు ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను వినియోగించుకోవాలని స్థానికులు సూచించారు. ఆయనవెంట కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పారిశుధ్య విభాగం ఎస్.ఇ.సిహెచ్.ఎన్.వి. కృష్ణా రెడ్డి, డిఇ పద్మనాభం, పి.గన్నవరం మండలం ప్రత్యేక అధికారి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి టి.వెంకటేశ్వర్లు, తహాశీల్దారు రవీంద్రనాథ్ టాగూర్, ఎంపీడీఓ ఎం.భారతిలు ఉన్నారు. అలాగే ఉమ్మడి తూర్పుజిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, అమలాపురం పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జి గంటి హారీష్‌మాధూర్‌లు అయినవిల్లి మండలంలో వరద నీటిలో మునిగిన వెదురు బిడియం కాజ్వేను పరిశీలించారు. అలాగే అంబాజీ పేట మండలంలోని వైనతేయ నదీ పరివాహక ప్రాంతాలలోని వాకలగరువు, తొండవరం, నందంపూడి గ్రామాల్లో వరదనీరు పెరగడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమవుతున్నారు.



## వర్షాభావ పరిస్థితులు నెలకొన్న జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి

**విజయవాడ, జులై29,ప్రభాతవార్త్తప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ఆరు జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు వీలుగా కంటిన్జెన్సీ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వరద, కరువు పరిస్థితులపై శనివారం విజయవాడ లోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ఆయన వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యావన, పట్టు పరిశ్రమలశాఖలతో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కంటిన్సీ ప్రణాళిక అమలకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అదే విధంగా అధిక వర్షాలు కారణంగా వరి నారుమడులు దెబ్బతిన్న రైతులకు స్వల్పకాలంలో దిగుబడినిచ్చే విత్తనాలు సరఫరాకు కుడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు పశుగ్రాసం సరఫరా చేయడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ రాష్ట్రంలో ఖరీఫ్‌లో మొత్తం 34,39లక్షల హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 9.22లక్షల హెకార్డుల్లో వివిధ పంటలు వేసారని తెలిపారు.

## మొహారం శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, జులై29, ప్రభాతవార్త ప్రతినిధి :** ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహారం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మొహారం పండుగను పురస్కరించుకొని ట్విట్టర్ వేదికగాను, ఒక ప్రకటనపరంగాను ఆయన స్పందిస్తూ... "ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహారం. పవిత్ర యుద్ధంలో వీర మరణం పొందిన ఇమాం హుస్సేన్ త్యాగం వెలకట్టలేనిది. ఈ పవిత్రమైన సంతాప దినాలు (పీర్ల పండుగ) రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. మొహారం పండుగ భారతీయ జీవన విధానంలోని భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమన్నారు. హిందువుల సైతం పీర్ల పండుగలో పాల్గొంటారన్నారు. భారత దేశంలో మనం జరుపుకునే పండుగలన్ని మతాలకతీతంగా ఉండటం ఆదర్శనీయమన్నారు. త్యాగాలకు ప్రతీకమైన మొహారం ప్రతి ముస్లింకు అత్యంత శ్రద్ధతోకూడిన పండుగన్నారు. ఈ పండుగ సందర్భంగా ఇస్లామ్ మతాన్ని ఆచరించే ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. మానవతా విలువలను పెంపోందించే. పెద్దలను గౌరవించమని ప్రభోదించే ఈ పండుగ అందరికి ఆదర్శనీయం కావాలన్నారు.

ఈ పండుగను ముస్లిములు నెల రోజుల పాటు పాటిస్తారు. పెద్దలను స్మరించుకుంటారు. వీరులకు నివాళులర్పిస్తారు.



## అప్రమత్తంగా ఉండాలి

### - మంత్రి విశ్వరూప్

**అమలాపురం,జులై 29, (ప్రభాతవార్త):** వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులో వరద ప్రభావిత ప్రాంతంలో మంత్రి పర్యటించారు. గ్రామ పంచాయతీ పరిధిలో పల్లిపాలెం రేవు వద్ద గోదావరి వరద ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. అదేవిధంగా వరద బాధితులకు పునరావాస కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భోజనాల తయారీని వసతులను కూడా ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు. మంత్రి వెంట ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ప్యానెల్ ద్వారా రూ.2కోట్ల మొక్కలు పంపిణీ

### రైతుల నుంచి ప్రత్యక్ష కొనుగోలు



రౌతుసూరమాలలో ఉన్న గ్రీన్‌ప్యానల్ పరిశ్రమ ఇదే

**తొట్టంబేడు, జులై 29 ప్రభాతవార్త:** పరిశ్రమలు కేవలం ఉపాధికోసమే కాకుండా రైతుల సంక్షేమానికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. మండలంలోని రౌతుసూరమాల గ్రామం సమీపంలో సుమారు రూ.758.15కోట్ల పెట్టుబడితో ఇంటీరియర్ వర్క్స్, ఫర్నిచర్ తయారీ రంగంలో పేరుపొందిన గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ఏర్పాటుచేసింది. ఈపరిశ్రమలో మీడియం డెన్సిటీ ఫైబర్‌బోర్డు తయారీ ప్లాంటు ఏర్పాటు చేయడం ద్వారా పలువురికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దేశంలోని గుజరాత్, నాగాలాండ్, ఉత్తరాఖండ్ తదితర చోట్ల తమ ఉత్పత్తుల తయారీ యూనిట్లు కలిగి ఉన్న ఈసంస్థ తన రెండవ మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు ఏప్రిల్‌లో ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈపరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 225మందికి, పరోక్షంగా 350మందికి ఉపాధి అవకాశాలు కలుగడంతో పాటు మరింతమందికి ఉపాధికల్పిస్తోంది. పరిశ్రమలో రోజుకు 1200క్యూబిక్ మీటర్ల ఎండీఎఫ్ బోర్డు తయారీ సామర్థ్యం కలిగిన ప్లాంటును నెలకొల్పారు. పరిశ్రమకు నీటి సౌకర్యాన్ని కూడా మండలానికి వరంగాఉన్న తెలుగుగంగ కాలువ నుంచి నీటిని అందిస్తోంది. పారిశ్రామికంగా గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ముందంజలో ఉందనడంలో సందేహం లేదు. అంచెలంచెలుగా అభివృద్ధి చెందిన పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా చేపట్టింది. ఇందులో భాగంగా రౌతుసూరమాల గ్రామంలో వాటర్‌ప్లాంటు, పాఠశాలకు బెంచీలు, చిన్నారులకు అవసరమైన విద్యాసామగ్రిని అందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతోంది.

**రైతుల నుంచి ప్రత్యక్ష కొనుగోలు..**

పరిశ్రమలు కేవలంతమ ఉత్పత్తులకే కాదని రైతులకోసం, సమీపంలోని గ్రామాల అభివృద్ధికోసం ముందుందని యాజమాన్యం తెలిపింది. రౌతుసూరమాల గ్రామంలో ఉన్న గ్రీన్‌ప్యానెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతిష్టాత్మకమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిందని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా యాజమాన్య నిర్వాహకులు మాట్లాడుతూ ఈ మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుంచి గ్రీన్‌ప్యానెల్ యాజమాన్యం యొక్క టెక్నికల్ పరిజ్ఞానంతో బీడు, బంజరు, ఇసుక మరియు ఎర్రనేలలు సునాయాసంగా పెరిగే క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన కాండం నిటారుగా పక్క కొమ్మ లేకుండా అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ కలప దిగుబడినిచ్చే నీలగిరి మొక్కలను కంపెనీ నుంచి ఐదు కిలోమీటర్లు పరిధి దాటిన రైతులందరికీ 'సబ్సిడీ' పద్ధతిలో మరియు ఐదు కిలోమీటర్లు పరిధిలో ఉన్న రైతులందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. కంపెనీ నుంచి 100కి.మీ పరిధిలో ఉన్న గ్రీన్‌ప్యానెల్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఖాళీగా ఉన్న వృదా భూములను సాగులోకి తీసుకురావడం ద్వారా కుటుంబ వలసలను తగ్గించడంలో ఫారమ్ ఫారెస్ట్రీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మరిన్ని మెరుగైన సేవలను రైతులకు అందించేందుకు కంపెనీ ఓ ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి అర్హత సాధించిన సిబ్బం దిని నియమించి వారి ద్వారా రైతులందరికీ సకాలంలో క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన జామాయిల్/తైలం మొక్కలను అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పునాదులు వేస్తుందన్నారు. అంతేకాకుండా కంపెనీ తరపున సామాజిక కార్యక్రమాలు చేస్తుందన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అమలు చేయబడుతున్నాయన్నారు. ఈఏడాది గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ ద్వారారూ.2కోట్లు అధిక దిగుబడిగల యూకలిప్టస్ క్లోనల్ మొక్కలను సరఫరా చేశామని మరియు ఉద్యోగులు నాటడానికి ముందు మరియు నాటిన తర్వాత రైతులకు సలహాలను అందిస్తున్నామని కంపెనీ యాజమాన్యం పేర్కొంది.

## వారాంతంలో తిరుమలలో తగ్గిన భక్తులు

**తిరుమల,జులై 29 ప్రభాతవార్త్తప్రతినిధి:** ఉభయ తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా తిరుమలలో భక్తులు తగ్గుముఖం పట్టారు. వారాంతం వరుసగా శని, ఆదివారాలు సెలవులు వచ్చినా తిరుమలకొండపై శనివారం సాధారణంగా భక్తులు ఉన్నారు. సర్వదర్శనం 8గంటల్లోపే భక్తులకు కల్పించేలా టిటిడి చూస్తోంది. శనివారం ఉదయం 7గంటలకు వైకుంఠంలో 10కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 10 గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# నల్లమల, శేషాచల అభయారణ్యాల మధ్య కారిడార్

### పెద్దపులుల రాకకు మార్గం సుగమం: రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి



**తిరుపతి,జులై 29ప్రభాతవార్త్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నల్లమల, శేషాచల అభయారణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుతో నల్లమలలో ఉన్న పెద్ద పులులు ఇక్కడకు రావడానికి వీలుంటుందని, చిరుతలు, పెద్దపులులు ఉండే విధంగా ఏర్పాటుతో అటవీసంరక్షణకు దోహదపడుతుందని రాష్ట్ర అటవీ భూగర్భగనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మనరాష్ట్రం పులుల సంరక్షణలో గణనీయంగా అభివృద్ధి సాధించిందని, శేషాచల నల్లమల అభయరణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. శనివారం 50వ గ్లోబల్ టైగర్ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి ఎస్వీ జంతుప్రదర్శనశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పిసిసిఎఫ్ మధుసూధన్‌రెడ్డి, అడిషనల్ పిసిసిఎస్ శాంతిప్రియపాండే, సిసిఎఫ్ నాగేశ్వర రావు, జూపార్కుక్యూరేటర్ సి.సెల్వంతో కలసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

2010లో 45పులులుఉండగా నేడు80కిపైగా ఉన్నాయన్నారు. పులులు పెరగడం వల్ల అటవీసంపద దోచుకునే వారికి భయం ఉంటుందన్నారు. గత 12సంవత్సరాల ముందు అటవీశాఖా మంత్రిగా ఉన్న సమయంలో పులుల లెక్కింపుకు శ్రీశైలంలో చిన్నపాటి లాబ్‌పింగర్ ఆధారంగా చేసేవారని, ఇప్పుడు శాస్త్రీయంగా ఖచ్చితంగా లెక్కించడానికి స్టిల్, వీడియో, డ్రోన్ వంటి కెమెరాలు ఉన్నాయన్నారు. శేషాచలంఅడవుల్లో నేడు పెద్దపులులు లేవని, అయితే మామండూరు గెస్ట్ హౌస్‌లో బ్రిటీష్‌వాళ్లు పెద్దపులిని వేటాడినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.

## అక్రమ రవాణా బాధిత మహిళలకు ఆర్థిక, సామాజిక సాధికారత అందించాలి

### అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో 'విముక్తి' నాయకులు



అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవంలో 'విముక్తి' నాయకులు

**విజయవాడ,జులై29,ప్రభాతవార్త్తప్రతినిధి:** మానవ అక్రమ రవాణా, వ్యాపారలైంగిక దోపిడికి గురైన బాధితులను పునరావాసం, సాధికారత పేరుతో జైళ్లనుతలపించే 'షెల్టర్ హోమ్'లో నెలలు, సంవత్సరాలు తరబడి నిర్భందించకుండా వారికి 'కమ్యూనిటి ఆధారిత పునరావాసాన్ని' కల్పించి ఆర్థిక, సామాజిక సాధికారతను అందించాలని అక్రమ రవాణా బాధితుల రాష్ట్ర వేదిక "విముక్తి" అధ్యక్ష, కార్యదర్శులు అపూర్వ, పుష్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 'ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి అక్రమ రవాణా బాధితులు అందరిని, ఒక్కరిని కుడా ఒదలకుండా మద్దతు ఇవ్వాలనే నినాదంతో ఈ అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవంను ప్రకటించాయన్నారు. ఈ సందర్భంగా నైనా బాధిత మహిళలుయ అందరికి కమ్యూనిటి ఆధారిత పునరావాసం కల్పించి, నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు విముక్తి నాయకులు తెల్పారు. 2015 నుంచి 2021 వరకు జాతీయ నేర గణాంకాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు 2500 మంది బాధితులను అక్రమ రవాణా నుంచి విముక్తి కలిగించారన్నారు. అయితే వారిలో 15మందికి మాత్రమే నల్సా పథకం కింద నిర్భయ ఫండ్ ద్వారా నష్టపరిహారం అందిందన్నారు. అదే విధంగా 2500 మందిలో కనీసం 20శాతం మందికి జీవో నెం1/2003 కింద సామాజిక హక్కులతో పాటు, పునరావాస పథకాలు అందించడంలో ప్రభుత్వ విఫలమైందన్నారు.

అక్రమ రవాణా భాధిత మహిళలను పునరావాసం. కౌన్సిలింగ్, వృత్తి శిక్షణలు పేరుతో జైళ్లను తలపించే షెల్టర్ హోమ్‌లో నెలలు, సంవత్సరాలు నిర్భందించి ఒక టైంటెబుల్‌ను అనుసరించాలని బాధితులు కోరుకోవడం లేదన్నారు. ఇందుకు ప్రతిగా బాధితుల హక్కులు గౌరవిస్తూ వారికి కమ్యూనిటి ఆధారిత పునరావాస: పాలసీని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని విముక్తి అధ్యక్షురాలు అపూర్వ కోరారు.

## విజయవాడలో నేడు జిల్లా స్థాయి ధార్మిక కథల పోటీలు

**తిరుమల, జులై 29ప్రభాతవార్త్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానమ్ హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో జిల్లా స్థాయి రామాయణ, మహాభారత, భాగవత ఇతిహాసాల మీద విద్యార్థులకు కథలుచెప్పే పోటీలు నిర్వహిస్తున్నారు. విజయవాడ ఏలూరురోడ్డులోని చుట్టుగుంట సెంటర్‌లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న లైన్స్‌క్లబ్ ఆఫ్ ఈస్టు కళ్యాణమండపంలో ఉదయం 9గంటలకు కథల పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో మొదటి విభాగంలో 1నుంచి 5వ తరగతి విద్యార్థులకు, రెండవ విభాగంలో 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోటీలు జరగనున్నాయి. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేస్తారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్టీఆర్ జిల్లా టిటిడి జిల్లా ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ -7032255499 నంబర్‌కు సంప్రదించాలని టిటిడి తెలిపింది.

## ఆగస్టు 1న మైలవరంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

**తిరుమల, జులై 29 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని కోదండ రామాలయంలో ఆగస్టు 1వతేదీ మంగళవారం ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నారు. వైశాఖ, మాఘ, కార్తీక మాసాల్లో ఏకాదశి, పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామి వ్రతం ఆచరించిన విశేష శుభాలు ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాల కథనం. సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొనదలచని గృహస్థభక్తులు 9000947974,9398418266 నంబర్లను సంప్రదించాలి.

# న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరం

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శివసాయి



**విజయనగరం, జులై 29 ప్రభాతవార్త :** న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శివసాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా బార్‌అసోసియేషన్ సహకారంతో స్థానిక తోటపాలెం సాయి బాలాజీ పంక్షన్ హాల్‌లో వివిధ న్యాయపరమైన అంశాలపై న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శివసాయి మాట్లాడుతూ కొత్త చట్టాలు, కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతురులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ, కొత్త చట్టాలు, కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు అవగాహన కల్పించే లక్ష్యంతో సెమినార్ల నిర్వహణలో దేశంలోనే అంధ్రప్రదేశ్, మహారాష్ట్ర బార్‌కౌన్సిళ్లు అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. ఇలాంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. సెమినార్‌లను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులను కోరారు. హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ దుపవేల వెంకటరమణ మాట్లాడుతూ సెమినార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాని కోరారు.

ప్రతీరోజూ వివిధ కోర్టుల్లో సరికొత్త తీర్పులు వస్తుంటాయని, వాటిపై దృష్టి పెట్టాలని, అద్యయనం చేయాలని సూచించారు. జడ్జిలుగా ఎంపికయ్యేవారిలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉంటోందన్నారు. వీరు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. దీనికోసం ఆంగ్ల దినపత్రికలను క్షణ్ణంగా చదవాలని చెప్పారు. న్యాయవాదులు తమ దగ్గరకు వచ్చే కక్షిదారుల నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా కళలకు పుట్టినిల్లు అని, న్యాయవాదుల్లో కూడా ఎతో మంది కళాకారులు ఉన్నారన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ న్యాయపరమైన అంశాలపై సంపూర్ణ అవగామన కలిగించేందుకు ఇటువంటి సెమినార్‌లు దోహదం చేస్తాయన్నారు. యువ న్యాయవాదులకు, న్యాయ విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాదుల నుంచి కూడా యువ న్యాయవాదులు ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ చీకటి మానవేందర్‌నాద్‌రాయ్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. కార్యమ్రంలో పలువురు జిల్లా న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు, వివిధ బార్ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, పెద్దసంఖ్యలో జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైల్వే అభివృద్ధి పనులు

### పలు రైళ్లు రద్దు..

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను ఈనెల 30వ తేదీ (నేటి నుంచి) రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నంబర్ 07596 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఆదివారం నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రద్దు చేశారు. నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నంబర్ 07593 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 31వ తేదీ సోమవారం నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రద్దు చేశారు. డోన్డు నుంచి నిజామాబాద్‌కు వెళ్లే నంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 31 నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు, నిజామాబాద్ నుంచి పంఢార్‌పూర్‌ల మధ్య తిరిగే నంబర్ 01413 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7వ తేదీవరకు, ముద్ఖేడ్- నిజామాబాద్- ముద్ఖేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆగస్టు 1, కర్నూల్ నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరే నంబర్ 17024 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే గంటన్నరపాటు ఆలస్యంగాను, ఆగస్టు 2,3,6 తేదీల్లో గుంతకల్లు నుంచి బోధన్‌కు బయలుదేరే నంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని రైల్వే వర్గాల సమాచారం.

## పలు ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త :** రైల్వేశాఖ ప్రస్తుతం వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం షోలాపూర్ నుంచి తిరుపతికి బయలుదేరే నంబర్ 01437 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి షోలాపూర్‌కు బయలుదేరే నంబర్ 01438 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు పొడగించారు. వీటితోపాటు ప్రతి శుక్ర, ఆదివారాల్లో పూణే నుంచి అమ్రావతికి బయలుదేరే నంబర్ 01439 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శని, సోమవారాల్లో అమ్రావతి నుంచి పూణేకు బయలుదేరే నంబర్ 01440 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి మంగళ, బుధవారాల్లో షోలాపూర్-ముంబై ఎల్‌టీటీ-షోలాపూర్‌ల మధ్య తిరిగే నంబర్ 01435/36 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 27 వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

30-7Pg4 :Layout 1 1/1/02 6:05 AM Page 1



గత కొన్ని రోజులుగా వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మొన్నటి వరకూ నార్త్‌లో, ఢిల్లీలో భారీ వర్షాలు రాగా, అక్కడి ప్రజలు పడరానిపాట్లు పడ్డారు. ఢిల్లీ, గుజరాత్, ఉత్తరాఖండ్‌లలో భారీవర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు సౌత్‌లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గత వారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో ఎప్పుడూ లేనివిధంగా భయానకవర్షాలు కకావికలం చేశాయి. పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ, పశు, పంట నష్టం సంభవించింది. ప్రస్తుతంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుణుడు శాంతించినా జల దిగ్బంధంలో గ్రామాలు, కాలనీలు, ఇళ్లు కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టినా జరిగిన నష్టాల నుండి ప్రజలు ఇప్పట్లో కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. లోతట్టు ప్రాంతాలు, కాలనీలు వరద నీటిలో దిగ్బంధం అయ్యాయి. ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేయడంతో ప్రజలు పడేఅవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు కూలిపోయి, చెట్లు పడిపోయి విద్యుత్ కాలనీలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పలువురు వరద ముంపులో గల్లంతు కాగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇళ్లు కూలిపోవడం, వంతెనలు కుంగిపోవడం, ప్రాణ, పశు నష్టం, రోడ్లు కోతకు గురికావడం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి దయనీయంగా తయారైంది. కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు సుమారు 25మందివరకూ ప్రాణాలు కోల్పోయారు. ఇక పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు ఇలా వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పుడిప్పుడే వివిధపంటలను నాటిన, నాటుతున్నఅన్నదాతలకు ఈ వర్షాలు తీవ్రఆవేదనను మిగిల్చాయి. తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటు భద్రాచలం నుండి ఇటుపోలవరం ప్రాజెక్టు వరకూ గోదావరి మహోగ్రరూపందాల్చి ప్రవహిస్తోంది. పాపికొండల మధ్యలో వంపులు తిరుగుతూ వయ్యారంగా ప్రవహించే గోదావరి ప్రస్తుతం వరద నీటితో ఉప్పొంగుతోంది.

# గ్రామాలను ముంచుతున్న వరదలు

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణలో అతి భారీవర్షాలు, వరదలు కన్నీటిని మిగిల్చాయి. జల ప్రళయానికి ఇళ్లు, కాలనీలు, గ్రామాలు, గూడేలే కాదు, పట్టణాలు, నగరాలు కూడా పూర్తిగా జలమయంగా మారాయి. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా కురిసిన భారీ వర్షాలకు ప్రధానంగా ఒక్క ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వరదల బీభత్సానికి 20మంది మృతి చెందారు. మొత్తంగా వరదలు, వర్షాలు కారణంగా రాష్ట్రంలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. గత ఐదు రోజులుగా కురిసిన వర్షాలు, వరదలతో భారీగా ప్రాణ నష్టంతో పాటు, ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది. భారీగా ఎడతెరిపి లేని కుండపోత వర్షాలు, పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వందలాది గ్రామాలను ముంచెత్తాయి. ముఖ్యంగా తెలంగాణలో కూలిపోతున్న ఇళ్లు, ప్రాణాలు కోల్పోయిన బాధితులు, కొట్టుకుపోయిన పశువులు, ధ్వంసమవుతున్న రహదారులు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, మునిగిన పంట పొలాలు, ఎటు చూసినా తీరని నష్టమే. గోదావరీతీర ప్రాంత జిల్లాల్లో గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇళ్లు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్‌లోని మామిడికుదురు, అయినవిల్లి, పిగన్నవరం, ముమ్మిడివరం, కె గంగవరం, ఐ పోలవరం మండలాలు, పశ్చిమ గోదావరి పుచ్చల్లంక, రాయలంక, కనకాయలంక, అయోధ్య లంక తదితర ప్రాంతాల్లో తీవ్రత అధికంగా ఉంది. అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనల్లో 25 మంది మృత్యువాతపడ్డారు. అలాగే వందలాది పశువులు చనిపోగా, మరికొన్ని గల్లంతయ్యాయి. వర్షాకాలం ప్రారంభమైన జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర సగటువర్షపాతం 344.6మిల్లీ మీటర్లు కాగా, 588.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. రాష్ట్రంలో భారీ వర్షాలకు పలు గ్రామాలు, కాలనీలు, ఏజెన్సీ ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, బోయినపల్లి తదితర ప్రాంతాల్లోని 52 గ్రామాలు వరద ముంపులో కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు వంటి నీటి వనరులకు గండ్లు పడడంతో ఇళ్లలోకి సైతం వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాబాలు, చెట్లపై తలదాచుకుంటున్నారు. వరదలకు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో తిండి, తిప్పలు లేకుండా బాధితులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా



ఉన్నాయి. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పలువురు వరదనీటిలో గల్లంతు కాగా అక్కడక్కడా మృత దేహాలు లభ్యమవుతున్నాయి. పశువులు సైతం వరదనీటిలో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని ములుగు జిల్లా ఏటూరు నాగారం, కొండయి జలదిగ్బంధంలో ఉంది. కొండయి గ్రామాన్ని జంపన్న వాగు ప్రవాహం ముంచెత్తడంతో వరదల్లో పలువురు చిక్కుకున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు భవనాలు, ఇళ్లపైకి ఎక్కి బాధితులు తమను ఆదుకునేవారి కోసం ఎదురు చూస్తున్నారు. రాత్రంతా భవనాలు, ఇళ్లు, చెట్లమీదే జాగారం చేశారు. జంపన్న వాగు వరద ఉధృతికి 8 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 5 గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురి ఆచూకీ కోసం గ్రామస్తులు గాలిస్తున్నారు.

గ్రామానికి వెళ్లే మార్గాలన్నీ మూసుకుపోవడంతో అధికారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కనీసం బోట్లులో కూడా వెళ్లలేక రాత్రినుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శ్రమిస్తున్నాయి. భద్రాచలంప్రాంతంలో వరదల్లో మరికొందరు చిక్కుకున్నారు. హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూటీమ్ బాధితులకు ఆహారం, మంచినీరును పంపిణీ చేస్తున్నారు. వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట్‌లో మృతదేహం లభ్యమైంది. వరంగల్ జిల్లా రంగం పేట్‌లో వరద నీటిలో పలువురు చిక్కుకున్నారు. పడవ సహాయంతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బాధితులను బయటకు తీసుకువస్తున్నారు. అలాగే జల దిగ్బంధంలోనే భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి కొట్టుమిట్లాడుతోంది. ఇళ్లన్నీ మునిగిపోవడంతో సామాగ్రి మొత్తం పనికిరాకుండా పోయాయి. వరద నీటిలోదాదాపు 100కు పైగా పశువులుమృతిచెందాయి. పలు ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేశాయి. హైదరాబాద్ హిమాయత్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 14లో వరద నీరు భారీగా చేరింది. హన్మకొండ జిల్లా పరకాల చలివాగుకు వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్ చెరువు వరద పోటెత్తడంతో ములుగువైపు రాకపోకలు బంద్ అయ్యాయి. భూపాపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ వాగు ఉధృతికి మహదేవపూర్-పలిమెలమండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు వాగుతో రహదారి కోతకు గురైంది. ఫలితంగా మహబూబాబాద్, నర్సంపేట్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వట్టివాగు ఉధృతికి కేసముద్రం, గూడూరు మధ్య, బయ్యారం, మొట్లతిమ్మాపురం మధ్య, పాకాల వాగు ఉధృతికి గూడూరు, నెక్కొండ మధ్య, పాకాల వాగు ఉధృతికి రాంపురం, మద్దివంచ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. మరోపక్క తొర్రూరు మండలం అమ్మాపురం వద్ద కల్వర్టు తెగిపోవడంతో తొర్రూరు, నల్సంపేట్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. జగిత్యాల జిల్లా అనంతరం వద్ద వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోయింది. వట్టివాగు, చిర్రకుంట తెంపెల్లి ఇంకా మరికొన్ని గ్రామాలమధ్య రాకపోకలు కట్ అయ్యాయి. మున్నేరు వాగు ఉధృతికి నల్లగొండ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలు దారి మళ్లిస్తున్నారు. నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వాటిని దారి మళ్లించారు. ఖమ్మం జిల్లా జలగంనగర్ వద్ద మున్నేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఖమ్మంజిల్లాలో దాదాపు 4వేల మంది బాధితులను, కొత్తగూడెం జిల్లాలో 3,500మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా ఎడతెరిపిలేని వర్షాలు రైతన్నలను అతలాకుతలంచేశాయి. ఈ వర్షాలకు దాదాపు 7.50 లక్షల ఎకరాల్లోని వరి, పత్తి, మిర్చి, సోయాబీన్, కంది, కూరగాయల తోటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో4లక్షల ఎకరాల్లో పత్తి, 1.50లక్షల ఎకరాల్లో వరి, 25 వేల ఎకరాల్లో కంది, 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాల్లో వేరుశనగ, 5 వేల ఎకరాల్లో పెసర, 15 వేలఎకరాలలో కూరగాయల తోటలు వరద ముంపునకు గురయ్యాయి. దెబ్బతిన్న వరిపంటలో 72 వేలఎకరాలు నాట్లు వేసినవి ఉన్నాయి. వరదలకు అధిక శాతం పైరు కొట్టుకుపోగా, మిగిలిన చోట్ల ఇసుక, బురద మేటలువేశాయి. వరద ముంపునకు గురయిన పంటనష్టం సుమారు 610 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ప్రధానంగా ప్రాజెక్టులు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు తదితర చోటన పంట చేలు నీట మునిగాయి. కాగా ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో పంట నష్టాలకు సంబంధించి పరిహారం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. ఇటీవలే విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానుతున్నాయి. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 4 లక్షల రూపాయలు పరిహారంగా ప్రకటించింది. ●

# 'రెడ్ డైరీ' రహస్యం?

రాజస్థాన్

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికలొస్తున్నాయంటే ఎన్నెన్నో సంచలనాలు కూడా సంభవిస్తుంటాయి. రాజస్థాన్‌లో ఇప్పుడు అటువంటి వాతావరణమే కనిపిస్తోంది. రాజకీయం కొత్త రంగులద్దుకొంటోంది. అసలే రాజేష్ పైలట్‌తో 'నువ్వా నేనా' అనుకొనే పరిస్థితిలో ఉన్న ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఇప్పుడు మరికొందరు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుండే సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అటువంటి వారిలో ఒకరు రాజేంద్రసింగ్ గుడా. వారం రోజుల క్రితం ఆయన ముఖ్యమంత్రిపై కొత్త ఆరోపణలు చేయడంతో అవి శాసనసభలో తీవ్ర గందరగోళ వాతావరణాన్ని సృష్టించాయి. ఒక దశలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తన్నుకొన్నారు, చొక్కాలు చింపుకొన్నారు. చివరికి మార్షల్స్ చేత బయటకు గెంటివేయించుకొన్నారు. గత సోమవారం (24, జులై) రాజస్థాన్ అసెంబ్లీలో రగిలిన రచ్చను చూస్తే అది అసెంబ్లీనా, లేక మేకల సంతా అనిపిస్తుంది. రాజేంద్ర సింగ్ గుడా తనతో తెచ్చిన ఓ 'ఎర్ర డైరీ'ని సభలో ప్రదర్శిస్తూ 'గెహ్లాట్ జాతకం ఈ డైరీలో ఉంది. ఆయన చేసిన అక్రమాలకు ఈ డైరీయే సాక్ష్యం. దీనిలో ఉన్నవి చదివితే గెహ్లాట్ ఎలాంటి వాడో మీకే తెలుస్తుంది. ఆయన జైలుకి వెళ్లక తప్పదు' అంటూ పూనకం వచ్చిన వాడిలా ఊగిపోయాడు. ఈ డైరీలో ఏంఉందో అందరికి చెప్పేస్తానన్నాడు. ఆయన అలా అనేసరికి ఆ 'రెడ్ డైరీ' రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జాతీయ ఛానళ్లన్నీ బ్రేకింగ్‌లు వేసేసరికి రాజస్థాన్‌లో ఏదో జరిగిపోతోంది, ఆ డైరీలో కొంపలు ముంచే విషయాలేవో ఉన్నాయనే అంతా అనుకున్నారు. గుడా అలా అనగానే మిగిలిన కాంగ్రెస్ సభ్యులంతా ఒక్క ఉరుటున అతడి దగ్గరకు వచ్చి డైరీని లాక్కోవడానికి ప్రయత్నించారు. అది ఎవరికి అందకుండా గుడా దాచేయడం, ఎలాగైనా దాన్ని లాక్కోవాలని మిగిలిన వారు ప్రయత్నించడం, ఈ గలభా చాలాసేపే కొనసాగింది. ఈలోగా స్పీకర్ గుడాను బయటకు పంపివేయమని మార్షల్స్‌ను ఆదేశించడంతో అసెంబ్లీలో సద్దుమణిగింది కానీ, వెలుపల గందరగోళం కొనసాగింది. గుడా బయటకు వెళ్లగానే మీడియా వారిని పిలిచి జరిగిందంతా చెప్పడం, మళ్లీ ఆ రెడ్ డైరీని చూపడంతో అది కూడా దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. గుడా నోరు నొక్కేయడానికి గెహ్లాట్ అనుచరవర్గం చాలా ప్రయత్నించింది కానీ అతడు మరింతగా రెచ్చిపోయాడు. వారం రోజులుగా రోజుకో సంచలన ప్రకటనతో గుడా అందరిని ఆకర్షిస్తూనే ఉన్నాడు. అయితే ఆ రెడ్‌డైరీలో ఏముందనే విషయం మాత్రం వివరించకుండా అందరినీ ఊరిస్తున్నాడు. నిజానికి ఆ డైరీ అతడు రాసింది కాదు. గెహ్లాట్ రాసుకున్నదీ కాదు. ఆర్టీడిసి చైర్మన్‌గా ఉన్న ధర్మేంద్రరాథోడ్ అనే నాయకుడు రాశాడు. అతడు గెహ్లాట్‌కు అత్యంత సన్నిహితుడు.



రాజేంద్రసింగ్ గుడా

ముఖ్యమంత్రిగా గెహ్లాట్ ఏం చేసేవారో, ఎలా వ్యవహరించేవారో అన్నీఅతడికి బాగాతెలుసు. అంతలా తెలిసి ఉండడంతో, గెహ్లాట్‌కు చెందిన అనేక విషయాలు అతడు దానిలో రాసుకున్నాడు. మూడు సంవత్సరాల క్రితం 2020జులైలో ఇడి అధికారులు ధర్మేంద్ర నివాసాన్ని సోదా చేసినప్పుడు ఆ రెడ్‌డైరీ బయట పడింది. ఆ సమయానికి అక్కడే ఉన్న గుడా ఆ డైరీలోని కొన్ని పేజీలను సెల్‌ఫోన్ కెమెరాతో ఫొటో తీశాడో, లేక ఆ డైరీ పేజీలను చించి తెచ్చాడోగాని సరిగ్గా అలాంటి డైరీనే ఇప్పుడు ప్రదర్శిస్తున్నాడు. ఆ డైరీని తాను ఎవరికీ తెలియకుండా ధర్మేంద్ర ఇంటి నుంచి తెచ్చాననీ, దానిలోని పేజీలను చదువుతుంటే గెహ్లాట్ నిజస్వరూపం అర్థమయిందనీ చెబుతున్నాడు. గుడా వద్ద ఉన్న డైరీ ఒరిజినలా, డూప్లికేటా అనే సందేహం కూడా కాంగ్రెస్ వారిలో ఉంది. అది ఒరిజినల్ అయితే ఇంకా ప్రమాదం. డూప్లికేట్ అయితే ఒరిజినల్ ఎక్కడ ఉందో కనిపెట్టవలసిన అవసరం వారికి ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో మరికొందరు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. మాజీ డిప్యూటీ సిఎం అయిన సచిన్ పైలట్ గెహ్లాట్‌తో విభేదించి సొంత అజెండా ప్రకటించినప్పటి నుంచి గెహ్లాట్‌కు ఆయన పక్కలో బల్లెంలా మారాడు. ఆ సందర్భంగా తలెత్తిన సంక్షోభంలో తనను తాను రక్షించుకోవడానికి గెహ్లాట్ కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పారనీ, ఆ వివరాలన్నీ అందులో ఉన్నాయనీ విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. గెహ్లాట్‌తో పాటు ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ పేరు కూడా ఆ రెడ్‌డైరీలో ఉన్నదిట. వైభవ్ స్వయంగా వెళ్లి డబ్బు ఆ ఎమ్మెల్యేలకు ఇచ్చివచ్చాడనీ, ఆ వివరాలన్నీ దానిలో ఉన్నాయనీ తెలుస్తోంది. అవే నిజమైతే ఆ వివరాలు బయటపడితే గెహ్లాట్ పెద్ద ప్రమాదంలోనే చిక్కుకొంటారు. పదవి పోవడంతో పాటు, చట్టపరమైన శిక్షను కూడా ఎదుర్కోనవలసి వస్తుంది. అందుకే ఆయన కంగారు. ఆ డైరీ ప్రజల్లోకి వెళ్లకుండా చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకోవాలని బిజెపి కూడా గట్టి వ్యూహమే పన్నుతోంది. రెడ్ డైరీ అంశాన్ని వాడుకొని ఎన్నికల ప్రచారంలో గెహ్లాట్ ప్రతిష్టను దెబ్బతీయాలన్నది బిజెపి వ్యూహం. రాష్ట్రంలో మహిళలపై లైంగికదాడులు పెరగడానికి కారణాలు కూడా ఆ డైరీలో ఉన్నాయని కూడా గుడా అంటున్నాడు. ప్రభుత్వ రహస్యాలు అనేకం ఆ డైరీ ద్వారా తనకు తెలిసాయనీ, వాటిని ఏదో ఒకరోజు బయటపెడతాననీ గుడా బెదరిస్తుండడంతో కాంగ్రెస్ నేతలు దిక్కుతోచని స్థితిలో కనిపిస్తున్నారు. కొన్ని నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండగా రేగిన ఈ వివాదం ఎటు తిరిగి ఎటు వెళ్తుందోనని అంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఏదిఏమైనా ఈ ఉదంతం గెహ్లాట్‌ను మరింత సంక్షోభంలోకి నెట్టి వేసిందనే చెప్పాలి. దీని నుంచి బయటపడేందుకు ఆయన ఎటువంటి వ్యూహం అనుసరిస్తారో చూడాలి. ●

# మళ్లీ సైనిక కుట్ర

నైగర్

గన్ని మోహన్

సైనిక కుట్రలతో కునారిల్లుతున్న నైగర్‌లోని ప్రజాస్వామ్యం మరోసారి అదే కుట్రలకు బలైపోయింది. మహ్మద్ బజౌమ్ సారథ్యంలో రెండేళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి ప్రెసిడెన్షియల్ గార్డ్స్ జనరల్ ఒమర్ టియానీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది. సైనిక కుట్ర జరగడం నైగర్‌కు కొత్తకాకపోయినా, అధికారాన్ని సైనిక పాలకులు కైవసం చేసుకొన్న తీరును ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలన్నీ ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ గ్యుటెరస్ కూడా నైగర్‌లో తక్షణమే ఎన్నికలు జరిపించాలంటూ సైనికులకు సూచించారు. అయితే తిరుగుబాటు నాయకుడైన టియానీ సామాన్యుడు కాదు. తిరుగుబాటుకు సైన్యం కూడా మద్దతు ప్రకటించడంతో టియానీ విర్రవీగిపోతున్నాడు. ఫ్రాన్స్‌కు వలసదేశంగా ఉన్న నైగర్‌కు 1960లో స్వాతంత్ర్యం లభించింది కానీ, ప్రజాస్వామ్య బద్ధమైన ప్రభుత్వం 2021 దాకా ఏర్పాటు కాలేదు. ఎప్పుడూ ఏదో ఒక సంక్షోభమే. చివరికి రెండేళ్లక్రితం మహ్మద్ బజౌమ్ నాయకత్వంలో తొలిసారి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఆ ప్రభుత్వాన్ని కూడా కూలదోసేందుకుఅప్పటి నుంచే ప్రయత్నాలు కూడా ఆరంభమయ్యాయి. గత బుధవారం (26, జులై) ప్రెసిడెన్షియల్‌గార్డ్స్ సభ్యులు అధ్యక్షుడు బజౌమ్ నివాసాన్ని చుట్టుముట్టడంతో మొత్తం దేశమంతా అట్టుడికిపోయింది. కొన్నిచోట్ల వీధిపోరాటాలు కూడా మొదలయ్యాయి. ఈ ముట్టడికి రెండునెలల ముందునుంచే కుట్ర అమలుకు కార్యాచరణ మొదలయింది. ఒమర్ టియానీ మద్దతుదారులు దేశంలోని కీలక ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ఆరంభించారు. అప్పుడే అందరిలో అనుమానాలు మొదలయ్యాయి. టియానీని బాధ్యతల నుంచి తప్పించేందుకు అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రావడంతో హఠాత్తుగా ఏదో జరగబోతున్నదనే అంతా అనుమానించారు. అతడిని బాధ్యతల నుంచి తప్పిస్తే, దానిని తాము అంగీకరించబోమంటూ సైన్యంలోని ఓ వర్గం బాహాటంగానే ప్రకటించింది. టియానీ తిరుగుబాటు కుట్రలను గమనించిన కొన్ని పొరుగు దేశాలు, ముఖ్యంగా ఫ్రాన్స్ మధ్యవర్తిత్వం నెరపడానికి ముందుకు వచ్చింది. అలానే బెనిన్ కూడా. బెనిన్ అధ్యక్షుడు ప్యాట్రిస్ టలోన్ గతనెల బజౌమ్ వద్దకు వచ్చి తమకు కలుగుతున్న అనుమానాల గురించి చర్చించడంతో సమీపభవిష్యత్తులో ఏదో జరుగనున్నదనే అంతా భావించారు. దేశ ఆర్థిక పరిస్థితి గతరెండేళ్లుగా బాగా క్షీణించిందనీ, అలానే శాంతి భద్రతల పరిస్థితి కూడా బాగా క్షీణించిందనీ,



ఒమర్ టియానీ

బజౌమ్‌ను అధికారంలో కొనసాగనిస్తే దేశం అల్లకల్లోలమవుతుందనీ టియానీ తరచుగా ఆరోపణలు చేయడం కూడా అందరిలో అనుమానాలు పెంచింది. చివరికి అదే నిజం చేస్తూ ప్రెసిడెన్షియల్ గార్డ్స్ సభ్యులు గతవారం అధ్యక్షభవనాన్ని తమ స్వాధీనంలోకి తీసుకొని బజౌమ్, అతడి భార్యను నిర్బంధించడంతో ప్రజాస్వామ్య పాలనకు మరోసారి తెరపడింది. అధ్యక్ష భవనం తోపాటు కీలక రక్షణసంస్థలు, ప్రభుత్వ టీవీ కేంద్రాన్ని సైతం టియానీ అనుచరులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ దారుణఘటనలు జరిగిన వెంటనే విదేశీశాఖమంత్రి హస్సౌమి మస్సౌద్ స్పందిస్తూ 'సైనిక కుట్రను మేం అంగీకరించం. బజౌమే ఇంకా అధ్యక్షుడు. అధ్యక్షభవనం నుంచి సైనికులు వెంటనే వెళ్లిపోవాలి' అంటూ హెచ్చరించారు. తిరుగుబాటు నాయకులు ఆ విన్నపాన్ని మన్నించారని చెప్పలేం కానీ, అధ్యక్షునికి, అతడి భార్యకు ఎలాంటి హాని తలపెట్టలేదని మాత్రం తెలుస్తోంది. తిరుగుబాటు నాయకులు తమని తాము 'నేషనల్ కౌన్సెల్'గా కూడా పిలుచుకొన్నారు. రాజ్యాంగం అమలు ఉండదనీ, గతంలోని ప్రభుత్వ సంస్థలన్నిటిని రద్దు చేస్తున్నామనీ తిరుగుబాటు నాయకులు ప్రకటించడం కూడా సంచలనం సృష్టించింది. కొత్తగా ఏర్పడిన 'మిలటరీ కౌన్సెల్'కు తానే అధిపతినంటూ టియానీ గత శుక్రవారం టీవీ ద్వారా చేసిన ప్రకటన కూడా ఎంతో సంచలనం కలిగించింది. పశ్చిన ఆఫ్రికాలో రష్యా ప్రభావం అధికం కావడం కూడా ఈ తిరుగుబాటుకు కారణమని తెలుస్తోంది. నైగర్‌లో మళ్లీ సైనిక పాలన ఏర్పడడాన్ని కెన్యా కూడా వ్యతిరేకిస్తోంది. ఈ తిరుగుబాటు వల్ల పశ్చిమాఫ్రికాలో తిరిగి సంక్షోభం ఏర్పడుతుందనీ, తిరుగుబాటుదారులు అధ్యక్షుడిని వెంటనే విడుదల చేసి తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలనీ కెన్యా అధ్యక్షుడు విలియం రుటో ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యం తిరిగి నెలకొల్పాలని యూరోపియన్ యూనియన్ కూడా ప్రకటించింది. టియానీ తన విధానం మార్చుకొనకపోతే తాము అందించే ఆర్థిక సహాయాన్ని ఆపివేస్తామని కూడా హెచ్చరించింది. సైనిక కుట్ర తర్వాత నైటర్‌లో ప్రజల ప్రజాస్వామ్య హక్కులన్నిటికి విఘాతం ఏర్పడిందనీ, అందువల్ల తిరిగి సాధారణ పరిస్థితులు ఏర్పడాలనీ 'హ్యూమన్ రైట్స్ వాచ్' కూడా అభిప్రాయపడింది. ఎప్పటిలోగా తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తారో చెప్పాలంటూ హెచ్ఆర్‌డబ్ల్యూ గట్టిగా అడిగింది. బజౌమ్ అధ్యక్షుడైన తర్వాత గత రెండేళ్లలో రెండు సార్లు కుట్రలు వెలుగులోకి వచ్చాయి. సైనికదళాల చీఫ్ జనరల్ అబ్దుసిడికూ ఒక ప్రకటన చేస్తూ దేశంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడం వల్లనే తిరుగుబాటు జరిగిందని పేర్కొన్నారు. పేదదేశమైన నైగర్‌లో రెండుకోట్ల జనాభా ఉండగా, దానిలో మూడోవంతు ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారిలో మహిళలు, పిల్లలు ఎక్కువని తెలుస్తోంది. అధికార సంక్షోభం పరిష్కారం కాకపోతే ఆహారసంక్షోభం పెరిగిపోతుంది గనుకఐరాస, ఇతర మిత్రదేశాలు నైగర్‌లో తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేయవలసి ఉంది. ●

# మాదకద్రవ్యాల నియంత్రణలో సామాజిక బాధ్యత అవసరం

నరేందర్ రాచమల్ల

శారీరక, మానసిక రుగ్మతలను ఉపశమింప చేయడానికి వైద్య అవసరాల నిమిత్తం వినియోగించే మాదకద్రవ్యాలను ప్రపంచీకరణలో భాగంగా మాదకద్రవ్యాల మమహ్మారి వేగంగావిస్తరించి, యువతను దారి మళ్లించి, వారి శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తూ, సరికొత్త రుగ్మతలనుకొని తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థికరంగాల్లో వస్తున్న నూతన పోకడలు, ప్రజల సౌకర్యాలు, జీవన ప్రమాణాలు మెరుగుపడినా కూడా ఏదోఒక అసంతృప్తితో నలిగిపోతూ ముఖ్యంగా యువతలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోకుండా దుర్వినియోగానికి పాల్పడుతుండడం వలన తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సంబంధాలు దూరమైపోవడంతో అభద్రతాభావం, నిరాశనిస్పృహలు, మానసిక ఒత్తిడి పెరిగిపోయి సతమతమవుతూ ఉపశమనం కోసం సిగరెట్లు, గుట్కా, మద్యంతో మొదలై క్రమక్రమంగా మాదకద్రవ్యాలు, మత్తుమందుల సేవనానికి బానిసలవుతున్నారు. మొదట అప్పుడప్పుడు జరిగే ఈ తతంగం కొంత కాలానికి అలవాటుగా మారిపోయి ఈ అనుభూతిని ఉపశమనాన్ని తరుచుగా పొందడానికి తహతహలాడుతూ ఆ క్రమంలో మోతాదు పెంచితే గాని, మొదట పొందిన అనుభూతిని, ఉపశమనాన్ని పొందలేని స్థితికి నెట్టివేయబడుతున్నారు. ఈ మాదకద్రవ్యాలు లభించనప్పుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతూ వికృత చేష్టలకు పాల్పడే అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణులు విశదీకరిస్తున్నారు. ఈ మాదక ద్రవ్యాల వినియోగ సంస్కృతిని సంపన్న కుటుంబాల పిల్లలు ఒక ఫ్యాషన్‌గా భావిస్తుండడం, వీరితో ఫ్రెండ్షిప్ పేరుతో సన్నిహితులైన మధ్య తరగతి పిల్లలు మత్తుపదార్థాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించే మార్గం కోసం చైన్ స్నాచింగ్‌లకు పాల్పడడంతోపాటుగా దొంగతనాలు, కిడ్నాప్‌లకు కూడా వెనుకాడడం లేదు. కొందరు మొదటగా తమ స్నేహితులను ఈ అలవాటుకు గురిచేసి డ్రగ్స్‌తోనే జీవితం, డ్రగ్స్ లేనిదే జీవితం లేదు అంటూ ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఎంతటి నేరానికైనా ఒడిగడుతున్నారు. ఈ దుశ్చర్యలకు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, మానసిక పరిస్థితి, పరిసరాల ప్రభావం, తల్లిదండ్రుల మధ్య, తల్లిదండ్రులకు పిల్లల మధ్య బలహీనమైన సంబంధాలున్న కుటుంబాలలోని పిల్లలే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, తదితర దేశాలలో జరిగిన పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే బాగా అభివృద్ధి చెందిన దేశాలలో ఈ విషయం సర్వసాధారణం అనిస్పష్టంగా గోచరిస్తుంది. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఇతర దేశాలలో విద్య, ఉపాధి అవకాశాలు లభించకపోవడం, అశ్లీల సినిమాలు, స్వీయ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత లేని వ్యక్తులతో పరిచయాలు, పాశ్చాత్య నాగరికత పోకడలు వంటివి ఈ రుగ్మతకు ప్రధానమైన కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జనాభా ఏ విధంగా పెరిగిపోతుందో అదే రీతిలో ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలు, మత్తు మందులను వినియోగించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది. కానీ తగ్గడం లేదు. ఈ మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిలో అధిక శాతం 15-30 సంవత్సరాలలోపు వారే అధికంగా ఉంటున్నారని, మరీ ముఖ్యంగా కొన్ని యూరోపియన్, అమెరికా వంటి దేశాలలో ఈ డ్రగ్స్ వినియోగ సంస్కృతి పాఠశాలలోని విద్యార్థుల స్థాయి నుండి మొదలవుతోందని నేర పరిశోధన సంస్థల నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ మాదకద్రవ్యాలు తీసుకునే అలవాటు వలన ఒక వ్యక్తికే కాదు. కుటుంబానికి, ప్రపంచ శాంతి భద్రతలకు తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది. మనదేశంలో కూడా ప్రతి సంవత్సరం టన్నుల కొలది డ్రగ్స్ సేవిస్తున్నారని అంచనా. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లుగా సులభంగా కోట్లాది రూపాయలు సంపాదించే అవకాశంగా ఈ వ్యాపారంపై మక్కువ చూపిస్తూ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. గతంలో మధ్య, తూర్పు దేశాల నుండి పశ్చిమ దేశాలకు జరిగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో మన దేశం కూడా అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం జరగడం శోచనీయం. చట్టబద్ధంగా వైద్య అవసరాల నిమిత్తం దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గసగసాల వంటి పంటలను పండించడానికి కల్పించిన



అవకాశాన్ని దుర్వినియోగపరుస్తూ అక్రమార్జన కోసం అక్రమ వ్యాపారం చేస్తున్నారు. మనదేశంలో ఢిల్లీ, ముంబై లాంటి రద్దీగా ఉండే నగరాల్లో మొదలైన డ్రగ్స్‌వాడకం దాదాపుగా అన్నిప్రధాన నగరాలకు విస్తరించింది. ఈ డ్రగ్స్ తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితి బలహీనపడటం, నిగ్రహం కోల్పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, చేసే పని పట్ల ఆసక్తి చూపకపోవడం, ప్రతి చిన్న పనికి అలసటకు గురికావడం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, క్షయ వంటి శారీరక వ్యాధులకు తీవ్రమైన మానసిక రుగ్మతలకు గురికావడం, మాటల్లో, చేతల్లో తడబాటు ఏర్పడి తనపై తనకే అదుపులేకపోవడం, చదువుపై శ్రద్ధ తగ్గడం, తరుచుగా అభ్యసనా తరగతులకు గైర్హాజర్ కావడం, పరీక్షల్లో అపజయం ఒంటరితనంతో ఫీలవుతూ సామాజిక సంబంధాలకు దూరమవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు ఎందరో. ఈ మాదక ద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని, అతడి ఉత్పాదక శక్తిని, సృజనాత్మకతను, ఉత్సాహాన్ని, నీరుగారుస్తూ మానవ వనరుల విధ్వంసానికి దారి తీయడం జరుగుతుంది. అంతేకాదు వీరివలన దేశానికి, ప్రపంచానికి ఏ మేరకు నష్టం కలుగుతుందో అంచనా వేయడం కూడాకష్టతరమైన అంశం. దీనితోపాటు ఈమాదకద్రవ్యాల వ్యాపారం వలన చేకూరే కోట్లాది రూపాయలు తీవ్రవాదసంస్థల కార్యకలాపాలకు తోడ్పడుతున్నాయనే ఊహాగానాలు, ఆరోపణలు, లేకపోలేదు. ఇవే గనుక నిజమైతే జాతీయ భద్రతకు ఏర్పడే ముప్పుఎలా ఉంటుందో ఊహించలేని పరిస్థితి. 1949 సంవత్సరంలోనే మన భారత ప్రభుత్వంఈ సమస్యను గుర్తించి, 1959 సంవత్సరం నాటికి నల్లమందు వంటి డ్రగ్స్ అక్రమ వినియోగాన్ని అరికట్టాలని నిర్ణయించింది. 1985లోమత్తుమందులు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కూడా చేసింది. ఈ చట్టంప్రకారం డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడిన వారికి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రెండు లక్షల వరకు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మాదకద్రవ్యాల నిరోధక సంస్థను కూడా ఏర్పాటుచేసి కస్టమ్స్ ఎక్సైజ్ విభాగాల్లో నిఘా సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. మాదకద్రవ్యాలు సేవించిన వారికి ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ విషయమైన మనదేశం సార్క్ దేశాల సమావేశాల్లో పాల్గొంటూ మాదకద్రవ్యాల నిరోధించడానికై తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తోంది. ఐక్యరాజ్య సమితికి చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థతోనూ, వివిధ దేశాలకు చెందిన అధికారులతోనూ సమన్వయంతోనూ పనిచేస్తోంది. సమాచార, ప్రసార సాధనాల ద్వారా వంటి నినాదాలతో, వీడియో క్లిప్పింగ్‌లతో డ్రగ్స్‌వలన కలిగే దుష్ఫలితాలను ప్రసారం చేస్తోంది. డ్రగ్స్‌పట్ల ప్రపంచ ప్రజలను అప్రమత్తం చేయాలనే సంకల్పంతో ఎన్నిచర్యలు చేపట్టినా చట్టానికి దొరకకుండా ఆధునిక మార్గాలలో డ్రగ్స్‌వ్యాపారం చేస్తూ పోలీసులకు పట్టుబడుతున్న సంఘటనా దృశ్యాలను నిత్యం వార్తాఛానల్స్‌లో చూస్తూనే ఉన్నాం. 1986లో కుటుంబ, ఆరోగ్య సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ చేసిన సూచనల మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయంతో, కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో అనేక రాష్ట్రాలలో కౌన్సిలింగ్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యసదుపాయాలు అందిస్తోంది. ఈ మాదక ద్రవ్యాలను అరికట్టడంలోనూ భాగంగా మనదేశం పరిధిలో మొదటగా మనం దీనిని ఒక జాతీయ సమస్యగా గుర్తించాలి. ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ కుటుంబం, స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా ముఖ్యమైనది. డ్రగ్స్ తీసుకొనే అలవాటును చట్టం నేరంగా పరిగణించినప్పటికీ మనం వారిని నేరస్తులుగా చూడకుండా ఒక మానసిక బలహీనతగానే పరిగణించాలి. వారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పాఠశాల పరిధిలో, ఉపాధ్యాయులు, కళాశాల పరిధిలో అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ పరిధిలో విధులు నిర్వహించే వివిధ ఉన్నతాధికారులు ఎవరి పరిధిలో వారు డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలపై సామాజిక బాధ్యతతో సదస్సులు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని జాగృతం చేయడానికి ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి. ●



### సొంత పార్టీ ఎమ్మెల్యేల షాక్‌తో దిగివచ్చిన సిఎం
## ఒకేసారి 146 మంది తహశీల్దార్ల బదలీ

**బెంగళూరు, జూలై 29:** కర్ణాటకలో మెజారిటీ కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటు అయి మూడునెలలు కూడా పూర్తికాకముందే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం లోని మంత్రుల తీరుపై బహిరంగంగా అసహనం వ్యక్తం చేయడం కలకలం రేపింది.సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం అసమ్మతి శాసనసభ్యులను బుజ్జగిం చేందుకు ముందుకు వచ్చింది. కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం శుక్రవారం ఒక్కరోజే రాత్రికి రాత్రే ఒకేసారి 146 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలు పూర్తి కాకముందే అనేక మందిఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో ప్రభుత్వం మీద మండిపడుతు న్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల అసంతృప్తిని చల్లార్చేందుకు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే శుక్రవారం జరిగిన సిఎల్‌పి సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసి మంత్రుల మీద మండిపడ్డారని తెలిసింది. ఎమ్మెల్యేలను బుజ్జగించడానికి ఎమ్మెల్యేలు కోరుకున్న తహసీల్దార్లకే ఆయా ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. తహశీల్దార్ల బదిలీలకు సంబంధించి ఒకేరోజు మూడు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. 84 మందిని ఒకసారి 46 మందిని ఒకసారి. 16 మందిని తహశీల్దార్లను ఒకసారి బదిలీ చేస్తూ వేర్వేరుగా సిద్ధరామయ్య ప్రభు త్వం ఒకేరోజు ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 12 మంది తహసీల్దార్లను ప్రస్తు త స్థానంలో కొనసాగించారు. ఇది బదిలీ ఆదేశాల్లో తెలిపింది. మొత్తం 146 మంది గ్రేడ్-1, గ్రేడ్-2 తహసీల్దార్లను మూడు విడతలుగా బదిలీ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆమోదం తెలిపిన నేపథ్యంలో శనివారం నుంచే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.

### మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం
## రెండు బస్సులు ఢీ..ఆరుగురి మృతి

**ముంబై, జూలై 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. రెం డు ప్రైవేటు బస్సులు ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుల్దానా జిల్లాలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, అమర్ నాథ్ యాత్రకు వెళ్లి హింగోలి జిల్లాకు తిరిగి వస్తున్న బస్సు, నాసిక్ వైపుగా వెళుతున్న మరో బస్సును ఢీకొట్టింది. ముందు వెళుతున్న ట్రక్కును అధిగమిం చేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మల్కాపూర్ ప్రాంతంలోని నందూర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 20 మందికి తీవ్ర గాయాలు కాగా, మరో 32 మందికి స్వల్ప గాయాల య్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల బుల్దానా జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన రోజుల వ్యవధిలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

## నడిసంద్రంలో 36 మంది... 30 గంటలు శ్రమించి కాపాడిన నేవీ



**చెన్నై, జూలై 29:** వేటవేటకు వెళ్లి నడిసముద్రంలో రెండు రోజుల పాటు చిక్కు కున్న 36మంది మత్స్యకారులను భారత నౌకాదళ సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఐఎన్ఎస్ ఖంజర్‌సిబ్బంది 30 గంటల పాటు శ్రమించి మత్స్య కారుల పడవలను ఒడ్డుకు లాక్కొచ్చారు. తమిళనాడులోని నాగపట్టణం తీరం నుంచి 36 మంది మత్స్యకారులు మూడు పడవల్లో జీవనోపాధి కోసం వేట కోసం సముద్రంలోకి వెళ్లారు. సముద్రంలో వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవ డంతోపాటు ఇంధనం లేకపోవడం, ఇంజన్ సమస్య తలెత్తడంతో వీరి పడవలు నిలిచిపోయాయి. అలా రెండురోజుల పాటు వారు బంగాళాఖాతంలో చిక్కు కున్నారు. మత్స్యకారులు చిక్కుకున్నట్లు సమాచారం రాగానే నౌకాదళం అప్రమ త్తమైంది. బంగాళాఖాతంలో విధుల్లో ఉన్న ఐఎన్ఎస్ ఖంజర్‌ను వారున్న చోటుకు పంపింది. వీరు మత్స్యకారుల కోసం గాలింపు చేపట్టగా తమిళనాడు తీరానికి దాదాపు 130 నాటికల్ మైళ్ల దూరంలో మూడు పడవలు కనిపించాయి. వెం టనే నౌకాదళ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. ఆ మూడు బోట్లకు తాళ్లు కట్టి 30గంటలకుపైగా లాక్కుంటూ చెన్నై హార్బర్‌కు తీసుకొచ్చారు. మత్స్య కారులు సురక్షితంగా ఉన్నారని నేవీ అధికార ప్రతినిధి కమాండర్ వివేక్ మం ధ్వాల్ వెల్లడించారు.



## కోలుకున్న లాలూ ప్రసాద్ యాదవ్

**పాట్నా, జూలై 29:** ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్ అనారోగ్యం నుంచి కోలుకున్నారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్ సోషల్ మీడియా ద్వారా పంచు కున్నారు. ఈ మేరకు లాలూ యాదవ్ నవ్వుతూ బ్యాడ్మింటన్ ఆడుతున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై తేజస్వీ మండిపడ్డారు. ప్రశ్నించడానికి ఉండేందుకే తన తండ్రిపై మోదీ ప్రభు త్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. 'ఆయనకు భయం అంటే ఏంటో తెలియదు. జైలుకు ఏ మాత్రం భయపడరు. ఆయన పోరాటం చేస్తారు. ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. చివరికి విజయం సాధిస్తారు' అని పోస్టుచేశారు. పశుగ్రాసం కుంభకోణానికి సంబంధించిన కేసు ల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న లాలూప్రసాద్ యాదవ్ అనారోగ్య సమస్య కార ణంగా బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్స కోసం సింగపూర్ వెళ్లారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేశారు. గతేడాది డిసెంబరులో శస్త్ర చికిత్స అనం తరం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

## మణిపూర్‌ను సందర్శించిన ఇండియా కూటమి ఎంపీల బృందం



**ఇంఫాల్, జులై29:** కల్లోలిత మణిపూర్‌లో ప్రతిపక్షాల కూటమి ఇండియాకు చెందిన ఎంపిలు పర్యటిస్తున్నారు. అక్కడి క్షేత్రస్థాయి స్థితిగతులను పరిశీలించనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మైతేయి, కుకీ వర్గాలకు చెందిన ప్రజ లతో మాట్లాడనున్నారు. శాంతి యుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి అన్నారు. 21 మంది సభ్యులతో కూడిన ఆ బృందం ఢిల్లీ నుంచి విమానంలో ఇంఫాల్ చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా వారంతా హెలికాప్టర్‌లో చురాచాంద్ పుర్‌కు వెళ్లారు. ఒకటే హెలికా ప్టర్ అందుబాటులో ఉండటంతో రెండు బృం దాలుగా ఏర్పడి అక్కడకు చేరు కోనున్నారు. అక్కడి పునరావాస కేంద్రాల్లోని కుకీ వర్గ ప్రజలతో మాట్లాడనున్నారు. అలాగే బిష్ణుపుర్ జిల్లాలోని మైతేయిలున్న పునారావాస కేంద్రా నికి రోడ్డుమార్గంలో వెళ్లనున్నారు. ఆదివారం వారు మణిపూర్ గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరించేందుకు తీసుకోవా ల్సిన చర్యలను ఆమెతో చర్చించ నున్నారు. ఇంతకుముందు గవర్నర్ కూడా చురాచాంద్‌పుర్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆ సందర్భంగా కొందరు మహిళలు గవ ర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆ క్రమంలో వారు కన్నీటిపర్యంత మయ్యారు. వారి బాధ విని గవర్నర్ చలించిపో యారు. వారిని దగ్గరకి తీసుకుని ఓదార్చారు. ఈ ఘర్షణల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. విపక్ష ఎంపిల మణిపూర్ పర్యటన నేపథ్యంలో బిజెపి విమర్శలు గుప్పించింది. అలాగే రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో మహిళలపై నేరాల గురించి మరోసారి ప్రశ్నిం చింది. ఇండియా కూటమి సభ్యులు మణిపూర్ నుంచి తిరిగివచ్చాక కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరిని ఒక ప్రశ్న అడగాలనుకుం టున్నాను. ఆయన సొంతరాష్ట్రం పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతోన్న నేరాలకు ఆయన మద్దతిస్తారా? అని తెలుసుకో వాలనుకుంటున్నా. ఈ 20మంది ఎంపిలు రాజస్థాన్, బెంగాల్‌లోని పరిస్థితులపై నివేదికలు ఇస్తారా? అని అనురాగ్ ఠాకూర్ ప్రశ్నించారు. మణిపూర్ ఘర్షణలు, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో కేసును కేంద్రం సిబిఐకి అప్పగించిన సంతగి తెలిసిందే. ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తును ప్రారంభించింది. వీడియో ఘటన కేసులో ఇద్దరిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.

### మణిపూర్ ఘటనను నిరసిస్తూ లండన్‌లో భారత సంతతి మహిళా బృందం మౌన ప్రదర్శన

**లండన్, జులై 29:** మణిపూర్‌లో హింసను నిరసిస్తూ బ్రిటన్‌లో భారత సంతతి మహిళా బృందం ఆధ్వర్యంలో మౌనప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనకార్యక్రమాన్ని ద ఉమన్ ఆఫ్‌నార్త్ ఈస్ట్ ఇండియా సపోర్ట్ నెట్‌వర్క్‌కు చెందిన కొందరు మహిళలు, పురుషులు చేపట్టారు. ఫేస్ మాస్కులు, ప్లకార్డులు ధరించి భారత రాయబార కార్యాలయం బయట వారు మౌనంగా ర్యాలీగా సాగారు. ఆపై పార్లమెంటు స్క్వేర్ నుంచి హౌస్ ఆఫ్ పార్లమెంటు కాంప్లెక్స్ వద్ద గాంధీ విగ్రహం వరకూ నిరసనగా వెళ్లి అక్కడ తమ ఆందోళనను విరమించారు.



## త్వరలో భారత్ జోడో యాత్ర 2.0: కసరత్తు చేస్తున్న కాంగ్రెస్!



న్యూఢిల్లీ, జులై 29: అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికలే టార్గెట్‌గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమార్ నుంచి కాశ్మీర్‌కు పాదయాత్ర చేసిన ఆయన ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర 2.0 మొదలుకానుందని కాంగ్రెస్ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. భారత్ జోడో యాత్ర నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ హెడ్ దిగ్విజయ్ సింగ్ రెండో విడత యాత్ర కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. గత వారం నుంచి పలువురు పార్టీ కీలక నేతలతో యాత్ర గురించి ఆయన చర్చలు జరుపుతున్నారు. చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని యాత్ర 2 ప్రారంభతేదీ, రూట్‌మ్యాప్ మీద ఇంకా చర్చలు జరపాల్సి ఉందని ఎఐసిసి మెంబర్ ఒకరు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌తో ముగిసింది. యాత్రను ప్రారంభించడానికి ముందు అహ్మదాబాద్‌లోని మహాత్మాగాంధీ స్మారకం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. దీంతో గాంధీ జన్మస్థలమైన పోర్‌బందర్ నుంచి రెండో విడత యాత్ర మొదలుపెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పోర్‌బందర్ నుంచి పలు రాష్ట్రాల గుండా అగర్తలాతో యాత్ర ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని భావిస్తోంది.

## సుప్రీం సిజెపై చేసిన వ్యాఖ్యలతో విశ్లేషకుడు శేషాద్రి అరెస్టు



**చెన్నై, జులై 29:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రచురణ కర్త బద్రి శేషాద్రిని తమిళనాడు పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. మణిపూర్ హింసాకాండ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఆయన చేసిన వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. అరెస్టుకు కారణం తెలియనప్పటికీ సెక్షన్ 153, 153, 505 లాంటి సెక్షన్ల కింద ఎఫ్‌ఐఆర్ నమోదుచేసినట్లు పేర్కొన్నారు. కాగా బద్రి శేషాద్రి గత వారం జులై 22న ఆధాన్ తమిళ యూట్యూబ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మణిపూర్ హింసాకాండ, కుకీలు, మెయితిస్, నాగా జాతుల గురించి మాట్లాడారు. మణిపూర్ హింసలో అధికార బిజెపి ప్రభుత్వం పాత్ర గురించి వస్తున్న విమర్శలపై అలాగే భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ గురించి చేసిన వ్యాఖ్యలపై పెరంబలూరు జిల్లా కున్నం నివాసి, న్యాయవాది కవియరసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు. ఇంటర్వ్యూలో బద్రి భారత ప్రధాన న్యాయమూర్తి గురించి మాట్లాడిన తీరు తనను కలవరపరిచిందని కవియరసు ఫిర్యాదులో పేర్కొన్నారు. మణిపూర్ హైకోర్టు మెయితేయి కమ్యూనిటీకి షెడ్యూల్డ్ తెగ హోదాపై ఇచ్చిన నిర్ణయం వల్ల మణిపూర్‌లో సమస్యలు ప్రారంభమయ్యాయని పేర్కొంటూనే ఈ విషయంలో సుప్రీంకోర్టు వైఖరిని ఆయన విమర్శించారు. సిజెఐ చేతిలో తుపాకీని ఉంచ వచ్చు. అతను శాంతి భద్రతలను కాపాడగలరా? అని ప్రశ్నించారు. బద్రీ సిజెఐ పదవిని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని, సుప్రీంకోర్టు గౌరవాన్ని, దేశ న్యాయవ్యవస్థను కూడా దిగజా ర్చారని కవియరసు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బద్రి శేషాద్రి అరెస్టును భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షుడు కె అన్నామలై ఖండించారు.

సామాన్య ప్రజల అభిప్రాయాలను ఎదుర్కోవడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులకు పాల్పడు తోందని పేర్కొన్నారు. ద్రావిడ మున్నేట్ర కజగం ప్రభుత్వం ప్రతీకారం కోసం, భవితవ్యం కోసం అవినీతిని అమలు చేయడం మాత్రమే తమిళనాడు పోలీసు అధికారుల పనా? అంటూ అన్నామలై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆవిష్కరణలకు ప్రయోగశాల మన విద్యావిధానం



### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, జులై 29:** భారత్ ఆవిష్కరణలకు ప్రయోగశాలగా మారిందని ప్రపంచదేశాలు గుర్తించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన అఖిల భారతీయ శిక్షా సమాగమం కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. యువత ప్రతిభను కాకుండా వారి భాషను బట్టి అంచనా వేయడం సరికాదని అన్నారు. భారత్‌లో తమ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయటానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. తమ దేశాల్లో కూడా ఐఐటి క్యాంపస్‌లను ప్రారంభించమని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఐఐటి క్యాంపస్‌లను అబుదాబి, టాంజానియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణలకు హబ్‌గా మార్చడమే జాతీయ విద్యా విధాన లక్ష్యమని తెలిపారు. మన విద్యావిధానం సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థకు, భవిష్యత్తు సాంకేతికతకు సమాన ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు విపత్తు ప్రతిస్పందన, వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీలపై అవగాహన కల్పించాలని మోడీ కోరారు.


ఈ సందర్భంగా 12 భాషల్లోకి అనువదించిన పాఠ్యాంశ పుస్తకాలతో పాటు పిఎంశ్రీ తొలి విడత నిధులను విడుదల చేశారు. సమగ్ర, వినూత్న బోధన, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడం, అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు సమాన, నాణ్యమైన విద్య అందిస్తూ వారిలో సంపూర్ణ పరివర్తన తీసుకురావాలన్న లక్ష్యంతో పిఎం శ్రీ పాఠశాలల ఏర్పాటుకు గతేడాది కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

## ఆసుపత్రిలో బుద్ధదేవ్ భట్టాచార్య: వెంటిలేటర్‌పై చికిత్స



**కోల్‌కతా, జులై 29:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. శ్వాససంబంధిత ఇబ్బందులు తలెత్తడంతో కుటుంబసభ్యులు ఆయన్ను ఆలీపోర్‌లోని ఉడ్‌ల్యాండ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారని ఓ అధికారి తెలిపారు. 79 యేళ్ల భట్టాచార్య గత కొన్నేళ్లుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు ఊపిరి ఆడాలంటే నెబ్యులైజర్ సపోర్ట్ తప్పనిసరి. అయితే గత కొన్ని రోజులుగా నెబ్యులైజర్ ఉపయోగించినా ఊపిరి ఆడటం చాలా కష్టంగా మారినట్లు సమాచారం. భట్టాచార్య రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అనూహ్యంగా పడిపోయినట్లు తెలుస్తోంది. రక్తపోటు కూడా నియంత్రణలో లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం ఆయన ఇంటి వద్ద పరీక్షించిన వైద్యులు నెబ్యులైజర్‌తో ఉపశమనం పొందటం కష్టంగా ఉందని గుర్తించి ఆలస్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. వెంటనే కుటుంబసభ్యులు ఉడ్‌లాండ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వెం టిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారని కొన్ని గంటలు గడిచే వరకు ఎలాంటి ప్రకటన చేయలేమని ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి. ప్రత్యేక వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరోవైపు భట్టాచార్య ఆరోగ్యంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ ఆనంద్‌బోస్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి భట్టాచార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు, ఆరుగురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, జులై 29:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు సంభవించాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారన్నారు. కానీ ఇప్పటి వరకు మృత దేహాలు లభ్యం కాలేదన్నారు. చింతగుఫా, కిస్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటేకేద్వాల్ గ్రామ సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. డివిజనల్ కమిటీ మెంబర్, కిస్టారం ఏరియా కమిటీ ఇంచార్జి రాజుతోపాటు 30నుంచి 35మంది మావోయిస్టులు సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. దీంతో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య గంటపాటు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురి నుంచి ఆరుగురు మావోయిస్టులు మృతి చెంది ఉండవచ్చు. లేదా గాయపడి ఉండవచ్చు అని పోలీసులు పేర్కొన్నారు. అయితే వారిని మావోయిస్టులు అడవుల్లోకి లాక్కెళ్లి ఉండొచ్చని, ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.



## తాలిబన్ సంచలన నిర్ణయం..
## పురుషుల నెక్‌టైలపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 29:** 2021 ఆగస్టులో అఫ్గానిస్థాన్‌ను హస్తగతం చేసుకున్న తాలిబన్లు, ఆ దేశ ప్రజలపై పలు ఆంక్షలు విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో మహిళలపై అనేక ఆంక్షలు విధించారు. అందులో బహిరంగ ప్రదేశాల్లో మహిళలు హిజాబ్ ధరించడాన్ని తప్పనిసరి, యూనివర్సిటీ విద్యను అభ్యసించడాన్ని నిషేధించడంతో పాటు పాఠశాల విద్యపైనా అనేక ఆంక్షలు విధించారు. చివరికి మహిళలు బ్యూటీ పార్లర్లను నిషేధించారు. తాజాగా పురుషుల దుస్తులపై కూడా నిషేధాన్ని విధించేందుకు సిద్ధమయ్యారు తాలిబన్లు. వివరాల్లోకి వెళితే పురుషులు ధరించే నెక్‌టైలపై నిషేధం విధించేందుకు తాలిబన్లు సిద్ధమయ్యారు. నెక్‌టైలు క్రైస్తవ శిలువను పోలి ఉండడమే ఇందుకు కారణంగా చెప్పారు. ఈ విషయాన్ని 'ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్' డైరెక్టర్ మొహమ్మద్ హాషిమ్ షాహీద్ వ్రార్ వెల్లడించారు. అఫ్గాన్‌లో మతపరమైన విధానాలను నిర్ణయించే స్వతంత్ర సంస్థ ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్. ఆయన దీనిపై మాట్లాడుతూ కొన్ని సార్లు, నేను ఆసుపత్రులకు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు, ఆఫ్ఘన్ ముస్లిం ఇంజినీర్ లేదా డాక్టర్ నెక్‌టైని ఉపయోగించడం చూశాను. నెక్‌టైకి మూలం ఏంటి, క్రిస్టియన్ శిలువను పోలీ ఉందని, వీటిని నిషేధించాల్సి ఉందని అని పేర్కొన్నాడు. నెక్‌టైలపై నిషేధం విధించినట్లయితే, తాలిబన్ అధికారులు పురుషుల దుస్తువులపై ఆంక్షలు విధించడం ఇదే మొదటి సారి అవుతుంది.



## ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన జపాన్ విదేశాంగ మంత్రి

**న్యూఢిల్లీ, జులై 29:** దేశ రాజధానిలో జరిగిన ఇండియా-జపాన్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు వచ్చిన జపాన్ విదేశాంగ మంత్రి యోషిమస హాయషి ఢిల్లీ మెట్రోలో ప్రయణించారు. ఆయనతో పాటు ప్రయాణించిన వారిలో జపాన్ రాయబారి హిరోషి సుజుకీ, డిఎంఆర్‌సి డైరెక్టర్ అమిత్ కుమార్ జైన్, హాయషి వ్యక్తిగత సిబ్బంది ఉన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ నుంచి ఎల్లో లైన్‌లోని చావ్రీ జజార్, పటేల్ చౌక్ వరకు ఆయన మెట్రోలో ప్రయాణించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను డిఎంఆర్‌సి ట్విట్టర్‌లో పంచుకుంది. భారత్-జపాన్ బంధం చాలాబలమైంది. ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులకు జపాన్ మొదటి నుంచి నిధులు సమకూర్చింది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తోంది అని డిఎంఆర్‌సి డైరెక్టర్ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనకు జపాన్ విదేశాంగమంత్రి గురువారం ఇండియాకు వచ్చిన విషయం విదితమే. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో భారత్ తమకు విడదీయలేని భాగస్వామి అని అన్నారు.




## కోచిలో ఆరేళ్ల బాలిక కిడ్నాప్, హత్య

**కోచి, జులై 29:** కిడ్నాప్‌కు గురైన ఆరేళ్ల బాలిక అలువా మార్కెట్ సమీపంలో శనివారం తీవ్రగాయాలతోకూడిన మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతురాలు బీహార్ నుంచి వలసవచ్చిన దంపతుల కూతురని, ఆమె తన ఇంటి బయట ఉన్నప్పుడు శుక్రవారం అపహరణకు గురైంది. కిడ్నాప్, హత్య కేసుకు సంబంధించి బీహార్‌కు చెందిన నిందితుడు అస్ఫాక్ ఆలమ్‌ను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేశారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఈ దంపతులు చూర్నిక్కర అనే ప్రాంతంలో నివసిస్తున్నారని, నిందితుడు ఆ బాలికకు స్వీట్లు కొనిస్తానని ఆశచూపి ఆ బాలిక ఇంటి వద్దనే కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు అస్ఫాక్‌ను పోలీసులు శుక్రవారం రాత్రే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించగా శనివారం ఉదయం నిందితుడు నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల క్రితమే నిందితుడు అస్ఫాక్ చూర్నిక్కర ప్రాంతంలో ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. బాలిక మృతదేహం కనుగొన్న ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పోలీసులు పరిశీలించగా నిందితుడు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు సదరు బాలికను తీసుకువెళుతున్న దృశ్యాలు కనిపించాయని, మళ్లీ సాయంత్రం 5 గంటలకు బాలిక లేకుండా నిందితుడు ఒక్కడే ఆ ప్రాంతం నుంచి వస్తున్నట్లు గుర్తించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత గానీ నేరానికి గల కచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసులు తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165 మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,123కి చేరగా,80,21,502 మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,100కి చేరింది.అందులో 68,34,142 మంది కోలుకున్నారు.71,945 మంది మరణించారు.

## కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లిన కారు



**తిరువనంతపురం, జులై 29:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్ లోకి ఓ కారు దూసుకెళ్లింది. నోయిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఢిల్లీ వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న ఓ కారు గవర్నర్ కాన్వాయ్‌లోకి దూసుకెళ్లడంతో ఇద్దరువ్యక్తులను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు మద్యం మత్తులో ఉన్నారని ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భద్రత విషయంలో కూడా ఉల్లంఘన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సిఎం ఇంటిపక్కనే ఉన్న ఓ వ్యక్తి ఆయన కాన్వాయ్‌కి అడ్డుగా తన వాహనాన్ని ఉంచారు.దాన్ని పక్కకు తీయాలని భద్రతా సిబ్బందికి చెప్పినా వినలేదు. చివరకు ముఖ్యమంత్రి అతడిని పిలిచి మాట్లాడారు.

## సీతంలో ప్రాంగణ నియామకాలు



మాధవధార, జూలై 29, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో విశాఖపట్నంకు చెందిన డబ్ల్యూ.ఎన్.ఎస్, టెక్ తమ్మిన సంస్థలు ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ ప్రాంగణ నియామకాలకు విజయనగరం జిల్లాకు చెందిన అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. డబ్ల్యూ.ఎన్.ఎస్ సంస్థ వారు అర్హత కలిగిన విద్యార్థులు అందరికి ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసుకున్నారు. టెక్ తమ్మిన సంస్థ వారు పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసుకున్నారు. సుమారు 200 మంది విద్యార్థులు ప్రాంగణ నియామకాలకు హాజరు అయ్యారు. వారిలో డబ్ల్యూ.ఎన్.ఎస్ కంపెనీ వారు 30 మంది విద్యా ర్థులను, టెక్ తమ్మిన కంపెనీ వారు 40 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ డబ్ల్యూ.ఎన్.ఎస్ సంస్థ, టెక్ తమ్మిన సంస్థ వారు విద్యార్థులకి మంచి అవకాశం కల్పించారని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంకా మంచి అవకాశాలు అంది పుచ్చుకోవాలని విద్యార్థులకి పిలుపునిచ్చారు. అలాగే ఆ సంస్థల నుంచి వచ్చిన యాజమాన్యంకి ధన్యవాదములు తెలిపారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు డబ్ల్యూ.ఎన్.ఎస్ సంస్థ, టెక్ తమ్మిన కంపెనీ వారు అవకాశాలు కల్పించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంను కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.కె.రావు, డి.అవినాష్, ఎం.బి.ఎ విభాగధిపతి వరూథిని పర్యవేక్షించారు.

## 30,31న పని చేయనున్న విద్యుత్ బిల్లుల కలెక్షన్ సెంటర్స్

మాధవధార, జూలై 29, ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల కలెక్షన్ సెంటర్స్ పని చేయనున్నట్లు ఏపీఈపీడిసిఎల్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక, పెదగంట్యాడ, కంచరపాలెం, మాధవధార వుడా కాలనీలో ఆర్‌ఐవి కలెక్షన్ సెంటర్స్ 30,31న ఉదయం 10గం. నుంచి సాయంత్రం 5గం. వరకు పనిచేయనున్నట్లు తెలిపారు.

## జలమయమైన జగనన్న కాలనీ



చోడవరం, జూలై 29, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు జగనన్న కాలనీలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలలో జగనన్న కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయని కొన్నిచోట్ల కొండ ప్రాంతాలలో వేశారని జనసైనికులు ఎద్దేవా చేశారు. జగనన్న కాలనీలో ఇల్లు కట్టిన వారు రోడ్డు లెవెల్కు ఎత్తి చేయాలంటే సుమారు రెండు లక్షల రూపాయలు అదనంగా ఖర్చవుతుందని జనసేనకులు ఆవేదన వ్యక్తం చేశారు. క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలి నాయుడు, పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్, సీనియర్ నాయకులు అల్లం రామప్పరావు, దేవరపల్లి శంకర్, మంగా శ్రీను, పీలా మహేష్, మజ్జి సంతోష్, భగవాన్, గంగాధర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతి భద్రతలను పరిరక్షించాలి... చోడవరం మండల క్రిస్టియన్లు




చోడవరం, జూలై 29, ప్రభాతవార్త

మణిపూర్‌లో శాంతి భద్రతలను పరిరక్షించాలని చోడవరం మండల క్రిస్టియన్లు చోడవరం ఆర్సీఎం చర్చి నుండి కొత్త ఊరు జంక్షన్ వరకు 400 మంది మహిళలు, సేవకులు ర్యాలీ నిర్వహించారు. మణిపూర్‌లో కుక్కి తెగకు చెందిన ఆదివాసి మహిళలపై లైంగిక అత్యాచారాలు చేసిన వారిపై ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చోడవరం మండల క్రిస్టియన్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిషప్ జీవన్ పాల్, అనంత కుమార్, క్రిస్టోఫర్, అబ్రహం, అధిక సంఖ్యలో మహిళలు, సేవకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీని వణికిస్తున్న గోదావరి వరదలు

### జలదిగ్బంధంలో పలు ముంపు గ్రామాలు -ఏ కరువు పెడుతున్న వరద బాధితులు -అంధకారంలో అనేక గ్రామాలు



ఎటపాక, జూలై 28, ప్రభాతవార్త

జలదిగ్బంధంలో పలు ఏజన్సీ ముంపు గ్రామాలు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయి. ఈ ముంపు మండలాలు ఈ ప్రాంత వాసులు చేసిన పాపం ఏమిటి? ఎందుకు ఇంత దారుణమైన దీనస్థితి ఇలా అనేక రకాల ప్రశ్నలు ముంపు వాసులను వెంటాడుతున్నాయి. ఎంతకాలం వరదల బాధలు మా గోడు పట్టదా.. మాకు శాపమా? నరకమా? ఎందుకు ఇంత వరద రోధనలు, పసిపిల్లలతో వృద్ధులతో మేము పడుతున్న బాధలు పాలకులకు ప్రభుత్వాలకు పట్టవా? జూన్ జూలై వస్తున్నాయి అంటే చాలు ప్రజల్లో భయాలు ఆందోళనలు మొదలవుతాయి. వరదలు ఎంత వరకు వస్తాయి. ఏ మేరకు నష్టం కలిగిస్తుందో ఎక్కడకు వెళ్లి తల దాచుకోవాలి అనే ఆలోచనలు ఆందోళనలు కలుగుతున్నాయి. వరదలపై టెలికాన్ఫరెన్స్, అత్యవసర సమావేశాలు అంటూ అధికారులు హడావుడి చేస్తారు తప్ప కార్యాచరణలో మాత్రం శూన్యమని అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలకు ప్రయోజనాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని అనే విమర్శలు కూడా వెల్లువెత్తున్నాయి. వరద బాధితులకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఉన్నత స్థాయి అధికారులు చెప్పిన మండల స్థాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు అని ముంపు ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగా సురక్ష ప్రాంతాలకు తరలిస్తున్నారు తప్ప వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వరద బాధితులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వరదలకు ముందు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగే ప్రదేశాన్ని గుర్తించి మరమత్తులు చేసి ఉంటే ఈ వరదల సమయంలో కరెంట్ కష్టాలు ఉండేవి కాదు కదా? అని ఆరోపిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు వస్తున్నారని హడావుడిగా విద్యుత్ పోల్స్ వేశారు తప్ప ప్రయోజనం ఏమీ లేదు అని విమర్శలు వెల్లువెత్తున్నాయి.


**వరద బాధితులు...రోధన....**

గోదావరి వరద బాధితులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పనితీరు పూర్తిగా అసంతృప్తిగా ఉందని వరద బాధితులు వాపోతున్నారు. మండలంలో అనేక గ్రామాలకు రహదారులు లేక జలదిగ్బంధంలో ఉండి త్రాగడానికి కనీసం త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటువంటి సమయంలో సీజనల్ వ్యాధులు కూడా ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నాయి. చిమ్మ చీకటిలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. కరెంట్, త్రాగునీరు నిత్యావసర సరుకులు ఏర్పాటు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పలువురు ఆరోపిస్తున్నారు.

**బోట్ సౌకర్యం లేక ఇక్కట్లు..**

మండల పరిధిలోని వీరాయి గూడెం గ్రామానికి నెల్లిపాక గ్రామానికి మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక సర్పంచ్ కోర్స భద్రమ్మ, గ్రామస్తులు అలాగే వీరాయి గూడెం గ్రామాన్ని సందర్శించిన సీపీఎం బృందం, అక్కడ ఉన్న పరిస్థితిని తహశీల్దారుకు పలుమార్లు చెప్పిన పట్టించుకునేవారు లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామస్తులు నిత్యావసర సరుకులకు వివిధ అవసరాలకు నెల్లిపాక రావాలి అంటే చుట్టీ తిరిగి రావాలి సుమారు ఎనిమిది కిలోమీటర్లు దూరం రావా నడవవలసిన. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బోట్ సౌకర్యం కల్పించాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.


**చిమ్మచీకటిలో మగ్గుతున్నా.....**



గోదావరి వరదలు పట్ల తెలంగాణ అధికారులు అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా వస్తున్న సమాచారం చూసి వరద బాధితులు తెలుసు కుంటున్నారు తప్ప స్థానిక అధికారులు నుంచి ఎటువంటి సమాచారం అందించడం లేదని అన్నారు. వరద ముంపు గ్రామాల ప్రజలు గత రాత్రి నుంచి చిమ్మ చీకటిలో మగ్గుతున్నా అధికారులు కనీసం స్పందన కూడా లేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వీధి నిర్వహణలో ఉన్నారా లేరా అనే భావం కలుగుతుందని విమర్శిస్తున్నారు.

-మచినేని రాజేష్, రైతు చోడవరం


**వరద బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించలేదు...**



మండలంలో ఇరవై ఐదు పునరావాస కేంద్రాలు ఉన్న ఎక్కడ కూడా వరద బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని విమర్శించారు. స్థానిక తహశీల్దారు వరద బాధితులు సమస్యలు గురించి వివరించిన పట్టించుకోవడం లేదు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ముంపు ప్రాంతాల్లో ఉన్న వరద బాధితులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

-ఐ.వి, సీపీఎం మండల కార్యదర్శి

## కోలా గురువులను సత్కరించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త

సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన మత్స్యకార నాయకుడు కోలా గురువులను పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును ఘనంగా సత్కరించారు. విశాఖపట్నం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఆయన సమర్థవంతమైన వ్యక్తికి సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పచెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉమ్మడి జిల్లా పార్టీ కార్యకర్తలు నాయకులు ఉంటారని అన్నారు. ఆయన సత్కరించిన వారిలో విశాఖ ఉమ్మడి జిల్లా మత్స్యకార కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాత గురునాథరావు, పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రాజు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి, వేంపాడు నక్కపల్లి సొసైటీ అధ్యక్షులు మన బాల తాతారావు, సూరకాసుల గోవిందు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీను, మాజీ జడ్పిటిసి నీలేంద్రరావు, వైకాపా నాయకులు నల్లల రామకృష్ణ, మత్స్యకార జిల్లా సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు కొవ్వూరి రమణలు అన్నారు.

## వరద బాధితులు నిరసన



ఎటపాక, జూలై 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో గోదావరి వరద బాధితులు పోలవరం పరిహారం చెల్లించాలని గ్రామ వాసులు శనివారం గోదావరి వరద నీటిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరద బాధలు భరించలేమని గతంలో వరదలు వచ్చి ఇల్లు సామగ్రి సర్వం కోల్పోయిన వరద బాధితులకు పరిహారం అందించలేదని అన్నారు. అలాగే మా గ్రామాన్ని కాంటురు లెవల్ 41.5లో చేర్చి పోలవరం పరిహారం ఇప్పిస్తే సురక్ష ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కాపాడుకుంటామని అవేదన వ్యక్తం చేశారు. అనంతరం వరద నీటిలో నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.

## వెంకన్న క్షేత్రానికి భక్తులు తాకిడి

### విజయవంతంగా కొనసాగుతున్న అన్నదానం



నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. అధిక శ్రావణమాసం శనివారం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా కాకినాడ జిల్లాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. టిటిడి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నెల నుంచి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పర్యవేక్షణలో ప్రతి శనివారం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాన్ని విశేషంగా అందజేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం దాదాపుగా 800 మంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, ముఖ్యంగా పిల్లలు వృద్ధులు కూడా ప్రతి శనివారం మధ్యాహ్నం అన్న ప్రసాదం ఇవ్వడం వల్ల ఎంత సంతృప్తి చెందుతున్నారు. అంతకుముందు కొండపై ఉన్న స్వామివారి నిజరూపానికి, అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయ దేవరులతో కూడిన స్వామివారి ఉత్సవమూర్తులను పుష్పమాలలు, పట్టు పీతాంబరాలతో అలంకరించి, ధూప, దీప నైవేద్యాలు, నీరాజన మంత్రపుష్పాలు, బాలభోగ, రాజభోగ నివేదనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల తాకిడితో ఆలయం కళకళలాడింది. ఇందులో ఆలయ అర్చకులు, సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు పాల్గొన్నారు.

## సమాజం కోసం ఆలోచించే వ్యక్తికి ఎక్కడైనా గుర్తింపు : రాష్ట్ర బిజెపి నేత తోట



నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త

సమాజం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి, ఆ సమా జం కోసం ఏదైనా చేయాలని తపన కలిగిన మనిషికి ఎక్కడున్నా గుర్తింపు ఉంటుందని అటువంటి గుర్తింపును నారాయణరావు నక్కపల్లి సర్కిల్లో సంపాదించారని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ అన్నారు. నక్కపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసి అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీపై వెళ్లిన జి.నారాయణరావును శుక్రవారం రాత్రి తోట వ్యవసాయ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా నగేష్ మాట్లాడుతూ నారాయణరావు ఉమ్మడి సర్కిల్‌గా ఉన్నప్పుడు ఎస్సైగా పనిచేసే సర్కిల్ విభజన అనంతరం సీఐగా కూడా ఇక్కడ పని చేయడం అందరూ అదృష్టంగా భావించమని అన్నారు. నారాయణ రావు అనేకమైన కీలకమైన కేసుల్లో నేరస్తులు తప్పించుకోకుండా వారికి శిక్ష పడే విధంగా పేదల పక్షా నుండి పనిచేశారని అటువంటి నారాయణరావు బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయం అయినప్పటికీ ఉద్యోగరీత్యా తప్పదని కానీ ఎక్కడ ఉన్నప్పటికీ నారాయణరావు ఆ గుర్తింపు ఉంటాదని అన్నారు. పోలీసు లకు ప్రజలకు మధ్య సంబంధాలు ఏ విధంగా ఉండాలి పోలీసు స్టేషన్ చుట్టూ చిన్న చిన్న తగాదాలు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలియజేసిన ఉత్తమమైన అధికారిని అటువంటి అధికారి భవిష్యత్తులో మరింతగా ముందడుగు వేయాలని కోరారు. వైకాపా ఐటీ విభాగపు జిల్లా కన్వీనర్ పోతం శెట్టి రాజేష్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు దళిత నాయకుడు సూరిబాబు, అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు, వైకాపా నాయకులు రోకళ్ళ శ్రీను, చిరు ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నాయకులు మేగడ సత్యనారాయణమూర్తి, అయినంపూడి రామకృష్ణంరాజు తదితరులున్నారు.

## ఘనంగా మొహరం పండుగ



నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని ముస్లిం గ్రామాల్లో మొహరం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముస్లింలు గుమ్మటాలను వస్త్రాలతో అలంకరించి వీధుల్లో ఊరేగించారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం మత పెద్ద ఆధ్వర్యంలో ఖబర్స్తాన్ వద్ద ప్రార్థన జరిపారు.

## పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. నెలలో చివరి శనివారం కావడంతో ఆలయానికి భక్తులు దర్శనాల కోసం పోటెత్తారు. ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు ప్రసాదాలు అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణే దివీస్ ధ్యేయం



భీమునిపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ప్రపంచ ప్రకృతి పరిరక్షణ భాగంగా భీమునిపట్నం మండలం, చిప్పాడలో ఉన్న దివీస్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం, శనివారం 02 రోజుల పాటు దివీస్ ఎంప్లాయిస్‌చే 600 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి. రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. అలాగే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినం ముఖ్య ఉద్దేశం భూమి సహజ వాతావరణం నుండి అంతరించిపోయే అంచునున్న జంతువులను, చెట్లను పరిరక్షించడం అని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం జి.ఎం.ఇ. రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పకృతిని ప్రేమించే పర్యావరణాన్ని రక్షించండి అది మనకు 100 రెట్లు తిరిగి ఇస్తుందని తెలిపారు. దివీస్ జి.ఎం.వై.ఎస్. కోటేశ్వరరావు, ఇ.సి.డి. డి.జి.ఎం.ఎస్. బాలాజీ, మేనేజర్ ప్రసాద్, సి.ఎస్.ఆర్. మేనేజర్ డి.సురేష్ కుమార్, ప్రతినిధులు పి.శేఖర్ బాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రపంచ పులుల దినోత్సవం



భీమునిపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా లక్షల్లో ఉన్న పులుల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నదని, పులులను రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో 2010 నుంచి ప్రతిఏటా జూలై 29ని ప్రపంచ పులుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారని సాయి సంహిత ఫౌండేషన్ అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. ప్రాజెక్ట్ టైగర్ పేరిట భారత ప్రభుత్వం ఏప్రిల్, 1973లో పులుల సంఖ్యను పెంచి, వాటిని సంరక్షించడానికి ఒక ప్రాజెక్టును ప్రారంభించిందని తెలియజేశారు. ఒకప్పుడు ప్రపంచ వ్యాప్తంగా లక్షల్లో ఉన్న పులుల జనాభా క్రమంగా తగ్గిపోతున్నదని దీంతో పులులను రక్షించుకోవాలనే ఉద్దేశంతో 2010 నుంచి ప్రతిఏటా జూలై 29ని ప్రపంచ పులులు దినోత్సవంగా నిర్వహిస్తున్నారని ప్రపంచంలో సుమారు 5 వేల పులులు ఉంటే ఒక్క భారత్‌లో 3 వేలకు పైగా ఉండటం విశేషమని అడవి పులులు అత్యధికంగా ఉన్నది కూడా మన దేశంలోనే కావడం గమనార్హమని ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలతో 2006 నుంచి పులుల సంఖ్య మరింత పెరుగుతూ వస్తున్నదని ఆ ఏడాది 1,411గా ఉన్న పులుల సంఖ్య, 2010 నాటికి 1,706కు చేరిందని 2014లో 2,226, 2019లో 2,967, 2023 వచ్చేసరికి వాటి సంఖ్య 3,167కు పెరిగిందని దేశంలో ప్రతి నాలుగేండ్లకు పులుల జనాభాను లెక్కిస్తారని తెలియజేశారు. భారత్ తర్వాత రష్యాలో అత్యధికంగా 540 పులులు ఉన్నాయని, ఇండోనేషియాలో 500, నేపాల్‌లో 355, థాయిలాండ్‌లో 189, మలేషియాలో 150 చొప్పున ఉన్నాయని చైనాలో 50 మాత్రమే ఉండగా, మయన్మార్‌లో 22, వియత్నాంలో 5, లావోస్‌లో 2 చొప్పున పులులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సంహిత ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు సంతోషి కుమారి, సభ్యులు రెడ్డిపల్లి సన్యాసిరావు, ఆదిలక్ష్మి, శ్రీనివాసరావు, త్రినాధరావు, ప్రసాదరావు, సాయి ప్రణీత, జ్ఞాన సంహిత తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే బదిలీపై వెళ్లిన సీఐ జి.నారాయణరావును మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ సమక్షంలో సత్కరించిన ఐటీ విభాగపు జిల్లా కన్వీనర్ పోతంశెట్టి రాజేష్, తోపాటు కోసూరు శ్రీను, మేగడ సత్యనారాయణమూర్తి, పెదపూడి శంకర్రావు రోకల శ్రీను ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## భీమిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్‌ని కలిసిన శిల్లా కరుణాకర్ రెడ్డి



భీమునిపట్నం, జూలై 29, ప్రభాతవార్త

నూతనంగా నియమితులైన భీమిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్‌ని మర్యాదపూర్వకంగా జీవీఎంసీ రెండో వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, వార్డు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటున్న మీకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, వార్డులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తప్ప మరి ఏ ఇతర అవసరాలకు దూరంగా ఉంటామని, ఇది మా అభిమాన నాయకుడు స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు నేర్పించిన క్రమశిక్షణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు జనరల్ సెక్రెటరీ శిల్లా వంశీ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చెట్ల ఏల్లయ్య రెడ్డి, వలందపేట గ్రామ పెద్దలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు, వైద్య విభాగ అధ్యక్షులు జగన్నాథ ఎల్లాజీ, సీనియర్ నాయకులు చెట్ల నర్సి, సంతపేట రెడ్డికి వీధి సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పల రెడ్డి, యువ నాయుకులు చెట్ల కొత్తయ్య రెడ్డి, చెట్ల త్రినాధ్ రెడ్డి, వాసుపిల్లి నరేంద్ర, చిల్లా పైడి ఏల్లా, రెండవ వార్డ్ మహిళా అధ్యక్షురాలు చిల్లా ప్రమీల, జీరు పద్మ, సంతపేట యువత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వ్యక్తిగత భద్రతపై రెడ్‌క్రాస్ అవగాహన



పాడేరు, జూలై 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం శ్రీకృష్ణాపురం బాలికల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు కార్యాచరణ పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 8,9,10 తరగతిలో విద్యార్థులు స్వచ్ఛందంగా రెడ్ క్రాస్‌లో వాలంటీర్లుగా చేరేందుకు ముందుకు వచ్చారు. ప్రతి బుధవారం శనివారం ఆశ్రమ పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు జయలక్ష్మి, గౌరీ శంకర్, సూర్యారావు కో-ఆర్డినేటర్ లోహితస్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కోలా గురువులకి శుభాకాంక్షలు తెలిపిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, జూలై29, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా నూతన అధ్యక్షులుగానూ, విశాఖ డిసిసిబి నూతన అధ్యక్షులుగానూ నియమితులైన ఆంధ్రప్రదేశ్ మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్, చోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కోలా గురువులుని పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు. విశాఖపట్నంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోలా గురువులుని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకే గిరి గ్రామాల్లో పర్యటనలు

### బీజేపీ నేషనల్ పాలసీ అండ్ రీర్చ్ కన్వీనర్ కరణం ప్రణిత శేఖర్



పాడేరు, జూలై 29, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి విజయం దిశగా అందరూ కృషి చేయాలని బీజేపీ నేషనల్ పాలసీ అండ్ రీర్చ్ కన్వీనర్ కరణం ప్రణిత శేఖర్ అన్నారు. శనివారం బిజెపి అల్లూరి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ కరణం ప్రణిత శేఖర్ మాట్లాడారు. ప్రధాన మంత్రి మోడీ ఆదేశాలు మేరకు గిరిజన ప్రాంతంలో పర్యటించిన ఆమె తెలిపారు. గిరిజన గ్రామాల్లో తన పర్యటన ముఖ్యంగా ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి బిజెపి పటిష్టతకు, బలోపేతానికి కృషి చేయడం రానున్న ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయనున్నామన్నారు. అలాగే ఈ సంత్సరం మిల్లెట్స్ సంత్సరం కానందున గ్రామంలో ప్రవస్ యోజ్జన్న చేస్తూ గ్రామంలో మిల్లెట్స్ ఆవశ్యకత తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే బిజెపి నాయకులను, కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నామని కారణం ప్రణిత శేఖర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, అరకు పార్లమెంట్ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, రోహిణి మహిళా మోర్చా ఇన్‌చార్జి, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి శ్రీలక్ష్మి, అరకు పార్లమెంట్ బిజెపి జిల్లా అధ్యక్షల్లు పాంగి రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

## సిఆర్‌టి సంఘం జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పెండెలి రాంబాబు, తుబూరు సత్యనారాయణ ఎన్నిక



పాడేరు, జూలై29, ప్రభాతవార్త

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు రెసిడెన్సియల్ టీచర్స్ (సిఆర్‌టి) ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా పెండెలి రాంబాబు, జిల్లా ప్రధానకార్యదర్శిగా తుబూరు సత్యనారా యణ, జిల్లా కోశాధికారిగా మఠం సత్యనారాయణ నాయుడు గెలుపొందారు. శనివారం గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో సిఆర్‌టి సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా పెండెలి రాంబాబు, జిల్లా ప్రధానకార్యదర్శిగా తుబూరు సత్యనారాయణ, జిల్లా కోశాధికారి గా మఠం సత్యనారాయణ నాయుడు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 490 మంది సభ్యులు ఉండగా 374 మంది ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా బి.మోహన్ రావు, డి.బాలకృష్ణ, ఎన్.బోస్, పి.సత్యనారాయణ వి.భాస్కర్‌రావు వ్యవహరించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండిపల్లి రహదారి బురద- రాకపోకలకు తీవ్ర అంతరాయం




చింతపల్లి, జూలై 28, ప్రభాతవార్త

గడిచిన మూడు వారాల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని మారుమూల పంచాయితీలైన బలపం, కుడుముసారి పంచాయితీల పరిధిలోని రాళ్లగడ్డ నుంచి తోకపాడు మీదుగా మండిపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు బురద మాయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రెండు పంచాయితీల సరిహద్దు గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండా నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారి బురద మయం కావడంతో అత్యవసర సమయంలోను అదేవిధంగా నిత్యావసర సమయాలలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో అనేక మంది సమస్యలతో సతమతమవుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి తోకపాడు, మండపల్లి గ్రామాల రహదారి నిర్మాణానికి కృషి చేయాలని చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### శరవేగంగా గ్రామంలో ఓటర్ వెర్ఫికేషన్ : దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, జూలై 29, ప్రభాతవార్త

ముంచింగిపుట్టు మండలం దారెలా పంచాయితీ పెదపేట గ్రామంలో బిఎల్ఓ, బూత్ ఇన్‌చార్జితో కలిసి ఓటర్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పెదపేట గ్రామంలో ఓటర్ వెరిఫికేషన్ శరవేగంగా జరుగుతుందని ఇంటింటికి వెళ్ళి ఫారం 6 ఇచ్చి 1-01-2024 కళ్ళ ఎవరికైనా 18సం. నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని కార్యక్రమం చేస్తున్నామన్ని రెండు ఓట్లు ఉన్న వారికి ఒక ఓటు తొలగిస్తునామని ఏమైనా చేర్పులు మార్పులు ఉంటే చేస్తున్నామని దొంగ ఓట్లు నమోదు చేసుకుని ఉంటే ఓటును తొలగిస్తున్నామని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సీతమ్మ, పంచాయితీ సెక్రటరీ అర్జయ్య, బూత్ ఇన్‌చార్జి చెండా గోపాల్, విఆర్‌ఏ లోహిత్తాసు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు శ్రీ నృసింహ సేవా వాహిని బిర్యాని పోట్లాల పంపిణి



విఆర్ పురం, జూలై 29, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని సుద్దగూడెం పునరావాస కేంద్రాల్లో (గుడారాల్లో) తల దాచుకుంటున్న వడ్డిగూడెం, పాతరాజుపేట, ధర్మతాళగూడెం వరద బాధితులకు శనివారం శ్రీ నృసింహ వెజిటేబుల్ సేవా వాహిని వ్యవస్థాపకులు, గురూజీ చైతన్య స్వామి వారి సహకారంతో నర సింహ సేవా వాహిని అధ్యక్షులు బొర్రా నరేష్, స్థానిక ఎస్ఐ దుర్గాప్రసాద్ చేతుల మీదగా వెజిటేబుల్ బిర్యాని పొట్లాలను పంపిణీ చేశారు. ఆపత్కర సమయంలో బిర్యాని పొట్లా లను అందించిన సేవా సమితి వారికి వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సేవా వాహిని అధ్యక్షులు నరేష్ మాట్లాడారు. మరో నాలుగు రోజులపాటు పునరావాస కేంద్రాల వద్ద, వరద బాధితులకు ఇదే ఆహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.మధు, సాయి, పోసి, రాజు, అన్నమయ, తేజ, అప్పాజీ, సాయిరాం తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు : జిల్లా ఇంచార్జ్ మంత్రి విడుదల రజని**



11లో

## మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్



11లో

## టిడిపి అధినేత గొప్ప 'ఈవెంట్ మేనేజర్'



**ఎంపి విజయసాయిరెడ్డి**

జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త

ఈవెంట్ మేనేజ్మెంట్‌లో టిడిపి అధినేతను మించిన వారెవ్వరూ ఉండరని, చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ఏదో ఒక 'ఆకర్షణ' జగచేసి జనాన్ని సమీకరించడం ఆయనకు మొదటి నుంచి అలవాటేనని రాజ్యసభ సభ్యులు, కాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శనివారం ఆయన పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. బాబు చేపట్టిన వగళం యాత్రకు స్పందన కరువవ్వడంతో యాత్రకు గ్లామర్ అదే ్దందుకు టివి యాంకర్‌ను హైదరాబాద్ నుంచి రప్పించారని, ఇక నుంచి యాత్రలో సినీ నటులు సందడి మొదలవ్వబోతోందని అర్థమవుతుందని ఆయన అన్నారు.

**'ఫ్లెక్సీలు హడావిడి మాని రాష్ట్ర ప్రయోజనాలకు పనిచేయాలి'**

బిజెపి నూతన అధ్యక్షురాలు ఫెక్సీలతో లేనిపోని హడావిడి చేసే బదులు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పాలనో, రైల్వేజోన్, ఇండస్ట్రియల్ కారిడార్ త్వరగా ఏర్పాటు మిగతా 11లో

## సేవా కార్యక్రమానికి సరైన చిరునామా సైకిల్ పంపిణీ





**-2500 సైకిళ్లను అందజేసిన అరబిందో ఫార్మా ఫౌండేషన్**
**-మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా పంపిణీ -చిన్నారుల్లో ఆనందకేళి**



11లో

## ఘనంగా విశాఖ టిడిపి పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీభరత్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం బాధ్యులు గండి బాబ్జీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గీతం యూనివర్సిటీ ఆధినేత టిడిపి పార్లమెంట్ ఇంచార్జి ఎం శ్రీభరత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ మళ్లీ వచ్చే జన్మదినోత్సవం నాటికి లోక్‌సభ సభ్యుడిగా చూడాలని మనమందరం కూడా ఆయన విజయానికి కృషి చేయాలని అన్నారు. శ్రీభరత్ మాట్లాడుతూ నా జన్మదినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరినీ కలవాలనే సంకల్పంతో గండి బాబ్జీ ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు రావడం జరిగిందని మీ అందరి సమక్షంలో నేను జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని మీ ఆశీస్సులు మీ అభిమానం ఎప్పుడూ కూడా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర భ్ంగా నాయకులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల విజయ్‌బాబు, రాష్ట్ర పార్టీ నాయకులు సిహెచ్ పట్టాభిరామ్, బొండా జగన్, గంటా నూకరాజు, లోడగలకృష్ణ కార్పొరేటర్లు చినుకుమారి, లక్ష్మి, గొలగాని వీరారావు, బుజ్జి, ముక్కా శ్రావణి, నులి



నూకరత్నం, గంధం శ్రీనివాసరావు ఈతల పాక సుజాత, గనగళ్ళ సత్య తోట శ్రీదేవి, వలిశెట్టి తాతాజీ నాగోతి శివాజీ, బొద్దాపు శ్రీనివాసరావు నమ్మి రవికుమార్ బొద్దాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే విశాఖను క్యాపిటల్ చేస్తాం

**నారా లోకేష్**



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖను క్యాపిటల్ చేస్తామనినారా లోకేష్ అన్నారు. విశాఖపట్నం, అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని ఇక్కడ అనేక ఐటీ కంపెనీ వస్తున్నాయని విశాఖ ఆర్థిక రాజధానిగా చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. విశాఖపట్నం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని ఇక్కడ అనేక ఐటీ కంపెనీ వస్తున్నాయి విశాఖ ఆర్థిక రాజధానిగా చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. మైలిక సరుపాయాలు కూడా ఎక్కువేనని విశాఖ లాంటి నగరంలో క్యాపిటల్ రాజధాని చేస్తే మరి అంత ముందకు అభివృద్ధి అవుతుందన్నారు. ఉత్తరాంధ్ర కూడా వెనుకబడిన ప్రాంతం నుంచి గట్టు ఎక్కుతాదని శ్రీకాకుళం విజయనగరం కూడా అభివృద్ధి పరచడానికి విశాఖ క్యాపిటల్ అయితే బాగుంటుందన్నారు. రానున్న రోజుల్లో విశాఖపట్టణం లో ఐటీ హబ్‌గా తయారయ్యి అనేక పరిశ్రమలను కలిగి ఉండడం విశాఖ కు హైదరాబాదు బెంగళూరు సిటీ కన్నా అద్భుత నగరంగా తీర్చిదిద్దోచని ఆయన తెలిపారు. టీడీపీ అధికారంలో వచ్చినట్లే నగరానికి రావలసిన అన్ని కంపెనీలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## ఉత్తరాంధ్రను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

**టీడీపీ జిల్లా అధ్యక్షులు పల్లా, దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి**

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జీ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసారు. ఆగస్టు 8న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుపై పోరాటానికి చంద్రబాబు వస్తున్నారు అని చెప్పారు. మాడుగుల చోడవరంలో సభలు నిర్వహిస్తున్నాము అని చెప్పారు. తాము 780 కోట్లు సుజల స్రవంతికి కేటాయిస్తే జగన్ ప్రభుత్వం కేవలం 13 కోట్లు కేటాయించింది అని అన్నారు. ఒక్క ఎకరాకు కూడా నీరందించే పరిస్థితి లేదు పోలవరం పూర్తయి వుంటే 23.4 టియమ్ సిలు, 30 లక్షలకు ఆయకట్టు వుండేది పోలవరం ప్రాజెక్టు పై మూడు తేదీలు ఇచ్చారు. సాక్షాత్తు సిఎం పోలవరం ప్రారంభానికి డేట్ లు ఇచ్చి మాట తప్పం మడమ తిప్పం అని మాటతప్పారని ఎద్దేవా చేశారు ఇరిగేషన్ మంత్రి పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతోందో మాకు తెలీదని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. గండి బాబ్జి మాట్లాడుతూ పోలవరం నీటికి స్టోరేజి రిజర్వాయర్లు లేవు చిత్తశుద్ధి వంటే 27.3టిఎంసి లకు స్టోరేజి ట్యాంకులు సిద్ధం చేయండి అని అన్నారు. పోలవరం నుంచి వచ్చే 22లక్షల స్థిరీకరణకు అవకాశం ఎక్కడ వుంది అని ప్రశ్నించారు. సర్దార్ గౌతు లచ్చన్న ప్రాజెక్ట్ నుంచి 2,10,000 ఎకరాలకు నీరు ఇవచ్చు మిగతా 11లో

## వైఎంసీఏలో రగడ ఆస్తుల విక్రయంపై నిలదీసినందుకు గెంటివేత

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

వైఎంసీఏలో జరుగుతున్న అవకతవకలు అంశాలపై నిలదీశారని కొందరు సభ్యులను బలవంతంగా జనరల్ బాడీ సమావేశం నుంచి బయటకు పంపించివేశారు. దీంతో వివాదం చోటుచేసుకుంది శనివారం బీచ్ రోడ్డులోని వైఎంసీఏ రీజనల్ కాన్ఫరెన్స్‌లో నిధుల దుర్వినియోగం స్థలాల అక్రమ లీజు, అక్రమంగా అమ్మకంలాంటి విషయాలపై ప్రశ్నించినందుకు కొందరు సభ్యులను సమావేశం నుంచి గెంటేశారు. 72 క్లబ్‌లకు గాను తమకు అనుకూలంగా ఉన్న 27 క్లబ్ వారిని పిలిచి సమావేశంలోకి అనుమతించలేదు దీంతో బయటకు వచ్చిన సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెసి శోబన్‌బాబు వై.రంజిత్‌కుమార్ మాట్లాడుతూ వైఎంసీఏ ఆస్తులు ఆదాయం నేషనల్ కౌన్సిల్‌లో 11 మందిలో ఐదుగురు విశాఖకు చెందిన వారేనని విశాఖ అధ్యక్షుడు రోనాల్డ విలియమ్స్ రీజనల్ చైర్మన్‌గా వ్యవహరిస్తూ ఆస్తులన్నీ కాజేస్తున్నారని అన్నారు. ఆస్తులను కాపాడాలని నిధులు దుర్వినియోగం ఆపాలని కోరినందుకు మాపై దౌర్జన్యం చేస్తున్నారని సభ్యులు పేర్కొన్నారు. వైఎంసీఏ ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మేడిది శ్యామ్, జి స్టాన్లీ జోన్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు ఓటరు లిస్టు వెరిఫికేషన్ పార్టీ బలోపేతం సంక్షేమ పథకాలు అమలుతీరుపై శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మిగతా 11లో

## ఇనార్బిట్ మాల్ పేర పోర్టు భూములు కార్పొరేట్‌లకు కట్టబెడుతున్న మోడీ

**ముఖ్యమంత్రి శంకుస్థాపన విరమించుకోవాలని సీపీఎం నిరసన**

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

విశాఖ పోర్టు భూములను కేంద్ర బీజేపీ సర్కారు రహేజ సంస్థకు ధారదత్తం చేయడానికి నిరసిస్తూ ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విరమించుకోవాని రాష్ట టముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. శనివారం సాలిగ్రంపురంలోని విశాఖ పోర్టు భూముల వద్ద సీపీఎం పార్టీ తీవ్ర నిరసన కార్యక్రమం చేసింది. ఈ సందర్భంగా సీపీఎం విశాఖ సీపీఎం విశాఖ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు 76వ వార్డు కార్పొరేటర్ గంగారామ్ మాట్లాడుతూ పోర్టు కు చెందిన వందల కోట్ల విలువ చేసే 17 ఎకరాల భూములను నరేంద్రమోడీ తన అనుచరుడైన రహెజాకు కట్టబెట్టరు అంతేకాక అక్కయ్యపాలెం లో 16 ఎకరాల్లో వున్న పోర్టు స్టేడియం ఇండోర్ స్టేడియం కళావాణీ ఆడిటోరియం లను కూడా బడా వాణిజ్య సంస్థపరం చేశారు ఈ దుర్మార్గ చర్యలను వ్యరిరేకించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్రమోడీతో కుమ్మక్కైయి ఇనార్బిట్‌మాల్ శంకుస్థాపనకు పూనుకోవడం దుర్మార్గమయిందని అన్నారు. బీజేపీతో అడుగడుగున వైసీపీ లొంగిపోతున్నది ఇప్పటికే విశాఖస్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడటం లేదని గత రెండున్నరేళ్ళ నుంచి ముఖ్యమంత్రి అప్పాయింట్ మెంట్ కోరుతున్న ఇవ్వలేదన్నారు. శంకుస్థాపనకు మాత్రం అఘమేఘాల మీద విశాఖ వస్తున్నారు. విశాఖలో వున్న వేలాది చిన్న మధ్య తరహా వ్యాపార వాణిజ్య సంస్థలు తీవ్రంగా నష్టపోయి. పెద్దఎత్తున ఉద్యోగాలు పోతాయి. ఈ మాల్ వల్ల విశాఖకు మేలు కన్న కీడే ఎక్కువ జరుగుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం విశాఖ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు అర్కాఎస్వి కుమార్, నాయకులు, వి కృష్ణారావు, యుఎస్ఎన్ రాజు ఆర్ఎన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు వారోత్సవాలను వ్యతిరేకంగా

## సప్పర్ల వారపు సంతలో భారీ ర్యాలీ


**- మాకు స్థూపాలు వద్దు వారోత్సవాలు వద్దు అభివృద్ధే ముద్దంటూ భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్లకార్డులతో నిరసన చేపట్టిన మావోయిస్టు బాధిత కుటుంబాలు, గిరిజన యువత**




11లో

## గోదావరి-శబరి పరివాహక ప్రాంతాల్లో డేంజర్ బెల్స్

**- నీటమునిగిన వందలాది ఇళ్ళు - గ్రామాలను చుట్టుముడుతున్న వరదనీరు - జనజీవనం అతలాకుతలం - కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన - వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్**





చింతూరు జూలై 29 ప్రభాతవార్త

గోదావరి-శబరి నది పరివాహక ప్రాంతాల్లో డేంజర్ బెల్స్ మ్రోగుతున్నాయి.ఇప్పటికే వందలాది ఇళ్ళు నీటమునగా వందల గ్రామాలను వరదనీరు చుట్టుముడుతుంది.ఇప్పటికు వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.గత రెండు వారాలుగా అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.గ్రామాలన్ని జలదిగ్బంధంలో చిక్కుకోని జనజీవనం అతలాకూతలం అవుతుంది.సిడబ్ల్యుసి అంచనాలకు మించి భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవహిస్తుంది.శబరి నది ఎగపోటు కారణంగా గోదావరి వేగం తగ్గటమేగాక,వాగుల్లోకి,ఉపనదుల్లోకి వరదనీరు ఎగబాకి వందలాది ఇళ్ళు నీటమునగా వందల సంఖ్యలో గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది.దాంతో ప్రజలు సామాన్లను సర్దుకోని అవకాశం ఉన్న మేరకు ఎగువ ప్రాంతాలకు తరలి పోతుండగా కొన్ని చోట్ల పునరావాస కేంద్రాల్లో తలదాచుకుం టున్నారు. రహదారులన్ని నీటమునిగి ఎటువంటి రవాణా సౌకర్యానికి అవకాశం లేకపోవటంతో ముంపు మండలాల ప్రజలకు మత్యకారుల మరపడవలే శరణ్యం అయ్యాయి. మూడు రోజులుగా వర్షం లేకున్నా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 42 అడుగులు దాటింది.ఇక్కడ ఇదే చివరి రీడింగు.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 56 అడుగులు దాటింది.దాదాపు 16 లక్షల క్యూసెక్కుల వరదనీరు క్రిందకు వెళ్ళుతుంది.గోదావరి పొంగి ప్రవహింటంతో ఇప్పటికు వి.ఆర్.పురం మండలంలోని గోదావరి ఒడ్డుకు ఆనుకోని ఉన్న కొల్లూరు, గొందూరు, తమ్మిలేరు, కొండేపూడి, జీడిగుప్ప, శ్రీరామగిరి, ఒడ్డుగూడెం గ్రామాలతో పాటు శబరి నది ఒడ్డును ఆనుకొని ఉన్న పత్తిపాక,చింతరేవుపల్లి,చోప్పల్లి,రామవరం,సోములగూడెం తృష్టివారిగూడెం, గుండూవారిగూడెం గ్రామాల్లో దాదాపు ఇండ్లన్ని నీటమునిగాయి.వి.ఆర్.పురం మండల కేంద్రంలో కొంతమేర వరద చుటుముట్టగా ఒడ్డుగూడెం పూర్తిగా మునిగిపోయింది.దాంతో ప్రజలు కొండలపై,గుట్టలపై మిగతా 11లో

# మత్స్యకారులపై పోలీసులకు ఎందుకీ కక్ష

## మత్స్యకారులకు న్యాయం చేయండి: జాతీయ మత్స్యకారసంఘం ఏపి రాష్ట్ర అధ్యక్షులు మోసా



పాయకరావుపేట, జూలై 29 ప్రభాతవార్త

బాపట్ల జిల్లా రామాపురం మత్స్యకారులకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలంటూ ఆంధ్రరాష్ట్ర మత్స్యకారశాఖామంత్రి సిదిరి అప్పలరాజుకు ఆ ప్రాంత మహిళల సమక్షంలో వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్టు జాతీయ మత్స్యకారసంఘం ఏపి రాష్ట్ర అధ్యక్షులు మోసాఅప్పలరాజు శనివారం స్థానిక విలేఖరులకు తెలియచేసారు. రామాపురంనకు చెందిన 160మంది మత్స కారులను పోలీస్‌స్టేషన్‌లో ఉంచి కుమ్మేసారని వృద్దులన్న కనికరం కూడారక్షకభటులలో లేకపోయిందని మంత్రి అప్పలరాజుకు తెలియచేసినట్లు మోసాతెలిపారు. చిన్నా, పెద్దాతారతమ్యంలేకుండా లేనిపోని కేసులు బనాయించారని కళ్ళకు గంతలుకట్టి లగెత్తించి చితకబాదినట్లు మంత్రి దృష్టికి పరిస్థితి తెలియచేసినట్లు తెలిపారు. పిల్లతల్లిని గర్భవతిని కొట్టికారాగారంలో పెట్టారని మత్సకారులపై పోలీసులకు ఎందుకీకక్ష అన్నారు. 40రోజులకు పైబడి విడతలుగా బైల్ ఇస్తున్నారని కొంతమంది జైలులో మరికొంతమంది పారిపోయి ఇతరగ్రామాలల్లో తలదాచుకుంటున్నట్లు తెలిపారు. దీంతో మత్సకారులను కలిసి వారికేర్పడిన క్లిష్టపరిస్థితులపై ఆంధ్రరాష్ట్ర మత్సకారశాఖామంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్ళగా మంత్రి అప్పలరాజు మత్సకారుల అరెస్టులను ఆపాలని ఆజిల్లా ఎస్‌పికి తెలియచేసినప్పటికీ పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవనిపరిస్థితి యదారాజా తదాప్రజా అన్న చందంగా ఉందని మోసా అన్నారు. ఈనేపధ్యంలో జాతీయమత్సకారసంఘం తరుపున ఢిల్లీహ్యూమన్‌రైట్సు కమీషన్‌కు తెలియచేసామనిదీంతో కమీషన్ కేసురిజిష్టర్ చేసినట్లు మోసా అప్పలరాజు తెలిపారు. అలాగే ఇండియా ప్రెసిడెంట్, సుప్రీంకోర్టు జడ్జి, హైకోర్టు జడ్జి, సీఎం, గవర్నర్‌లకు రిజిష్టర్ పోస్టుద్వారా మత్సకారసంఘం కమిటీ తెలియపరచినట్లు మోసా తెలిపారు. మత్సకారులకు న్యాయం జరగకపోతే జాతీయమత్సకారసంఘం ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్రంలోఉద్యమాలు తీవ్రతరం చేస్థామని మోసా అప్పలరాజు ఈసంధర్భంగా తెలియచేసారు.

# మణిపూర్ సంఘటనపై ఫాస్టర్‌ఫెలోషిప్ ఆధ్వర్యంలో పేటలో భారీ శాంతి ర్యాలీ

పాయకరావుపేట, జూలై 29 ప్రభాతవార్త



మణిపూర్‌లో శాంతినెలకొని ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుతూ పాయకరావుపేట, తునిపాస్టర్‌ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం పాయకరావుపేటలో భారీర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బి గెస్టుహౌస్ మెయిన్‌రోడ్ మీదుగా సూర్యమహల్ సెంటర్‌నుంచి గౌతమ్ జంక్షన్ మీదుగా ర్యాలీ జరిగింది. ఈర్యాలీలో పెద్దఎత్తున క్రైస్థవులు పాల్గొన్నారు. ర్యాలీకి ముస్లింలు మద్దతు ప్రకటించారు. ర్యాలీని ఉద్దేశించి ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు క్రైస్థవనాయకులు సోనీవుడ్ తదితరులు మాట్లాడుతూ మణిపూర్‌లోక్రైస్తవమతస్థులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మణిపూర్‌లో దాడులకు గురైన బాదితకుటుంబాలకు మద్దత్తుగా ఈశాంతి ర్యాలీ నినిర్వహించామన్నారు. క్రైస్థవులపై ఘోరంగా దాడులు జరుగుతుంటే తాము చూస్తూఊరుకోబోమని దేశవ్యాప్తంగా మణిపూర్‌దాడులతో క్రైస్థవులంతా ఐక్యమయ్యారన్నారు. ఈ క్రైస్తవుల ఐక్యతను చూసి రాబోయే రోజుల్లో క్రైస్తవుల మీద ఎవరూ దాడులు చేసేందుకు ఎవరూ చేసేందుకు సహకరించారని అన్నారు. మణిపూర్‌లో క్రైస్తవులు కాళ్ళూ చేతులు నరికి దారుణానికి పాల్పడుతున్నారన్నారు. భారతదేశంలో ప్రభుత్వాలుపశువుల కంటే హీనంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పి ఐజయ్, బిషప్ డానియేలు, బిషప్ ఆశీర్వాదంచార్లెస్ పిన్ని, ఎస్ ఏసురత్నం, జెడ్పీటిసి లంకసూర్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు భూర్తి యేసు, నెలపర్తిఅర్జున్, విలియంకేరి, బోడపాటిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిఐ నారాయణరావుకు... సెండాఫ్



నక్కపల్లి, జూలై 29 ప్రభాతవార్త

కర్తవ్యమే ధ్యేయంగా విధినిర్వహణలో నిస్వార్ధంగా చిత శుద్దితో సేవలు చేసిన అధికారులు ప్రజల హృదయాలలో నిలిచిపోతారనడంలో ఎటువంటి సందేహం లేదని బిజెపీ రాష్ట్రనాయకులు, జిల్లాగ్రంధాలయ సంస్థమా జీచైర్మన్ తోటనగేష్ తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో సిఐగా పనిచేసిన నారాయణరావు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో సిఐగా అప్పన్న చార్జుతీసుకున్న విషయం కూడా విదితమే. ఈనేపధ్యంలో బిజెపీరాష్ట్రనాయకులు తోటనగేష్ ఉద్యానవనంలో బదిలీ సిఐ నారాయణరావుకు సన్మాన కార్యక్రమం జరిగింది. సిఐ నారాయణరావును తోటనగేష్, పాయకరావుపేట సిఐ అప్పలరాజు ఘనంగా సన్మానించి సెండాఫ్ చెప్పారు. దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఒక్కడ ప్రాంతంలో సిఐ నారాయణరావు చేసిన సేవలపట్ల తోటనగేష్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పేటఎస్ఐ రమేష్, ఎస్ఐ గోవిందరావు, అలాగే కాగిత సర్పంచ్, వీరిపోటు బిజెపి మండలప్రెసిడెంట్ కోసూరిశ్రీను, ఇంజరపుసూరిబాబు, పెంకేశ్రీను తదితరులు ఉన్నారు.

# సబ్‌కలెక్టర్ వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయండి

నక్కపల్లి, జూలై 29 ప్రభాతవార్త



మధ్యాహ్నభోజనపథకం కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని జూలై 31వతేదీన అనకాపల్లిజిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని మిడ్డేమీల్స్ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా నక్కపల్లి సూకాలమ్మతల్లి గుడివద్ద నిర్వహించిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జీవలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులకు పనిభారంతో పాటు వేదింపులు ఎక్కువ అవుతున్నాయని స్కూల్ విలీనంపేరుతో వందలాది మంది కార్మికులను ఉపాధి తొలగించి రోడ్డున పడేసిందని వేతనాలను పెంచడంతోపాటుపనిభద్రత కల్పించాలని వంటకు ఉపయోగించే వంటపాత్రలు సరఫరా చేయాలనిపెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరపాలని హైస్కూల్లోపనిచేస్తున్న కార్మికులకు వేతనాలు కేటాయించి అమలు చేయాలని 10నెలలకు కాకుండా 12వేతనాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలోకార్మికులు లోవలక్ష్మి, రత్నం, మణి, రమణమ్మ, మహాలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని దర్శించిన దేవదాయ కమిషనర్ సత్యనారాయణ దంపతులు



అన్నవరం, జూలై 29 ప్రభాతవార్త

అన్నవరం శ్రీవీరవెంకటసత్యనారాయణస్వామి వారి వ్రతం, దర్శనార్థం దేవదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ శనివారం కుటుంబ సమేతంగా శ్రీసత్యదేవుని సన్నిధికి విచ్చేసారు. ఆయనకు దేవస్థానం చైర్మన్ ఐవిరోహిత్, ఈవో చంద్రశేఖర్ అజాద్, ఆలయఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదుపరి వేదపండితులువేద ఆశీర్వాదం అందించగా చైర్మన్ ఐవిరోహిత్, ఈవో అజాద్ శ్రీస్వామివారిచిత్రపటంప్రసాదం అందచేసారు. ఆయన వెంట దేవస్థానం అధికారులు దేవస్థానం పిఆర్‌వో పొల్నాటిలక్ష్మీనారాయణ, శంకరం ఆర్ఐ భాస్కర్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# భూసర్వేలో అభ్యంతరాలు ఉంటే తెలుపండి

## మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త



సమగ్ర భూసర్వేలో అభ్యంతరాలు ఉంటే నేరుగా 15 రోజుల్లో తహశీల్దారు కార్యాలయానికి తెలపాలని రాజవొమ్మంగి మండల తహశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి రైతులకు తెలిపారు. శనివారం అల్లూరి జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయితీ రేవటిపాలెం గ్రామంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన తహశీల్దారు వై.సుబ్రమణ్యాచారి ఆధ్వర్యంలో సమగ్ర భూసర్వేపై కార్యక్రమం జరిగింది. గ్రామంలో 70 మంది రైతులకు 315 ఎకరాలు సర్వే చేసిన వివరాలను వీఆర్వో సీతారావు నానాజీ రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, వీఆర్వో సీతారావు నానాజీ, సర్వేయరు మిరియాల దుర్గాదేవి, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : డి.నాగేశ్వరరావు



రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త

గ్రామాల్లో రహదారులు, నాడు నేడు ద్వారా విద్యాలయాల అభివృద్ధితో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక ప్రభుత్వ వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు శనివారం అన్నారు. ఇప్పటివరకూ అందించిన సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. 276 మందికి రైతుబరోసా రూ.76,77,000లు, 449 మందికి సున్నావడ్డీ రూ.1,79,163లు, 39 మందికి ఆరోగ్యశ్రీ పథకంలో రూ.10, 37,366లు, 13 మందికి వైయస్ఆర్ భీమా రూ.25,12,499లు, చేయూతలో 333 మందికి రూ.62,43,750లు, చేదోడులో 21 మందికి రూ.2,10,000లు, కాపు నేస్తం 50 మందికి రూ.5లక్షలు, 23 మందికి ఇబిసి నేస్తంలో రూ.2,30,000లు, 567 మందికి అమ్మఒడి పథకం ద్వారా రూ.79, 29,000 ల లబ్ధిని అందించడం జరిగిందన్నారు. ముగ్గురు పాస్టర్లకు రూ.15,000లు, 29 మందికి వాహన మిత్ర ద్వారారూ.2, 90,000లు, వైయస్.ఆర్ ఆసరాలో రూ.19,75,830లు, 34 మందికి జగన్నన వసతిదీవెన పథకంలో రూ.3,67,867లు, 79 మందికి విద్యాదీవెనలో రూ.7,79, 637లు, వైయస్ ఆర్ పెన్షన్లలో భాగంగా 2019..22సం. వరకూ 360మందికి రూ.2,48, 18,000లు లబ్ధిని అందుకున్నారని అన్నారు. నాడు..నేడు పథక పేజ్.1 లో చెరుకుంపాలెం గ్రామ యంపిపియస్ స్కూల్‌కు రూ.13 లక్షలు, బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలకు రూ.33 లక్షలు నిధులుతో అభివృద్ధి పనులు చేయడంన జరిగిందన్నారు. నాడు నేడు .2లో సంజీవనగరం స్కూల్‌కు రూ.38లక్షలు, పి.వెలగలపాలెం స్కూల్‌కు రూ.16లక్షలు, కె.వెలగలపాలెం రూ.16లక్షలు, నాడు..నేడు 2 ఏ పథకంలో మర్రిపాలెం జిపియస్ స్కూల్‌కు రూ.5.6లక్షలు, చెరుకుంపాలెం రూ.53 వేలు, బోర్నగూడెం ఆశ్రమస్కూల్‌కు రూ.37వేలు నిధులను వెచ్చించడం జరిగిందని సర్పంచ్ అన్నారు. ఇంటింటికీ త్రాగునీరు అందించడానికి జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చెరుకుంపాలెం గ్రామంకు రూ.9.73 లక్షలు, సంజీవనగరం గ్రామంలో రూ.9.23 లక్షలు, బోర్నగూడెంలో రూ.10.48లక్షలు, వెలగలపాలెంలో రూ.9.65 లక్షలు నిధులను వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. సిసి రోడ్లు కూడా వేయడం జరిగిందన్నారు. సంక్షేమపథకాలను ప్రజలకు అందించడానికి వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల కృషి అభినందనీయమని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సలాది సుబ్బారావు, యంపిటిసి సుబ్బారావు, వార్డుమెంబర్లు, పంచాయతీ కార్యదర్శి షేక్ నాగూర్‌వల్లీ, సచివాలయ ఉద్యోగులు శివశంకర్, వరప్రసాద్, సుబ్బరాజు, గిరిజ, దివ్యశ, రాంప్రసాద్, కోటేశ్వరరావు, లక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

# జెడ్డంగి ఎస్ఐగా రఘునాధరావు



రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ 21 వ ఎస్ఐగా టి.రఘునాధరావు శనివారం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ పనిచేసిన ఎస్ఐ కె.షరీఫ్ కాకినాడ జిల్లాకు బదిలీపై వెళ్ళారు. జగ్గంపేట, కిర్లంపూడి పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐగా పనిచేసినట్లు ఆయన తెలిపారు. కిర్లంపూడి నుండి పనిచేస్తూ బదిలీపై వచ్చానన్నారు. నూతనంగా విధుల్లోకి చేరిన ఎస్ఐ రఘునాధరావు జెడ్డంగి పోలీస్‌స్టేషన్ సిబ్బందితో పరిచయ కార్యక్రమం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని ఎస్ఐ అన్నారు. కేసుల ప్రగతిని ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్‌ను ఎస్ఐ కలిసి పుష్పగుచ్చాలను ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని, జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలోగల 43 గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సమస్యలను నేరుగా తనకు తెలియజేయవచ్చునని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో అడిషినల్ ఎస్ఐ యం.యస్.యన్ రాజు, ఏఎస్ఐలు సత్తిబాబు, వై.యస్.లత, హెడ్‌కానిస్టేబుల్‌లు కిషోర్, కేశవ్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, కుమార్, సురేష్, రామిరెడ్డి, గంగాధర్, మహిళా కానిస్టేబుల్‌లు అన్నపూర్ణ, లింగేశ్వరి, హోంగార్డులు అప్పారావు, లావణ్య పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై సిసి నిఘా

## ఏజెన్సీ దిగువ ప్రాంతాలకు వచ్చే అన్ని దారుల్లో తనిఖీలు : ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు

## భీమవరం చెక్‌పోస్టును సందర్శించిన జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ




గొలుగొండ జూలై 29, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాలకు గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న అన్ని దారుల్లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని అనకాపల్లి జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ అన్నారు. నర్సీటప్నం రూరల్ పరిధిలో ఉన్న కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ అను సందానంగా నిర్వహిస్తు భీమవరం చెక్‌పోస్టును అయన సందర్శించారు. ఇక్కడ స్థానిక పరిస్థితులపై అరాతీసి చెక్‌పోస్టు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరశీలించారు. జిల్లా కేంద్రం అనుబందగా ఇక్కడ సిసి కెమెరాలను అనుసందానం చేశామన్నారు. ఇక్కడకు దగ్గరలో నూతనంగా నిర్మాణ పనులు జరగుతున్న హైవేను వద్దకు వెళ్లి ఇక్కడ కూడా చెక్‌పోస్టు ఏర్పాటుపై సిబ్బందికి సూచనలు చేసారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఇక్కడ రకార్డులు పరిశీలించారు. గంజాయి కేసులు నమెదు వివరాలపై అరాతీసి నూతన పోలీస్ భవన నిర్మాణ పలనులు పరిశీలించారు. అక్కడకు దగ్గరగా స్థానికులు నిర్వహిస్తున్న మైత్రీ గ్రందాలయంల ప్రారంభికులతో సమావేశమై చర్చించారు. స్థానికంగా విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరిక్షలకు అనువైన పుస్తకాలు కావాలంటే సంప్రదించాలని సూచించారు. అక్కడ ఎంట్రీ బుక్‌లో సంతకం చేసారు. అనతరం విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెట్టామని అన్నారు. అన్ని దారుల్లో నిఖా ఉంచి చెక్‌పోస్టులు ద్వారా అక్రమ రవాణాను అరికట్టామని అన్నారు. భీమవరం చెక్‌పోస్టు వద్ద నూతనంగా సిసి కెమారాలు ఏర్పాటు చేసామని వీటిని జిల్లా కేంద్రానికి అనుసందానం చేయడం జరగిందన్నారు. నిఖాను మరింత విస్తృతం చేసి పరిశీలిస్తున్నామని, నూతనంగా నిర్మాణం జరుగుతన్న హైవేతో పాటు అన్ని దారుల్లో స్బిందిని కాపలా ఉంచి వాహనాల రాకపోకలపై నిఖా పెట్టామన్నారు. సిబ్బందిని అప్రమత్తం చేస్తు కోత్త వ్యక్తులు,వాహనాల కదలికలపై అరాతీస్తునామని తెలియజేసారు. ఇసుక అక్రమ రవాణాపై అనుమతులు లేకపోతే సిబ్బంది కేసులు నమెదు చేస్తున్నారని అన్నారు. తిరిగి వస్తు గొలుగొండ పోలీస్ స్టేషన్ నూతన భవనంను సందర్సించి పరాశీంచారు. ఇక్కడ నిర్మాన పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని ఎఎస్‌పి ఎఎస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. సిఐ రమణయ్య, ఎస్ఐలు నారాయణరావు, సిబ్బంది పాల్గోన్నారు.

# వికాశ తరంగిణి ఆధ్వర్యంలో పారాయణ కార్యక్రమం


పాయకరావుపేట, జూలై 29 ప్రభాతవార్త



వికాశతరంగిణి వేంపాడుశాఖ సంకల్పంతో 108 ఏకాదశిలలో తిరువాయి మొజిఅర్ధఏకాహ్నం కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట పట్టణ రాధారుక్మిణీ సమేత శ్రీపాండురంగస్వామి వారి ఆలయంలో వికాశతరంగిణి పాయకరావుపేట, తుని శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఇవో వెంకటాద్రి పర్యవేక్షణలో ఆలయ ప్రధానఅర్చకులు యియ్యుణ్ణి నారాయణాచార్యులు, కృష్ణమాచార్యులు పారాయణ కార్యక్రమం ప్రారంభం చేసారు. అత్యంత భక్తిశ్రద్దలతో వైభవంగా జరిగిన ఈకార్యక్రమంలో పాయకరావుపేట, తుని వికాశతరంగిణి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# గెడ్డం బుజ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన బోడపాటి శ్రీను

పాయకరావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త



జనసేనపార్టీరథసారధి, జిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గెడ్డంబుజ్జిని సౌత్‌సెంట్రల్‌రైల్వేజెఆర్‌యుసిసి సభ్యులు కాకినాడ జిల్లా తునిపట్టణ ఎస్సీసెల్ కన్వీనర్ బోడపాటిశ్రీను శనివారం పాయకరావుపేట మండలం గుంటపల్లిలో గెడ్డంబుజ్జి స్వగృహంవద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. గెడ్డంబుజ్జికి పుష్పగుచ్చం అందచేసారు. ఈకార్యక్రమంలో చింతమనీడ శ్రీనాగమోహన్‌రావు, బీరపాల్‌రమేష్, చీలిప్రసాద్ పాల్గొన్నారు.

# పక్కా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## పలకజీడిలో నిర్మాణాలను పరిశీలించిన హౌసింగు అధికారులు

కొయ్యూరు, జూలై 29, ప్రభాతవార్త



పక్కాఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగుఅధికారులు లబ్ధిదారులకు సూచిస్తున్నారు. శనివారం హౌసింగువర్క్ఇన్‌స్పెక్టర్లు గోవిందు, తదితరులు యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ సమక్షంలో పంచాయితీ పరిధిలోని పలకజీడిలో జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. యు.చీడిపాలెం పంచాయితీపరిధిలో 127ఇళ్లు మంజూరవగా, అందులో పలకజీడి గ్రామంలోనే 27ఇళ్లు మంజూరయ్యాయని, వీటిలో 15బేస్‌మెంట్ లెవెల్‌లోనూ, 2రూఫ్‌లెవల్‌లోనూ ఉండగా, 10 ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉందని హౌసింగువర్క్ ఇన్‌స్పెక్టర్ గోవిందు వివరించారు. లబ్ధిదారులకు హౌసింగుపేమెంట్లు త్వరితగతిన అందిస్తే నిర్మాణాలు మరింత వేగవంతం అవుతాయని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని హౌసింగుఅధికారులను సర్పంచ్ దడాలరమేష్ కోరారు.

# 'ఓటరు వెరిఫికేషన్'పై టిడిపి డేగకన్ను

## గ్రామాల్లో క్షుణ్ణంగా పరిశీలిస్తున్న స్థానిక టిడిపి నేతలు



కొయ్యూరు, జూలై 29, ప్రభాతవార్త

ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై టిడిపి ప్రధానంగా దృష్టి పెట్టినట్టు కనబడుతోంది. ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ఒక పార్టీ కార్యక్రమంగా నిర్ణయించిన టిడిపి నేతలు పార్టీఅధిష్టాన ఆదేశాలమేరకు మండలంలోని పలు పంచాయితీల్లోని వివిధ గ్రామాల్లో బిఎల్ఓలు, ఇతర ప్రభుత్వ సిబ్బంది నిర్వహిస్తున్న ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాల్లో స్థానిక టిడిపినేతలు విధిగా పాల్గొంటున్నారు. గ్రామాల్లో ఓటరుల సంఖ్య, డెత్‌లు, డబుల్‌ఎంట్రీలు, స్థానికేతరులు ఎంతమంది ఉన్నారు? అనే తదితర అంశాలపై టిడిపినేతలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో ఎక్కడైనా గ్రామ వాలంటీర్లు వెరిఫికేషన్‌లో పాల్గొంటున్నారా? అనే అంశంపై కూడా టిడిపినేతలు దృష్టిసారించినట్టు తెలుస్తోంది. అర్హులైఉండి కూడా ఇంకా ఓటుహక్కు పొందనివారికి ఓటుహక్కుకై దరఖాస్తులు చేసుకునేలా టిడిపి నేతలు ప్రోత్సహిస్తున్నట్టు కనబడుతోంది. ఈ వెరిఫికేషన్‌లో పాల్గొంటున్న టిడిపి నేతలు పనిలోపనిగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలకు సంభధించి టిడిపిప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకుసాగుతున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని నడింపాలెం పంచాయితీలో నిర్వహించిన ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవటానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చింతూరు జూలై29 ప్రభాతవార్త



వరద భాధితులను ఆదుకోవటానికి అధికా యంత్రాంగం సిద్దంగా ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు.వరద ముంపు భాధితులకు చేపడుతున్న సహాయ ,పునరావ కార్యక్రమాఆల గురించి కలెక్టర్‌కు విలేఖరులకు వివరించారు.తెలంగాణాతో పాటు ఎగువ ప్రాంతల్లో భారీ వర్షాల కారణంగా గోదావరి ఉదృతి పెరిగిందని,శనివారం రాత్రికి భద్రాచలం వద్ద 56అడుగులు వచ్చి ఆతరువాత తగ్గే అవకాశాలు ఉన్నాయని,చింతూరు మండలంలో 4వేలు,వి.ఆర్.పురం మండలంలో 4వేలు,కూనవరం మండలంలో 6వేల కుటుంబాలు,ఎటపాక మండలంలో సుమారు వెయ్యి కుటుంబాలు గురైనట్టు కలెక్టర్ తెలిపారు.సహాయక చర్యలు ముమ్మరం చేశామని,ముంపు భాధితులకు పాలు,కిరోసిన్,35వేల కోవ్వోత్తులు అందజేస్తున్నామని,టార్పాలిన్‌లు వచ్చిన వెంటనే సరఫరా చేయటం జరుగుతుందని ,వరదలు తగ్గిన వెంటనే అన్ని చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# రాజవొమ్మంగిలో టిడిపి ఎన్నికల బూత్ కమిటీల సమావేశం

రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఆదేశాలతో రాజవొమ్మంగి మండలకేంద్రంలో గల ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద శనివారం మండల టిడిపి పార్టీ అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన మండలంలో బూత్ కమిటీ ఏజెంట్లు, యూనిట్ ఇన్‌చార్జులు, క్లష్టర్ల ఇన్‌చార్జులతో సమావేశం జరిగింది. ఈసమావేశానికి అరకు పార్లమెంట్ ఐటిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి తోకల సత్తిబాబు హాజరయ్యి కమిటీలకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి క్లష్టర్ ఇన్‌చార్జి ముప్పన కేశవ్, యూనిట్ ఇన్‌చార్జులు కనిగిరి శ్రీనివాస్, ముప్పన మోహన్, మాతిరెడ్డి సోమినాయుడు, రెడ్డి రమణ, పూర వీరభద్రరావు, మండల బూత్ ఏజెంట్లు జెట్టి మధు, శ్రీను, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాంట్‌ని మరమ్మత్తులు చేయకుంటే రాజీనామా చేయండి'

## శంకరంలోని మురుగునీటి శుద్ధి ప్లాంట్ వద్ద మంత్ర గుడివాడ

## అమర్నాథ్‌కు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, జూలై 29, ప్రభాతవార్త



2019 ఎన్నికల్లో అనకాపల్లి పట్టణంలో టిడిపికి మెజార్టీఇ వచ్చిందనే పట్టణ ప్రజలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ కక్ష కట్టారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఫల్యం వల్లే అనకాపల్లి పట్టణంలోని మురుగునీరు ఎక్కడికి వెళ్ళక పట్టణం మురుగునీటి మయం అయ్యిందని ఆరోపించారు. గుడివాడ అమర్నాథ్ అనకాపల్లిని భ్రష్టుపట్టించారని ఆరోపించారు. శుద్ధిచేయకుండా మురుగునీరు పంటలకు వెళ్తే పంటలు ఎలా పండుతాయని ప్రశ్నించారు. ప్లాంట్‌ని మరమ్మతులు చేయకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు. ఈ రోజు అనకాపల్లి మండలం శంకరం గ్రామంలోని మరమ్మత్తుకు గురైన జివిఎంసి మురుగునీటి శుద్ధిప్లాంట్‌పై ఆయన మంత్రి గుడివాడ కు సెల్ఫీ చాలెంజ్‌విసిరారు. టిడిపిహయాంలో శంకరంగ్రామంలో 29 కోట్ల రూపాయలతో మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటుచేసామని, పట్టణంలోని మురుగనీటిని ఇక్కడ శుద్ధిచేసి పంటలకు అందించేవారని అన్నారు. కానీ వైకాపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్లాంట్‌ను పట్టించుకోవడం లేదని, దీనివలన పట్టణం మురుగు నీటిమయం అయి ప్రజలు రోగాలబారినపడుతున్నారని ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్, జివిఎంసి అధికారుల వైఖరి వల్లే అనకాపల్లి పట్టనం దోమలపల్లిగా మారుతుందని ఆరోపించారు. మంత్రి అమర్‌నాథ్,న జివిఎంసి అధికారులవల్లే అనకాపల్లి పట్టణం దోమలపల్లిగా మారుతుందని ఆరోపించారు. ప్లాంట్‌ను వెంటనే మరమ్మతులు చేయకపోతే మంత్రి గుడివాడ అమర్నాథ్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు. పంటకాలువలు పూడిక తీయకపోతే పంటలు ఎలా పండుతాయని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోర్రా నాగరాజుపాల్గొన్నారు.

## కర్షక దేవోభవ.... అన్నప్రదాత....సుఖీభవ

**- కర్షవృత్తిలోని కృషీవలులను కాపాడుకుందాం వారికి అండగా నిలుద్దాం : యువజన జేఏసి రాష్ట్ర అధ్యక్షులు ఆడారి కిషోర్‌కుమార్**



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

అందరికి ఆహారాన్ని అందిస్తున్న రైతులకు అండగా నిలిచి వారిని కాపాడు కోవడం అందిరి బాధ్యత అని యువజన జేఏసి రాష్ట్ర అధ్యక్షులు ఆడారి కిశోర్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం విశాఖలోని ప్రముఖ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో 400 రోజుల పాటు నిర్విరామంగా స్వేచ్ఛ భారత్ సేవా కార్యక్రమాలు నిర్వహించామని అదే తరమా లో కర్షక దేవో భవ పేరిట ఇప్పుడు రైతులకు సంఘీభావం మొదలు పెట్టామన్నారు. కర్షక మిత్రగా మారి గ్రామ వారికి కొండంత అండగా నిలుద్దాం ఒకరి మెప్పుకోసం చూడకుండా నిరంతరం శ్రమిస్తూ సమస్త జీవరాశులకు నిత్యం ఆహారవనరులను అందిస్తున్న అన్న ప్రదాతలైన రైతాంగానికి సర్వ ప్రాణులూ ఋణపడి ఉన్నాము అనడం అతిశయొక్తి కాదు చిన్ననాటి నుంచి నేర్చుకునే నీతివాక్యల్లో సామాన్యుల నుంచి అసామాన్యుల వరకూ దేశ ద్రిమ్మరి నుంచి దేశాధినేతల వరకూ ప్రతి ఒక్కరి కడుపు నింపే ఆహారాన్ని పండించేది రైతులు మాత్రమే ఆహారం ఏ రూపంలో ఉన్నాసరే అది పంటలగా పండించవలసిందే విత్తనపు మొలక ఉంచి పంట ఫలవంతమై చేతి కొచ్చేవరకు జరిగే కృషిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ రైతాంగంలోని వారే అని అన్నారు. ఈ సందర్బంగా ఆయన కొన్ని డిమాండ్‌ను ప్రతిపాదించారు. ప్రతీ పంటకు గిట్టుబాటు ధర, రైతులను గౌరవించాలని కోరారు. సమాజంలో వీఐపిల కంటే ఎక్కువగా రైతుకి తగిన ప్రాధాన్యత కల్పించాలి, హోటల్లు రెస్టారెంట్లలో రైతుల ఫోటోలు పెట్టి గౌరవించాలి, ప్రభుత్వ కార్యాలయంలో ఉత్తమ రైతు ఫోటోలు ఏర్పాటు, ఆహార ప్రదార్థాలు వృధాగా పారవేయకుండా చర్యలు తీసుకోవాలని, బ్యాంకుల్లో ప్రత్యేకించి సదుపాయం కల్పించాలి అంటు కొన్ని ప్రతిపాదనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు సాఫ్ట్ ఇన్ఫోటెక్ సంస్థ సీఈవో దివాకరవర్మ విద్యావేత్తలు, ప్రకాష్, ప్రొఫెసర్ రామోహ్మన్, డా. ఉమాగాంధీ ఎన్‌జివో ప్రతినిధులు అషిత, ప్రశాంతి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎంతోమంది పేద విద్యార్థుల ఆశాజ్యోతి ఐఏసిఈ

**ద్వారకానగర్‌లో మరో కొత్త బ్రాంచ్ ప్రారంభం**




విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎంతోమంది పేద విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత ఇండియన్ అకాడెమీ ఆఫ్ కాంపెటిటివ్ ఎగ్జామ్స్ సంస్థ (ఐఏసిఈ) అని సంస్థ డైరక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ద్వారకానగర్‌లో నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ సమయంలో విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సంస్థ 2018లో 16000 చదరపు గజాల స్థలంలో స్థాపించబడిందని ఇప్పుడు కొత్త గా ద్వారకానగర్ ఫస్ట్ లైన్‌లో కొత్త బ్రాంచ్ ప్రారంభించబడింది. ఐఏసిఈ నేతాజీ బ్లాక్ గా నామకరణం జరిగింది. ఈ సందర్బంగా ఈ అడకమిక్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారితో విలేకరులతో ఇంట్రాక్ట్ అయ్యి వారి అనుభవాలను మీడియాకు వివరించారు. సంస్థ చైర్మన్ విద్యార్థులకు మంచి భౌవిష్యత్తు వుండాలని అందుకు కావలసిన అవకాశం మేము కల్పిస్తున్నామని భరోసా ఇస్తున్నారన్నారు. ఐఏసిఈ లో చేరండి జాబ్ కొట్టండి అని స్లోగన్‌తో విద్యార్థలను నిరుత్సాహం పడకుండా జాబ్ వచ్చే వరకు ఇక్కడ చదువుకోవచ్చుని హామీ కల్పిస్తున్నారు. ఇక్కడ టీచింగ్ స్టాఫ్ గాని నాన్ టీచింగ్ స్టాఫ్ గాని విద్యుర్ధులకు జీరో లెవెల్ నుంచి జాబ్ లెవెల్ వరకు వచ్చే వరకు ఇక్కడ ఉపాధ్యయులు తోడుంటారని తెలిపారు. ఈ సందర్బంగా బ్యాంక్ ఉద్యోగం సంపాదించిన ఝాన్సి మీడియాకు వివరిస్తు 100 రోజులు కార్యక్రమం నిర్వహించారని రోజుకి రెండు సబ్జెట్‌లపై బేసిక్ అవగాహన కల్పిస్తారని అతి తక్కువ కాలంలో అతి తక్కువ ఫీజుతో తనకు బ్యాంక్ లో జాబ్ వచ్చిందని తెలిపారు. ఈనేపధ్యంలోని మురళి అనే వ్యక్తి తను నేవీలో సర్వీస్ పూర్తి చేసుకొని ఇందులో జాయిన్ అయ్యి ఇన్‌కమ్ టాక్స్‌లో జాబ్ సంపాదించాని, దీపక్‌శర్మ తన అనుభవాన్ని కూడా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రవిదాస్, సంస్థ సిబ్బంది, అధ్యపక బృందం తదితరులు పాల్గొనారు.

## టిఎన్‌టియుసి మహా పాదయాత్ర

**స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రెండు రోజుల పాదయాత్ర ... అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు**



జ్ఞానాపురం, జూలై 29, ప్రభాతవార్త

తెలుగునాడు ట్రేడ్ యూనియన్ (టియన్‌టియుసి) కార్మికుల శ్రేయస్సు కోసం రెండు రోజుల మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు విశాఖ పార్లమెంట్ టిఎన్‌టియుసి అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు తెలిపారు. ఈ నేపధ్యంలో పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక సమస్యలతో అవస్థపడుతున్నట్టు ఆయన తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్, ఎన్‌పిఎస్ పదకాలను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని ఏర్పాటు చేయాలని, జింక్ నిర్వాసితులకు వేదాంత గ్రూప్ ఉపాది కల్పించాలని, గంగవరం నిర్వాసితులకు న్యాయం చేయాలి, అనేక పరిశ్రమల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, కాలుష్యం, ప్రమాదాల నివారణ వంటివి అరికట్టాలని కోరుతూ ఈ మహా పాదయాత్ర కార్మికులు నిర్వహించడం కార్మిక విజయంగా ఆయన తెలిపారు.

**పాదయాత్ర ఇలా సాగనుంది**

– టిఎన్‌టియుసి పాదయాత్ర ఈనెల 30వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ దీక్షా శిబిరం నుంచి ప్రారంభం కానుంది. ఈ పాదయాత్ర గాజువాక, శ్రీహరిపురం వరకు సాగిన తర్వాత గుల్లలపాలెం మార్కెట్ మహాత్మాగాంది విగ్రహం వద్ద రాత్రికి బసచేయనున్నట్టు అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు తెలిపారు. అనంతరం ఈనెల 31వ తేదీన అక్కడ నుంచి బయలుదేరి మల్కాపురం, హెపిసిఎల్ కాంట్రాక్ట్ గేట్, సింధియా, నేవల్‌డాక్‌యార్డు కాంట్రాక్ట్ గేట్, ఎస్‌బిసి కాంట్రాక్ట్ గేట్‌ల మీదుగా సాగుతూ సోమవారం ఉదయం 10 గంటలకు కాన్వెంట్ జంక్షన్‌కు చేరనుంది. అక్కడ దక్షిణ నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి అల్లిపురం, పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ దేవాలయం, జగదాంబ జంక్షన్‌ల మీదుగా కలెక్టర్ కార్యాలయానికి మహా పాదయాత్రను నిర్వహించనున్నారు. ఈ పాదయాత్రలో సంఘటిత, అసంఘటిత కార్మికులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కొరాయి నాగార్జునరావు కోరుతున్నారు.

## నవరస మూర్తికి సురభి బాబ్జీ రంగస్థల సేవా పురస్కారం



**-ఆగస్టు 1న ప్రదానం**
**-కళారంగ కోవిదుడు బాదంగీరుసాయి**

జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త

ప్రఖ్యాత రంగస్థల నటుడు, దర్శకుడు, రచయిత, బాల నటశిక్షణ-ప్రదర్శనలలో అద్వితీయ ఖ్యాతిపొందిన నవరస వర్తికి సురభి బాబ్జి రంగస్థల సేవా పురస్కారంను ఈనెల ఆగస్టు 1వ తేదీన ప్రదానం చేయనున్నారు. దశాబ్దాలుగ నాటకరంగ ప్రదర్శనలకే అంకితమైన సురభికుఉంబంవారికి అన్ని తానే అయి సురభి నాటకంకు ప్రఖ్యాతి, ప్రభ, దిశ, నిర్దేశం, వెలుగు వైభోగం తెచ్చిన మహోన్నత సురభి నాటక కర్మకర్త క్రయ బాబిజ అంటే అతిశయోక్తికాదు. ప్రపంచ్యాప్తంగా సురభి టకం విస్తరిల్లి, శోభిత రంజిత విశ్వవ్యాప్త జనరంజకమై విరాజిల్లుతుంది. సురభి నాటకం అంటే మురిగిపోయిన ఆ కళామతల్లి రిపింగా గర్వంగా చెప్పుకుంటుంది. అందుకు కారణం నా సురభి నాటక తేజం బాబ్జి పేర అదే నాటకరంగ విశేష కృషీవరులైన వారికి ఆయన పురస్కారం ఇచ్చి రేపటితరానికి స్ఫూర్తిప్రదాతలను ద్దం యాలని తలపోసారుబాదంగీరుసాయి. నాలుగు పదుల చిన్న ప్రయుడు, ఒ పక్క పూర్వపు సంప్రదాయ నాటకానికి, ఇటు మెదరన్ థియేటర్‌గా చెప్పుకునే ఒ రవడితో కూడిన ఆధునిక నాటకానికి కొత్త పుంతలు తీరూ, నాటకం తిమ లక్ష్యం సినిమా అనుకునే తరానికి వారధిగ ఉంటూ నటన, నటశిక్షణ, కల్పనరూపకల్పన, భినివేశంతోకూడిన పరిపక్వ ప్రజ్ఞాపాటవ పరిణితి సంపన్నుడు నవరసమూర్తి. సురభి నాటక మహోన్నత ఉత్కృష్ట నిత్య కృషివల జగత్ విఖ్యా విశృంఖలాశోభిత లబ్ధిప్రతిష్టులు సురభి బాబ్జి పేర తలపెట్టిన ఉరస్కార గ్రహిత వర్తమాన టక-వెండితె,- బుల్లితెర- యూట్యూబ్-ఓటిటి-ఇతర సోషల్ మీడియా మాధ్యమిక రూపకర్తల దీప్తి, నిర్దేశకులూ, స్పాంటేనియస్, క్రేష్‌కోర్సు వంటిప్రక్రియలతో మేటిగ నిలిచి టాప్‌గ ఉన్న రస మూర్తిని సురభి బాబ్జిఅత్యున్నత నాటక పురస్కార గ్రహీతగ బాదంగీర్‌సాయి ఎంపిక చేశారు. రంగసాయి నాటక సంఘం 13వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 1న మంగళవారం సాయంత్ర 6 గంటలకు విశాఖ పౌరగ్రంధాలయంలో నిర్వహించే ప్రత్యేక వేడుకలోసురభి నాటకప్రాభవ కృషీవలుగు పద్మశ్రీ రేకందార్‌నాగేశ్వరరావు (సురభి బాబ్జి) పేరిట సురభిరంగస్థల సేవా పురస్కారం అందచేస్తున్నామని బాదంగీరు సాయి తెలిపారు.

## రూ.2 లక్షల సొంత నిధులతో నిర్మించిన ఇల్లును ప్రారంభించి తాళాలు అప్పగింత

**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

పేదరాలు సొంత ఇంటి కల నెరవేర్చిన వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్. ఇచ్చిన హామీలో భాగంగా రూ.2 లక్షల సొంత నిధులతో నిర్మించిన ఇల్లును శనివారం ప్రారంభించి ఇంటి తాళాలు అందజేశారు. జీవీఎంసీ పరిధి 62వ వార్డు అంబేద్కర్ నగర్లో కూలి పని చేసుకుంటూ ఉడుకుల సూరమ్మ ఆమె భర్త దాసు తో కలిసి పూరి గుడిసెలో నివాసం ఉండేది



ఈ సందర్భంలో నివాసం ఉంటున్న పాక శిథిల మవ్వడంతో వీరిద్దరూ జీవించడానికి నాన అవస్థలు పడేవారు. ఈ నేపథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చిన ఆడారి ఆనంద్‌కుమార్ వీరి పరిస్థితి తెలుసుకుని చలించి పోయారు. తక్షణమే పూరిపాక స్థానంలో ఇల్లు కట్టిస్తానని చెప్పి ఆమెకు అక్కడికక్కడే హామీ ఇచ్చారు. శనివారం తన సొంత నిధులతో నియమించిన ఇంటి తాళాలను అప్పగించారు. ఇల్లు గృహప్రవేశం చేసిన ఆమె ఎంతో ఆనందపడింది నా కొడుకులా ఆదుకున్నావు బాబు అని ఆనందభాష్పాలు కార్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టి ఇచ్చిన ఆడారి ఆనంద్‌కుమార్‌ని పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతగానో అభినందించారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం లో ఏ ఒక్కరు కూడా కష్టాలు పడరని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో 62వ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పరిసర ప్రాంత ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భూమి పరిమాణం రోజు రోజుకి తగ్గుతున్న విషయం తెలియాలి

**-ప్రపంచ దేశాల శాస్త్రవేత్తలకు తెలియజేయాలని డాక్యుమెంటరీ -బి. శ్రీనివాసరావు వెల్లడి**



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

మన భూమి పరిమాణం రోజు రోజుకి తగ్గుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే లక్ష్యంతో ప్రపంచ దేశాల శాస్త్రవేత్తలకు తెలియజేయాలని ఒక డాక్యుమెంటరీ రూపొందించడం జరిగిందని అక్కయ్యపాలెం కు చెందిన బి శ్రీనివాసరావు అనే వ్యక్తి శనివారం ఉదయం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్లెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వమించారు ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ భూమి పరిమాణం తగ్గుతుంది అన్న శాస్త్రవేత్తులు మనం చెప్పిన వెంటనే వాళ్ళు నమ్మరు అని కనుక నా దగ్గర ఉన్న ఆధారాలతో కూడిన డాక్యుమెంటరీ రూపొందించడం జరిగిందన్నారు. భూమి సకల జీవరాసులు మన భూమిలో ఒక భాగం మన భూమి మన కుటుంబంలో ఒక భాగం మన సౌర కుటుంబం మన విశ్వంలో ఒక భాగం అంటు వివరించారు. అందువల్లే మన వాతావరణంలో ఇన్ని మార్పులు వస్తున్నాయని అన్నారు. ఉదాహరణకి మన భూమి పరిమాణం చిన్నది అవుతుంది అంటే మన భూమిని మూడు భాగాలుగా విభజించాలి మన భూమి నుంచి నీటిని వేరు చేయాలి ఆ నీటి నుంచి ముడి చమురు వేరు చేయాలి ఇప్పుడు మనం రోజువారి ఖర్చు చేస్తున్న ముడిచమురు లెక్కవేస్తే మనకి తేలిగ్గా అర్థం అవుతోందన్నార.భూమి పరిమాణా ం చిన్నది అవుతున్న కొలది మార్పుకు గురవుతాయి మానవజాతి వినాసనానికి దారితీస్తుందన్నారు. అందువల్ల శాస్త్రవేత్తలు మేలుకోండి అని పిలుపునిచ్చారు.

## ఆనందమార్గలో అంతర్జాతీయ పులుల దినోత్సవం



ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఓల్డ్ డైరీ ఫామ్‌లో ఉన్న ఆనందమార్గ చిల్డ్రన్స్ హోమ్‌లో శనివారం అంతర్జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. జూ ఎడ్యుకేషన్ టీమ్ పులులు మరియు వాటి సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జూ ఎడ్యుకేషన్ టీమ్ పులుల గురించి వివిధ కీలకమైన అంశాలను, వాటి ఆవాసాలు, ప్రవర్తన మరియు వాటి పరిరక్షణ ప్రయత్నాల అవసరం గురించి వివరించారు. జీవులను సంరక్షించడం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహనను పెంపొందించారు. వన్యప్రాణుల పరిరక్షణ దిశగా తదుపరి తరాన్ని ప్రేరేపించడం మరియు పులులు వాటి సహజ ఆవాసాలను రక్షించడంలో చర్య తీసుకునేలా వారిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం ఆన్‌లైన్ విధానంలో డ్రాయింగ్, వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు.

## వికలాంగులకు కంచర్ల చేయూత



ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం ఆరిలోవలో శనివారం ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్థికంగా సహాయం అందజేసి వారందరికీ చేయుతగా కంచర్ల నిలిచారు. వికలాంగులందరూ వారి సొంతంగా ఎవరిపై ఆధారపడకుండా వ్యాపారం చేసేందుకు పది మంది వికలాంగులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయులు చెక్కులను అందజేశారు. అదే విధంగా జోగాడ జగన్ అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యం బాధపడుతూ ఉండడంతో వారి పెద్ద కుమారై చదువు నిమిత్తం 10వేల రూపాయులు అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల సొసైటీ సంఘం ప్రెసిడెంట్ రామరాజు మాట్లాడుతూ అడిగిన వెంటనే సహాయం చేస్తున్న కంచర్ల అచ్యుతరావుకు జన్మజన్మల రుణపడి ఉంటామని, అలాగే మాలాంటి వికలాంగులకు పేదలకు, వృద్ధులకు ఎటువంటి అవసరం వచ్చిన మాకు అండగా నిలుస్తున్న అచ్యుతరావుకు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగరాజు, పొట్టి అప్పారావు, సాగర్, ధనరాజ్, నాని తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మహిళలు



జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త

గీతం విద్యాసంస్థల అధినేత స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి ఆశయాల కోసం నిర్విరామంగా కృషిచేస్తున్న ఆయన మనువడు, నటసింహం బాలకృష్ణ ముద్దుల అల్లుడు టిడిపి అధినేత ఎం.భరత్ జన్మదినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంను పురస్కరించుకుని రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, 55వ వార్డు సెక్రటరీ మేరుగుదేవిలు శ్రీభరత్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహా పాదయాత్ర విజయవంతం చేయండి

**జిల్లా టిఎన్‌టియుసి నాయకులు**



అగనంపూడి, జూలై 29, ప్రభాతవార్త

మహాపాదయాత్ర విజయవంతంచేయాలని టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు నక్క లక్ష్మణరావు కొరాయి నాగార్జునరావు పిలుపు నిచ్చారు. సోమవారం కూర్మన్నపాలెం ఆర్చ్ నుండి జిల్లాకలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తామని, స్టీల్‌ప్లాంట్ కార్మికులు సంఘీభావం తెలుపుతూ, గంగవరం పోర్ట్స్‌ల కార్మికుల సంఘీభావం తెలుపుతూ కార్మికుల హక్కులకోసం ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు,కార్మికుల వ్యతిరేకంగా తీర్మాణం చేస్తునా న్నని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ ప్రైవేటీకరణ, గంగవరం పోర్టు నిర్వాసితుల సమస్య, జింక్ సమస్యపై జిల్లా కలెక్టర్కి వినతిపత్రం అందచేస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో కార్మికులు, టిఎన్‌టియుసి నాయకులు పాల్గొనాలని కోరారు. అనంతరం పాదయాత్ర మహాపోస్టర్‌ను విడుదల చేసారు.

## ఎన్‌జీజీఓఎస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ముఖ్యఅతిధిగా హాజరైన కెకె రాజు**



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతనంగా ఎన్నికయిన ఎన్‌జీజీఓఎస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రమాన స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్‌కె కె రాజు పాల్గొన్నారు. 49వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, హాజరయ్యారు ముందుగా శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కమిటీ ప్రెసిడెంట్ పార్వతిసం, వైస్‌ప్రెసిడెంట్ పి బలరాం స్వామి సెక్రటరీ కె రామచంద్ర రాజు, జాయింట్ సెక్రటరీ డియస్ క్రిష్ణమోహన్, డైరెక్టర్లు ఎన్ సాంబశివరావు, ఆర్ వి శ్రీనివాసరావు పి శ్రీనివాసరావు, రాజారావు, వివేక్ స్వరూప్, ఎం వి స్వరూప్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొటర్లు సారిపిల్లి గోవింద్ రెయ్యి వెంకటరమణ, ఈవో ప్రసాద్, డైరెక్టర్ యన్ రవికుమార్, ఐ రవికుమార్, 49వ వార్డు నాయకులు, ఆదిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కోట ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న రొంగలి



విశాఖపట్నం, జూలై 29 ప్రభాతవార్త

ఎస్.కోటపై వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం మళ్ళీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. రొంగలి జగన్నాథం ఎస్.కోట నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడే. రొంగలి జగన్నాథం స్వస్థలం ఎస్.కోట నియోజకవర్గం ఎస్.కోటమండల వీరనారాయనం గ్రామానికి చెందిన వాస్తువ్యులు. కొన్నేళ్ళ కిందట వ్యాపారం నిమిత్తం విశాఖలో రొంగలి స్థిరపడ్డారు. 2014లో జరిగిన ఎన్నికల్లో రొంగలి ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అప్పుడు రొంగలి ఓటమి చెందినా సుమారు 54 వేలుకు పైగా ఓట్లు సాధించారు. అయితే రొంగలి ఓటమి చెందిన ఎస్.కోట నియోజకవర్గం ప్రజలు ఆయనను బాగా అదరించారు. ఆ తరువాత పార్టీ అధిష్టానం రొంగలిను గుర్తించి విశాఖలోని దక్షిణ నియోజకవర్గం వైసీపి పార్టీ పరిశీలకులుగా నియమించారు. అదేవిధంగా రొంగలి కష్టాన్ని పార్టీ అదిష్టానం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా పదవిని కట్టబెట్టారు. అలాగే ప్రస్తుతం రొంగలి యలమంచిలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా పని చేస్తున్నారు. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో రొంగలి మళ్ళీ ఎస్.కోటనియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా వైఎస్సార్‌పార్టీ టిక్కెట్‌ను ఆశించినా ఫలితం దక్కలేదు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైసీపీపార్టీ తరపున కడుబండి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా టిక్కెట్ దక్కింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపీపార్టీ ప్రభంజన సృష్టించింది. దీంతో ఎస్.కోట నియోజకవర్గం నుంచి కడుబండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇంతవరకు జరిగిన రొంగలి కదా సుఖాంతం. ఇక అసలు విషయానికొస్తే రానున్న ఎన్నికల్లో రొంగలి జగన్నాథం ఎస్.కోటపై మళ్ళీ ఫోకస్ పెట్టారని సమాచారం. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య వివాదమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కడుబండి నియోజకవర్గంలో ప్రజల నుంచి వ్యతిరేక పవనాలు వీస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య అంతర్గత విబేదాలు తారాస్థాయికి చేరడంతో వచ్చే ఎన్నికల్లో మళ్ళీ కడుబండికు టిక్కెట్ ఇస్తే మేము ఆయనకు మద్దతు తెలపలేమని పార్టీకి దూరంగా ఉంటామని కడుబండి ఓటమి తప్పదని ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులు బహిరంగంగా ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే కడుబండికు నియోజకవర్గంలో రోజురోజుకు ప్రజల నుంచి, అలాగే వైఎస్సార్ పార్టీ శ్రేణుల నుంచి భారీ ఎత్తున వ్యతిరేకత ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. మళ్ళీ ఈసారి నియోజకవర్గం నుంచి రొంగలి టిక్కెట్టు ఇస్తే గెలుపు తధ్యమని పార్టీ వర్గాల నుంచి ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రొంగలి మంచి స్వభావిగలవాడని, అతను నియోజకవర్గంలో పార్టీ నాయకులతో కలిసికట్టుగా సరాదాగా ఉంటారు. ఆయన స్వభావానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో మిత్రులుగా మెలుగుతూ ముందుకు సాగుతాడు. ఇక పార్టీ అదిష్టానం కూడా రానున్న ఎన్నికల్లో కడుబండికు మళ్ళీ టిక్కెట్టు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రొంగలి జగన్నాథనం ఎస్.కోట నియోజకవర్గ ప్రజలకు ఎలాగా సుపరిచితులు కావడంతో రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రొంగలి మళ్ళీ టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇప్పటికే రొంగలి జగన్నాథం ఈ విషయాన్ని పలుమార్లు పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. మరి రానున్న ఎన్నికల్లో పార్టీ అదిష్టానం రొంగలి జగన్నాథంకు ఎస్.కోట నియోజకవర్గంలో టిక్కెట్‌ను ఖరారు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయం



జగదాంబ, జూలై 29,ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన సదస్సును ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. హిమ హ్యూమానిటేరియన్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి టివిడి దాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. నగరంలో ప్రతి కళాశాలలో సంస్థ ఇటువంటి అవగాహన శిబిరాలు నిర్వహించి కరపత్రాలు పంపిణీచేయడం చాలా గొప్ప విషయమని ముఖ్యఅతిధిగా పాల్గొన్న కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.పి.శివానంద పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకుమత్తుపదార్థాలపై అవగాహన కల్గించడానికి అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న జైళ్ళ ఎస్పీ ఎస్.కిషోర్‌కుమార్, రిటైర్డ్ జడ్జి పైలా సన్నిబాబు, సరగడం సురేష్‌కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్‌కోసం యువత నేరాలుచేస్తున్నారని యువత నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా హిమ ఫౌండర్ టివిడి దాస్ విద్యార్థులతో మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీకళాశాల డైరెక్టర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కె.కుమార్‌ల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిమ హ్యూమానిటేరియన్ సంస్థ చైర్మన్ బి.ఎన్.మూర్తి, అధిక సంఖ్యలో విద్యార్థులుపాల్గొన్నారు.

## అర్చకుల సంక్షేమంపై విడుదలైన జిఓను అమలు చేయాలి

**ఉత్తరాంధ్ర అర్చక సమాఖ్య**



జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అర చక సమాఖ్య ఆధ్వర యంలో గుడి గుడికి అర్చక సమైఖ్య అనే అంశంపై పాత నగరంలో గల వివిధ దేవాల యాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనా ్నధస్వామి వారి దేవస్థానంలో గుడిగుడికి అర్చక సమాఖ్యలో భాగంగా మీడియా సమావేశాన్ని నిర్వహించి గుడిగుడికి అర్చక సమైక్య అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందరభీంగా అర్చక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు శ్రీమాన్ ఆర్ సింగరాచార్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ శాఖ అర్చకసంక్షేమాన్ని, దేవుని ఆస్తి పరిరక్షణకోసం జారీ చేసిన ఉత్తర్వుల అమలుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన జిఒకి ప్రతిఒక్కరూ సహకరించి వారి ఆదేవాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అమలుపరచాలని కోరారు. అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని దేవాలయాలలో పనిచేస్తున్న అర్చకులకు వసతి సైకర్యాన్ని ల్పించడమేకాకుండా ఆరోగ్యశ్రీ ర్తించే విధంగాచొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీజగన్నాధస్వామి వారి దేవస్థానం ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆలయ ఇఒ టి.రాజగోపాల్‌రెడ్డి, ఉత్తరాంధ్ర అర్చక సమాఖ్య ప్రధానకార్యదర్శి పి.రంగనాధాచార్యులు, వరియు ఆలయ అర్చకులు పి.జగన్నాధచార్యులు, ఏడిద సురేష్ ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. పాతనగరం పరిధిలో గల వివిధ దేవాలయాలలో దేవాల దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గుడి గుడికి అర్చక సమైక్య అనే అంశంపై అవగాహన కల్పించారు.

## కళాత్మకతకు నిదర్శనంగా ప్రదర్శన



ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త

సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారిత, పర్యావరణ రక్షణ విభాగాలలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమవంతు సాయం అందిస్తుందని వైజాగ్ షోరూం స్టోర్ హెడ్ హిషం మొహమ్మద్ అలీ అన్నారు. వైజాగ్ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యూవలరీ షో విశిష్ట ఆభరణాల ప్రదర్శన ముఖ్యఅతిధులు వినియోగదారులు, శ్రేయోభిలాసులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. జూలై 29 నుండి ఆగస్టు 6 వరకు నిర్వహించబడుతుందని ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు జాతీ రత్నాభరణాలను ప్రదర్శస్తుందని నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్థాయన్నారు.

## శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించండి
### టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కోరిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, జూలై 29, ప్రభాతవార్త
ముంచంగిపుట్టు మండలం సేలూమ్ కొండపై శ్రీశ్రీశ్రీ వరాహ నృసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కోరారు. విశాఖ సర్క్యూట్ హౌస్‌లో శనివారం సుబ్బారెడ్డిని జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు ప్రత్యేకంగా కలిసి ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ముంచంగిపుట్టు మండలం సెల్లూమ్ కొండపైన దాతలు నిర్మాణానికి మూడు ఎకరాలు ఇచ్చినటువంటి విషయాన్ని సుబ్బారెడ్డికి ఈ సందర్భంగా వివరించినట్లుగా సుభద్ర తెలిపారు. అక్కడ ఆలయ నిర్మాణానికి ఉన్నటువంటి అవకాశాలన్నింటినీ సవివరంగా సుబ్బారెడ్డికి తెలియజేశారు. సుభద్ర అందజేసిన ఆలయ నిర్మాణానికి సంబంధించిన పత్రాలు అన్నిటినీ పరిశీలించి ఆయన సానుకూలంగా స్పందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో ఆలయ నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేయిస్తానని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి హామీ ఇచ్చినట్లుగా జెడ్పీ చైర్పర్సన్ తెలిపారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు ప్రాంతీయ సమన్వయకర్తగా వైవి సుబ్బారెడ్డిని నియమించడంపై
## అరకు నియోజకవర్గ నాయకులు కిరసాని రాందాస్ ఆధ్వర్యంలో అంబరాన్ని తాకిన సంబరాలు

ముంచంగిపుట్టు, జూలై 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరకు అసెంబ్లీ ఇన్‌చార్జిగా వైవి సుబ్బారెడ్డిని నియమించడంపై ఆ నియోజకవర్గ నాయకులు కిరసాని రామదాసు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరకు 4 రోడ్ల జంక్షన్లో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య మిఠాయిలు పంపిణీ చేశారు. కిరసాని రామదాసు మాట్లాడుతూ మా నియోజకవర్గంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో వైవి సుబ్బారెడ్డిని ఈ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరం కలిసి పనిచేస్తామని తెలిపారు. అలాగే ఈ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వైవి సుబ్బారెడ్డికి ముందుగా గిరిజన ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ గిరిజన కులదైవమైనటువంటి మోదకొండమ్మ అమ్మవారు ఆశీస్సులు ఉండాలని, మరెన్నో పదవులు అధిరోహించే విధంగా ముందుకు నడిపించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రఘునాథ్, రామారావు, పరశురాం, కొమ్ముల నాయుడు, అమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## కోలా గురువులుకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు



ముంచంగిపుట్టు, జూలై 29, ప్రభాతవార్త
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా నూతన అధ్యక్షులుగానూ, విశాఖ డిసిసిబి నూతన అధ్యక్షులుగానూ ఇటీవల నియమితులైన కోలా గురువులుకి విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. విశాఖపట్నం మద్దిలపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోలా గురువులుని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి గిరిజనుడు గల్లంతు

ముంచంగిపుట్టు, జూలై 29, ప్రభాతవార్త
ముంచంగిపుట్టు మండలం అత్యంత మారుమూల రంగబయలు పంచాయితీ పట్నా పడాల్ పుట్టు గ్రామానికి చెందిన సీసా కామేష్(25) గ్రామ సమీపంలో ఉన్న మత్స్యగెడ్డలో చేపలు వేటకు వెళ్లి శనివారం ఉదయం 9గం.ల సమయంలో గల్లంతయ్యాడు. సాయంత్రం వరకు గల్లంతయిన గిరిజనుడు కామేష్ కోసం వీఆర్వో రామచంద్రుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు వెతుకుతున్న ఆచూకీ లభ్యం కాలేదు.

## గోదావరి వరద బాదితులను ఆదుకోకుంటే ఆందోళన తప్పదు : జెడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి

వి.ఆర్.పురం, జూలై 29, ప్రభాతవార్త



గోదావరి వరదలకు ఇళ్ళు మునిగి, పంటలు పాడై నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం నష్టపరిహారం అందించి, ఆదుకోకుంటే ఆందోళన తప్పదని జెడ్పిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి హెచ్చరించారు. శనివారం టిడిపి, నాయకుల బృందం సభ్యులు ముంపులో ఉన్న వడ్డిగూడెం, పాతరాజుపేట, ధర్మతాళగూడెం గ్రామాల్లో మర పడవలపై పర్యటించారు. నీట మునిగి ఉన్న ఇళ్ళను పరిశీలించి, బాధితులకు పరామర్శించారు. వడ్డిగూడెం గ్రామంలో వరదలకు పాడైపోయిన కూరగాయ తోటలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు కోట్ల హరి, కాపారపు మురళి, ముత్యాల రాంబాబు, ముత్యాల శ్రీరాం, ముత్యాల వెంకన్నలు తమకు జరిగిన పంటనష్టాన్ని చెప్పుకొని నాయకుల ఎదుట వాపోయారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదలతో ఈ బాధలు తాము భరించలేక పోతున్నామని, ప్రభుత్వం తక్షణమే తమకు పునరావాసం కల్పించి, ఆదుకోవాలని, ఇక్కడి నుండి వెళ్ళిపోతామని టిడిపి నేతల ఎదుట వారు వాపోయారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, కో-ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకా సూర్య ప్రకాష్ రావు, యూనిట్ ఇన్‌ఛార్జ్ ముత్యాల చంద్రశేఖర్, బూత్ కన్వీనర్ రేవు సింహాచలం, స్థానిక నాయకులు వడ్డాపు సత్యనారాయణ, పెట్ట శివ, బేరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులకు సిపిఎం నేతల పరామర్శ



వి.ఆర్.పురం, జూలై 29, ప్రభాతవార్త
మండల కేంద్రం రేఖపల్లి, సున్నగూడెం తదితర ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాల్లో (గుడారాల్లోని) గోదావరి వరద బాధితులను శనివారం సిపిఎం నేతలు పరామర్శించారు. వారి సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులు తమకు బియ్యం, పప్పులు మినహా, బరకాలు, కిరోసిన్ లాంటివి అందలేదని వాపోయారు. సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ వరద బాధితులను ఉద్దేశించి మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, కిరోసిన్, బరకాలు అందించాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, సోడి మల్లయ్య, వీర్ల నాగేశ్వరావు, చల్లా హజ్రత్, తదితరులు పాల్గొన్నారు.

## అంగులూరు గ్రామంలో హుటాహుటిన పర్యటించిన వైఎస్ఆర్సిపి నాయకులు
### వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఎంపీపీ కుంజంమురళి



దేవీపట్నం, జూలై 29, ప్రభాతవార్త
దేవీపట్నం మండలం పూడిపల్లి పంచాయితీ అంగులూరు గ్రామంలో గోదావరి వరదల కారణంగా ఫ్లూఈజ్ ద్వారా బయటకు వెళ్ళకపోవడం వల్ల అంగులూరు గ్రామానికి చెందిన గిరిజన రైతుల పంట పొలాలు నీట మునిగిన విషయం తెలుసుకున్న దేవీపట్నం ఎంపీపీ కొంచెం మురళి జెపిఎస్ అధ్యక్షులు కందుల పార్టీ వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ మండల స్థాయి అధికారులతో ఆ గ్రామానికి వెళ్లి ఫ్లూఈజ్ ఇరిగేషన్ అధికారుల ద్వారా బాగుచేయడం జరిగింది. నీట మునిగిన పంట పొలాలకు ప్రభుత్వం తరపున వచ్చే సహాయం వారికి అందజేస్తామని ఎవరు అధైర్య పడద్దని ఎంపీపీ కుంజం మురళి వాళ్లకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ దేవీపట్నం ఎస్ఐ నాగార్జున వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ కోసు లక్ష్మణ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలను పురస్కరించుకొని పేదలకు గొడుగుల పంపిణీ
### కిరసాని శ్యాంసుందర్ సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

అరకులోయ, జూలై 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కిరసాని శ్యాం సుందర్ సేవా ఆర్గనైజింగ్ శనివారం మొహరం వేడుకలను పరిష్కరించుకుని అరకలోయ మండలంలో పేదలకు గొడుగులను పంపిణీ చేసింది. ఆ సంస్థ ఎండి ఖాన్ నేతృత్వంలో వైసీపీ సీనియర్ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ కిరసాని రాందాస్ ఆధ్వర్యంలో మండలంలోని యండపల్లివలస గ్రామంలోని పేదలకు గొడుగులు పంపిణీ చేసి, కేక్ కటింగ్ చేసి వేడుకను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కిరసాని రాందాస్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ మొహరం శుభాకాంక్షలు తెలిపారు. అరకు లోయ నియోజకవర్గంకు చెందిన ముస్లిం విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వలే, దేశానికి ఒక మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాన్, అరకు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మహిళా పాలసీ రీసెర్చ్ కన్వీనర్ కరణం పరణితి శేఖర్



హుకుంపేట, జూలై 29, ప్రభాతవార్త
బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాల పిలుపు మేరకు శనివారం హుకుంపేట మండలంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర మహిళా పాలసీ రీసెర్చ్ కన్వీనర్ కరణం పరణితి శేఖర్ బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతితో కలిసి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ప్రముఖ పుణ్యక్షేత్రం ఐనా మత్యగుండంలోని శ్రీ మత్స్య లింగే శ్వర స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు శాలువాతో సన్మానించి ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందించారు. అనంతరం ఆమె మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించి, ఆసుపత్రి వైద్యులు రవికిరణ్‌తో మాట్లాడి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రక్తహీనత, బాల్య వివాహం, గర్భిణుల ఆరోగ్యంపై వైద్య బృందం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అనంతరం సంతారి పంచాయితీలోని కూతంగి గ్రామంలో పర్యటించి బూత్ కమిటీ సభ్యులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయి నుంచే బీజేపీ పార్టీనీ బలోపేతం చేసుకోవాలని, బీజేపీ ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసి వచ్చే ఎన్నికల్లో పోటీచేసే బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చెయ్యాలని ఆమె వారికీ విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానికంగా ఉన్న నూతన ఓటర్‌లను కలిసి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆమె వారికీ వివరించి మీ మొదటి ఓటు బీజేపీ పార్టీకి వేసి నరేంద్ర మోదీకి మద్దత్తుగా నిలవాలని అన్నారు. గిరిజన ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని, దాన్ని ఓర్వలేక కొన్ని ప్రతి పక్ష, వామ పక్ష పార్టీలు బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, మహిళా మోర్చా జోనల్ ఇన్‌చార్జి రోహిణి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కుంజం సత్యనారాయణమ్మ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాంగి శ్రీలక్ష్మి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చోళ్ళ బొజ్జి రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి జన్ని చిన్న తల్లి, రంపచోడవరం అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లి కొండలు దొర, బీజేపీ హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి జన్ని సత్తిబాబు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి వంతల లక్ష్మి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సిదరి సుధాకర్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాంగి కృష్ణ, కూతంగి గ్రామ ప్రజలు, బూత్ కమిటీ సభ్యులు, నూతన ఓటర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ద్వారా సమస్యలు పరిష్కారం

హుకుంపేట, జూలై 29, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా సకల సమస్యలు పరిష్కారం అవుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శనివారం మండల కేంద్రాంలో స్థానిక సచివలయ కేంద్రంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనేపథ్యంలో 109 ధృవ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో ఈపథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా 11రకాల ధృవపత్రాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 20,799 ధృవపత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పథకంద్వారా గిరిజనులకు మేలు కలిగిందన్నారు. తీగలవలసలో జరిగిన కార్యక్ర మంలో జేడ్పిటీసీ రేగం మత్యలింగం పాల్గొని 489 మందికి ధృవపత్రాలు పంపిణి చేశారు. మండలంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ హాయంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. మండలంలో రూ.500కోట్లు వెచ్చించి. అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇప్పటి వరకు 21 తారురోడ్లు నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు మయ్యపేట ప్రధాన రహదారి వచే నెల 4న శంకుస్థాప చేసి పనులు ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. మండలంలో జగనన్న సురక్ష ప్రోగ్రాం విజయవంతం చేసినందుకు స్థానిక తహశీల్దారు రాజ్యలక్ష్మి, ఈవోపీఆర్డి అశోక్ కుమార్ లకు దుశ్శాలువాతో ఎమ్మెల్యే, ఎంపీపీ చేతుల మీదుగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా నిర్మాణ దశలు ఆగిపోయిన తహశీల్దార్ కార్యాలయంకు అదనపుగా 20 లక్షల రూపాయులు మంజూరు చేస్తున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు. జెడ్పిటిసి మత్యలింగం, ఎంపిపి కూడా రాజుబాబు, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, డీటీ రంగారావు, ఈవో పీఆర్డి అశోక్ కుమార్, పంచాయితీ రాజ్ ఏఈ ఎస్.సంజీవరావు, ఆర్ఐ రంగారావు, ఎన్ఆర్ఈజీఏ ఏపీవో మూర్తి, వెలుగు ఏపీఎం చిన్నారా వు, వీఆర్వో కొండబాబు, ఎన్ఆర్ఈజీఏ ఈసి, ఎసిఎస్ మండలి ఇన్‌చార్జి కే.రామకృష్ణ, సర్పంచ్లు సమిడ వెంకట పూర్ణిమ, బేసు, సాంబ, ఎంపీటీసీ నాగరాజు, సచివాలయం కార్యదర్శి సాగర్, ప్రదీప్ కుమార్, మండల నాయకులు అనిల్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమం అందించడమే సీఎం జగన్ లక్ష్యం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త
పేదలకు సంక్షేమం అందించడమే సీఎం జగన్ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 24వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 99శాతం అమలు చేసిన ఘనత సీఎం జగనికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌కు అండగా నిలవాలన్నారు. లంచాలు, పైరవీలు లేకుండా వేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమా చేయడం జరుగుతుందన్నారు. నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ వద్దని కోర్టు చెప్పలేదన్నాడు. కోర్టు సూచనల మేరకు మెయిన్ రోడ్డు విస్తరణపై ముందుకు వెళుతున్నామన్నారు. రోడ్డు విస్తరణ 90 అడుగులకు కుదించాలని కొంత మంది భవన యాజమానులు తనను కోరారన్నారు. రోడ్డు విస్తరణపై ఎటువంటి అపోహాలు వద్దని, ఖచ్చితంగా రోడ్డు విస్తరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, అయ్యరక కార్పోరేషన్ డైరెక్టర్ కర్రి కనక మహాలక్ష్మి, ముస్లిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటే, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, కోఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా, ఎండి భాష, టౌన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, వైసీపీ నాయకులు యాదగిరి శేషు, భేతిరెడ్డి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలోని ఎన్టీఆర్ ఆసుపత్రి ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. శుక్రవారం అర్ధరాత్రి నర్సీపట్నం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మద్యం సేవించి బైక్పై వస్తుండగా ఏరియా ఆసుపత్రి ఎదురుగా గల స్కేటింగ్ పార్కు వద్ద గల విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొన్నారు. దీంతో విష్ణు, హరిప్రసాద్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరొకరికి తీవ్రగాయాలు కావడంతో ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ గ్రప్లింగ్ పోటీలకు నింజాస్ అకాడమీ క్రీడాకారులు



నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త
రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ గ్రప్టింగ్ పోటీలకు నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన 17 మంది క్రీడాకారు లు వెళ్లనున్నారు. ఈ నెల 29 నుండి వరకు అనకా పల్లి జిల్లా రాజీవ్ గాంధీ ఇండోర్ హల్ గ్రౌండ్లో రాష్ట్ర స్థాయి గ్రప్లింగ్ అసోసియేషన్ వారు నిర్వహి స్తునారు. సబ్ జూనియర్ కేడెట్ సీనియర్ పోటీలలో నింజాస్ అకాడమీకి చెందిన 17 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. 20 కేజీల నుండి 100 కేజీల వరకూ పోటీలలో వెయిట్ కేటగిరీల ఉంటాయని తెలిపారు. టీమ్ కోచ్‌గా వి.ప్రియాంక వెళ్లనున్నారు. వీరిని నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, డైరెక్టర్ పారుపల్లి శ్రీనివాస్, సుతాపల్లి శ్రీకాంత్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్, శాప్ కోచ్ అబ్బు వీరిని అభినందించారు.

## మణిపూర్ బాధితులకు అండగా 31న శాంతి ర్యాలీ

నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త



మణిపూర్ వాధితులకు మద్దతుగా ఈ నెల 31న నర్సీపట్నంలో 1000 మందితో ఐక్యశాంతి యుత ర్యాలీ నిర్వహించనున్నామని, దీనికి నర్సీపట్నం ఏరియాలోని అన్ని క్రైస్తవ సంఘాలు హాజరై విజయవంతం చేయాలని వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు రెవరెండ్ ఇ.ఎస్.ప్రమోద్ కుమార్, రెవరెండ్ కె.ప్రేమాకుమార్, రెవరెండ్ వి.బెంజమిన్, రెవరెండ్ ఎం.కృపాసెల్వన్, రెవరెండ్ వై.ఏసుకుమార్, రెవరెండ్ ఎల్.అర్జునరావులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో ప్రజలపై ముఖ్యంగా క్రైస్తవ సంఘాలపై జరుగుతున్న అరాచకాలను, దహన కాండలను అదుపు చేయాలని శాంతిని నెలకొల్పాలని నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న క్రైస్తవ సమాజం రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వానికి ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తుందన్నారు. 31న ఉదయం 9గం.ల నుండి నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్ నుండి ఈ ర్యాలీ ప్రారంభమై సిఎంఆర్ సెంట్రల్ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న క్రైస్తవులు, సంఘాలు, సంఘ నాయకులు వేలాది మంది హాజరై ఈ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## మణిపూర్ ఘటనపై బిఎస్సీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం



నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త
మణిపూర్ ఘటనకు నిరసనగా బహుజన సమాజ్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మణిపూర్ దిచ్చుకు దుర్మార్గాన్ని ఖండిస్తూ బాధితులకు సంఘీభావంగా నిరసన కార్యక్రమంను మణిపూర్లో రెండు నెలలకు పైగా జరుగుతున్న హింసకాండ అక్కడ బిజెపి ప్రభుత్వమే నడిపిస్తుందని భారత జాతీయ మహిళా సమాఖ్య నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి చేసిందని తెలిపారు. ఇది మత హింస కాదని కేవలం రెండు మతాల మధ్య హింసాహిత పోరాటం కాదని ఇందులో భూమి వనరులు లాంటివని, కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడానికి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడానికి బిజెపి ప్రభుత్వం వెనుకుండి నడిపిస్తుందని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఆ ప్రాంతాన్ని దోచుకోవడానికే ఇందులో ప్రధాన అంశాలు ఇమిడి ఉన్నాయని. తెలిపారు. ముస్లిం క్రైస్తవులను దేశం నుండి పారద్రోలి హిందూ ఓటుతో మరలా ప్రభుత్వం రావడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర, పండుతుందని పెద్దలు అన్నారు. దాడుల్లో ఆర్ఎస్ఎస్, బిజెపి మిలిటెంట్లు పాల్గొంటున్నారని తెలిపారు. అమాయకులైన గిరిజన తెగ ప్రజలను మతోన్మాదులు క్రూరమృగాల మాదిరిగా ప్రవర్తించి చిత్రహింసలు పెట్టి మానభంగాలు చేసి ఆడబిడ్డలను అన్యాయంగా అక్రమంగా చరసి చంపేశారన్నారు. వీరిని కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష నాయకులు నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఆగస్టు 2 ఉదయం 9గం.కు ఆర్డీవో కార్యాలయం వద్ద 24గం.ల నిరాహారదీక్ష చేపడతామని అనంతరం భారీ ర్యాలీ నిర్వహిస్తామని అఖిలపక్ష నాయకులు వెల్లడించారు. ఈ దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అక్కడ ప్రజలు శాంతి, సామరస్యతలు ఏర్పరిచేందుకు ప్రభుత్వం కృషి చేయాలని బాధితులకు నమ్మకం కలగాలన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని రెండు తెగల ప్రజలకు ఒకే విధంగా భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల సుబ్బన్న నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, సిపిఎం నాయకులు అడిగర్ల రాజు, ప్రజాబంధు పార్టీ నాయకులు ప్రసాదు, బహుజన ఐక్యవేదిక నాయకులు కొల్లి గంగాధర, ఐద్వా సభ్యులు గౌరి, కెవి.. సూర్యప్రభ, త్రిమూర్తులరెడ్డి, గురుబాబు, పాపిరెడ్డి నారాయణమూర్తి, విధసం నాయకులు చీఫ్ అడ్వైజర్ ఎల్లాజి, ఎల్.వి.రమణ, రాధాకృష్ణ, మైనార్టీస్ సంఘాల నాయకులు సువర్ణరాజు, పాలు, సూరిబాబు, పాపారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు పూర్తి చేశారో..
## ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా..?
### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త



ఈ నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు పూర్తి చేశారో ఎమ్మెల్యే గణేష్ బహిరంగ చర్చకు రావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సవాల్ విసిరారు. శనివారం పార్టీ ఆదేశాల మేరకు నర్సీపట్నం మున్సిపాలిటీలోని జగనన్న కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పేదలకు నివాసం కోసం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించకపోవంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షం కురిస్తే చిత్తడిగా మారి బురదమయం అవుతున్నాయన్నారు. భవన నిర్మాణ సామగ్రి తీసుకురావడానికి వాహనాలు తిరిగి పరిస్థితి లేదన్నారు. అధికారులు ఇళ్లు మంజూరు చేసే చేతులు దులుపుకున్నారని, రెండేళ్లు దాటినా కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో తీవ్రంగా విఫలమయ్యారన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే పట్టాలు రద్దు చేస్తామని చెప్పి అధికారులు హడావుడిగా పునాదులు చేయిస్తున్నారన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో 2300 ఇళ్లు ఇస్తే కనీసం 200 ఇళ్లు కూడా పూర్తి కానీ పరిస్థితి ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు పూర్తి చేశారో బహిరంగంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పేదవాడికి ఇళ్ల స్థలాలు పేరుతో కోట్ల రుపాయలు దోచుకొని ప్రజలను నట్టేట ముంచారన్నారు. మౌళిక వసతుల కల్పన పేరుట రూ.89వేల కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటనలు. చేసినప్పటికీ ఆ కోట్లు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రతీ జగనన్న కాలనీలో రోడ్లు, వీధి దీపాలు వంటివి నిర్మిస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పటికైనా జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, 2వ వార్డు ఇన్చార్జ్ మొండెం శివ, వాసం వెంకటేష్, బంగారు నాయుడు, నమ్మిన మంగరాజు, శివ, కొప్పాక కళ్యాణ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాతవరం యూత్ అధ్యక్షులు బై మురళి, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల స్నేహితులకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆత్మీయ పలకరింపు
### ముస్లిం సోదరులకు మొహర్రం శుభాకాంక్షలు

అరకులోయ, జూలై 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ నియోజకవర్గంలో నిరంతరం ప్రజా సేవలో ఉంటున్న స్థానిక శాసన సభ్యులు చెట్టి పాల్గుణ శనివారం తన చిరకాల స్నేహితులను ఆత్మీయంగా పలకరించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఉదయాన్నే తన చిన్ననాటి స్నేహితులైన రిటైర్డ్ టీచర్ బురిడీ ఆనందరావు, ఉపాధ్యాయుడు బురిడీ ప్రకాష్ రావు, మధుసూదన రావు, బాలి, ఎస్ కే రహమాన్, మసీదు గురు తదితరుల ఇంటి వద్దకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నప్పుడు కలిసి తిరిగిన తీపి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు పంచు కున్నారు. అలాగే తన చిన్ననాటి ఆప్తమిత్రుడు, సుపరిచితుడు, పదవీ విరమణ పొందిన ఉత్తమ ఉపా ధ్యాయుడు, క్రైస్తవ దేవ సేవకులు బురిడి ఆనందరావును ఎమ్మెల్యే దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం మార్నింగ్ వాక్‌లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారులను పలకరించి వారి వ్యాపారాలు ఏ విధంగా సాగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక మొహర్రం అన్నారు. 14 శతాబ్దాల క్రితమే మానవ హక్కుల కోసం జరిగిన పవిత్ర పోరాటం, మానవాళికి గొప్ప సందేశాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో రాజా రమేష్ బోస్, మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగరావు, ఎంపీటీసీ ఎల్.బి భీమరాజు, వైసిపి సీనియర్ నాయకులు జె.నరసిం హం, చినసాంబయ్య, ఎం.బాలరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపీ సోషల్ మీడియా కో-కన్వీనర్ మొస్య రంజిత్ కుమార్, రాంబాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం
### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




అరకులోయ, జూలై 29, ప్రభాతవార్త
గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కుంటిపడిందని అన్నారు. గిరిజన గ్రామాల్లో ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. దీని కారణంగా గిరిజన ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం వలన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన చెప్పారు. జగనన్న ఇల్లులపై రాష్ట్రమంతా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారని, అయితే ఆ పథకం ఏజెన్సీ ప్రాంతంలో అమలు కాలేదని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యంగా పివిటిజిలకు కనీస సౌకర్యాలను కూడా కల్పించడం లేదన్నారు. పివిటీజి సంక్షేమం కొరకు గత కేంద్ర బడ్జెట్లో రూ.15 వేల కోట్లు కేటాయి స్తున్నామని ప్రకటించినప్పటికీ, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆయన తెలియజేశారు. అలాగే ఒకప్పుడు ఉన్నటువంటి అంత్యోదయ బియ్యం కార్డులు కూడా తీసివేయడంతో వారు మరిన్ని ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అదేవిధంగా అడవి బిడ్డలకు అడవిపై ఉండే హక్కును సైతం కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నట్లు తెలియజేశారు. అటవీ ప్రాంతంలో నిక్షిప్తమై ఉన్న అపార ఖనిజ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే ఇటువంటి నిర్ణయాలను తీసుకుంటున్నట్లు చెప్పారు. గిరి జనులు పండిస్తున్న కాఫీ, జీడి పిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండ గా మణిపూర్ రాష్ట్రంలో ఘోరాతి ఘోరమైన సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దీసరి గంగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రామారావు పాల్గొన్నారు.

## పశువుల వ్యానులను పట్టుకున్న పోలీసులు

నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త
నక్కపల్లి జాతి రహదారిపై అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్లను శనివారం తెల్లవారుజామున వచ్చిన సమాచారం మేరకు నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌చార్జ్ ఎస్ఐ నరసింగరావు ఆధ్వర్యం లో ఈ తనిఖీలు నిర్వహించి వ్యాన్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాన్‌లో ఉన్న 21 పశువులను సింహాచలం గోసాలకు సంరక్షణ నిమిత్తం తరలించారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గ సమీక్షా సమావేశంలో చర్చించిన ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యా శాఖా మంత్రి విడుదల రజని అధికారులకు ఆదేశించారు. శనివారం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం సమీక్షా సమావేశం మంత్రి విడుదల రజని అధ్యక్షతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో కలిసి నిర్వహించారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కెవెస్ విశ్వనాథన్, జిల్లా అధికారులు కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని నియోజకవర్గంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో భాగంగా రెవెన్యూ జీవీఎంసీ నాడు-నేడు గడప గడపకు మన ప్రభుత్వం తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి విడుదల రజని మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతినియోజకవర్గంలో సమస్యలను స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా చర్చించి వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు సమీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో జీవో నెం.388 ద్వారా 3267 అభ్యంతరం లేని అక్రమణలకు కన్వేయన్స్‌డీడ్ పొందుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 1590 మందికి కన్వేయన్సు డీడ్ పూర్తి చేశామన్నారు. 9వ వార్డులో సచివాలయం భవనం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు మూడు సెంట్ల స్థలంలో జీవీఎంసీ త్వరలోనే నిర్మాణం ప్రారంభించనుందని తెలిపారు. జోడుగుళ్లపాలెం లో ఫిషర్ మెన్ షెడ్లు నిర్మాణం కొరకు ఒక ఎకరం స్థలంలో నిర్మించుటకు సర్వే జరిగిందని సెప్టెంబర్ ఆఖరు నాటికి స్థలం అందించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. సర్వే నెం 4 మద్దిలపాలెంలో కెఆర్ఎం కాలనీపై చర్చించడం జరిగిందని దీనికి సంబంధించిన అంశం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని త్వరలో ఈ సమస్యపై పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పితాని దిబ్బ కాలనీ నివాసితుల అంశంపై కూడా చర్చించామని ఇది కోర్టులో పెండింగ్ లో ఉన్నందున దీనిపై కూడా పూర్తిగా చర్చించి ఒక మార్గం కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముడసర్లోవ గ్రామంలో రామకృష్ణ పురంకు చెందిన నివాసితులకు అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ముడసర్లోవ గ్రామంలో 15వ ఫైనాన్స్ కమిషన్ సిఎస్ఆర్ ఫండ్స్‌తో గార్బేజ్ రవాణా స్టేషన్ పనులు జరుగుతున్నాయని ఇక్కడ ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయుట జరుగుచున్నదని అన్నారు అప్పుఘర్ వద్ద మురుగు నీటి శుద్ధి పనుల ప్రాజెక్టు పూర్తియినట్లు తెలిపారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో పంచ గ్రామాల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున త్వరలోనే ఇక్కడ ప్రజల భూములకు సంబంధించి పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. 23వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. నియోజకవర్గంలో రోడ్లు పారిశుధ్యం లైటింగ్ యుజిడి పనులు జీవీఎంసీ కమిషనర్ దృష్టిసారించి పనులు పెండింగ లేకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ నాడు నేడు పనుల ద్వారా తూర్పు నియోజకవర్గంలో ఆరు పట్టణ ఆరోగ్య కేంద్రాలకు గాను ఐదు నిర్మాణం పూర్తి చేసినట్టు తెలిపారు. మూడు కేంద్రాలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఫేస్ 1 అండ్ 2లో పాఠశాలల భవనాలు, 7పూర్తి చేసినట్టు, 15 పాఠశాలలో సుమారు 7 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేప్టినట్లు తెలిపారు. జీవీఎంసీ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ పరిధిలో వీధి దీపాల కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సిసిఎంఎస్ ద్వారా మానిటర్ చేయడమే కాకుండా ప్రతి వార్డు సచివాలయంలో ఉన్న ఎమినిటీస్ సెక్రటరీ ప్రతిరోజు సాయంత్రం వరకు మానిటర్ చేయడం జరుగుతుందని అన్నారు. విఎంఆర్డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో యుజిడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ సంబంధించి ఇనుప స్తంభాలను అన్నింటిని మార్చి కాంక్రీట్ స్తంబాలు వేయాలని కోరారు. జీవీఎంసీ విభాగానికి సంబంధించిన పలు సమస్యల చర్యల కొరకు వార్డు కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# సేవా కార్యక్రమానికి సరైన చిరునామా సైకిల్ పంపిణీ

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ఇది ఓటర్లను ఆకర్షించుకునే కార్యక్రమం కాదు. ఈ కార్యక్రమం ద్వారా వేరే లబ్ధి పొందాలన్న ఆలోచన అంతకన్నా కాదు... తనను గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు తిరిగి ఎంతో కొంత ఇవ్వాలన్న ఆలోచన ఈరోజు మంత్రి అమర్నాథ్ చేత అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు కనీవినీ ఎరుగని అద్భుతమైన సేవా కార్యక్రమానికి నాంది పలికింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సౌజన్యంతో నియోజకవర్గం లోని 2500 మంది విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. దీంతో సేవా భావం కలిగిన అరబిందో యాజమాన్యం ప్రజలకు మేలు చేయాలన్న అమర్నాథ్ సంకల్పం కలిసి చిన్నారులు కళ్ళల్లో వెలుగులు నింపాయి. ఒక్కో సైకిల్ ఖరీదు సుమారు 6500 రూపాయలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తున్న సామాన్యులు ఇంత మొత్తం చెల్లించి సైకిళ్లను కొనలేని పరిస్థితి సుదూర ప్రాంతాల నుంచి ఆటోల్లో బస్సుల్లో ప్రయాణించి ఆపసోపాలు పడుతూ పాఠశాలలకు చేరుకునే చిన్నారులకు ఈ సైకిళ్ళు ఎంతో ఊరట కలిగించనున్నాయి. ఇప్పటివరకు ఎంతోమంది ఈ నియోజకవర్గంలో వివిధ హోదాల్లో పనిచేసిన ప్రజాప్రతినిధులు ఇటువంటి చొరవ తీసుకోలేదు అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు అందుకుంటున్నా అరబిందో ఫార్మా యాజమాన్యం స్కూల్ పిల్లలకు ఏదైన మంచి చేయాలని భావిస్తున్న సమయంలో అమర్నాథ్ చొరవ తీసుకొని సైకిళ్ల పంపిణీ చేస్తే బాగుంటుందని సూచించారు. వెంటనే అరబిందో ఫార్మా వైస్ చైర్మన్ నిత్యానందరెడ్డి దానికి ఆమోదం ముద్ర వేశారు సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి టాటా కంపెనీకీ చెందిన 2,500 సైకిళ్ల ను కొనుగోలు చేసి శనివారం స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ నిత్యానందరెడ్డి చేతుల మీదుగా 9, 10 చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేసిన అరబంధం ఫార్మా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయ ఉద్దేశంతో తాను ఈ కార్యక్రమం చేపట్టడం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో నే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో అరబిందో సేవా కార్యక్రమాలను అందజేస్తుందని చెప్పారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా స్కూల్ పిల్లలకు ఉచితంగా భోజనం అందజేస్తుందని రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్‌లు రోగులను ఆదుకుంటున్నాయంటే కారణం కూడా అరబిందో యాజమాన్యం అని ఆయన చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్లు కళ్యాణమండపాలు వంటివి అనేకం నిర్మించారని తెలిపారు. ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాలు కింద వందల కోట్ల రూపాయల ఖర్చు చేసిన అరబిందో యాజమాన్యం సేవలు నిరుపమానమని అన్నారు. అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులను ప్రత్సహించి కోసం ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమైన అన్నారు సేవా కార్యక్రమాలకు ముందుండే అరబిందో ఫార్మావైస్ చైర్మన్ నిత్యానందరెడ్డిని ఆమె అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని అనకాపల్లి నియోజకవర్గంలో చేపట్టాలని ఆమె కోరారు. మేనేజింగ్ డైరెక్టర్ వైస్ చైర మన్ నిత్యానందరెడ్డి మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నా తన సహకరిస్తానని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇచ్చిన సైకిళ్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో ఇంత భారీ సేవా కార్యక్రమం ఎప్పుడూ చూడలేదని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అమర్నాథ్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. అనకాపల్లి బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గానికి చరిత్రలో నిలిచిపోయే మేలు చేయాలని ఎప్పుడూ తపన పడుతుంటారని దానికి నిత్యానందరెడ్డి వంటి సేవా భావం కలిగిన వ్యక్తులు తోడైతే నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందటంలో ఏ మాత్రం అనుమానం లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్ అధ్యక్షత వహించారు.

# మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

పేద ప్రజల సేవలో పలు స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి కొనియాడారు. శనివారం ఆమె నగరంలోని డైమండ్ పార్క్ శంకర్ మఠం ఎదురుగా భక్త మార్కంటేయ పద్మశాలి భవనంలో శ్రీ విశ్వకళాభారతి సేవా సంస్థ శ్రీ భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్‌ఫౌండేషన్ మెడికవర్ జిల్లా అంధత్వ సేవా సంస్థ సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజల సేవలో విశ్వకళా భారతి సేవా సంస్థ భక్త మార్కండేయ ట్రస్టు సేవలను కొనియాడారు. పేద ప్రజల సేవల కొరకు ఈ సంస్థలో పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేశారని బీపీ షుగరు ఈసీజీ లాంటి పరీక్షలు చేయడంతో పాటు కంటి పరీక్షలు కూడా నిర్వహించారని ఎందుకు శంకర్ ఫౌండేషన్ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్లు సేవ చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి శిబిరాలను పేద ప్రజలు ఉండే మురికి వాడలలో ఏర్పాటు చేసి వారి నాడుకొనేందుకు మరిన్ని సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల యాజమాన్యంతో పాటు డాకర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన కె కె రాజు

7వ పేజీ తరువాయి

కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ కమిటీ మెంబర్లు చల్లా రజిని, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు సాడి పద్మ, సారిపల్లి గోవింద్, ఉష్శ్రీ, ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలి, కోఆప్షన్ మెంబర్లు వార్డు అధ్యక్షులు సేనాపతి అప్పారావు, పైడి రమణ, రత్నాకర్, జగదీష్, రవికుమార్, దిడ్డి రమేష్, మురళీకృష్ణ క్రిష్టరెడ్డి బలిరెడ్డి గోవింద్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

7వ పేజీ తరువాయి

ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏమి చేపట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. పోలవరంకు నిర్దేశించిన 45.5 ఎత్తును 41.5కు కుదించారు. 5 లక్షల మందికి పరిహారం ఇవ్వాల్సి వస్తుందని కుటిల ఆలోచన ఇటువంటి పన్నాగం పన్నారని చేసుకోవడానికి ఎత్తు తగ్గించారని అన్నారు.

# మావోయిస్టు వారోత్సవాలను వ్యతిరేకంగా సప్పర్ల వారపు సంతలో భారీ ర్యాలీ

గూడెంకొత్తవీధి, జూలై 29, ప్రభాతవార్త

మండలంలో మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలకు వ్యతిరేకంగా సప్పర్ల వారపు సంతలో మావోయిస్టు బాధిత కుటుంబాలు, గిరిజన యువత భారీ ర్యాలీ చేపట్టారు. వాతావరణంలో మార్పుల కారణంగా భారీ వర్షం కురుస్తున్నా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మావోయిస్టులు మాకొద్దంటూ గిరిజన ప్రాంతాల అభివృద్ధే ముద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలతో కదం తొక్కి ముందుకు కదిలారు. దశాబ్దాలుగా మావోయిస్టుల ఉచ్చులో పడి అనేక మా గిరిజన కుటుంబాల ప్రాణాలు ఇన్ఫార్మర్ల నెపంతో హత్యకాపడ్డాయని ఏదో కారణాలతో గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడే మావోయిస్టులు మా గ్రామాలకు రావడానికి మేము సహించలేమంటూ గళమెత్తారు. మావోయిస్టుల ప్రభావంతో నేటికీ అభివృద్ధికి నోచుకోలేక రహదారుల సౌకర్యం లేక మారుమూల ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులతో అనారోగ్య సమస్యలు వస్తే సకాలంలో ఆసుపత్రులకు చేరుకోలేక ప్రాణాలు పోయే పరిస్థితికి గురవుతున్నామని ఇకపై నుండి మావోయిస్టులు మా గ్రామాలకు రాకపోతే అభివృద్ధితో ముందుకు కదులుతామని మా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తున్నాయని మా మారుమూల గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. మీ చేతులలో హతమైన మా కుటుంబీకులను ఇప్పటికీ మేము మరువలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని మా ఆవేదనను ఆలోచనతో అర్థం చేసుకొని మాకు ప్రశాంతంగా జీవించే స్వేచ్ఛను ఇవ్వాలని గిరిజనుల వినాశనాన్ని మావోయిస్టులు కోరవద్దని మా గ్రామాలకు మీరు రాకపోతే అభివృద్ధి సాధ్యపడుతుందని హెచ్చరించారు.

# మణిపూర్ ఘటనలపై రాష్ట్ర ఏజెన్సీ ప్రాంత బంద్‌కు సన్నాహాలు

## గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లోత రాంబాబు, కిల్లో సురేంద్ర

అరకులోయ, జూలై 29, ప్రభాతవార్త




మణిపూర్ రాష్ట్రంలో చోటు చేసుకున్న దారుణ సంఘటనలను నిరసిస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతంలో బందుకు సన్నాహాలు చేస్తున్నట్టు బిరియాని సంఘం అధ్యక్ష కార్యదర్శులు లోత రాంబాబు, కిల్లో సురేంద్ర తెలిపారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ మణిపూర్ ఆదివాసీలపై ఆర్ఎస్ఎస్, బిజెపి జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా రాష్ట్ర ఎజెన్సీ ప్రాంత బంద్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. విశాఖలో ఈనెల 27న జరిగిన ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఇదే విషయమై చర్చించినట్లు తెలిపారు. బంద్‌కు మద్దతు ఇస్తే ఆదివాసీ సంఘాల సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. మణిపూర్ ఆదివాసీ ప్రాంతంలో 6వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన గ్రామసభ అధికారాలు తొలగించి, ఆదివాసీ ప్రాంతంలో ఉన్న సహజ వనరులు బడా సంస్థలకు అప్పజెప్పడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ప్రాంతంలో ఉన్న అపారమైన సహజ వనరులు పెట్టుబడి దారులకు అప్పజెప్పుటకు కేంద్ర ప్రభుత్వం అటవీ పర్యావరణ చట్ట చవరణ బిల్లును ఆమోదించిందన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం కేంద్రం ఆమోదించిన అటవీ పర్యావరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. దీనితో పాటు ఏజెన్సీ ప్రధాన సమస్య లైన పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల ఆదివాసీలకు తక్షణ సహాయక చర్యలు చెయ్యాలన్నారు. బోయవాల్మికిలను గిరిజన జాబితాలో చేర్చి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ప్రాంతాన్ని మరో మణిపూర్ చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మద్దతు నిస్తున్నదని, వారి కుట్రను ఆదివాసీ గిరిజన సంఘం తిప్పికొడుతుందన్నారు. జీఓ నెం.3 అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు పొద్దు బాల్ దేవ్, పి.రామన్న పాల్గొన్నారు.

# యలమంచిలిలో రూ.8 లక్షలు విలువైన వస్తువులు చోరీ



యలమంచిలి, జూలై 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పోలీస్ నిఘా అంతంత మాత్రంగా కొనసాగుతుంది గత కొంతకాలం నుండి పట్టణాలు తరచూ ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయి. ఇదే తరహాలో శివాలయం దగ్గరలో ఒక ఇంటిలో ఒక వీడియో కెమెరా ఓ ఫోటో కెమెరా సుమారు 8 లక్షలు విలువైన వస్తువులు చోరీ గురయ్యాయి. ఇది చోరీ ఎవరు చేశారు అన్నది ఇంకా తేలకముందే యలమంచిలి పాత స్టేట్ బ్యాంక్ కాలనీలో ఒక ఇంటిలో శుక్రవారం సాయంత్రం దొంగతనం జరిగింది. ఈ చోరీలో సుమారు ఐదు తులాల బంగారం వెండి వస్తువులు పోయినట్లు ఇంటి యజమానులు ఫిర్యాదు మేరకు శనివారం సాయంత్రం కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం చోరీ జరిగిన సంఘటన శనివారం సాయంత్రం వరకు కేసు నమోదు చేయడం పట్ల పలు విమర్శలు లేవనెత్తుతున్నాయి. పట్టణంలో ఈ మధ్యకాలంలోనే తరచూ ద్విచక్ర వాహనాలు చోరీ జరుగుతున్న పోలీసు నిఘా వైఫల్యం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వాటిల మీద కేసు నమోదు చేయాలని ఉత్సాహం చూపుతున్నారు. తప్ప పట్టణంలో చోరీలు జరుగుతున్న ద్విచక్ర వాహనాలు దొంగలించుతున్న కఠినమైన నిఘా ఏర్పాటు చేయటం లేదంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పట్టణంలో పోలీసు నిఘా పెంచాలని కోరుతున్నారు. పాత స్టేట్ బ్యాంక్ కాలనీలో జరిగిన చోరీలో సంఘటనలు క్లూస్ టీం వివరాలు సేకరించారని ఎస్ఐ పాపినాడు తెలిపారు. గృహ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేతకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# గోదావరి వరదలతో జలదిగ్భంధంలో గ్రామాలు

**వేలాది ఇండ్లు నీట మునక -ఎత్తైన ప్రదేశాల్లో, పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న బాధితులు -కూనవరం మండలంలో 30 గ్రామాలు జలదిగ్బంధం -ఇండ్లు విడిచి వారం రోజులుగా ఇతర చోట్ల తలదాచుకుంటున్న బాధితులు - పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి**

కూనవరం, జూలై 29, ప్రభాతవార్త





గోదావరి వరద మూడవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించడంతో విలీన మండలాల గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. అత్యంత ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించడంతో పలు గ్రామాలు నీట మునిగాయి. వేలాది కుటుంబాలు ఎత్తయిన ప్రదేశాలలో గుడారాలు వేసుకుని కొందరు, మెరక ప్రాంతాల్లోని గ్రామాలకు వెళ్లి కొందరు, పునరావాస కేంద్రాల్లో మరికొందరు తలదాచుకుంటున్నారు. ఎటుచూసినా వరద నీరే గత వారం రోజులుగా భయంతో గ్రామాలను విడిచి వెళ్లిన వారు కొందరు ఇప్పుడు వరద ఉధృతితో కూనవరం మండలంలోని అనేక గ్రామాల్లో ఇండ్లలోకి వరదనీరు చేరి మునిగిపోయిఉన్నాయి. మండలంలో సుమారు 30 గ్రామాలు ప్రజలు వరద పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎగవనున్న భద్రాచలంలో వరద నీటిమట్టం మూడో ప్రమాద హెచ్చరిక 53 అడుగులు దాటి 56 అడుగులు ప్రవహిస్తోంది. కూనవరం మూడవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండడంతో గ్రామాలు నీట మునిగాయి. మండలంలోని తాళ్లగూడెం, బొజ్జరాయిగూడెం, శబరి కొత్తగూడెం, కూనవరం తదితర గ్రామాలు నీట మునిగాయి. కూనవరం- వీఆర్పురం మధ్య ఉన్న శబరి బ్రిడ్జిపై 4 అడుగుల వరద నీరు ప్రవహిస్తోంది. ఫారెస్ట్ గుట్టపై వరద బాధితులు గుడారాలు వేసుకుని ఉన్నారు. ఇక కోతలగుట్ట పునరావాస కేంద్రంలో వేలాది కుటుంబాలు తరలి వెళ్లాయి. గ్రామానికి గ్రామానికి మధ్య వరద నీరు ప్రవహిస్తూ ఉండడంతో అధికారులు నాటు పడవలను ఏర్పాటు చేశారు. అధికారులు సహాయక చర్యలతో నిమగ్నమై ఉన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులు మాత్రం గత రెండు రోజులుగా కూరగాయలను పంపిణీ చేసినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం బాధితులకు అన్ని విధాల సహాయక కార్యక్రమాలు చేపట్టాలని రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. ఇదిలా ఉండగా ఎగువన ఉన్న భద్రాచలం వద్ద ఇంకా వరద నీరు తగు ముఖం పట్టలేక పోవడం వల్ల బాధితులు ఆందోళన చెందుతున్నారు. వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కూనవరం మండలంలోని పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వరద బాధితులను శనివారం ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మిలు పరామర్శించారు. ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, టార్పాలియన్లు, అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. వారి వెంట వైఎస్ఆర్సిపి నాయకులు ఆవుల మరియాదాస్, జడ్పిటిసి గుజ్జా విజయ, తహశీల్దార్ అనసూయ, ఎంపీడీవో ప్రేమసాగర్, ఎంపీపీ అధ్యక్షురాలు పాయం రంగమ్మ, దీకొండ గంగాధర్ ఉన్నారు.

# మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి



ఎస్.రాయవరం, జూలై 29, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు గౌరవ అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు కోరారు. శనివారం సాయంత్రం ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శ్రీ నూకాలమ్మ ఆలయం వద్ద జరిగిన ఐదు మండలాల ఐకెపి సిబ్బంది సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఐకెపి సభ్యులు మానవహారంగా ఏర్పడి మణిపూర్‌లో మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని నినందించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యధికంగా గిరిజనులు నివసించే ప్రాంతమైన మణిపూర్‌లో ఒక వర్గంపై మరొక వర్గం పథకం ప్రకారం దాడులు నార్వహిస్తుందన్నారు. గడచిన మూడు నెలలుగా అక్కడ హింసాకాండ జరుగుతున్న కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తర్వాత అక్కడి ప్రభుత్వం స్పందించిందంటే అర్థమౌతుందన్నారు. దాడులకు పాల్పడిన వారినందరినీ కఠినంగా శిక్షించాలనా, బాధితులందరికీ పునరావాసంతో పాటు వెంటనే రక్షణ కల్పించాలన్నారు. 5,6 షెడ్యూల్‌లో వున్న ప్రాంతాలన్నిటిపైనా అక్కడి గిరిజనులకు గల అన్ని హక్కులను పరిరక్షించాలని కోరారు. కార్పోరేట్లు ఆ ప్రాంతంలో చొరబడడానికి అనుమతించరాదని డిమాండ్ చేశారు. ఐకెపి రాష్ట్ర అధ్యక్షురాలు రూపాదేవి, జిల్లా నాయకుడు

# భూములు రీ సర్వేను పరిశీలించిన తహశీల్దార్



నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్ల సచాలయం వద్ద జరుగుతున్న జగనన్న భూ హక్కు రీ సర్వే (మీ భూమి- మా హామీ) కార్యక్రమంపైన రైతులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం తహశీల్దార్ ఎస్.వి.అంబేద్కర్ సర్వే వివరాలను తెలియజేశారు. రైతులు భూమి సమస్యలు రీ సర్వేలో వచ్చిన వాటి గురించి రైతులు తహశీల్దారును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఈ రీ సర్వే కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల రైతుకు పూర్తిస్థాయిలో వివరాలు చేకూరుతాయని వివరించారు. డి.టి అశోక్, విఆర్వోలు సన్యాసిరాజు, కామరాజు, వసంత రావు, సర్వేయరులు పద్మినీ, స్వరూప, శోభ, కుషరాజు రైతులు వైసీపీ నాయకులు అల్లు రమణ పాల్గొన్నారు.

# సీరంను సత్కరించిన జాతీయ మత్యకార సంఘం నాయకులు

నక్కపల్లి, జూలై 29, ప్రభాతవార్త



వైకాపా మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన శిరం నరసింహమూర్తిను జాతీయ మత్యకార సంఘం నాయకులు సత్కరించారు. శనివారం అడ్డరోడ్డులో ఉన్న తన ఇంటి వద్ద ఆయన కలిసిన మత్స్యకార నాయకులు ఘనంగా అభినందించారు. అభినందించిన వారిలో జాతీయ మత్యకార సంఘం పాయకరావుపేట నాయకులు పిక్కి కోదండరావు, సిరిపల్లి అప్పలరాజు, వాసుపల్లి శివ, జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్,పేర్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# టిడిపి అధినేత గొప్ప 'ఈవెంట్ మేనేజర్'

7వ పేజీ తరువాయి

చేయాలనో పోరాటం చేస్తే కాస్తయినా ప్రజలకు ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఒక పార్టీలో ఉంటూ వేరే పార్టీకి పనిచేయడం ఎందుకని ప్రశ్నించారు.

**'ఉదారంగా వరద సాయం'**

అధికార యంత్రాంగం మానవీయ కోణంలో వ్యవహరించి వరద భాధితులకు దారంగా సహాయం అందించాలని వరదలు, సహాయ పునరావాస చర్యలపై కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని విజయసాయిరెడ్డి తెలిపారు. శిబిరాల నుంచి తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ.2000, వ్యక్తులైతే రూ.1000 అందించాలని అలాగే దెబ్బతిన్న కచ్చా గృహాలకు తక్షణ సహాయంగా రూ.10,000 అందించాలని సిఎం ఆదేశించారని అన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.

**'విపక్షాలు కేంద్రానికి మద్దతుగా కలిసి రావాలి'**

దేశ సరిహద్దులో ఉన్న మణిపూర్‌లోని వివాదాస ్పద అంశంపై సరిహద్దు దేశాల కుట్రల దృష్ట్యా అందరూ సమిష్టిగా ఉండాల్సిన అవసరం ఉందని, విపక్షాలు కేంద్రానికి మద్దతుగా కలిసి రావాలని విజయసాయిరెడ్డి కోరారు.

# గోదావరి-శబరి పరివాహక ప్రాంతాల్లో డేంజర్ బెల్స్

7వ పేజీ తరువాయి

తలదాచుకుంటున్నారు.వర్షం లేకపోవటం కొంత ఉపశమనం కలిగించే అంశం.ఇక కూనవరం మండలోని శబరిరాయిగూడెం, కూనవరం,కొనరాజుపేట,బొజ్జరాయిగూడెం గ్రామాలు నీటమునిగాయి.ఎటపాక మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ఇళ్ళు నీటమునగా గోదావరి మరింత పెరిగితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం.చింతూరు మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు నీటమునగాయి.మండలంలోని ఎజి కొడేరు,కుమ్మూరు,మల్లేతోట తదితర గ్రామాల్లో చాలా ఇళ్ళు నీటమునగా అనేక గ్రామాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. ఒక వైపు పోలవరం కారణంగా బ్యాక్‌వాటర్ ,మరో వైపు గోదావరి,శబంరి నదులు ఉగ్రరూపంతో వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా వందలాది ఇళ్ళు నీటమునిగాయి. దాదాపు 11 రోజులుగా వరద ఉధృతి రెండు నదుల్లో కొనసాగుతుండగా భద్రాచలం వద్ద గోదావరి 56 అడుగులు, చింతూరు వద్ద శబరినది 42 అడుగులు దాటటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. అనేక గ్రామాల్లో ప్రజలు నిత్యవర సరుకులు, కూరగాయాలు దొరికే పరిస్దితి లేక అల్లాడుతున్నారు.కొన్ని గ్రామాలకు చింతూరు నుండి లాంచిల్లో,మత్యకారుల పడవల్లో కూరగాయాలు,నిత్యవర సరకులను తరలిస్తున్నారు. ఇప్పటికే విఆర్.పురం-కూనవరం మండలాల మద్య శబరి నదిపై నిర్మించిన వంతెన నీటమునిగింది.కూనవరం వద్ద గోదావరి 54అడుగులు దాటి ప్రవహిస్తుంది.ఇప్పటి వరకు ప్రాధమిక అంచనాల ప్రకారం నాలుగు మండలాల్లో మొత్తం 16వేల కుటుంబాలు ముంపునకు గురైనట్టు అధికారుల అంచనా వేస్తున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.అనేక గ్రామాల్లో వరదనీరు వచ్చి చేరుతుండటంతో వరద భాధితులను ఎగవ ప్రాంతాలకు తరలించటానికి దాదపు 20 వరకు మరబోట్లను ఉపయోగిస్తున్నారు. ఇదే పరిస్దితి మరో రెండురోజుల వరకు కొనసాగవచ్చని సమాచారం.దాంతో వరదచుట్టుముడుతున్న గ్రామాల్లో ఆందోళనకర పరిస్దితులు నెలకొన్నాయి.

# ఇంటర్ విద్యలో పేదల విద్యార్థులతో జగన్‌రెడ్డి చెలగాటం : బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి , జూలై 29, ప్రభాతవార్త



విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెపుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో చూస్తే పరిస్థితి భిన్నంగా దని, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పుస్తకాలు అందచేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యపరిసు ందని టిడిపి పార్టీ అనకాపల్లిజిల్లా అధ్యఓఉడు బుద్ధనాగజగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు. అనకాపల్లి జిల్లాలో 20 ప్రభుత జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ప్రదమ సంవత్సర ఇంటర్‌లో 3,500 మంది విద్యార్థులు చేరారని వీరితొపాటు కెజిబివి, మోడల్‌స్కూల్స, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ కళాశాలలో కూడా ఉన్నాయని వీళ్ళు వీటిలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు అందించాల్సి ఉండగా పాఠ్యపుస్తకాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు వైనం భాధాతత్వంగా ఉందని నాగజగదీస్ ఆవేదన వ్యక్తపరిచారు. రెండు సంవత్సరాలుగా పాఠ్య పుస్తకాలు పంపినీ పూర్తిగా నిలిచిపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బడుగుబలహీనవర్గాల పిల్లలు అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని నాగజగదీష్ అన్నారు. కొన్ని కళాశాలలో ముందు ఏడాది నుంచిసేకరించిన పాతపుస్తకాలను కొంత మంది విద్యార్థులకు సర్దుబాటు చేస్తున్నారనిఈ ఏడాది పుస్తకాలు చితంగా ఇవ్వకపోగా వ్యాపారులకు ఇక ఆదాయం సమకూర్చేవిధంగాఇంటర్‌బోర్డు అధికారులు తీరు ఉందని నాగజగదీష్ మండపడ్డారు. విద్యాశఖకు కోట్లాదిరూపాయలు కేటాయిస్తున్నామని గొప్పలుచెబుతున్న విద్యాశాఖ మంత్ర బొత్ససత్యనారాయణ ఇప్పటికైనా కళ్ళురిచి బడుగుల పిల్లలు పడుతున్న భాధలను గమనించి, వారికి పాఠ్యపుస్తకాలు , ఉచిత ట్‌బుక్స్, ఆందచేయాలని నాగజగదీస్ డిమాండ్‌చేసారు. విదేశీ విద్య వీవెన పథకాన్ని తూట్లుపొడుస్తూ బడుగు బలహీన హరిజన గిరిజన వర్గాలను నట్టేట ముంచుతున్నారని వారికి కేటయించిన సీట్లు బెట్టి జగన్‌రెడ్డి అతను తాలూకా పెత్తందారు భావజాలం ఉందన్నారు. రెండోవిడత ఆర్థిక సహాయానికి ఎంపికైన విద్యార్థుల సంఖ్యని చూస్తే అర్థమవుతుందనిఎస్టీ-1ఎస్సీకు 5 మైనార్టీలకు 2 బిసిలకుశూన్యమని ఇంత దానికి ఇచ్చేది గోరంత ప్రకటనలకు కొండంతని నాగజగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పెట్ల హరీస్, జనరల్‌సెక్రటరీ వరద మోహన్‌కాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కసిరెడ్డి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోలా గురువులకు అభినందనల వెల్లువ

ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త



విశాఖ డి.సి.సి.బి బ్యాంక్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహూత్సవ కార్యక్రమం సందర్భంగా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, డి.సి.సి.బి బ్యాంక్ చైర్మన్ కోలా గురువులుకు వైఎస్సార్ పార్టీ నాయకులు ద్రోణం శ్రీవత్సవ, మాజీ వుడా చైర్మన్ పిఎస్ఎన్ రాజు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి సాలువ కప్పి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# కక్ష సాధింపు చర్యతో దుకాణాలు తొలగింపు అన్యాయం

## ఆందోళనకు దిగిన బాధితులు

జగదాంబ, జూలై 29,ప్రభాతవార్త

తనపై ఉన్న రాజకీయ కక్షతో స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి తమ దుకాణాన్ని అక్రమంగా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని భాధితురాలు కొప్పుల వెంకటలక్ష్మి ఆరోపించారు. జివిఎంసి అధికారులపై ఒత్తిడి చేసి కావాలనే కోర్టుఆర్డర్ ఉన్నప్పటికి దౌర్జన్యంగా పడగొట్టే ప్రయత్నం చేశారని వెల్లడించారు. ఈ మేరకు జోన్ 4 పరిధి 36వ వార్డులో ఉన్న 33 గజాల స్థలంలో ఉన్న 20 షాప్‌పై కక్షపూరితంగా ఎప్పటి నుండో కూలగొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు మాట్లాడుతూ గతంలో ఎమెృల్యే వాసుపల్లికి తనకు వచ్చిన విభేధాలపై తన తమ్ముడు భార్య విడో అయినప్పటికి తనపై ఉన్న కక్షతో దుకాణాన్ని జివిఎంసి కమిషనర్, జోన్‌కమిషనర్లపై ఒత్తిడి తెచ్చి జివిఎంసిప్లాన్‌లో ఉన్న షాపులను తొలగించకుండా సత్యనారాయణస్వామి టెంపుల్ రోడ్డుకుతమ షాపు అడ్డులేకపోయినా, అడ్డు ఉందని చూపిస్తూ మరొక ప్లాన్ వేసి కక్ష సాధింపులు చేస్తున్నారని మండిపడ్డారు. తమకన్నా ఉన్న పాత దుకాణాలు వదిలి, ఫిట్నెస్‌లో ఉన్న దుకాణాన్ని కావాలని తొలగింపునకు శుక్రవారం తొలగించే ప్రయత్నంచేసారని ఆవేదనను వ్యక్తం చేశారు. దీనిపై కోర్టును ఆశ్రయిస్తామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దుకాణంపై ఆధారపడి ఉన్న షెడ్యూల్ కులమైన భాధితురాలికి ఆ్యయంచేయాలని కొప్పుల వెంకటరావు కోరారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లు పంపిణీ



శృంగవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త

ఎస్.కోటలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్నఅయిదు మండలాల జనసేన పార్టీకి సంబంధించి 25 మంది వాలంటీర్లకు పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లును పంపిణీ చేశారు.ఎస్.కోట నియోకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న సుమారు రెండు వేల మందికి సంబంధిత క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లును వాలంటీర్లకు అందజేశారు. సభ్యత్వ నమోదు కిట్లను వాలంటీర్లను నేరుగా సభ్యత్వం తీసుకున్న జనసైనికులు ఇంటికి వెళ్ళి అందజేస్తారని నాయకులు వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కె.ఎల్.రామకోటి, వేపాడ మండల పార్టీ అధ్యఓడుడు ఎం.అప్పారావు, విశాఖ జనసేన పార్టీ పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ జె.సతీష్, జనసేన పార్టీ శ్రేణులు జి.రవి, ఎ.రాంబాబు, ఆర్.శివాజీ, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు నిరంతరం అధ్యయనం అవసరం

విజయనగరం, జూలై 29 ప్రభాతవార్త




న్యాయవాదులకు నిరంతర అద్యయనం అవసరమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ఆకుల వెంకట శివసాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా బార్‌అసోసియేషన్ సహకారంతో స్థానిక తోటపాలెం సాయి బాలాజీ పంక్షన్ హాల్‌లో వివిధ న్యాయపరమైన అంశాలపై న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శివసాయి మాట్లాడుతూ కొత్త చట్టాలు, కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతురులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ, కొత్త చట్టాలు,కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు అవగాహన కల్పించే లక్ష్యంతో సెమినార్ల నిర్వహణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర బార్‌కౌన్సిళ్లు అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. ఇలాంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. సెమినార్లను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులను కోరారు. హైకోర్టు న్యాయమూర్తి,జస్టిస్ దుపవేల వెంకటరమణ మాట్లాడుతూ సెమినార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాని కోరారు. ప్రతీరోజూ వివిధ కోర్టుల్లో సరికొత్త తీర్పులు వస్తుంటాయని, వాటిపై దృష్టి పెట్టాలని, అద్యయనం చేయాలని సూచించారు. జడ్జిలుగా ఎంపికయ్యేవారిలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉంటోందన్నారు. వీరు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని కోరారు. దీనికోసం ఆంగ్ల దినపత్రికలను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. న్యాయవాదుల తమ దగ్గరకు వచ్చే కక్షిదారుల నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా కళలకు పుట్టినిల్లు అని, న్యాయవాదుల్లో కూడా ఎతో మంది కళాకారులు ఉన్నారన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ న్యాయపరమైన అంశాలపై సంపూర్ణ అవగామన కలిగించేందుకు ఇటువంటి సెమినార్‌లు దోహదం చేస్తాయన్నారు. యువ న్యాయవాదులకు,న్యాయ విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాదుల నుంచి కూడా యువన్యాయవాదులు ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ చీకటి మానవేందర్‌నాద్‌రాయ్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. కార్యమంలో పలువురు జిల్లా న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు, వివిధ బార్ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు,పెద్దసంఖ్యలో జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో అందరికీ రక్ష



### ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

వీరఘట్టం, జూలై 29 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం అందరికీ ఎంతో రక్షగా నిలుస్తుందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండల కేంద్రం వీరఘట్టంలోని 4వ సచివాలయం పరిధిలో స్థానిక కోదండరామ కళ్యాణ మండపంలో తహశీల్దార్ చందక సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లక్ష్యంగా ఇంటింటా ప్రత్యేక్షంగా జల్లెడ పడుతున్నారు. సంక్షేమ పథకాలు లేదా ధృవీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఇంటికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సర్వే చేయించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అత్యంత వేగంగా, సర్వీస్ ఛార్జీ లేకుండా ఉచితంగా అందించడమే ప్రభుత్వం జగనన్న సురక్ష ప్రభుత్వం చేస్తున్నారు. ప్రపంచంలో ఎవరూ చేయని విధంగా పథకాలను జగనన్న ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. ప్రతి పౌరునికి మేలు చేయడమే జగనన్న లక్ష్యమని విక్రాంత్ అన్నారు. ప్రజల వద్దకే పాలన అంటే ఏమిటో ప్రత్యక్షంగా ప్రపంచానికి చూపిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగనేనని అన్నారు. జగనన్న సురక్ష సర్వేలో ప్రజలు నమోదు చేసుకున్న సమస్యలను పరిష్కరించి ఈ రోజు జగనన్న సురక్ష క్యాంపులో ప్రజలకు ధృవీకరణపత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, సర్పంచ్ పులిటి గౌరమ్మ, వైకాపా నాయకులు పాలవలస దవళేశ్వరరావు, కర్రి లీలాప్రసాదరావు, కళింగ ప్రేమభూషణరావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన జేసిఎస్ మండల ఇన్‌ఛార్జి కిశోర్

లక్కవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలంలోని చందులూరు, ఎంపీటీసి సభ్యుడు చుక్క కిశోర్‌కుమార్, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) తో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేసిఎస్ మండల ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన కిశోర్ ముఖ్యమంత్రికి ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పార్టీ ఇచ్చిన ఈ పదవి కోసం నిరంతరం కృషి చేస్తానని ముఖ్యమంత్రి తెలియజేశారు. వైసిపి అధికారం చేపట్టిన తరువాత చందులూరు గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు తరఫున సీఎం జగన్‌కు ఎంపీటీసి కిశోర్ ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామంలో అనేక సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. పార్టీ ఉన్నతికి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనుల్లో ఎంపిటిసి కిశోర్ చురుకుగా పాల్గొన్నాలన్ని సీఎం జగన్ అభినందించారు. కష్టపడి పని చేసేవారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి జగన్ కితాబునిచ్చారు.

## మణిపూర్‌లో జరిగిన సంఘటనలకు నిరసనగా దళిత సంఘాల నిరసనలు

రాజాం, జూలై 29 ప్రభాతవార్త



మణిపూర్‌లో జరిగిన ఘోర సంఘటనలకు నిరసనగా రాజాం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన ప్రదర్శనలు, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి తహశీల్దార్ రామప్పడు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించిపోయాయంటూ వెంటనే ప్రభుత్వాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేయాలని పలు దళిత సంఘాలకు పిలుపునిచ్చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంత జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారంలో బిజెపి ప్రభుత్వం రెండు ఇంజన్లు ధోరణి వ్యవహరించడం తక్షణమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి తహశీల్దార్ డి.రాముప్పుడు, బొత్స బుద్ధుడు, గురుమూర్తి, జనజన నీలయ్య, రొతు గజపతినాయుడు, విశ్రాంతి విద్యుత్ ఏఏఇ గునపు తవిటయ్య, పాపారావు మాస్టారు, అనసూయమ్మ, ఎస్సీ, ఎస్టీ, బీసీ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

వీరఘట్టం, జూలై 29 ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఉపాధి హామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.జయంతిప్రసాద్ విలేకర్లకు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భాగంగా గత ఏడాది ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఈ సంవత్సరం మార్చి 22వ తేదీ వరకు జరిగిన ఉపాధిహామీ పనులకు గాను సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యాలయ సిబ్బంది తదితరులు తప్పకుండా హాజరు కావల్సిందిగా ఆయన కోరారు.

## సరసనపల్లి గ్రామంలో ఏనుగులు హల్‌చల్



రేగిడి, జూలై 29 ప్రభాతవార్త

మండలం సరసనాపల్లి గ్రామ సమీపంలో ఏనుగులు హల్‌చల్ చేస్తున్నాయి. గ్రామ సమీపంలోకి ఏనుగులు చేరడంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తి ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ఏనుగులు తిష్టవేసే స్థానానికి చేరుకున్నారు. ఏ ఒక్కరూ ఏనుగులు తిష్ట వేసే పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని జాగ్రత్తలు పాటించాలని ఎటువంటి సమస్య ఉన్నా తమకు తెలియజేయాలని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో దండోరా వేయించారు. ఈ మేరకు తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ ఇటీవల వంగర మండలంలో తిష్ట వేసిన ఏనుగులు ఇప్పుడు రేగిడి మండలం సరసనపల్లి గ్రామ సమీపంలోనికి చేరుకున్నాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏనుగులు తిష్ట వేసేస్థానానికి ఎవరు వెళ్లవద్దని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగిందని, అలాగే తమ కార్యాలయ సిబ్బందిని గ్రామంలో ఉంచడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనుగులు తిష్ట వేసే పరిసర ప్రాంతాలకు ఏ ఒక్కరు వెళ్లవద్దని గ్రామంలో ఏ ఒక్కరికీ ఎటువంటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా 144 సెక్షన్ అమల్లో ఉంచడం జరిగిందని తెలిపారు.

## దమ్ము ట్రాక్టర్లతో రోడ్లను పాడు చేస్తే చర్యలు తప్పవు

### ఎస్సై ఎం.వి.రమణ

వీరఘట్టం, జూలై 29 ప్రభాతవార్త



రోడ్లపై దమ్ము చేసే ట్రాక్టర్లు తిరిగినా, పాడుచేసినా అటువంటి ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై ఎం.వి.రమణ హెచ్చరించారు. రహదారులపై ఇటువంటి ట్రాక్టర్లు తిరగడంపై ఆయన స్వయంగా పర్యవేక్షించి హెచ్చరికలు జారీ చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం రహదారులను నిర్మిస్తే ఇటువంటి ట్రాక్టర్లు రహదారులను పాడు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఇటువంటి దమ్ము ట్రాక్టర్లు రహదారులపై తిరిగితే తక్షణమే తమకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. రహదారులను కాపాడుకోవల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. ఇందుకు ప్రజలు తమ వంతుగా తమకు సహకరించాలని ఆయన కోరారు.

## నేడు ప్రతిభ కనబర్చిన దళిత విద్యార్థులకు అవార్డుల ప్రదానం




రాజాం, జూలై 29 ప్రభాతవార్త

గతంలో వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన దళిత విద్యార్థులకు దళిత ప్రతిభ పురస్కారాలు ఇస్తున్నట్లు రాజాం జైభీమ్ యువజన సంఘం నాయకులు చెప్పారు. బొబ్బిలి రోడ్‌లో ఉన్న సిరి కళ్యాణ మండపంలో ఈ అవార్డులు ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణంలో ఉన్న కొందరు విద్యావంతులను, దళిత గ్రామ పెద్దలను ఆహ్వానిస్తున్నట్లు దళిత సంఘం నాయకులు పట్నాన రాము మాస్టర్ తెలిపారు.

## మెనూ సక్రమంగా అమలు చేయాలి

కురుపాం, జూలై 29 ప్రభాతవార్త



విద్యార్థులకు మెనూ ప్రకారం సక్రమంగా అమలు చేయాలని సహాయక గిరిజన సంక్షేమశాఖాధికారి చంద్రబాబు అన్నారు. కురుపాంలోగల గిరిజన సంక్షేమ పోస్టుమెట్రిక్ వసతి గృహంను ఆయన సందర్శన చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖాధికారి మాట్లాడుతూ సమయానికి జరుగుతున్న వంటలను క్షుణ్ణంగా పరిశీలించి, పి సాంబమూర్తికి కొన్ని సూచనలు చేశారు. ప్రతి రోజూ మెనూ ప్రకారం సక్రంగా ఆహార పదారాథలను రుచిగా తయారు చేయించి విద్యార్థులు తృప్తిగా భోజనం చేసేటట్లు చూడాలని ఆదేశించారన్నారు. రపతి రోజూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుని తగు చర్య తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వసతి గృహం సంబందిత రికార్డులన్నీ పరిశీలించి సంతృప్తి చెందారు.

## మహాశక్తి చైతన్య రథం ప్రారంభం : సంధ్యారాణి

సాలూరు, జూలై 29 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు శనివారం ఉదయం మహాశక్తి చైతన్యరథంను శ్యామలాంబ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహాశక్తి కార్యక్రమం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. అనంతరం సంధ్యారాణి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో కలిసి బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దశ్యంతో చంద్రబాబు భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని 18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున అందివ్వాలని, డిగ్రీ చదువుకున్న ప్రతీ ఒక్క నిరుద్యోగికి నెలకి మూడు వేలు ఆర్థిక సాయంగా అందివ్వాలని ఇందులో పొందుపరిచారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంత మంది పిల్లలకి సంవత్సరానికి 15 వేలు చొప్పున ఇస్తామని ప్రతి ఒక్క మహిళకి జిల్లా మొత్తం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇలా అనేక మంచి పథకాలు టీడీపీ ప్రభుత్వం వస్తే అమలు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం ధంకా మోగుతుందని అలాగే సాలూరు నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీ గెలుపొందడం ఖాయమని అలాగే మహిళలకు తెలుగుదేశంపార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్,నిమ్మాది చిట్టి, కూనిశెట్టి ఈమా, బందాపు సీతమ్మ, శోభా, శైలాజా, యశోద తదితరులు పాల్గొన్నారు.


## రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలి

పాచిపెంట, జూలై 29 ప్రభాతవార్త



సాంప్రదాయ వరి సాగు పద్దతులను శాస్త్రీయ పద్దతులతో మిలితం చేసి రైతులు వరిసాగు చేపట్టడం ద్వారా దిగబడులు పెంచుకుని ఖర్చును తగ్గించుకోవచ్చని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని పాంచాలి గ్రామంలో రైతు బుడుమూరి వెంకటన్నకు గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంలో భాగంగా ఇచ్చిన ఎంటియు 1064 రకానిన వరుసులలో నాట్లు వేయించారు. ముందుగా ప్రదాన పొలంలో వేసిన కట్టే జనుము జీలుగు పచ్చి రొట్ట విత్తనాలను కలియదున్ని కొద్దిగా సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లుకుంటే పచ్చిరొట్ట త్వరగా కుళ్ళి బూమిలో సేంద్రీయ పదార్థాం పెంచుతుందని తెలిపారు. అనంతరం నారును శుద్ది చేసుకుని ఆపై కనలు తుంచి వరుసులలో నాటుకోవాలని తెలిపారు. నారు శుద్ధి వల్ల ప్రదాన పొలంలో నెలరోజుల వరకు తెగుళ్ళు ఆశించకుండా ఉంటాయని కొనలు తుంచి నాటుకోవడం వల్ల కాండం తొలుచు పురుగులు గుడ్డు దశ నుంచి నివారించవచ్చునని వరుసులలో నాట్లు వేయడం ద్వారా గాలి వెలుతురు అన్ని వైపులా దారాళంగా ప్రవహించడం వల్ల దోమపోటు ఉధృతి తక్కువగా ఉండటమే కాకుండా చీడపీడలను సులభంగా గుర్తించవచ్చని ఆయన అన్నారు. అలాగే వరినాట్లు వేసిటప్పుడు బురద పదునులో ఒకటి లేదా రెండు మొనలను మాత్రమే వేస్తూ బురద దమ్ములో తేలికపాటి నాట్లు వేసుకోవాలని నాట్లు లోతుగా వేస్తే మూన తిరగడం ఆలస్యం అవ్వడమే కాకుండా పిలకలు పెట్టేసమయం కూడా ఆలస్యం అవుతుందని తద్వారా పిలకల సంఖ్య తగ్గిపోతోందని తెలిపారు. నాట్లు వేసిన మూడు రోజుల తరువాత నీళ్లు పెట్టుకోవాలని దమ్ములో ఎకరానికి ఒక బస్తా డిఎపి 15 కిలోల యూరియా, 15 కిలోల పోటాష్ వేసుకోవాలని సూచించారు. గట్లను శుభ్రం చేసుకోవడం ద్వారా గట్లపై ఉండే పాము పొడ తెగులు పంటకు ఆశించకుండా ఉంటుందని అలాగే ఎకరానికి పది పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పక్షుల ద్వారా పురుగులను నియంత్రణ చర్చని దీనివల్ల ఆకుచుట్టు పురుగును సమర్థవంతంగా ఆరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ ఈదివిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కుంగిపోతున్నా... అధికారులు పట్టించుకోరా!



గరుగుబిల్లి, జూలై 29 ప్రభాతవార్త

ఉల్లిభద్ర సమీపంలో తోటపల్లి కుడి ప్రదాన కాలువపై నిర్మించిన ప్రదాన వంతెన కుంగి పోతుంది. ఇప్పటికే పై భాగంలో ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. వంతెనకు ఇరువైపులా అధిక భాగం కుంగడంతో వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే దిగువ భాగంలో ఫిల్లర్లు భారీగా బీటలు వారాయి. గత నాలుగేళ్ళుగా ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో వంతెన బలహీనంగా మారింది. ప్రదాన కాలువపై ఏర్పాటు చేసిన వంతెనకు నష్టం వాటిల్లితే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది. ఎటువంటి ప్రమాదాలు సంభవించక ముందే సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 31న కలెక్టరేట్ వద్ద ధర్నా

గజపతనగరం, జూలై 29 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జూలై 31వతేదీన కలెక్టరేట్ వద్ద దర్నా నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి తెలిపారు.ఈ దర్నాకు శనివారం గోడపత్రికలను విడుదల చేశారు. జిల్లాలోని మద్యాహ్నం భోజనం కార్మికులు దర్నాలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు. జెర్రీ లక్ష్మి, కె.సీతమ్మ, ఎస్.పైడమ్మ, ఎస్.రామయమ్మ,ఎ.రమణమ్మలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## చీపురుపల్లి అభివృద్ధిపై బొత్స అవగాహన లేని మాటలు

### టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున ఎద్దేవా

విజయనగరం కార్పొరేషన్, జూలై 29 ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై మంత్రి బొత్స సత్యనారాయణ అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని టీడీపీ జిల్లా అద్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం కంటే చీపురుపలి్ల నియోజకవర్గం బాగా అభివృద్ధి చేశానని మంత్రి జోకులు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలో రోడ్ల ఆధ్వాన్నంగా ఉన్న విషయాన్ని మంత్రి బొత్స గుర్తించాలన్నారు. కుప ్పంతో చీపురుపల్లిని పోల్చుకోవడం హస్యాస్పదంగా ఉందన్నారు. కుప్పంలో ఎన్నో విద్య, ఆరోగ్యసదుపాయాలు ఉన్నాయని, కుప్పం నియోజకవర్గాన్ని చంద్రబాబు అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని చెప్పారు. కుప్పం నుంచి బెంగుళూర్‌కు వెళ్ళి ఉపాధి చేసుకునే విధంగా ప్రత్యేక రైలును వేయించారని నాగార్జున అన్నారు. అయితే కుప్పం నియోజకవర్గ అభివృద్ధి గురించి మంత్రి బొత్స సత్యనారాయణ నోటికి వచ్చినట్లు అబద్దాలు చెబుతున్నారని నాగార్జున విమర్శించారు. ఈ నాలుగేళ్ళలో చీపురుపల్లి అభివృద్ధి కోసం మంత్రి ఏం చేశారో చెప్పగలరా అని నిలదీశారు. సాగు,తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్న కురుపాం సభకు పిల్లలు తరలించడాన్ని హైకోర్టు తప్పుపెడితే మంత్రి బొత్స సమర్థించుకోవడం హాస్యాస్పందంగా ఉందన్నారు. మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజుపై బొత్స విమర్శలు చేయడాన్ని నాగార్జున తప్పుబట్టారు. అశోక్‌రాజు కుటుంబం విజయనగరాన్ని విద్యలనగరంగా తీర్చిదిద్దేరనే విషయాన్ని మంత్రి బొత్స గమనించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఐ.వి.పి.రాజు, ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, కర్రోతు వెంకట నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం



### ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం, జూలై 29 ప్రభాతవార్త

గ్రామ సచివాలయాల ఏర్పాటు ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకరమైందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని జిన్నాం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, గజపతినగరంలోని, రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలోని తమ ప్రభుత్వం గాంధీజీ కలలను నిజం చేసిందన్నారు. గత ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాగా తమ ప్రభుత్వం ఆచరణలో చేసి చూపేందన్నారు. అన్ని రకాల సౌకర్యాలు వివిధ పనులు గ్రామస్థాయిలోనే జరిగే విధంగా తమ ప్రభుత్వ చేసిందని అన్నారు. గ్రామంలోని మెరుగైన వైద్య సేవలు వెల్నెస్ సెంటర్ ద్వారా అందిస్తున్నామన్నారు. రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు మొదలైన ఎన్నో వ్యవసాయ ప్రయోజనాలను గ్రామంలో అందజేస్తున్నామని అన్నారు. గతంలో లాగే ్రతిపనికి మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, మాజీ ఎంపిపి మక్కువ శ్రీధర్, మండల నాయకులు బెల్లాన త్రినాద్ రావు, పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, వైస్ ఎంపిపి కర్రి శ్రీదేవి, ఎంపిటిసి కర్రి కళావతి, గజపతినగరం వైసిపి నాయకులు కర్రి నానాజీ, కర్రి రామునాయుడు, ఎంపిడిఒ కొవ్వాడ కిశోర్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ మురళి, వివిధశాఖల అధికారులు, వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీభరత్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గొంపకృష్ణ

శృంగవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త



విశాఖ టీడీపీ పార్టీ పార్లమెంటరీ ఇన్‌చార్జి, గీతం విద్యా సంస్థల అదినేత ఎం.శ్రీభరత్ శనివారం విశాఖలో జరిగిన జన్మదిన వేడుకలలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యువత గొంపకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్‌కు గొంపకృష్ణ పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీభరత్ జన్మదిన వేడుకలలో ఇంకా ఎస్.కోట నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తును టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రక్షాళన గడపగడపకు సర్వే



బొబ్బిలి, జూలై 29 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం శెలవు అయినప్పటికీ ఓటరు జాబితా ప్రక్షాళన నిమిత్తం గడప గపడకు సర్వే నిర్వహించారు. బిఎల్ఒల ప్రగతిని తహశీల్దార్ పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ బిఎల్ఒలు ప్రతి ఇంటికి వెళ్ళి ఓటరు జాబితా ప్రకారం అందరూ ఇంట్లో సభ్యులు అర్హులైన వారు ఓటర్లగా నమోదై ఉందా లేదా అని తెలుసుకున్నారు. దొంగ ఓట్లను తొలగించి సరైన ఓటర్ల జాబితాను దృష్టి పెట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆగస్టు 21వ తేదీ వరకు జరుగుతుంది.

## జాంఝావతి కాలువ పనుల పర్యవేక్షణ

గరుగుబిల్లి, జూలై 29 ప్రభాతవార్త



మండలంలో గరుగుబిల్లి తోటపల్లి పాత గుడి ఎడమ కాలువల ఆధునీకరణ పనులను, జాంఝావతి కాలువ పనులను పర్యవేక్షించి సెల్ఫీ ఛాలెంజ్ చేసిన కురుపాం నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జి టి.జగదీశ్వరి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో తోటపల్లి పాత కుడి ఎడమ కాలువల ఆధునీకరణ పనులు ప్రారంబించి సుమారు 30 శాతం పనులను పూర్తి చేయించిన చంద్రబాబునాయుడు, మిగతా పనులు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎందుకు చేయలేదు సకాలంలో పూర్తి చేసి ఉంటే రైతులు రెండు పంటలు పండించి అభివృద్ధి చెందే వారని కానీ ఆధునీకరణ పనులు పేరు చెప్పి గత నాలుగు సంవత్సరాలుగా రెండవ పంట నీరు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే జంఝావతి పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే తోటపల్లి అదనపు రాయికట్టు సంబంధించి 2019 ఫిబ్రవరిలో తొటపల్లి, నాగూరు, చింతల బెలగాం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు టీడీపీ ప్రభుత్వంలో జీవో నెంబర్ 164 వెంటనే అమలు చేసి పనులు ప్రారంభించి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గజాల కానా కూలి ఐదు సంవత్సరాలు ఖానా ఇంతవరకు మరమ్మతుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు అక్కెన మదుసూదనరావు, అరకు పార్లమెంటు రైతు అధ్యఓడుడు డి.వెంకట్‌నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎం.తవిటినాయుడు, జిల్లా కార్యదర్శి ఎం.బి.విజయ అంకుశం, పెద్దింటి పూర్ణచంద్రరావు, అరకు పార్లమెంటు ఈసీ సెల్ ఉపాధ్యక్షుడు అంబటి తాటినాయుడు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యఓడుడు కోట సుమన్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు గంగాధర్‌నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు బి.జగదీష్, గొర్లె కిశోర్, ఎం.నారాయణస్వామి, సాలూరు శ్రీనివాసరావు, జి. త్రినాద్, యామల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పేదలకు వరం : సర్పంచ్ ఈశ్వరరావు



మెళియాపుట్టి, జూలై 29 ప్రభాతవార్త

చీపురుపల్లి పంచాయతీ దాసుపురం గ్రామానికి చెందిన సవర బాలకృష్ణ అనారోగ్యంతో చనిపోయారని అధికారులు దృష్టికి తీసుకెళ్లి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద నామిని సవర కమలకు పదివేలు అందించడం జరిగిందని చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం గిరిజనులకు లక్ష రూపాయలు వైఎస్సార్ బీమా సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాలకు ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సవర విమల వాలంటీర్, సవర రవికుమార్ పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి ఏడుగురు అరెస్ట్

సంతబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త

పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు అరెస్ట్ చేసినట్లు నౌపడ పోలీసులు తెలిపారు. శనివారం జరిగిన ఈ ఘటన మండలంలో మూలపేట గ్రామ సమీపంలోని తోటల్లో చోటు చేసుకుంది. ఎస్సై కిషోర్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం మూలపేట గ్రామ సమీపంలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.14,200లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## వైఎస్సార్ సిపి కార్యాలయం ప్రారంభం



పార్వతీపురం, జూలై 29 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సిపి పార్వతీపురం మన్యం జిల్లాలను క్లీన్ స్వీప్ చేసి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని దీనికి వైస్సార్‌సిపి నాయకులు కార్యకర్తలు సైనికులు పని చేయాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మన్యం జిల్లాలో పార్టీని మరింతగా బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో నాలుగు నియోజకవర్గంలో వైసిపి బారీ మెజారిటీతో గెలవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా అద్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం రాజన్నదొర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్యేలకు దన్యవాదాలు తెలిపారు. ఇక ముందు పార్టీ కార్యకర్తలకు నాయకులు పారవ్వతఈపురంలో పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పారవ్వతఈపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాలకొం ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత, నాలుగు నియోజకవర్గాల జడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మున్సిపాలిటీ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాతృభూమి సేవా సంస్థ చేయూత



గుర్ల, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని బూర్లెపేటగ్రామానికి చెందిన రాగోలు రాము గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో భాదపడుతున్నారు. సొంత ఊర్లో టిఫిన్ అమ్ముకుంటూ వారి కుటుంబాన్ని పోషించుకునేవాడు,. సొంత ఇల్లు లేక, ఇద్దరు ఆడపిల్లలతో జీవనోపాధికి లేక సతమతమవుతున్నారు. విషయం తెలిసిన గురునాయుడుపేట, మాతృభూమి సేవా సంఘం చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బూర్లె పైడినాయుడు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే పల్సర్ బైకుసింగర్ రమణ మానవతా దృక్పథంతో పది వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ నేను అదే కుటుంబానికి చెందిన వాడినని వారు పడే బాధ నాకు తెలుసునని, మన పని మనం చేసుకుంటూ నిరుపేదల కోసం కొంత సమయం కేటాయించాలని పల్సర్ బైక్ సింగర్ రమణ అన్నారు. అలాగే మాతృభూమి సేవా సంఘం ద్వారా నెలకు, ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, ఎస్.వి.ఎస్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు, తిమనాన రాంబాబు, పొట్నూరి రాంబాబు, పకీరుకిత్తలి ఎంపిటిసిబూర్లె జోగినాయుడు, బొత్స శంకరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలు పెద్ద మోసం

### అగమ్య గోచరంగా జగనన్న కాలనీల పరిస్థితి



భోగాపురం, జూలై 29 ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామం అయిన ముక్కాంలో జగనన్న కాలనీల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని లోకం మాధవి తెలిపారు. ఆ ప్రాంతానికి పక్కనే ఆనుకుని ఉన్న హెచరీలు, నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఇప్పటికే ఆ ప్రాంతానికి వెళ్ళడానికి అనువుగా లేని రోడ్డు సదుపాయం ప్రభుత్వం నుంచి వచ్చే బిల్లులలో స్థానిక నాయకులు మొండి చేయి, అలాగే ఆ ప్రాంతంలో వారు ఇళ్లలు కట్టుకోకపోతే వారి పథకాలు, వారి రేషన్ కార్డును తీసేస్తామని వైసిపి నాయకులు బెదిరింపులు మత్స్యకారులకి నిలవడం ంటే ఇదే జగన్‌నను మాదవి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల అధ్యక్షులు వందనాల రమణ, పల్లా రాంబాబు, జోగారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి ఆలయంలో ఘనంగా వ్రతాలు



నెల్లిమర్ల, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామ పరిధిలోని చిన్న అన్నవరంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఏకాదర్శి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ వ్రతాల్లో పలు ప్రాంతాలకు చెందిన సుమారు 50 జతల దంపతులు పాల్గొని వ్రతాలను చేపట్టారు. ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రతాలనుఆలయ అర్చకుడు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సుమారు 350 మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సత్యనారాయణస్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యి సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## మళ్లీ వైసిపి ప్రభుత్వం వచ్చేలా ఆశీర్వదించండి

### ఎంఎల్ఏ బడ్డుకొండ, ఎంఎల్సీ డాక్టర్ సురేష్‌బాబు



నెల్లిమర్ల, జూలై 29 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు ఆశీర్వాదం అందించాలని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సతివాడ పంచాయితీ మదుర ఎంటేరయ్యగుళ్ళ, సతివాడ గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. సతివాడ గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్సీ డాక్టర్ పెనుమత్స సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ ఫలాలు, అర్హత సాధించినా గానీ అందని వాటి గురించి ఆరా తీశారు. అలాగే సమస్యలు ను అడిగి తెలుసుకున్నారు. తిరిగి రానున్న ఎన్నికల్లో సిఎం జగన్ ప్రభుత్వం వచ్చేలా ఆశీస్సులు అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, జెడ్పీటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబల్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్పర్సన్ చనుమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, బొప్పడం, తమ్మాపురంసర్పంచ్ లు అంబల్ల కిరణ్‌కుమార్, పప్పల భాస్కరరావు, పార్టీ నాయకులు జమ్ము సత్తిబాబు, వందాడి శ్రీరాములునాయుడు, లెంక గోవిందరావు, మత్స శ్రీనివాస గోవిందనాయుడు, గుడిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా సమ్మె వాయిదా

రామభద్రపురం, జూలై 29 ప్రభాతవార్త

సమ్మె తాత్కాలిక విరమణ ఎందుకంటే పాలకవర్గం కార్మికులకు మధ్య జరిగిన చర్చలు సందర్భంలో పాలవర్గం మార్చి నుంచి వేతనాల పెంపుదలకి అంగీకరించింది. ఈ సందర్భంగా ఏడుగురికి 5,700 అయితే ఇప్పుడు 7,200గురికి, 8,200కి ఇప్పుడు 9 వేలకి పెరిగింది. అయితే ప్రస్తుతానికి ఆ రకంగా మేము ఇవ్వలేం కాబట్టి తాత్కాలికంగా పెంపుదల చేయగలమని కార్మికులకు మాకు పాలవర్గానికు మధ్య జరిగిన చర్చల సందర్భంగా అంగీకారం కుదిరింది. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం జరిగింది. ఈ సమ్మె కాలంలో సహకరించిన ప్రజలందరికి సిఐటియు తరపున ఏపీ గ్రామ పంచాయతీ వర్కర్స్ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం. ఏదైతే మార్చి బడ్జెట్లో మా పది వేలరూపాయల వేతనం పెంపుదల చేయకపోతే మళ్లీ సమ్మెకు వెళ్తామని వెనుకాడం. అంటూ పత్రిక విలేకర్లకు,మీడియా మిత్రులకు సహకరించినందుకు, రామభద్రపురం వర్కర్స్ తరపున పేరు పేరు మా దన్యవాదలు తెలుపుతున్నాము. తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నగర పంచాయితీ వైస్‌చైర్మన్ రామారావు కుటుంబీకులు పాల్గొన్నారు.

### తిరుమల వెంకటేశ్వర్వస్వామిని దర్శించుకున్న

## నగర పంచాయితీ వైస్ చైర్మన్, వైసిపి సీనియర్ నాయకుడు సముద్రపు రామారావు



నెల్లిమర్ల,జూలై 29 ప్రభాతవార్త

నగర పంచాయితీ వైస్ చైర్మన్, వైసిపి సీనియర్ నాయకుడు సముద్రపు రామారావు శనివారం కుటుంబీకులతో కలిసి తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన సతీమణి , వైసిపి నాయకులు సముద్రపు రమణమ్మ , తమ ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా రామారావు ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అమలుచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డిని మళ్లీ సిఎంగా గెలిపించేందుకు ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## చినబూరాడపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం రేపు



నెల్లిమర్ల, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మలపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్, చినబూరాడపేట మాజీ సర్పంచ్ స్వర్గీయ నడిపల్లి రామునాయుడు మూడో వర్ధంతిని పురస్కరించుకుని తనతో పాటు చినబూరాడపేట, పెదబూరాడపేట గ్రామ పెద్దలు బెల్లాన రామారావు, మక్కువ వెంకటరమణ, ఎంపీటీసీ సంగంరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ సోమవారం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తుమ్మలపేట పిఎసిఎస్ ప్రస్తుత చైర్మన్ కోట్ల పైడినాయుడు వెల్లడించారు. ఆయన శనివారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. ఈ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని మిమ్స్ జనరల్ ఆసుపత్రి కంటి వైద్యుల సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేయనున న్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వైద్య సేవలను చినబూరాడపేట, పెదబూరాడపేట,పారసాం, ముద్దూరు, తుమ్మలపేట, కొండవెలగాడ,చంద్రంపేట గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పైడినాయుడు సూచించారు.

## పొలం పనుల్లో రైతులు చురుకుగా వరినాట్లు



గరివిడి, జూలై 29 ప్రభాతవార్త

వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడంతో వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఇంటిల్లిపాది పొల్లాల్లోకి పయనించి చెమటోడ్చుతున్నారు. వరుణుడు కరుణించడంతో చెరువులకు జలకళ వచ్చింది. పొలాల్లో నీరు చేరింది. రైతు కంట ఆనందబాష్పాలు జాలువారాయి. అన్నదాత మోముదరహాసం వెల్లివిరిసింది. ప్రకతిని నమ్ముకుని సాగు చేసే రైతు బిడ్డల మోముల్లో చిరుమందహాసం వెల్లివిరిసింది. వరినారుకి జీవం పోసిన వర్షాలు, ఉభాలుకి కూడా ఉపయుక్తంగా నిలిచాయి. ప్రతీ వరి సాగు రైతు తమతమ పొలాల్లో చేరిన నీటిని చూసి ఆనంద పరశులై ఉబాలుకి ఉదో్యక్తులయ్యారు. ఇంటిల్లి పాది పొలాల్లోనే గడుపుతూ వరినాట్లుకి సిద్దమయ్యారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఆలస్యంగా ప్రారంభమైనా పుష్కలంగా నీరు వరుణుడు అందివ్వడం, రైతు వరి సాగుకి ఆనందంతో సన్నద్దమయ్యాడు. మండలలో గల 34 పంచాయతీఓల్లనూ వరినాట్లుకి రైతులు ఉద్యుక్తులయ్యారు. మండలంలో గల 420పై చిలుకు చెరువుల్లో నీరు పుష్కలంగా చేరడంతో భూగర్భజలాలు పెరిగే పరిస్థితి ఉంది. పొలాల్లో నీటి నిల్వతో వరిపంట ఆశాజనకంగా ఉండే పరిస్థితి సాక్షాత్కరించడం ఆనందదాయకం. వరుణుడు ముమ్మందు కూడా కరుణిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప



కొత్తవలస, జూలై 29 ప్రభాతవార్త

గీతం విద్యాసంస్థలు అదినేత, తెలుగుదేశం నాయకులు భరత్ జన్మదిన సందర్భంగా ఎస్.కోట తెలుగుదేశం యువనేత టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం విశాఖ భరత్ నివాసంకి ఎస్.కోట తెలుగుదేశం నాయకులతో కలిసి వెళ్లారు. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తవలస మండలంలో చైతన్య బధిరులకు, న్యూహోప్ అనాధశ్రమంలో సుమారు 120 అనాధ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లుగుడు రవికుమార్, గొంప వెంకటరావు, గొరపల్లి రాము, బండారు పెదబాబు, రాయవరపు చంద్రశేఖర్, గుమ్మడి భారతి ఎస్.కోట నియోజకవర్గం యువత, మహిళలు పాల్గొన్నారు.

## అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



కురుపాం, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని శివడ గ్రామ పంచాయతీ మద్దు గూడ గ్రామంలో మృతి చెందిన జి శివడ ప్రాదేశిక ఎంపిటిసి మీన అయోద్య కుటుంబం సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాని శనివారం పరామర్శించి నివాళులు అర్పించారు. కురుపాం పంచాయతీ కాన్పగడబా వలసలో జడ్పీటీసీ గొర్లె సుజాత చినాన్న కుటుంబ సభ్యలను పరామర్శించారు. ఆమె వెంట ఎంపిపి శెట్టిపద్మావతి, వైసిసి కురుపాం మండల కన్వీనర్ గౌరీశంకరరావు, వాణిజ్య విభాగ జిల్లా అద్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ వెంకట్రావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## కదలని ఏనుగులు... భయభ్రాంతుల్లో ప్రజలు



రేగిడి, జూలై 29 ప్రభాతవార్త

రేగిడి మండలం సరసనాపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం ప్రవేశించిన ఏనుగులు కదలక గ్రామ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గ్రామంలో 144 సెక్షన్ అమలు చేసినప్పటికీ తహశీల్దార్ టి.కళ్యాణ్‌చక్రవర్తి సిబ్బందితో కలిసి గ్రామంలో అప్రమత్తం చేసినప్పటికీ భయభ్రాంతులకు గురవుతూనే ఉన్నారు. ఏనుగులు రైతు యొక్క పంట నష్టం చేయడమే కాకుండా పశుజీవాలపై కూడా దాడి చేస్తున్నాయి. అదే గ్రామానికి చెందిన కడగల స్వామినాయుడు అనే రైతు యొక్క ఆవు దూడ ఏనుగు దాడి చేయడంతో ఆవుదూడ యొక్క కాలు విరిగిపోయి నడవలేనటువంటి పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న రైతు లబోదిబోమంటున్నాడు. ఏనుగులు గ్రామంలోకి ప్రవేశించి ఆవు దూడపై దాడి చేసిన విషయం తెలిసిన ప్రజలు ఏమి చేయాలో దిక్కు తోచక తమ ప్రాణాలకు ముప్పు కలుగుతుందేమోనని క్షణక్షణం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ ఒక్కరూ ఏనుగులు తిష్ట వేసే పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని జాగ్రత్తలు పాటించాలని ఎటువంటి సమస్య ఉన్నా తమకు తెలియజేయాలని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఓ వైపు పోలీస్ సిబ్బంది మరో వైపు తహశీల్దార్ సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు. ఈ మేరకు తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ శుక్రవారం సరసనాపల్లి గ్రామ సమీపంలోనికి ప్రవేశించిన ఏనుగులు అదే సమీపంలోనే ఉన్నాయని అదే గ్రామానికి చెందిన స్వామినాయుడు అనే రైతు ఆవు దూడపై చేయడంతో ఆవుదూడ కాలు విరిగి నడవలేని పరిస్థితి అయ్యిందని అధైర్య పడవద్దని రైతుకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే ఇప్పటికే గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంచడం, అలాగే తమ సిబ్బందితో అప్రమత్తం చేయడం జరిగిందని అయితే ఆవు దూడపై దాడి వల్ల మరింతగా అప్రమత్తం గ్రామంలో చేయడం జరిగిందని తామే స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి ఏ ఒక్కరు బయటకు రావద్దని ఎటువంటి అవసరం అయినా తమ సిబ్బందిని అందుబాటులో ఉంచామని తెలియపర్చాలని జాగ్రత్తలుపాటించాలని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ అధికారులు కూడా సిబ్బందితో చేరుకున్నారని ఓ వైపు వారి ప్రయత్నం వారు చేస్తున్నారని తెలిపారు.

## మండలంలో వరినాట్లు

సంతకవిటి, జూలై 29 ప్రభాతవార్త

సంతకవిటి మండలంలో సోమన్నపేట గరికపాడు, తాలాడ కృష్ణవలస ముద్ర శంకర్‌పేట గ్రామాల్లో మొన్న పడిన భారీ వర్షానికి వరినాట్లు వేస్తున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ వెనుకబడి ఉన్నందున పని చేయ దానికి కూలీలు దొరకడం లేదు. ఎవరి పని వారే చేసుకుంటున్నారు. ముమ్మరంగా వరినాట్లు సాగుతున్నాయి.

## దళిత పురస్కారం అవార్డుల ప్రధానం చేసిన ప్రముఖులు



రాజాం, జూలై 29 ప్రభాతవార్త

రాజాం పట్టణంలో గత మే నెలలో విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన దళిత విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులు శనివారం స్థానిక సిరి కళ్యాణ మండపంలో కొందరు ప్రముఖల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ ప్రధాన పురస్కారం అవార్డుల్లో ప్రథమ స్థానంలో నిలిచిన రేగిడి అక్షిత (584), ద్వితీయస్థానంలో తామరపల్లి ప్రవళిక (528), తృతీయస్థానంలో సింహాద్రి వర్ష (475), విదా ్యర్థులకు స్థానిక సిఐ కె.రవికుమార్, రూరల్ సీఐ ఉపేందర్, ఎస్సై లీలావతి, విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌కుమార్, పాతమిత్రుల అసోసియేషన్ సభ్యులు కొత్త సాయి, అచ్యుతరావు మాస్టర్, పింకి చైతన్యకుమార్, మరికొందరు ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ పురస్కార అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, మీరు జన్మించిన గ్రామానికి, మీకు చదువు, బుద్ధులు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని, మాకంటే ఉన్నతస్థితికి చేరుకోవాలని ఈ సమావేశంలో చెపా ్పరు. ప్రథమస్థానంలో నిలిచిన రేగిడి అక్షితకు అన్ని విధాల ఆదుకుంటామని పాతమిత్రుల అసోసియేషన్ సభ్యులు కొత్త సాయి తెలిపారు. విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకు రావడానికి కృషి చేసిన పట్నాన రాము మాస్టారుకు ప్రముఖులు చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత స్నేహితుల అసోసియేషన్ సభ్యులు, టౌన్ సిఐ రూరల్ సిఐ రవికుమార్, ఉపేంద్ర, ఎస్సై లీలావతి, ఎలక్ట్రికల్ ఏఈ అరుణ్‌కుమార్, నీలయ్య, ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ సభ్యులు సయరాజ్, అలికాన శ్రీను, పెయ్యల రామారావు, భాను మాస్టారు, పద్మావతి, అలికాన కరుణ, దళిత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వైసిపిటియుసి అభివృద్ధికి కృషి చేయాలి

### రాష్ట్ర చైర్మన్ గౌతమ్‌రెడ్డి



నెల్లిమర్ల, జూలై 29 ప్రభాతవార్త

వైసిపి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ,ఎపి ఫైబర్ నెట్‌చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి సూచించారు. శనివారం విశాఖపట్నం వచ్చిన ఆయనను వైసిపి కార్మిక విభాగం విజయనగరం జిల్లా నాయకులు ధవళ లక్ష్మణరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తోకొద్ది సేపు సమావేశమయ్యారు. జిల్లాలో వైసిపి టియుసి విస్తరణకు గౌతమ్‌రెడ్డి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధవళ లక్ష్మణరావుతో పాటు సంఘం ప్రతినిధులు పత్తిగిడి శ్రీను, రెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని ప్రసంగం తిలకించిన సెంచూరియన్ సిబ్బంది



నెల్లిమర్ల, జూలై 29 ప్రభాతవార్త

నూతన విద్యావిదానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రసంగాన్ని సెంచూరియన్ విశ్వ విద్యాలయ అధ్యాపక సిబ్బంది, విద్యార్దులు వర్చువల్ విధానంలో తిలకించారు. శనివారం న్యూడిల్లీలోని ప్రగతి మైదానంలోని బారత్ మండపంలో ప్రధాని ఆలిండియా ఎడ్యుకేషన్ కన్వెన్షన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యా విధానం ఏ విధంగా కొత్త పుంతలు తొక్కుతుందో వివరించారు. అదే సమయంలో ప్రాంతీయ భాషలు దేశాభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని కాంక్షించారు. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ సన్నీడియోల్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.విజయ్‌కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, పలువురు విద్యార్దులు పాల్గొన్నారు

## ఎస్.కోట ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న రొంగలి



శృంగవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త

ఎస్.కోటపై వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం మళ్ళీ పోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. రొంగలి జగన్నాథం ఎస్.కోట నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడే. రొంగలి జగన్నాథం స్వస్థలం ఎస్.కోట నియోజకవర్గం ఎస్.కోటమండల వీరనారాయనం గ్రామానికి చెందిన వాస్తువ్యులు. కొన్నేళ్ళ కిందట వ్యాపారం నిమిత్తం విశాఖలో రొంగలి స్థిరపడ్డారు. 2014లో జరిగిన ఎన్నికల్లో రొంగలి ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అప్పుడు రొంగలి ఓటమి చెందినా సుమారు 54 వేలుకు పైగా ఓట్లు సాధించారు. అయితే రొంగలి ఓటమి చెందిన ఎస్.కోట నియోజకవర్గం ప్రజలు ఆయనను బాగా అదరించారు. ఆ తరువాత పార్టీ అధిష్టానం రొంగలిను గుర్తించి విశాఖలోని దక్షిణ నియోజకవర్గం వైసీపి పార్టీ పరిశీలకులుగా నియమించారు. అదేవిధంగా రొంగలి కష్టాన్ని పార్టీ అదిష్టానం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా పదవిని కట్టబెట్టారు. అలాగే ప్రస్తుతం రొంగలి యలమంచిలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా పని చేస్తున్నారు. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో రొంగలి మళ్ళీ ఎస్.కోటనియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా వైఎస్సార్‌పార్టీ టిక్కెట్‌ను ఆశించినా ఫలితం దక్కలేదు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైసీపీపార్టీ తరపున కడుబండి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా టిక్కెట్ దక్కింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీపార్టీ ప్రభంజన సృష్టించింది. దీంతో ఎస్.కోట నియోజకవర్గం నుంచి కడుబండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇంతవరకు జరిగిన రొంగలి కదా సుఖాంతం. ఇక అసలు విషయానికొస్తే రానున్న ఎన్నికల్లో రొంగలి జగన్నాథం ఎస్.కోటపై మళ్ళీ పోకస్ పెట్టారని సమాచారం. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య వివాదమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కడుబండి నియోజకవర్గంలో ప్రజల నుంచి వ్యతిరేక పవనాలు వీస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య అంతర్గత విబేదాలు తారాస్థాయికి చేరడంతో వచ్చే ఎన్నికల్లో మళ్ళీ కడుబండికు టిక్కెట్ ఇస్తే మేము ఆయనకు మద్దతు తెలపలేమని పార్టీకి దూరంగా ఉంటామని కడుబండి ఓటమి తప్పదని ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులు బహిరంగంగా ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే కడుబండికు నియోజకవర్గంలో రోజురోజుకు ప్రజల నుంచి, అలాగే వైఎస్సార్ పార్టీ శ్రేణుల నుంచి భారీ ఎత్తున వ్యతిరేకత ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. మళ్ళీ ఈసారి నియోజకవర్గం నుంచి రొంగలి టిక్కెట్టు ఇస్తే గెలుపు తథ్యమని పార్టీ వర్గాల నుంచి ఊహగానాలు వినిపిస్తున్నాయి. రొంగలి మంచి స్వభావిగలవాడని, అతను నియోజకవర్గంలో పార్టీ నాయకులతో కలిసికట్టుగా సరదాగా ఉంటారు. ఆయన స్వభావానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో మిత్రులుగా మెలుగుతూ ముందుకు సాగుతాడు. ఇక పార్టీ అదిష్టానం కూడా రానున్న ఎన్నికల్లో కడుబండికు మళ్ళీ టిక్కెట్టు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రొంగలి జగన్నాథనం ఎస్.కోట నియోజకవర్గ ప్రజలకు ఎలాగా సుపరిచితులు కావడంతో రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రొంగలి మళ్ళీ టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇప్పటికే రొంగలి జగన్నాథం ఈ విషయాన్ని పలుమార్లు పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. మరి రానున్న ఎన్నికల్లో పార్టీ అదిష్టానం రొంగలి జగన్నాథంకు ఎస్.కోట నియోజకవర్గంలో టిక్కెట్‌ను ఖరారు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.


## రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి పాలన



కోటబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని టెక్కలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలం విశ్వనాథపురం గ్రామంలో చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. టీడీపీ హయాంలో పచ్చ చొక్కాలకే మేలు జరిగిందని సామాన్య ప్రజలకు ఏ లబ్ధి చేకూరలేదని ఆమె అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అందుకు ముఖ్యమంత్రికి అందరూ ఆదరించాలని ఆమె కోరారు. గ్రామంలోని తాగునీటి, విద్యుత్, మురికి కాలువల సమస్యలు గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. తాగునీటి విషయమై జెజెఎం ద్వారా మంజూరయ్యిందని టెండరు స్థాయిలో ఉన్నాయని ఆమె అన్నారు. అలాగే సర్పంచ్ ప్రతినిధి సింహాచలం గ్రామంలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే గడపగడపకు కార్యక్రమానికి గ్రామానికి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. డాక్టర్ వైఎస్సార్ సంచార పశుపోషకులకు మందులు పంపిణీ చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. అనంతరం వైసీపీ సీనియర్ నేత నేతింటి సింహాచలం ఆమెకు దుశ్శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మోహన్, హైందవి, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, చీపుర్లుపాడు ఎంపీటీసీ మరియు మండల విప్ బొడ్డు అప్పన్న, హనుమంతు దాలయ్య, సర్పంచ్ పంకు ప్రభావతి, ఎంపీటీసీ దుంగ శ్రీదేవి, మండల యూత్ ప్రతినిధి తర్ర కామినాయుడు, బొడ్డు రమణ, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఉపతహశీల్దార్ ఆర్.మధు, ఇన్‌చార్జ్ ఇఓపిఆర్‌డి చైతన్య, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.3వేలు వితరణ



కోటబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కోరాడ కృష్ణారావు కుమార్తె చిరంజీవి మాన్విత జన్మదినం సందర్భంగా ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రి నిమిత్తం మూడు వేల రూపాయలు శనివారం వితరణ చేశారు. క్యాంటీన్ నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞుతలు తెలిపారు.

## జీడికి గిట్టుబాటు ధరకై లక్ష సంతకాల సేకరణ

పలాస, జూలై 29 ప్రభాతవార్త

జీడికి గిట్టుబాటు ధర కల్పించాలని ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ ఆగస్టు ఐదు నుంచి ఆగస్టు 20 వరకు లక్ష సంతకాలు సేకరించి ముఖ్యమంత్రికి సమర్పించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.మోహనరావులు తెలిపారు. ఈ సంతకాల సేకరణ ఉద్యమంలో పెద్దఎత్తున జీడి రైతాంగం పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గిట్టుబాటు ధర 16వేలు ఇవ్వాలని కోరుతూ 24 గంటలు జీడి సత్యాగ్రంగాన్ని జీడి ఉద్యమ నాయకులు కొండప్ప సురేఖ, రైతు సంఘం సీనియర్ నాయకులు బమ్మిడి శ్రీరాములు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. రాత్రంతా వర్షంలోనే తడుచుకుంటూ ఈ దీక్షలను కొనసాగించారు. జీడి ఉద్యమానికి సంఘీభావంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జీడి రైతుల సమస ్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు. జీడి రైతు పోరాటండిల్లీ రైతు పోరాటం తరహాలో విశాల పోరాటంగా రూపు దిద్దుకుంటుందని వారు అన్నారు. అన్ని గ్రామాల్లో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల సంకతాల సేకరణ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జీడికి 16వేలు బస్తా కొనుగోలు చేయాలని కోనుగోలు చేయాలని, కేరళ తరహాలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశీయ జీడిపిక్కలు కొనుగోలు చేసిన తర్వాతనే విదేశీ పిక్కలు తేవాలని, జీడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీడి దీక్షలకు మద్ధతుగా 120 మంది వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలియజేస్తూ ప్రసంగించారు. 24 గంటల జీడి రైతుల దీక్షలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, కె.బాలాజీ, పొందూరు చంద్రరావు, కర్రి సింహాచలం, పోతనపల్లి కుసుమ, కొర్ల హేమారావు చౌదరి, సవర కుమార్, జోగి గున్నయ్య, కోనేరు గురయ్య, అంబటి రామకృష్ణ, కీలు తవిటయ్య తదితరులు కూర్చున్నారు.

### సంఘీభావం

ఈ దీక్షలకు కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు భవిరి కృష్ణమూర్తి, సీఐటియు నాయకులు నంబూరు షన్ముఖరావు, డాక్టర్ తెప్పల ఆనంద్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు పేరాడ పరమేశ్వరరావు, స్పందన నాయకులు వడ్డి గోపాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్ చందు, వివిధ సంఘాల నాయకులు దాసరి తాతారావు, మీల జోగారావులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. వీరికి మద్ధతుగా ప్రజాప్రతినిదులు కె.హేమసుదన్, కుత్తుం వినోద్‌కుమార్, సాంబమూర్తి, ఉద్యమ గీతాలు ఆలపించగా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యన్.గణపతి, టి.భాస్కరరావు, ఆర్.దిలీప్‌కుమార్, బి.గోపి, ఉమాశంకర్, లండ రాజేశ్వరి, పి.తిరుపతమ్మ, నేతాడ పార్వతి, గుంటు జ్యోతి, జోగి శ్రీదేవి, లండ విజయ తదితరులు పాల్గొన్నారు.

30-7 Pg 9cheli :Layout 1 1/1/02 5:58 AM Page 1



# టమాటోకు బదులు ఇవి ..



కూరల్లో రుచి, గ్రేవీ కోసం టమాటో వాడడం మనకు అలవాటే! అయితే గత కొన్ని రోజులుగా దీని ధర ఆకాశాన్నంటుతుండడంతో చాలామందికి అందుబాటులో లేకుండా పోయింది. ఈ క్రమంలోనే దీనికి ప్రత్యామ్నాయాల్ని వెతుక్కునే పనిలో పడ్డారు చాలామంది. మీరూ అంతేనా? అయితే ఇవి ప్రయత్నించండి..!



- కొన్ని వంటకాల్లో పులుపుదనం కోసం టొమాటోన్ని వాడుతుంటారు. ఇలాంటప్పుడు కొద్దిగా చింతపండు లేదంటే దాని గుజ్జు వేసినా.. ఆ వంటకానికి పులుపుదనం రావడంతోపాటు రుచి తగ్గకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే కూర చిక్కదనం కూడా పెరుగుతుంది.



- కూర చిక్కదనం కోసం టమాటోకు ప్రత్యామ్నాయంగా ఉల్లిపాయల్ని కూడా ఉపయోగించచ్చు. ఈ క్రమంలో ఉల్లిపాయల్ని దోరగా వేయించి పేస్ట్‌లా మిక్సీ పట్టుకొని కూరల్లో వాడుకోవచ్చు. అయితే అది కూడా తక్కువగా వాడతేనే కూర ఘాటుగా ఉండకుండా, దాని రుచి మారిపోకుండా జాగ్రత్త పడచ్చు.
- ఉసిరి పొడి, ఆమ్‌చూర్ పౌడర్.. వంటివి కూడా కూరలకు రుచిని అందించడంతో పాటు.. పులుపుదనాన్నిస్తాయి. కాబట్టి కర్రీ వండేటప్పుడు వీటిలో ఏదో ఒక పొడిని చిటికెడు వేస్తే.. తింటున్నప్పుడు టొమాటో వాడలేదన్న ఫీలింగే రాదు.



- పచ్చి మామిడి కాయల్ని కూడా టొమాటోకు బదులుగా కూరల్లో వాడురోవచ్చు. అయితే అవి వేసవిలోనే లభిస్తాయి. అందుకే సంవత్సరం పొడవునా వాటి రుచిని ఆస్వాదించడానికి చాలామంది పచ్చిమామిడితో ఒరుగులు, చిప్స్, ఫ్లేక్స్,..వంటివి తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు. వీటినీ కూరల్లో వేసుకొని టొమాటో రుచిని భర్తీ చేయచ్చు.
- కూరల్లో గ్రేవీ కోసం చాలామంది టొమాటోల్ని వాడుతుంటారు. అయితే ప్రస్తుతం దీనికి బదులు గుమ్మడి కాయ ప్యూరీ కూడా ఉపయోగించచ్చు. టొమాటోలాగే కాస్త తియ్యగా ఉండే ఇది కూరల రుచిని పెంచుతుందనడంలో సందేహమే లేదు. దీంతో పాటు ఉసిరి కాయ గుజ్జును కూడా వేసుకోవచ్చు.
- కాస్త ముందు చూపున్న వారు టొమాటోలు తక్కువ ధరకు దొరికినప్పుడే కిలోల కొద్దీ కొనుగోలు చేసి ఒరుగులు, పొడి రూపంలో తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు. అలాగే ఉడికించిన టొమాటో గుజ్జులో సరిపడా ఉప్పు వేసి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచకుండంటారు. టొమాటో ధర పెరిగినప్పుడు, అవి అందుబాటులో లేనప్పుడు కూరల్లో వీటిని ఉపయోగిస్తుంటారు. టొమాటోలు మళ్లీ విరివిగా దొరికేటప్పుడు ఈ చిట్కా పాటించచ్చు.



- అలాగే కొన్ని రకాల స్నాక్స్, సలాడ్స్‌లో

# అత్తగారి నైపుణ్యాల్ని నలుగురికీ పంచడమే ..

అత్తాకోడళ్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందంటారు.. ఒకే ఇంట్లో ఉంటే నిత్యం గొడవలతోనే సరిపోతుందనుకుంటారు.కానీ ఇందుకు భిన్నంగా అత్తగారి వారసత్వాన్ని, విలువల్ని చాటుతూ వారిపై తమకున్న ప్రేమాభిమానాల్ని చాటుకుంటారు కోడళ్లు. చెన్నైకి చెందిన సోనమ్ సురానా ఇలాంటి కోడలే! మెట్టినింట్లో అడుగుపెట్టిన కొన్నేళ్లకే అత్తగారు మరణించడంతో కుంగిపోయిన ఆమె.. తన జ్ఞాపకార్థం నలుగురికీ ఉపయోగపడే పనేదైనా చేయాలనుకుంది. ఈ క్రమంలోనే తన అత్తగారి పాకశాస్త్ర నైపుణ్యాల్ని తన ఆలోచనలతోముడిపెట్టి ఓ వ్యాపారం ప్రారంభించింది సోనమ్.. ప్రస్తుతం నెల తిరిగే సరికి లక్షలు సంపాదిస్తోంది. వ్యాపారంలో రాణించడం అటుంచితే.. తన అత్తగారు భౌతికంగా దూరమైనా.. ఆమె నైపుణ్యాల్ని నలుగురికీ పంచడమే ఎక్కువ సంతృప్తినిస్తుందంటోందామె. మరి, అత్తగారి రెసిపీతో ప్రారంభమైన ఈ కోడలి వ్యాపార ప్రయాణం ఎలా సాగుతోందో తెలుసుకుందాం..



చెన్నైకి చెందిన సోనమ్ బిబిఎ పూర్తి చేసింది. ఆపై అదే నగరానికి చెందిన అజయ్‌ని పెళ్లి చేసుకుంది. సోనమ్ అత్తగారు ప్రేమ్‌లతాదేవి ఆమెను కన్న కూతురి కంటే ఎక్కువగా చూసుకునేది. స్వయంగా పాకశాస్త్రంలో నిపుణురాలైన ప్రేమ్‌లత.. తన నైపుణ్యాలతో రోజూ ఇంటిల్లిపాదికీ రుచికరమైన వంటకాలు వండి వార్చేది. అయితే 2017లో ఓ రోజు ప్రేమ్‌లత ఉన్నట్లుండి హఠాన్మరణం చెందింది. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఇక తననెంతో ప్రేమగా చూసుకునే అత్తగారు సడన్‌గా దూరమయ్యేసరికి తట్టుకోలేపోయింది సోనమ్ కుంగుబాటుకు లోనైంది.

**డైరీ ఇచ్చిన ఆలోచన ...** అయితే నెలలు గడిచే కొద్దీ నెమ్మదిగా ఆ బాధ నుంచి బయటపడుతూ వచ్చిన సోనమ్.. సరిగ్గా ఏడాది తర్వాత తన అత్తగారి గదిని శుభ్రం చేద్దామని వెళ్లింది. అక్కడే సోనమ్‌కి ప్రేమ్‌లత డైరీ దొరికింది. అందులో ఆమె చేసిన వంటకాలకు సంబంధించిన రెసిపీలన్నీ వివరంగా రాసున్నాయి. అది చూసి మరోసారి తన అత్తగారి జ్ఞాపకాల్ని గుర్తుకు తెచ్చుకుందామె. అయితే ఇలా బాధపడుతూ కూర్చోవడం కంటే.. ఆమె జ్ఞాపకార్థం నలుగురికీ ఉపయోగపడేలా ఏదైనా మంచి పని చేయాలనుకుంది. ఇదే విషయంపై తన భర్తతో కలిసి చర్చిస్తుండగా.. ఫుడ్ బిజినెస్ ఆలోచన వచ్చిందంటోంది సోనమ్. 'అత్తయ్య నన్ను ఎంతో ప్రేమగా చూసుకునే వారు. తమ భౌతికంగా దూరమైనా. మా ఆలోచనల్లో నిత్యం మాతోనే ఉన్నారనిపిస్తుంటుంది. ఇలా ఆమె అందించిన ప్రోత్సాహమే నన్ను వ్యాపారవేత్తను చేసింది. నిజానికి నాకు వంట చేయడమంటే అంత ఆసక్తి ఉండేదికాదు. కానీ పెళ్లైన కొత్తలో అత్తయ్యకు సహకరిస్తూ ఆమె స్టైల్లో కొన్ని వంటకాలు నేర్చుకున్నా. ఆమె దూరమయ్యాక అవి ఇలా ఉపయోగపడ్డాయి. అంటూ చెప్పుకొచ్చింది సోనమ్.

**పొడులు, మసాలాలు...** ఇలా అత్తగారి స్ఫూర్తితో, భర్త ప్రోత్సాహంతో 2019 'ప్రేమ్ ఈటసీ' పేరుతో ఫుడ్ వ్యాపారం ప్రారంభించింది సోనమ్. అయితే అంతకంటే ముందు కొన్ని రెసిపీలు ప్రయత్నించి కుటుంబ సభ్యులు, బంధువుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాకే.. పెద్ద ఎత్తున పదార్థాల తయారీ మొదలుపెట్టానంటోంది కోడలు పిల్ల.

**అత్తగారి వంటకాల్లో భాగంగా..** ఒక రెసిపీని ముందుగా ఇంట్లో ప్రయత్నించా. అది మా పిల్లలు, కుటుంబ సభ్యులకు బాగా నచ్చింది. ఆపై మరిన్ని రెసిపీలు తయారుచేసి మా బంధువులకు పంపించా. అది నచ్చి వాళ్లు మళ్లీ మళ్లీ కావాలనేవారు. ఇలా ఏడాది పాటు ప్రయత్నించాక.. ఈ రెసిపీలకు క్రమంగా డిమాండ్ పెరగడం గమనించిన మేము.. 2019లో వ్యాపారానికి తెర తీశాం. ఈ నాలుగేళ్ల వ్యవధిలో కొన్ని కొన్ని రెసిపీల చొప్పున తయారుచేస్తూ మార్కెట్లోకి తీసుకొస్తున్నాం. పలు ఎగ్జిబిషన్లు, స్టాల్స్‌లో మా రెసిపీల్ని ఉంచుతూ.. మరింత మందికి చేరువయ్యాం. ప్రస్తుతం మా వద్ద వివిధ రకాల పొడులు, 21 రకాల పచ్చళ్లు, మసాలాలు, షర్బత్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఎక్కువమంది ఇష్టపడేది పచ్చళ్లు, పొడులే! ఏ పదార్థమైనా గాజు సీసాల్లోనే ప్యాక్ చేసి విక్రయిస్తున్నాం. అంటూ తన వ్యాపారం గురించి పంచుకుంది సోనమ్.

**క్రెడిటంతా అత్తగారిదే !** ప్రస్తుతం తమ వెబ్‌సైట్, సోషల్ మీడియా పేజీలతో పాటు.. పలు ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, ఆఫ్‌లైన్ స్టోర్లలో తమ ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న సోనమ్. తాము తయారుచేసే ప్రతి ఉత్పత్తి విషయంలో కచ్చితమైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. మా ఉత్పత్తులన్నీ సహజసిద్ధమైన పద్ధతుల్లోనే తయారుచేస్తున్నాం. ఈ క్రమంలో ప్రిజర్వేటివ్స్, ఇతర రసాయనాలేవీ ఉపయోగించట్లేదు. ఇక వీటిని ఎక్కువ కాలం ఎలా నిల్వ చేయచ్చో కూడా మా అత్తగారు తన డైరీలో రాసుకున్నారు. ప్రస్తుతం ఆ చిట్కాల్నే మా ఉత్పత్తుల తయారీలో వాడుతున్నాం. ఒకప్పుడు వంటే రాదనే నేను ఇప్పుడు ఓ ఫుడ్ బిజినెస్ నడుపుతున్నానంటే చాలామంది నన్ను ప్రశంసిస్తున్నారు. కానీ ఆ క్రెడిటంతా మా అత్తయ్యకే దక్కుతుంది. తన వారసత్వాన్ని, విలువల్ని ఇలా నాకు అప్పగించి వెళ్లిన తనకు నేనెప్పటికీ రుణపడి ఉంటా. తను మాకు భౌతికంగానూ దూరమైనా.. తన రెసిపీలు, మా బిజినెస్ రూపంలో తనెప్పుడూ మా పక్కనే ఉంటుంది. అందుకే వ్యాపారంలో రాణిస్తున్నానన్న సంతోషం కంటే అత్తగారు ఇలా మాకు తోడున్నారన్న ఆనందమే నన్ను మరింత ఉత్సాహంతో ముందుకు నడిపిస్తోంది. అంటోంది సోనమ్. ❑

# వర్షాకాలంలో మాయిశ్చరైజర్

చినుకులు వాతావరణంలోని మార్పులు చర్మాన్ని బాగా ప్రభావితం చేస్తాయి. దీన్నుంచి బయటపడటానికి తగిన మాయిశ్చరైజర్‌ను ఎంచుకోవాలంటున్నారు నిపుణులు.



చర్మం తీరును ముందుగా గుర్తిస్తేనే మాయిశ్చరైజర్ ఎంపిక తేలికవుతుంది. పొడి చర్మ తత్వం ఉన్నవారు క్రీమ్ మాయిశ్చరైజర్, జిడ్డు చర్మానికి తేలికైన క్రీం లేదా లోషన్ తీసుకోవడం మంచిది ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరిగి, చర్మంలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో పొడారడం, పగుల్లు రావడం మొదలువుతాయి. తేలికైన లేదా జిడ్డుగా అనిపించని మాయిశ్చరైజర్ ఈ సమస్యకు పరిష్కారాన్నిస్తుంది. ఆయిల్ ఫ్రీ, నాన్ కమెడోజెనిక్ ఉత్పత్తులైతే చర్మరంధ్రాలను పూర్తిగా మూసుకుపోకుండా, పొడారనివ్వకుండా ఉంచుతాయి.

**తేమగా...** ముఖాన్ని మాయిశ్చరైజర్‌తో హైడ్రేట్ చేయగలగాలి. హైలురోనిక్ యాసిడ్, గ్లిసరిన్ లేదా కలబందతో తయారయ్యే ఉత్పత్తులైతే చర్మంలో ఇంకి తేమగా ఉండేలా చూస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి, సి,ఇ విటమిన్లతో తయారయ్యే ఉత్పత్తులు చర్మాన్ని సంరక్షిస్తాయి. ఫ్రీరాడికల్స్ కారణంగా చర్మం ఆక్సీకరణ ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. దీనికి దూరంగా ఉండాలంటే విటమిన్‌లు ఉన్న మాయిశ్చరైజర్లు తప్పనిసరి. ఈ వర్షాకాలంలోనూ యూవి కిరణాల ప్రభావం చర్మంపై పడుతుంది. అందుకే ఎస్పీఎఫ్ రక్షణ ఉండే మాయిశ్చరైజర్లు ఈ సీజన్‌లో మంచిది.

**అలర్జీలకు దూరంగా...** సెరామైడ్స్, నియాసినమైడ్ లేదా ఫాటీ యాసిడ్స్ ఉండే మాయిశ్చరైజర్ చర్మానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. మృదుత్వాన్ని కోల్పోనివ్వదు. పొడిబారకుండా సంరక్షిస్తూ దురద, అలర్జీ వంటి సమస్యలకు దూరంగా ఉంచుతుంది. ఇక జిడ్డుగా లేదా మొటిమలు తరచూ వచ్చే చర్మానికి జెల్ ఆధారిత మాయిశ్చరైజర్ సరైన ఎంపిక. అదనపు నూనె చేరనివ్వదు. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. వాతావరణమంతా తేమగా ఉన్నప్పుడు చర్మాన్ని తాజాగా మెరిసేలా చేస్తుంది. వర్షంలో తడిసినప్పుడు చినుకులు చర్మాన్ని మరింత సెన్సిటివ్‌గా మారుస్తాయి. ఇటువంటప్పుడు సువాసనలు, రసాయనాలు, రంగులు కలిపిన మాయిశ్చరైజర్లను ఎంచుకోకూడదు. అప్పుడే అలర్జీ దురదకు దూదరంగా ఉండొచ్చు. ❑

# దేవుడి వాక్యం మనల్ని బతికిస్తుంది



'నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను' (కీర్తన 119:11), 'నీ వాక్యము నన్ను బ్రదికించియున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119:50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105). ఒక్కమాటలో చెప్పాలంటే దేవుడి వాక్యం మనల్ని బ్రతికిస్తుంది. దేవుడు మనతో చాలాసందర్భాల్లో తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. సమస్యల సుడిగుండంలో పడి కొట్టుమిట్టాడుతున్నప్పుడు దేవుడు తన వాక్యం ద్వారా ఆ సమస్యల నుండి బయటికి తీసుకొస్తాడు. తక్షణసాయం మనకు తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. తన వాక్యం ద్వారా వాగ్దానంతో కూడిన హామీ ఇస్తాడు. మనల్ని వాక్యం ద్వారానే ఓదారుస్తాడు. వాక్యం ద్వారానే స్వస్థపరుస్తాడు. మన పాపాలను ఒప్పుకుంటే, ఆయన తన వాక్యం ద్వారానే మన పాపాల నుండి విడుదల చేస్తాడు. మరోమాటలో చెప్పాలంటే దేవుడి వాక్యం మనల్ని నడిపిస్తుంది, జీవింపచేస్తుంది, మరణం వరకు మనల్ని అంటిపెట్టుకునేది దేవుడి వాక్యమే. ఇంత అమూల్యమైన వాక్యాన్ని మనం క్రమం తప్పకుండా చదవాలి. దేవుడి వాక్యాన్ని ధ్యానించాలి. సాధ్యమైతే ముఖ్యమైన వాక్యాలను నేర్చుకోవాలి. వాటిని మన హృదయంలో భద్రపరచుకోవాలి. దేవుడు మనకు ఇచ్చిన వాగ్దానాలను ప్రార్థన ద్వారా ఆయనకు జ్ఞాపకం చేస్తూ ఉండాలి. అలాగని దేవుడు మర్చిపోయేవాడు కాదు. ఆ వాక్యం పట్ల, దేవుడిపట్ల మనకున్న విశ్వాసాన్ని వ్యక్తం చేసేందుకు వాగ్దానాలను గుర్తు చేస్తూ ప్రభు సన్నిధిలో వేడుకుంటున్నాం. కాబట్టి దేవుడి వాక్యాన్ని మనం ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదు. దాన్ని శ్రద్ధగా చదవాలి. ఆ వాక్యం తేనెకంటే మధురమైనది. దాని రుచి చూస్తే ఇక బైబిల్‌ను చదవకుండా వుండలేం. మనం ఏవిధంగా జీవించాలి, ఎలా ఉండకూడదో ప్రతిదీ ఆయన వాక్యం మనల్ని సరిచేస్తూనే ఉంటుంది. కాబట్టి సాధ్యమైనంత వరకు దేవుడి వాక్యాన్ని ఎక్కువగా చదివేందుకు ప్రయత్నిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# చికెన్ చిరుతిళ్లు

ఆదివారం మెనూలో చికెన్ తప్పనిసరి.. ఈ సారి కూరకు బదులు.. చికెన్‌తో ఈ చిరుతిళ్లు చేసి చూడండి. మీ పిల్లల ముఖాలు వెలిగిపోకపోతే అడగండి..

## నగ్గెట్స్



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, వెల్లుల్లి పేస్ట్-చెంచా, మిరియాల పొడి-అరచెంచా, మైదా-కప్పు, కారం- చెంచాన్నర, బ్రెడ్‌క్రంబ్స్ కప్పున్నర, పెరుగు-అరకప్పు, అల్లంపేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, గుడ్లు-రెండు, మిక్స్‌హెర్బ్ పౌడర్-చెంచా, నూనె-వేయించడానికి తగినంత, గార్లిక్ పౌడర్- అరచెంచా.

**తయారీ :** ఒక గిన్నెలో పెరుగుతీసుకుని అందులో ఉప్పు మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, చెంచా కారం వేసి బాగా కలిపి, శుభ్రం చేసిన చికెన్‌ని వేసి ఫ్రిజ్‌లో గంటన్నరపాటు ఉంచాలి. ఈలోపు మూడు వేర్వేరు పాత్రలు తీసుకుని ఒకదానిలో గిలక్కొటిన గుడ్లసొన తీసుకోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ పౌడర్, అరచెంచా కారం, మిక్స్‌హెర్బ్ పౌడర్ వేసి కొద్దిగా నీళ్లతో కలిపిపెట్టుకోవాలి. మరొక గిన్నెలో బ్రెడ్ క్రంబ్స్ పొడి వేసుకోవాలి. చికెన్ ముక్కలని ముందుగా గిలక్కొట్టిన గుడ్డు సొనలో ముంచి తర్వాత మైదాలో ఆ తర్వాత బ్రెడ్‌పొడి దొర్లించాలి. వీటిని నూనెలో వేయించుకోవాలి. కరకరలాడే చికెన్ నగ్గెట్స్‌ని పిల్లలు ఇష్టంగా తింటారు.


## స్ప్రింగ్‌రోల్స్



**కావాల్సినవి :** చిన్నముక్కలుగా తరిగిన చికెన్-అరకప్పు, స్ప్రింగ్‌రోల్ ర్యాపర్లు-ఆరు, నూనె-తగినంత, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన క్యాబేజీ- పావుకప్పు, క్యారెట్ తురుము-పావుకప్పు, సోయాసాస్-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, మిరియాపొడి-చెంచా, ఉల్లికాడలు-రెండు, వెనిగర్ చెంచా, చిల్లీఫ్లేక్స్-చెంచా, రోల్స్‌ని అతికించడానికి కొద్ది కార్న్‌ఫ్లోర్ నీళ్లు కలిపినది.

**తయారీ :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో కొద్ది నూనెపోసి.. క్యారెట్, క్యాబేజీ తరుగు వేసి వేయించుకోవాలి. తర్వాత చికెన్ ముక్కలు, సోయా సాస్, ఉప్పు, మిరియాలపొడి, చిల్లీఫ్లేక్స్ కూడా వేసి బాగా వేయించుకోవాలి. చివరిగా ఉల్లిపొరక కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్ప్రింగ్‌రోల్ షీట్లు తీసుకుని వాటిల్లో వేయించిన మిక్చర్‌ని ఉంచి రోల్ మాదిరిగా చుట్టి కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌తో అన్ని వైపులా గట్టిగా అతికించు కోవాలి. ఇప్పుడు వాటిని నూనెలో వేయించుకుంటే స్ప్రింగ్‌రోల్స్ సిద్ధం.

## చికెన్ పకోడి



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-అరకిలో, అల్లం తరుగు-చెంచా, పచ్చిమిర్చి-రెండు, జీలకర్రపొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, కొత్తిమీర తరుగు-చెంచా, కారం-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పు- తగినంత, శనగపిండి-100గ్రా, మొక్కజొన్నపిండి-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పుతగినంత, శనగపిండి-100 గ్రా, మొక్కజొన్నపిండి-చెంచా, మంట సోడా-పావుచెంచా, నీళ్లు-సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో తగిన పరిమాణంలో తరిగిన చికెన్ ముక్కలు, అల్లం తరుగు, పచ్చిమర్చి, ముక్కలు, ఉప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి బాగా కలిపి అరగంట ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత దీనిపై తగినంత ఉప్పు, శనగపిండి, మొక జొన్నపిండి, వంటసోడా వేసి తగినన్ని నీళ్ల వేసికలుపుకోవాలి. ఒక కడాయిలో తగినంత నూనె తీసుకుని పకోడీలా మాదిరిగా వేయించుకోవడమే.

## చికెన్ కబాబ్స్



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, పెరుగు-మూడు చెంచాలు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచాన్నర, అల్లంవెల్లుల్లి పేస్ట్- ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కారం-చెంచా, ఉల్లిపాయ ఒకటి, క్యాప్సికం ఒకటి.

**తయారీ :** ఉల్లిపాయ, క్యాప్సికమ్‌ని పెద్ద ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. వీటితోపాటు ఒక పాత్రలో పైన చెప్పిన అన్నింటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం నాలుగు గంటలపాటైన ఉంచాలి. తర్వాత కబాబ్స్ స్క్యూయర్స్(మార్కెట్లో దొరుకుతాయి)కి చికెన్, ఉల్లిపాయముక్కలు, క్యాప్సికం ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి గుచ్చి గ్రిల్‌పై అన్నివైపులా కాల్చుకోవాలి. ఇష్టమున్నవారు పైన బటర్ రాసుకుంటే బాగుంటుంది. సన్నసెగమీద పావుగంటపాటు కాలిస్తే ముక్క ఉడికి రుచిగా ఉంటుంది.

## మోమో..



**కావాల్సినవి :** మైదా-400 గ్రా, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, అల్లం చిన్నముక్క, నీళ్లు-తగినన్ని, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉడికించిన బోన్‌లెస్ చికెన్-300గ్రా, పచ్చిమిర్చి-ఆరు, ఉప్పు తగినంత, సోయాసాస్-రెండు చెంచాలు, మిరియాలపొడి -అర చెంచా, కారం - చెంచా.

**తయారీ :** బోన్‌లెస్ చికెన్‌ని కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసుకుని ఉడికించి చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అలాగే మైదాలో నూనె, ఉప్పు వేసుకుని చపాతీపిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని మోమోల సైజ్‌ని బట్టి చిన్నచిన్న చపాతీల్లా చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో ఉడికించిన చికెన్ తీసుకుని దీనిలో ఉల్లిపాయముక్కలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు, సోయాసాస్, మిగిలిన మిరియాలపొడి, అల్లంవెల్లుల్లిపేస్ట్ కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని.. చపాతీల్లా ఒత్తుకున్న వాటిల్లో కొద్దిగా ఉంచి అంచులని మూసేయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో పెట్టి 20 నిమిషాలు ఉడికిస్తే వేడివేడి మోమోలు సిద్ధమవుతాయి.❑

## చెలి చిట్కా

పకోడీలు మెత్తగా వస్తున్నాయా? సెనగ పిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకరలాడతాయి.

# గుండెపోటు నివారణకు తేనె

తేనెతో గుండెపోటు నివారణ సాధ్యమా రకరకాల తీపిపదార్థాల్లో తీపిని అందించే పదార్థాలను గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ అని పలుస్తారన్న విషయం మనకు తెలిసిందే. అలాగే తేనెలో తీపిని ఇచ్చే పదార్థాన్ని 'ట్రెహాలోజ్' అంటారు. కొన్ని ఎలుకల శరీరాల్లోకి ట్రెహాలోజ్‌ను ఇంజెక్ట్ చేస్తూ నిర్వించిన పరిశోధనలు గుండెపోటు నివారణను సుసాధ్యం చేస్తాయే మోననే అభిప్రాయాన్ని కలగజేస్తున్నాయట. తేనెలోని టెహ్రాలోజ్ ఇంజెక్ట్ చేసిన ఎలుకల్లోని రక్తనాళాల్లో 'ప్లాక్' చేరలేదట. పైగా గతంలో చేరిన ప్లాక్‌లో దాదాపు 30 శాతం వరకు తగ్గుదల కనిపించింది. అయితే ఈ ట్రెహాలోజ్‌ను నేరుగా నోటిద్వారా పంపిన ఎలుకల్లోనూ లేదా ఇతర రకాల చక్కెరలను ఇంజెక్ట్ చేసిన మూషికాలలో ఈ విధమైన తగ్గుదల కనిపించలేదు. గుండెపోటు ముప్పును నివారించగల ట్రెహాలోజ్ సహాయంతో రక్తనాజలాల్లోని పాచిని తొలగించి, తద్వారా గుండెపోటు ముప్పును నివారించే అవకాశాలపై శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఇలా చక్కెరకు బదులు తేనె, వాడటం ద్వారా గుండెపోటు ముప్పును నివారించవచ్చా అనే అంశంప వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహిస్తున్నారు.❑

## చంద్రశేఖర స్వామి దేవాలయానికి నిరుపేద సహకారం

కవిటి, జూలై29ప్రభాతవార్త



కవిటిలో వెలిసియున్న శ్రీచంద్రశేఖర దేవాలయ పునఃనిర్మాణానికి గాను కవిటి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ పొల్లాయి యర్రమ్మ రూ.5వేలఆర్థిక సహకారం అందించిన సంఘటన చోటుచేసుకుంది. ఈమేరకు శనివారం కవిటిమండల కేంద్రానికి చెందిన నిరుపేద పొల్లాయి యర్రమ్మ స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు కృషితో నిర్మిస్తున్న శ్రీచంద్రశేఖర దేవాలయానికిగాను పలువురు పెద్దల సమక్షంలో 5వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించింది.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్‌లు ఆరంగి మధు,పాండవ చంద్రశేఖర్, పొల్లాయి ఉమామహేశ్వరరావు, పిన్నింటి జైరామ్‌లతోపాటు పలువురు గ్రామపెద్దలు,దేవాలయ పూజారులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావంతోనే గుర్తింపు

కవిటి, జూలై29ప్రభాతవార్త



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రతి ఉద్యోగికి ప్రజలు ఎల్లవేలలా గుర్తింపు నిస్తారని ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్‌కుమార్ పట్నాయక్ అన్నారు. ఈమేరకు శనివారం బదిలీపై వెల్లనున్న వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్‌కు అలానే లైన్‌మేన్ కోళ్ళ త్రినాథ్‌కు ఘనంగా సన్మానించే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భమున పలువురు పెద్దలు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించే వారికి ఎల్లవేలలా గుర్తింపు ఉంటుందని అన్నారు. మండలదేశం పార్టీ అధ్యక్షులు మణిచంద్రప్రకాష్, మృత్యుంజయ పట్నాయక్, బాలయ్య, కేశవ, వెంకట్‌రావు, తులసయ్య, పాపారావు, రంగారావు, నేతాజీ, నీలాద్రి, ధర్మ, సాయి, దుక్క నారాయణ, బాలకృష్ణ, మాధవరావు, ప్రసాద్‌లతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బావపై బావమరిది హత్యాయత్నం

పలాస, జూలై 29 ప్రభాతవార్త



పట్టపగలు నడిరోడ్డుపై సొంత బావపైన సొంత బావమరిది హత్యాయత్నానికి పాల్పడిన ఘటన పలాసలో చోటు చేసుకుంది. సందిగాం మండలం లోని గోపాలపురం గ్రామానికి చెందిన సానుపల్లి ఢిల్లేశ్వరరావు అనే వ్యక్తి పలాసలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువును పరామర్శించేందుకు గాను వచ్చిన క్రమంలో తన సొంత బావమరిది పోలాకి శేషుకుమార్ తనతో తెచ్చుకున్న కత్తితో దాడికి పాల్పడినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఎడమ చేతి భుజంపైన కత్తితో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావం అయ్యింది. హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు చికిత్స అందించారు. ఇరు కుటుంబాల మధ్య గల కుటుంబ కలహాలే కారణమని బాధితుడు చెబుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ పోలీసులు నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## కొత్తబిడిమిలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

మందస, జూలై 29 ప్రభాతవార్త



మందస మండలం రాంపురం పంచాయతీ కొత్తబిడిమి గ్రామంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్ పొట్టి ధర్మారావు ఆధ్వర్యంలో సుమారు 3లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. మంత్రి డాక్టర్ అప్పలరాజు చెప్పిన గడపగడపకు మన ప్రభుత్వం నిధులు నుంచి ఇప్పటికే 17లక్షల రూపాయల నిధులు ఖర్చు చేయడంతో గర్వంగా ఉందని సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఉపసర్పంచ్ హరికృష్ణ, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు తిమ్మల కృష్ణారావు, సీనియర్ నాయకులు చిత్ర గున్నయ్య, విశ్వనాథం, మహిళలు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్‌పై కేసు నమోదు

గార, జూలై 29 ప్రభాతవార్త



అంపోలు పంచాయతీ పాడిలాపు మాధవరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుంకరపాలెంకు చెందిన సావాడ శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు గార ఎస్సై ఎస్.కామేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాడిలాపు మాధవరావుకు బలివాడ వెంకటరమణకు దమ్ము, నాగలిసెట్టు అద్దెకిచ్చాడు. అతడు పాత అద్దెతో పాటు వస్తువులు కూడా తిరిగి ఇచ్చినాడు. అయితే ఆ వస్తువులు ఇవ్వలేదని సావాడ శ్రీనుతో కలిసి ఆయనపై దౌర్జన్యం చేశారు. గతంలో ఈ సావాడ శ్రీను వేరే వాళ్ల బుల్లెట్‌ను కూడా తెచ్చినందున ఆ బుల్లెట్‌ను సీజ్ చేశామని తెలిపారు. ఇటువంటి వ్యక్తులు వల్ల సమాజానికి ప్రమాదకరమని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకున్న ఎస్సైను ప్రజలు అభినందించారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీపీ

గార, జూలై 29 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంపోలు, సతివాడ, తోణంగి పంచాయతీల్లో వరి ఎదలు పూర్తిగా నీట మునిగాయి. వీటిని గార ఎంపీపీ గొండు రఘురాం సందర్శించారు. జరిగిన నష్టాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. ఆయనతో సతివాడ ఎంపీటీసీ పొదిలాపు శ్రీరాములు, సర్పంచ్ యాళ్ల నారాయణరావు, పీస శ్రీహరి, సుగ్గు మధురెడ్డి, ముంజేటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకై దృష్టి సారించాలి

**-అధికారులకు పలు సూచనలు చేసిన సభాపతి తమ్మినేని సీతారాం**

ఆముదాలవలస, జూలై 29 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం ఆశించి చేపట్టిన ప్రతి కార్యక్రమం ఆముదాలవలస నియోజక వర్గంలో విజయవంతంగా కొనసాగాయని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం అయ్యాయని ఆయన తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ 1902 పేరిట జగనన్నకు చెబుదాం కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని దానికి అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు సేవలు సులభతరం చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని సభాపతి పేర్కొన్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా కాల్ చేసిన పలువురు ప్రజానీకం తమ సమస్యలపై సీఎంకు నివేదించారన్నారు. ఎక్కువ భాగం ఫిర్యాదుల్లో ప్రభుత్వ సేవలు మరింత విరివిగా అందివ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ శిబిరాల్లో 11 సర్టిఫికెట్లు అవసరమైనవారికి అందజేయడం అనే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వైస్ ఫ్లోర్‌లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సీపాన మల్లేశ్వరరావు, పప్పల రమేష్‌కుమార్, దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు, పొదుగు శ్రీను, సాడు చిరంజీవి, కుప్పిలి సత్యన్నారాయణ, బొడ్డేపల్లి రాజు, కూన రామకృష్ణ, మామిడి రమేష్‌కుమార్, బొడ్డేపల్లి రమణమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, సచివాలయాల కోఆర్డినేటర్లు బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, అత్తులూరి రవికాంత్ తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధితో బిఎస్ఎఫ్ జవాన్ మృతి

కోటబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త



మండలంలోని సరియాపల్లి గ్రామానికి చెందిన కోనాడ సోమేశ్వరరావు (45) డెంగ్యూ వ్యాధితో శనివారం ఉదయం శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్నాడు. సెలవులపై రైలులో తన స్వగ్రామం వస్తుండగా విజయనగరం వచ్చేసరికి తీవ్రమైన వ్యాధికి గురయ్యాడు. తన పొరుగు గ్రామస్తుడైన రామయ్యపేటకుచెందిన జవాన్ కుటుంబ సభ్యులకు శుక్రవారం సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు విజయనగరం కారులో చేరుకుని శ్రీకాకుళం తీసుకొచ్చారు. శుక్రవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. అయితే ఈయన తోటి ఉద్యోగులు కొంత మంది డెంగ్యూ వ్యాధి బారిన పడినప్పటికీ విధులు నిర్వహిస్తున్న చోట చికిత్స పొందగా ఈయన మాత్రం స్వగ్రామానికి రావాలని వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతునికి భార్య మీనాక్షి, ఏడు సంవత్సరాల కుమారుడు ఆదిత్య, 11 సంవత్సరాల కుమార్తె జ్యోతిర్మయిలు ఉన్నారు. సుమారు 17 సంవత్సరాల పాటు బీఎస్ఎఫ్ లో తన సేవలను అందించారు. స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. తన స్వగ్రామం సరియాపల్లిలో పాటు పరిసర గ్రామాలైన కొత్తపల్లి, దంత, రామేశ్వరం గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## నారుమళ్లుకు వదలని వరద ముంపు

**4వేల ఎకరాల్లో పాడైన వరి ఎదలు -ఆందోళనలో అన్నదాత -పట్టించుకోని నాయకులు, అధికారులు**

సంతబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త



ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఆదిలోనే రైతన్నకు కష్టాలు వచ్చాయి. సంతబొమ్మాళి మండలంలోని తంపరకు ఆనుకుని ఉన్న వరి నారుమళ్ల ఎదలకు వారం రోజులుగా వరద ముంపు వదలలేదు. దీంతో దాదాపు 4వేల ఎకరాలలో వరి నారుమళ్ల ఎదలు పూర్తిగా పాడయ్యాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తంపరకు ఆనుకుని ఉన్న దాదాపు 10 పంచాయతీల పరిధిలోని రైతులకు వరద నీరు వదల బొమ్మాళి అంటూ ఇబ్బంది పెడుతుంది. ప్రతి ఏటా అధిక వర్షాలకు తంపర పరిసరాల్లో ఈ ఇబ్బంది ఉన్నప్పటికీ ఈ ఏడాది ఆరంభంలోనే నారుమళ్ల వదర ముంపు రైతులను కంటి మీద కునుకు లేకుండా చేసింది. కర్ణుడు చావుకి సవా లక్ష కారణాలు ఉన్నట్లు వరదనీరు సముద్రంలోకి వెళ్లేందుకు పెట్టిన అడ్డంకులు వల్లే ఈ ఇబ్బందని చెప్పక తప్పదు. ఒకప్పుడు విశాలమైన జలపాతంలా కనిపించే ఈ తంపర ఈస్ట్‌కోస్ట్ పవర్‌ప్లాంట్ పుణ్యమా అని వారికి ఇచ్చిన ప్రాంతం ఎత్తు చేశారు. దీంతో ఈ ప్రాంతం రైతులకు వరద ముంపు కష్టాలు మొదలయ్యాయి. దీనికి తోడు పవర్‌ప్లాంట్ చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో అక్రమ రొయ్యల చెరువులు ఏర్పాటు చేసి వీటికి పెద్దపెద్ద గటు వేశారు. ఈ గట్లు నీటి ప్రవాహానికి అవరోదంగా మారాయి. అలాగే కాకరాపల్లి స్టోన్ క్రషర్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వది లేసిన కన్వీయర్ బెల్ట్ స్తంభాలు దాని చుట్టూ పేరుకుపోయిన గుర్రపుడెక్క వరద ప్రవాహ నికి ఆటంకంగా మారి రైతులను ముంచేస్తున్నాయి. ఇవే కాకుండా ఇటీవల రాజపురం రహదారిలో మొదటి బ్రిడ్జి వద్ద మూలపేట పోర్టు యాజమాన్యం రహదారి కోసం మట్టి వేయడం వల్ల కూడా వరదనీరు సముద్రంలోకి వెళ్లకుండా అడ్డంకిగా మారింది. ఇన్ని ఇబ్బందులు ఉంటే ఎగువ నుంచి వచ్చిన వరదనీరు సముద్రంలోకి ఎలా వెళ్తుందనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తుంది. మండలంలో వేలాది మంది రైతులు వరద ముంపుతో ఇబ్బందులు పడుతున్నా ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకునే పాపాన పోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇక్కడ రైతుల గోడు పట్టించుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు ఉన్నతి ద్వారా యూనిట్లు : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, జూలై 29 ప్రభాతవార్త



మండలంలో గల షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూ ల్డ్ తెగలకు సంబంధించి పంచ సూత్రాలు పాటిస్తున్న స్వయంశక్తి సంఘ మహిళలకు తగు జీవనోపాదులను ఏర్పాటు చేసుకోవడానికి మరియు ఉన్న జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి ఉన్నతి పథకంలో వడ్డీ లేకుండా రుణాలను మంజూరు చేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మండల పరిధిలో గల వెదుర్లవలస గ్రామసంఘంలో హరిజనవీధిలో గల స్వయంశక్తి సంఘాల పనితీరును పరిశీలిస్తూ మాట్లాడారు. ప్రతి నెల సమావేశం పెట్టుకుని, పొదుపులు చెల్లించడం, వాయిదాల ప్రకారం అప్పులు తీర్చుకోవడం, పుస్తక నిర్వహణ సక్రమంగా ఉన సంఘంలో ఒక్కో సభ్యురాలికి వారు నిర్ణయించుకున్న యూనిట్ ప్రకారం లక్ష రూపాయలు వరకు ప్రభుత్వం ఉన్నతి పథకంలో వాయిదాలు సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ లేకుండా మంజూరు చేసే అవకాశం ఉందని సూచించారు. వెదుర్లవలస హరిజనవీధిలో సంఘాలు పంచ సూత్రాలు పాటించడం లేదని సంఘాల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తపరిచారు. ఇంత వరకు సంఘాలలో లేని మహిళలు కూడా కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకుని సక్రమంగా నడిపించుకున్నవారు అర్హులవుతారని తెలిపారు. పంట పొలం ఉన్న మహిళా రైతులు కూడా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర ఆపటు చేసుకుని తద్వారా ఉమ్మడి ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులతో పాటు విఓఎ రమా, సిసి రామప్పడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల ఆరోపణలను సమర్ధవంతంగా త్రిప్పికొట్టాలి

**వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ పిలుపు**

ఆమదాలవలస, జూలై 29 ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై తెదేపా, జనసేన, బిజెపిలు చేస్తున్న విష ప్రచారాలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమర్ధవంతంగా తిప్పి కొట్టాలని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక జగనన్న ప్రజాసేవా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు మరియు ఎల్లోమీడియా పోలవరంపై చేస్తున్న విష ప్రచారాలే ఇందుకు నిదర్శనమని రవికుమార్ అన్నారు. ఎగువ కాపర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యాం, అప్రోచ్ ఛానెల్, పైలెట్ ఛానల్‌లు నిర్మించకుండా డయాఫ్రం వాల్ నిర్మించింది చంద్రబాబు ప్రభుత్వమేనని, అందువలన డయాఫ్రం వాల్ చాలా వరకు దెబ్బ తిందని, అది తిరిగి నిర్మించే వరకు ప్రధాన రాక్‌కమ్ ఎర్త్ ఫిల్ డ్యాం కట్టలేరని చంద్రబాబు చేసిన ఈ తప్పిదం వలన ఈ రోజు పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని రవికుమార్ అన్నారు. జగన్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమం గతంలో ఎవరూ చేయలేదని, రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంక్షేమం ఎంతో ఉపయోగపడిందని రవికుమార్ అన్నారు. సుమారు 6లక్షల వరకు ప్రభుత్వ రంగం ఉద్యోగాలు కల్పిస్తే ప్రతిపక్షాలకు అవి కనపడలేదని, ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా తీయలేదని బరి తెగించి చంద్రబాబు, లోకేష్ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందని, రైతాంగం సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారని, ఎంతో ప్రాముఖ్యత గల విద్యారంగాన్ని జగన్ ప్రక్షాలన చేశారని, ఈ విషయాలను వైసీపీ నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావడం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు చేస్తున్న విషప్రచారాలను సమర్ధవంతంగా త్రిప్పి కొట్టాలని చింతాడ రవికుమార్ వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి రవికుమార్, కొప్పల ఈశ్వరరావు, దానేటి రామ్మోహన్, గురుగుబెల్లి భాస్కర్, గిరి, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు చర్యలు : తిలక్

నందిగాం, జూలై 29 ప్రభాతవార్త



గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా కాలువలు, సీసీ రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. కవిటి అగ్రహారం గ్రామంలో 15 లక్షల పంచాయతీ నిధులు, మూడు లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న కాలువ, సీసీ రహదారి పనులకు శనివారం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి సర్పంచ్ బొమ్మాళి గున్నయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గజన్మోహన్‌రెడ్డి సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారని అన్ని గ్రామాల్లో కాలువ నిర్మాణం, రహదారి నిర్మాణంతోపాటు ఇంటింటికి మంచినీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రోణంకి ధర్మారావు, సర్పంచ్‌లు కణితి నారాయణమూర్తి, రోణంకి బాబూరావు, తమిరి రాజు, అట్టాడ శ్రీనివాస్, పోలాకి మోహనరావు, బోరుభద్ర సోమేశ్వరరావు, కవిటి ఎర్రన్న, పాత్రుని నీలయ్య, పైల ధర్మారావు, విశ్వనాథం, అర్జున్, దవల అప్పలస్వామి, దవల సూరి, దారపు మల్లేస్, బమ్మిడి లక్ష్మీనారాయణ, బమ్మిడి ఉమామహేశ్వరరావు, దాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ

పాతపట్నం, జూలై 29 ప్రభాతవార్త



మణిపూర్‌లో అమాయక ఆదివాసీలను వివస్త్రను చేసిన సంఘటన, ఒంగోలులో గిరిజనుడిపై దాడి, గుంటూరు జిల్లా మంగళగిరిలో 11 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచార ఘటనకు నిరసనగా పాతపట్నం ఆర్టీసీ కూడలి నుంచి కోర్టు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ (గిరిజన) చైతన్యవేదిక జిల్లా అధ్యక్షులు సవర చొక్కారావు, ఆదివాసీ సమాఖ్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బరండి గోపాలరావు, డిఎల్ఓ అధ్యక్షులు సవర కుమార్, మండల అధ్యక్షుడు జన్ని సంజీవరావు, సహాయ కార్యదర్శి జె.గోపాలరావు, మెళియాపుట్టి మండల సభ్యులు జె.కూర్మారావు, పి.కళ్యాణ్ విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష అర్హులందరి పాలిట శ్రీరామరక్ష : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు, జూలై 29 ప్రభాతవార్త

జగనన్న సురక్ష అర్హులందరి పాలిట శ్రీరామరక్ష అని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. శనివారం మండలంలోని ఒంద్రుజోల సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమన్వయంతో పరుగెత్తేలా రాష్ట్రాభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి చరిత్ర సృష్టించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యమంత్రిపై ప్రశంసలు కురిపించారు. ఎటువంటి రుసుం చెల్లించకుండా ఉచితంగా సర్టిఫికెట్లును అందించడం వంటి దీర్ఘాలోచన దేశంలో ఒక్క ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని గుర్తు చేశారు. అర్హత పొందిన లబ్ధిలో పైసా పోకుండా పైకమంతా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టడం జగనన్నకే సాధ్యమన్నారు. అనంతరం అర్హులందరికీ సర్టిఫికేట్లు పంపిణీ చేపట్టారు. ఇదిలా ఉండగా ఒంద్రుజోలలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఒంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, ఉపసర్పంచ్ చింతాడ సత్యం ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్షకు ప్రజలు పోటెత్తడం విశేషం. అంతకంటే ముందు నేరడి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్షలోపాల్గొని అర్హులందరికీ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, ఉపసర్పంచ్ చింతాడ సత్యం, మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, బూర్లె శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు కుంచాల రత్నం, పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మారావు, ఎన్.వైకుంఠరావు, ప్రతి నిధులు ఎద్దు సంతోష్‌కుమార్, గంధవరపు నాగేంద్ర, వైకాపా నేతలు కామక త్రినాధరావు, పంకజ్‌దాస్, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, తిర్లంగి కృష్ణమోహన్‌లతో పాటు ఎంపిడిఓ పావని, తహశీల్దార్ చక్రవర్తి, ఈఓపిఆర్‌డి కృష్ణారావు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వైకాపా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ఆకస్మిక తనిఖీ

పాతపట్నం, జూలై 29 ప్రభాతవార్త



పాతపట్నంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంను శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల జిల్లా సమన్వయ అధికారి ఎస్.బాలాజీ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. డార్మెటరీ, మెస్, బాత్రూమ్స్‌ను తనిఖీ చేశారు. స్కూల్‌లో నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా విద్యార్థినులతో మాట్లాడి అందరూ ఇప్పటి నుంచే బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లో సంస్థ ద్వారా ఆర్థికసహాయం



మందస, జూలై 29 ప్రభాతవార్త

సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగిస్తున్న గౌతు లచ్చన్న బడుగు బలహీనవర్గాల సంస్థ ఇప్పటికీ ఉచిత అంబులెన్స్ సేవలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. అలానే నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్నారు. మందస మండలం పొత్తంగి గ్రామానికి చెందిన ఇంటిబెహర కవిత అనారోగ్యంతో బాధ పడుతూ పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమెకు కుటుంబ సభ్యులు లేకపోవడంతో విషయం తెలుసుకున్న గ్లో సంస్థ ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష 5వేలు ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులచే ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పత్రి లక్ష్మణరావు, కొర్రాయి సూరి, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు ధనుంజయ పాల్గొన్నారు.

## జెన్నాఘాయిలో మహాశక్తి

కంచిలి, జూలై 29 ప్రభాతవార్త



కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ జెన్నాఘాయి గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన మహాశక్తి కార్యక్రమానికి అడుగుగడుగునా హారతులు పలికారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు జెన్నాఘాయిలో కంచిలి మండల నాయకులలో పాటు అధిక సంఖ్యలో మహిళలు తెలుగుదేశం కరపత్రాలతో ఇంటింటికి చంద్రబాబు మేనిఫెస్టోపై వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, మద్దిల ఆనంద్, గుమ్మడి వెంకటరావు, కొత్తకోట శ్రీకాంత్, పురుషోత్తం, లక్ష్మీనారాయణ, మల్లా సిద్దార్థ, కొండా శంకర్, ఆశి లీలారాణి, కూన అన్నపూర్ణమ్మ, రెయ్యి భాగ్యం, కోరాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తిరుగు ప్రయాణంలో దగ్గుపాటి పురంధేశ్వరికి ఘనంగా వీడ్కోలు



నందిగాం, జూలై 29 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర బిజెపి జోనల్ మీటింగ్ నిర్వహించడానికి విశాఖ విచ్చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరిని శనివారం విజయవాడకు తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం విమానాశ్రయంలో సెయిల్ డైరెక్టర్ (స్వతంత్ర) కాశీవిశ్వనాథ్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికేందుకు టెక్కలి నియోజకవర్గం బిజెపి నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టెక్కలి గ్రానైట్ క్వారీల అంశంపై చర్చించిన రాష్ట్ర అధ్యక్షురాలు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మైన్స్ అండ్ మినరల్స్ శాఖలో కొత్త విధానాలు అవలంభించడం వల్ల టెక్కలి ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన నీలి గ్రానైట్ క్వారీలు పెద్దఎత్తున మూతపడ్డాయని, ఎంతో మంది కార్మికులు భృతి కోల్పోయారని ఆవేదన చెంఆరు. వీటి పునఃప్రారంభం దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలికి చెందిన మాజీ సైనిక బృందం సిగిలిపిల్లి పాపారావు, దవళ సీతారాం, ఇల్ల తిరుపతిరావు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుతున్న నేచర్ సేవ్ సొసైటీ

జలుమూరు/నరసన్నపేట, జూలై 29 ప్రభాతవార్త



నరసన్నపేట రహదారులు భవనాల అతిథి గృహంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నేచుర్ సేవ్ సొసైటీ అధ్యక్షులు తూర్పు కాపు డైరెక్టర్ లుకలాపు రంజిత్‌కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు, పౌరులు విధిగా పాటుపడాలని, లేనియెడల ప్రకృతి కోపానికి బలవ్వక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తంగి కృష్ణ, తూర్పు కాపు మండల అధ్యక్ష, కార ్యదర్శులు కోరుకుండ శాంతారావు, ఎన్ని శ్రీధర్ పాల్గొన్నారు.

## డీజీపురంలో భవిష్యత్తుకు గ్యారెంటీ

కంచిలి, జూలై 29 ప్రభాతవార్త

కంచిలి మండలం డీజీపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరుగుతుందని కంచిలి తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీం, ఐసిడిపి, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొనవల్సిందిగా కోరారు.

**NAME CORRECTION**

I, **RAKESH KUMAR AGARWAL,** S/o **SANT KUMAR BANKA,** aged : 53 years, R/at D.No.11-9/1-11, Chinna Baratam Veedhi, Srikakulam Town, Mandal & District. Andhra Pradesh. My father's name was wrongly mentioned in my passport No: **B162598** as **BANKA SANTH KUMAR** instead of **SANT KUMAR BANKA** the both names are one and the same to him. So please rectify my father's Correct name **SANT KUMAR BANKA** in my passport. Vide affidavit dated : 29.07.2023. For all purposes.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
గోవిందపురం బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ : 14836)
శ్రీకాకుళం జిల్లా-532218

**ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : శ్రీ బత్తిని భూపతి, తండ్రి. బత్తిని రుద్రయ్య, 1-148, నాయానోర్ వీధి, పెద మురహరిపురం, వజ్రపు కొత్తూరు, శ్రీకాకుళం జిల్లా-532218.
హామీదారు : శ్రీ బత్తిని భూపతి, తండ్రి. బత్తిని రుద్రయ్య

2) లోన్ పేరు మరియు అకౌంట్ నెంలు. : హోమ్ లోన్ ఖాతా నెం.40318411516 & సురక్ష లోన్ ఖాతా నెం.40324850226

3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.03.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.26,08,670.82 పై (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) మరియు తేది.04.05.2023 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహింపవలెను.

4) డిమాండు నోటీసు తేది : 04.05.2023 ఎన్‌పిఏ తేది : 28.04.2023

5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-సి భాగం-1 : లేవు
భాగం-2 : శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, వజ్రపు కొత్తూరు మండలం, పెద మురహరిపురం గ్రామం & పంచాయితీ, సర్వే నెం.115-11 వద్ద గల విస్తీర్ణం : 0.02 సెంట్లు = 96.8 చ॥గ॥లులోని ఖాళీ స్థలం నందు ప్రతిపాదిత భవనం (శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ-SUDA ప్లాన్ ప్రకారం) గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తులతో గల ఆర్.సి.సి. స్లాబ్ రూఫ్ నివాసయోగ్యమైన భవనం శ్రీ బత్తిని భూపతి, తండ్రి. బత్తిని రుద్రయ్య గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ అమ్మకం డీడ్ దస్తావేజు నెం.1293/2021, తేది.27.02.2021 & రెక్టిఫికేషన్ డీడ్ నెం.1503/2021, తేది.27.03.2021 ప్రకారం హద్దులు : తూర్పు : గొరకల గోపాలరావు యొక్క ఖాళీ స్థలం, దక్షిణం : పూండి నుండి పెద మురహరిపురం వెళ్ళు రోడ్డు, పడమర : ఈరోజు మేము అమ్మిన గొరకల గోపాలరావు యొక్క ఆస్తి, ఉత్తరం : గొరకల గోపాల రావు మరియు గొరకల తిరుపతి రావు గార్లకు చెందిన క్యాష్యూ గార్డెన్.

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోవిందపురం బ్రాంచ్ (14836), శ్రీకాకుళం జిల్లా వారి నుండి ఇంటి ఋణం పొంది ఉన్నారు. సదరు ఇంటిఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజిర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోవిందపురం బ్రాంచ్,
శ్రీకాకుళం జిల్లా

తేది : 28.07.2023
ప్రదేశం : గోవిందపురం

30-7Pg10:Layout 1 1/1/02 6:04 AM Page 1





# రోహిత్, కోహ్లీ లేకుండానే రెండో వన్డే బరిలోకి భారత్

**న్యూఢిల్లీ:** తొలి వన్డే నెగ్గి మాంచి ఊపుమీదున్న టీమిండియా నేడు వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తలపడుతోంది. తొలి మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చిన బ్రిడ్జ్‌టౌన్‌లోని కెన్సింగ్ టన్ ఓవల్ మైదానమే నేటి మ్యాచ్‌కు కూడా వేదికగా నిలుస్తోంది. ఈ పోరులో టాస్ గెలిచిన వెస్టిండీస్ భారత్‌కు బ్యాటింగ్ అప్పగించింది. తొలి వన్డేలో మొదట బ్యాటింగ్ చేసి ఓటమిపాలైన నేపథ్యంలో ఆతిథ్య విండీస్ ఛేజింగ్‌కు మొగ్గు చూపినట్లు అర్థమవుతోంది. కాగా ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో పలు మార్పులు జరిగాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియాకుహార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు విశ్రాంతి కల్పించారు. వారి స్థానంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చార. ఇక విండీస్ జట్టులో పావెల్, డ్రేక్స్‌కు ఉద్వాసన పలికారు. అల్జారీ జోసెఫ్, కీసీ కార్టీలకు జట్టులో చోటు కల్పించారు.



అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన హిమతేజను సన్మానిస్తున్న పోలీసులు

## అండర్ 20 ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో
# కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ కుమారుడు

**తిరుపతి క్రైం, జులై 29, ప్రభాతవార్త** జూన్ 4 నుండి 7వ తేదీ వరకు సౌత్ కొరియాలో జరిగిన ఆసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత దేశం తరపున పాల్గొని 4/100 రిలే ఈవెంట్లో మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించిన చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీ వెంకటేశ్వర్లు కుమారుడు హిమ తేజను తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, తనక కార్యాలయం నందు దుశాలవతో తన తండ్రి సమక్షంలో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన కొడుకు హిమతేజ యొక్క ఇష్టాన్ని నిశితంగా గమనించి, ఎంతో కఠిన శిక్షణను ఇప్పించి, అటువైపుగా ప్రోత్సహించారు. ఫలితంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ జూన్ నెలలో సౌతు కొరియాలో జరిగిన ఏసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 400(4/100) రిలే ఈవెంట్‌లో మూడో స్థానంలో నిలిచిన జట్టు సభ్యులలో ఒకరుగా ఉండి భారతదేశానికి బ్రాంజ్ మెడల్‌ను అందించారన్నారు. ఒక వైపు తనకిష్టమైన అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతూనే మరో వైపు ఇంటర్ రెండవ సంవత్సరం చదువుకుంటూ అథ్లెట్ హిమతేజ మన దేశ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసారు. భవిష్యత్తులో ఇతను ఇంకా ఎన్నో పతకాలు సాధించి భారతదేశ గౌరవాన్ని శిఖరాగ్రాన నిలపాలని కోరారు. భవిష్యత్తులో అథ్లెట్ హిమ తేజకు పోలీస్ శాఖ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాన్ని అందించి ప్రోత్సహిస్తామని జిల్లా పి. పరమేశ్వర రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకటరావు పరిపాలన,విమల కుమారి నెరవిభాగం, మునిరామయ్య, రాజేంద్ర సెబ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రా ధరించిన బాబర్ ఆజామ్..
## నెట్టింట పేలుతున్న మీమ్స్!

**కొలంబో:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ వరుస షాక్‌లు ఇస్తున్నాడు. ఇటీవలే బోడి గుండుతో దర్శనమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచిన బాబర్ ఆజామ్ తాజాగా బ్రాతో కనిపించాడు. బ్రాలో బాబర్ ఆజామ్‌ను చూసి షాకయిన అభిమానులు సోషల్ మీడియా వేదికగా జోకులు పేల్చుతున్నారు. సాధారణం



గ పురుషులు బనియన్స్ ధరిస్తుంటారు. కానీ బాబర్ ఆజామ్ బ్రా వేసుకోవడంఅందరికి నవ్వులు తెప్పించింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు 2,0తో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. రెండో టెస్ట్ విజయానంతరం ఓ చిన్నారి బాబర్ ఆజామ్ జెర్సీ కావాలని కోరాడు. దాంతో తాను ధరించిన జెర్సీని అక్కడే విప్పి ఇచ్చిన బాబర్ ఆజామ్ బ్రాలో ఉన్న తనను చూసుకుని డ్రెస్సింగ్ రూమ్‌లోకి పరుగెత్తాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే బాబర్ ఆజామ్ ధరించిన స్పోర్ట్స్ బ్రా చాలా మంది వాడుతారని క్రీడావర్గాలు పేర్కొన్నాయి.అది అమ్మాయిలు వేసుకునే బ్రాలానే ఉన్నా ఇది విభిన్నమైనదని చెబుతున్నారు. దీన్ని కంప్రెషన్ వెస్ట్ అని పిలుస్తారని భుజాల మధ్య వెనుక భాగాన్ని ఫిట్‌గా ఉంచేందుకు ఉపయోగపడుతుందని నిపుణులు వివరించారు. ఇదిచాలా తేలికగా ఉంటుందని, వేసుకున్నట్లు కూడా అనిపించదని, ఇందులో ప్రత్యేకంగా అమర్చిన జిపిఎస్ ట్రాకర్ ఉంటుందని చెబుతున్నారు. ఇది ఇచ్చే డేటాబేస్‌ను అనలిస్ట్‌లు పరిశీలించి ప్లేయర్ ఫిట్‌నస్‌ను అంచనా వేస్తారంట. భారత ఆటగాళ్లు కూడా ఈ తరహాలో బ్రాలను వాడరని, 2018లో అప్పటి కండిషనింగ్ కోచ్ శంకర్ బసు టీమిండియా ఆటగాళ్లకు ఇచ్చాడని జాతీయ మీడియా పేర్కొంది.

## కావ్య పాపను అలా చూడలేకపోతున్నా..
# సన్‌రైజర్స్‌ను బలోపేతం చేయండి

-తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్




**చెన్నై:** సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనపై తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందించారు. పేలవ ప్రదర్శన నేపథ్యంలో టీమ్ ఓనర్ కావ్య మారన్ పడే బాధను తాను చూడలేకపోతున్నానని తెలిపారు. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా జట్టును బలోపేతం చేయాలని కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్‌కు సూచించారు. గత నాలుగు సీజన్లుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణంగా విఫలమవుతోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో అయితే ఎన్నడూ లేని విధంగా పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. కెప్టెన్ మార్చినా కోట్లు కుమ్మరించి స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసినా సన్‌రైజర్స్ హైదరాబాద్ రాత మారలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు హాజరయ్యే కావ్యమారన్ టీమ్ ఓటమిని తట్టుకోలేక ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ నెట్టింట వైరల్ అయ్యేవి. చాలా మంది ఫ్యాన్స్ ఆమె బాధను చూసి తల్లిడిల్లిపోయేవారు. ఈ క్రమంలోనే జట్టు కంటే ఆమె చాలా ఫేమస్ అయ్యారు. రజనీకాంత్ అప్‌కమింగ్ మూవీ జైలర్‌ను కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్ నిర్మించారు. ఈ మూవీ ఆడియో లాంచ్ కార్యక్రమంలో తలైవా సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ వైఫల్యాన్ని ప్రస్తావించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఓడినప్పుడు స్టేడియంలో కావ్య మారన్ నిరాశగా ఉండటం చూడలేకపోతున్నా. ఆమె బాధ పడటం చూసి తట్టుకోలేక చాలా సందర్భాల్లో టివి ఛానెల్ మార్చేసాను. కళానిధి మారన్‌ను నేను కోరేది ఒక్కటే. జట్టులోకి మంచి ఆటగాళ్లను తీసుకుని బలోపేతం చేయండి. వేలంలో మెరుగైన ఆటగాళ్లపై డబ్బులు ఖర్చు చేయండి. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా కావ్య మారన్ ఎగిరి గంతేయడం మేం చూడాలి అని రజనీకాంత్ కళానిధి మారన్‌ను కోరారు. ప్రస్తుతం రజనీకాంత్ వ్యాఖ్యలు నెట్టింట వైర్‌గా మారాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు కూడా రజనీ కామెంట్స్‌తో ఏకీభవిస్తున్నారు. తాము కూడా కావ్య పాప బాధపడటం తట్టుకోలేకపోతున్నామని కామెంట్ చేస్తున్నారు. రూ.13.25 కోట్లు, రూ.8.75 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన హ్యారీ బ్రూక్, మయాంక్ అగర్వాల్ దారుణంగా విఫలమయ్యారు. హెడ్ కోచ్ బ్రియాన్ లారా కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. అతని అనాలోచిత నిర్ణయాలు టీమ్ ఓటమిని శాసించాయి. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ ప్రక్షాళనకు దిగినట్లు తెలుస్తోంది. అప్‌కమింగ్ సీజన్‌లో కోచ్‌తో పాటు కీలక ఆటగాళ్లను మార్చనున్నట్లు తెలుస్తోంది.

# వరల్డ్‌కప్: భారత్‌లో వన్డే వరల్డ్ కప్ టికెట్ల విక్రయాలకు ముహూర్తం ఖరారు!



**న్యూఢిల్లీ:** నాలుగేళ్లకోసారి జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు ఈసారి భారత్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 5న ప్రారంభం కానున్న వరల్డ్ కప్ నవంబరు 19న ముగియనుంది. అయితే ఈ మెగా ఈవెంట్‌కు టికెట్ల అమ్మకాలపై బిసిసిఐ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 10 నుంచి వరల్డ్ కప్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయాలు జరపాలని బోర్డు భావిస్తోంది. బిసిసిఐ కార్యదర్శి జై షా వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరిగే రాష్ట్రాల క్రికెట్ సంఘాలతో సమావేశం జరిపారు. ఈసారి ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు జరపరాదని ఈ సమావేశంలో నిర్ణయించారు. అభిమానులు తప్పనిసరిగా టికెట్ కౌంటర్లకు వచ్చి టికెట్లు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. అందుకోసం ఏడెనిమిది వికెట్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే టికెట్ల ధరలపై ప్రకటన ఉంటుందని షా వెల్లడించారు.

# వారిలా బ్యాటింగ్ ఉండదు, అయినా కోహ్లి ప్రత్యేకత అదే: ఆంబ్రోస్



**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ప్రత్యర్థులు సైతం అతడి బ్యాటింగ్‌ను ప్రశంసిస్తారు. ప్రస్తుతం విండీస్ పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లి రెండో వన్డే కోసం సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లిపై విండీస్ మాజీ దిగ్గజం ఆంబ్రోస్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లి ఆటను అలాగే చూస్తూనే ఉండాలనిపిస్తుందని, మరే ఇతర బ్యాటర్ కూడా ఇలా ఆడలేడని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లికి మధ్య చాలా వ్యత్యాసముందని వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లి ఆటను చూస్తుంటే హాయిగా ఉంటుంది. పరుగులువేగంగా చేస్తుంటాడు. కానీ మిగతావారిలా దూకుడుగా లేకుండానే స్కోర్‌బోర్డు పరిగెడుతుంది. ప్రతి బంతిని సిక్స్‌గా తరలించాలని భావించే బ్యాటర్ కాదు. అలా ఎట్టిపరిస్థితుల్లోనై కోహ్లి అలా ఆడడు. మీరంతా సిక్స్ హిట్టర్స్‌గా పిలిచే బ్యాటర్ల కంటే వేగంగా పరుగులు రాబడతాడు. అందుకే విరాట్ గొప్ప బ్యాటర్‌గా ఎదిగాడు అని ఆంబ్రోస్ తెలిపాడు. విరాట్ కోహ్లి అరుదైన ఘనతకు చేరువగా ఉన్నాడు. వన్డేల్లో 13వేల మార్క్‌ను తాకిన అయిదో ఆటగాడిగా రికార్డు సృష్టించే అవకాశం విరాట్ ముందుంది. ప్రస్తుతం 275 మ్యాచుల్లో 12,898 పరుగులతో ఉన్నాడు. మరో 102 పరుగులు చేస్తే 13 వేల మైలురాయిని అందుకుంటాడు. భారత్ తరుపున రెండో ఆటగాడిగా అవతరిస్తాడు. అంతర్జాతీయంగా సచిన్ అగ్రస్థానంలో ఉండగా సంగక్కర, రికిపాంటింగ్, సనత్‌జయసూర్య ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్‌తో తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగని విరాట్ కోహ్లి రెండో మ్యాచ్‌లోనైనా క్రీజ్‌లోకి వస్తే సెంచరీ సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# పశుగ్రాసంపై భారత్ నిషేధం

**న్యూఢిల్లీ, జులై 29:** భారతదేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకు పైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. గత కొన్ని నెలలుగా, భారతదేశంలో పాల ధరలలో విపరీతంగా పెరిగింది. జంతువుల గడ్డి ధరలు విపరీతంగా పెరగడమే దీనికి ప్రధాన కారణం. దీంతో పశుగ్రాసం ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం నూనె తీసిన వరి ఊక ఎగుమతిపై నిషేధం విధించింది. ఆవులు, గేదెలకు మేత కాకుండా, కోళ్లు, చేపల పంపకం పరిశ్రమలలో వరి ఊకను కూడా ఉపయోగిస్తారు. ఇది జంతువుల ఆహారంలో 25 శాతం వరకు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దాని ప్రభావం పాల ధరలపై కూడా కనిపించేలా దాని ఎగుమతిని నిషేధించడం ద్వారా ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జులై 20న బాస్మతీయేతర బియ్యం విషయంలో ప్రభుత్వం పెద్ద నిర్ణయం తీసుకుని వాటి ఎగుమతిని నిషేధించింది. దేశంలోఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మార్గాల ద్వారా బియ్యం ఎగుమతి చేయడాన్ని ప్రభుత్వం నిషేధించకపోవడం విశేషం. భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న బియ్యంలో 25శాతం తెలుపు బాస్మతీయేతర బియ్యం ఉన్నాయి.



భారత దేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకుపైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

# భారీగా పెరిగిన పసుపు ధరలు

**ముంబై, జులై 29:** టమాట, పచ్చిమిర్చి, అల్లం తర్వాత ఇప్పుడు పసుపు ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లో ప్రధాన భారతీయ మసాలా ధర రెట్టింపు అయ్యింది. ఏప్రిల్-మే హార్వెస్టింగ్ నెలల్లో అన్‌సోనల్ వర్షాలు, ఇవి అవుట్ నుంచి ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. రుతుపవనాలు ఆలస్యంగా రావడం వల్ల విత్తనాలు ఆలస్యం అవుతున్నాయి. ధరలు గణనీయంగా పెరిగాయి. మండి ధరలు ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడుల్లో పసుపు క్వింటాల్ రూ.14వేలు పలుకుతోంది. ఇది ఏప్రిల్‌లో రూ.7 వేలుగా ఉంది. కమోడిటీ బోర్స్ ఎన్‌సిడిఎక్స్‌లో పసుపు స్పాట్ ధరలు క్వింటాల్‌కు రూ.12,904 వద్ద ఉంది. ఏప్రిల్-మేలో వర్షాలు పంటలో తేమకు దారితీశాయని, ఆరబెట్టటానికి సమయం లేకుండా పోయింది. మహారాష్ట్రలో దాదాపు 7-8లక్షల సంచులు లేదా 35వేల నుంచి 40వేల టన్నుల పసుపు తేమతో దెబ్బతిన్నది. పసుపు రైతులు ఇతర పంటలు సాగు చేయడంతో పంట తక్కువగా వస్తుందని ఒక వ్యాపారి చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వ్యాపారులు ఈ సంవత్సరం 10-15శాతం తక్కువ ఉత్పత్తిని అంచనా వేస్తున్నారు. స్పైస్ బోర్డు ఆఫ్ ఇండియా 2022-23 పంట



సంవత్సరంలో 1.16 మిలియన్ టన్నుల పసుపు ఉత్పత్తిని అంచనావేసింది. ఇది 2021-22తో పోలిస్తే 5శాతం క్షీణతను నమోదు చేసింది. ప్రస్తుత సంవత్సరంలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పసుపు విత్తనాల విస్తీర్ణంలో 10-20 శాతం క్షీణతను బోర్డు అంచనా వేసింది. అధిక ఎగుమతులు, పెరుగుతున్న దేశీయ వినియోగం కూడా దేశీయ సామాగ్రిని ప్రభావితం చేశాయని అధికారులు తెలిపారు. 2023లో పసుపు ఎగుమతి పరిమాణం. పసుపు ఉత్పత్తి చేసే ప్రధాన రాష్ట్రాలలో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ప్రపంచంలో పసుపు ఉత్పత్తిదారులో భారత్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. పసుపు ఉత్పత్తిలో భారతదేశం సుమారు 80శాతం వాటాను కలిగి ఉంది. తర్వాత చైనా 8శాతం, మయన్మార్ 4శాతం, నైజీరియా 3శాతం, బంగ్లాదేశ్ 3శాతంగా ఉంది.

# వాణిజ్యం

# 25 లక్షల మైలురాయికి రెనాల్ట్ నిస్సాన్

**చెన్నై, జులై 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ దేశీయ మార్కెట్లో కీలక మైలురాయిని చేరుకుంది. చెన్నైలోని తయారీ ప్లాంట్‌లో తన 25 లక్షల యూనిట్ల ఉత్పత్తి మార్కును దాటినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గడచిన 13 సంవత్సరాల్లో ఈ ప్లాంటు నుంచి సుమారు 20 రెనాల్ట్, నిస్సాన్ కంపెనీల మోడళ్లు విడుదలయ్యాయి. దేశీయ డిమాండ్‌కు తగిన ఉత్పత్తితో పాటు మధ్యప్రాచ్య దేశాలు, యూరప్, లాటిన్ అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌత్-ఈస్ట్ ఏషియా సహా మొత్తం 108 కంటే ఎక్కువ ప్రాంతాలకు కంపెనీలు యేటా 10 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు వెల్లడించింది. 2010 నుంచి నిస్సాన్, రెనాల్ట్ కంపెనీలు సంయుక్తంగా చెన్నైలోని ప్లాంటులో కార్లను తయారు చేస్తున్న విషయం విదితమే. భవిష్యత్తులోనూ ఇరు కంపెనీలు కలిసి మరో ఆరు కొత్త మోడల్ కార్లను విడుదలచేసేందుకు సిద్ధమవుతున్నాయి. భారత్‌లో తయారయ్యే ఈ కార్లు వినియోగదారుల అంచనాలకు తగినట్లుగా ఉన్నాయని రెనాల్ట్ నిస్సాన్ ఇండియా ఎండి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.




# సీనియర్ మేనేజ్‌మెంట్‌లో టిసిఎస్ మార్పులు

**బెంగళూరు, జులై 29:** దేశీయ అతి పెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలో (ఎస్ఎంపి) పలు మార్పులను చేసింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అనంత్ కృష్ణన్ అక్టోబర్‌లో పదవీ విరమణ నేపథ్యంలో జులై 31 తర్వాత ఆయన సీనియర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో ఒకరిగా కొనసాగరని కంపెనీ శనివారం తెలిపింది. కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలో ఫైలింగ్ చేసిన వివరాల ప్రకారం, టాటా గ్రూప్ కంపెనీ చీఫ్ సర్వీసెస్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ హారిక్ విన్ ఆగస్టు 1, 2023 నుంచి కొత్తగా ఎస్ఎంపిగా బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. ఈయన ఇంతకుముందు టిసిఎస్ డిజిటేట్‌కు నాయకత్వం వహించాడు. ఈయనతో పాటు కొత్త సభ్యులుగా శంకర్ నారాయణన్, వి రాజన్న, అశోక్ పాయ్, రఘురామన్ అయ్యస్వామి, శివ గణేశన్‌లు జులై 31 నుంచి కొత్తగా సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయి సభ్యులుగా నియామకం కానున్నారని కంపెనీ పేర్కొంది.




# మరోసారి అమెజాన్‌లో లేఆఫ్స్..

**వాషింగ్టన్, జులై 29:** ఆర్థిక అనిశ్చితి, జాబ్ మార్కెట్ మందగమనం, ఏఐ వినియోగం వెరసి ఉద్యోగాలకు గ్యారంటీలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే భారీగా లేఆఫ్స్ ఇచ్చిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇంకొంత మంది సిబ్బందిని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని బట్టి రిక్రూట్‌మెంట్ ఇండస్ట్రీ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవచ్చు. అమెజాన్ తాజాగా మరోరౌండ్ లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక నివేదిక తెలిపింది. కంపెనీ పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా అమెజాన్ ఫ్రెష్ స్టోర్లలో కొంత మంది సిబ్బందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. యుఎస్‌లోని ఈ దుకాణాల్లో ఆయా డిపార్ట్‌మెంట్స్ పనితీరును పర్యవేక్షించే, కొత్త ఉద్యోగుల శిక్షణకు బాధ్యత వహించే దిగువ స్థాయి 'జోన్ లీడ్' పొజిషన్‌ను పూర్తిగా తొలగించింది. 'ఇతర స్టోర్ల మాదిరిగానే మా అవస రాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తాము. సిబ్బంది సామర్థ్యాన్ని సవరించుకుంటూ, కస్టమర్స్‌కు మెరుగైన సేవలు అందించేందుకు తగిన సమయంలో నిర్ణయాలు తీసుకుంటాము. ఇప్పుడు మా ఇన్-స్టోర్ సిబ్బంది రోజువారీ కార్యకలాపాల్లో మార్పులు చేయాలని భావిస్తున్నాము' అని అమెజాన్ ప్రతినిధి జెస్సికా మార్టిన్ తెలిపారు. ది వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం, యుఎస్‌లోని 8 రాష్ట్రాల ఫ్రెష్ స్టోర్‌లలో మొత్తం 44 ఉద్యోగాల కోత విధించింది. బాధిత ఉద్యోగులు కంపెనీలోని ఇతర పొజిషన్స్‌కు అప్లై చేసుకోవచ్చు. సంస్థ నుంచి ఎపార్టింగ్ పేమెంట్ వారికి లభిస్తుంది. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఈ యేడాది ప్రారంభంలో కొన్ని ఫ్రెష్, గో స్టోర్లను కూడా మూసివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అయితే ఈ లేఆఫ్స్ ఇండియా వరకు వచ్చే అవకాశం లేకపోలేదు. గత యేడాదిగా 27 వేల ఉద్యోగుల కోతతో అమెజాన్ చరిత్ర సృష్టించింది. 2023 ప్రారంభంలో 18వేలు, తర్వాత 9వేల మంది సిబ్బందిని తొలగించింది. మేలో ఇండియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి ఉద్వాసన పలికింది.




# ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లదే హవా!

**ముంబై, జులై 29:** భారత్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ల మార్కెట్ వాటా క్రమంగా పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ తెలిపింది. జూన్ 2023 వరకు రూ.45వేల కంటే ఎక్కువ ధర కలిగిన ఫోల్డబుల్స్ అల్ట్రా-ప్రీమియం ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు 8శాతంగా ఉండగా, ఈ సంఖ్య 2025 చివరికి 35 శాతానికి పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ఒక నివేదికలో పేర్కొంది. భారత్‌లో మొత్తం మొబైల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వాటా కేవలం ఒక శాతం మాత్రమే ఉంది. అయితే ప్రస్తుతం కొత్త కొత్త ఫోల్డబుల్ ఫోన్లు సరికొత్త ఫీచర్స్‌తో అడుగుపెడుతుండడంతో ఈ విభాగంలో కొనుగోళ్లు భారీగా పెరుగుతున్నాయి. శాంసంగ్ కంపెనీ తాజాగా జెడ్ ఫోర్డ్ 5, ఫ్లిప్ 5 వంటి ఫోల్డబుల్ ఫోన్లను భారత విపణిలోకి ప్రవేశపెట్టడంతో మార్కెట్‌ను మరింత ఉత్తేజపరుస్తుందని మార్కెట్ పరిశోధన సంస్థ అంచనా వేసింది. ముఖ్యంగా చాలా వరకు కంపెనీలు భారత వినియోగదారులకు అనుగుణంగా స్థానికంగానే స్మార్ట్‌ఫోన్లను తయార చేస్తున్నాయని నివేదిక తెలిపింది.



# చిక్కుల్లో మస్క్ 'ఎక్స్'

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 29:** ట్విట్టర్ త్వరలో ఓ సూపర్ యాప్‌గా రూపాంతరం చెందబోతోందని చెబుతూ, ఎలాన్ మస్క్ దాని పేరును 'ఎక్స్‌కామ్'గా మార్చారు. ఈ మార్పు చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. అయితే ఈ విషయంలో ఆయనకు చట్టపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ట్విట్టర్ కేంద్ర కార్యాలయంపై ఏర్పాటుచేసిన లోగో గురించి శాన్‌ఫ్రాన్సిస్కో యంత్రాంగం విచారణకు ఆదేశించింది. భవనాల తనిఖీల విభాగం అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక సంస్థ లోగో, గుర్తును మార్చాలనుకున్నప్పుడు ముందుగా అనుమతి తీసుకోవాలి. డిజైన్, భద్రతా కారణాల దృష్ట్యా ఈ అనుమతులు అవసరమని చెప్పారు. అపర కుబేరుడైన ఎలాన్ మస్క్ గత యేడాది ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. అప్పటి నుంచి దానిలో అనూహ్య మార్పులు చేస్తూనే ఉన్నారు. ఇటీవల పిట్ట స్థానంలో ఎక్స్ వచ్చి చేరిన విషయం విదితమే. ఆ గుర్తుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ సోషల్ మీడియా సంస్థ నెలవారీ యాక్టివ్ యూజర్లు భారీగా పెరిగినట్లు మస్క్ వెల్లడించారు. ఆ సంఖ్య 540 మిలియన్లకు చేరిందని చెప్పారు. దానికి సంబంధించిన గ్రాఫ్‌ను షేర్ చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.